
న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

చేయగలిగినదీ! చెయ్యవలసినదీ!

రాజీవ్ గాంధీని తాను తొలగించబోవడం లేదని రాష్ట్రపతి అనడం బాగున్నట్టే ఉంది. సరిగ్గా గమనించండి, తాను ప్రధానమంత్రిని తొలగించలేనని ఆయన అనలేదు, తాను ఆయనను తొలగించబోవడం లేదని మాత్రమే అన్నారు. అంటే ప్రస్తుతానికి తీసేయడం లేదు అని అర్థం. రాష్ట్రపతికి ప్రధానమంత్రిని తొలగించే అధికారం ఉంది. కాని దాన్ని ఎప్పుడు వినియోగించుకోవాలన్నది ఆయన ఇష్టం. ఆయన దాన్ని ప్రస్తుతం వినియోగించుకోబోవడం లేదు. తర్వాత తప్పనిసరి అయినప్పుడు ఆయన దానిని వినియోగించుకోవచ్చును.

ఢిల్లీ నుంచి వెలువడే ఒక వార్తాపత్రికలో నా మిత్రుడు మినూ మసానీ వ్రాసిన వ్యాసం ప్రకారం రాజ్యాంగం ఈ విషయంలో చాలా స్పష్టంగా ఉంది దానికి సంబంధించిన అధికరణాలు ఉటంకిస్తున్నాను

74(1) రాష్ట్రపతికి విధుల నిర్వాణలో సహకరించేందుకు, సలహాలిచ్చేందుకు ప్రధానమంత్రి నాయకత్వంలో ఒక మంత్రివర్గం ఉంటుంది

75(1) ప్రధానమంత్రిని రాష్ట్రపతి నియమిస్తారు ఇతర మంత్రులను ప్రధానమంత్రి సలహాపై రాష్ట్రపతి నియమిస్తారు.


75(2): మంత్రులందరూ విధి నిర్వహణలో రాష్ట్రపతి సంతృప్తిని చూరగొన్నంత కాలం పదవిలో ఉంటారు

ఇది ఇటువంటి స్పష్టమైన భాషలో ఉండగా, ప్రధానమంత్రిని తొలగించడానికి వీలు లేదనే వాదనను నేను అర్థం చేసుకోలేకపోతున్నాను బహుశా రాజ్యాంగ నిర్ణయ సభలో ఇంగ్లీషు భాష తెలియని తెలివి హీనులుండి ఉంటారని అనుకోవడం ఒక్కటే మినహాయింపు అని మినూ మసానీ రాశారు ఐతే, నేను ముందే చెప్పినట్టు, రాష్ట్రపతి చేయగలగినటువంటి దానికి, ఒక నిర్ణీత సమయంలో చేయవలసినటువంటి దానికి మధ్య సూక్ష్మమైన తేడా ఉన్నది. రెండు పదవులూ రాజకీయమైనటువంటివే గనుక ఆ నిర్ణయం రాజకీయమైనదే అయి ఉండాలి. పాలక పార్టీకి ఈ విషయం తెలుసు గనుకనే, ప్రధానమంత్రిని తొలగించేందుకు రాష్ట్రపతికిగల అధికారాన్ని అది సవాలు చేయలేదు. మధులిమాయే వంటి రాజకీయ సాహసులు ఇతరులు ఆ పని చేశారు, వారిని అంత తీవ్రంగా పట్టించుకోవలసిన అవసరం లేదు.

ప్రధాన మంత్రికి అనుమానాస్పదమైనటువంటి రక్షణ వ్యవహారాలతోనూ, వాటి నుంచి వచ్చిన లంచాలతోనూ లోతయినటువంటి సంబంధం ఉన్నదనడంలో సందేహం లేదు. కాని, సంబంధిత వర్గాల నుంచి ప్రకటనలు మినహా, ఈ విషయంలో ప్రత్యక్ష ఆధారాలు లేవు. తమని తాము కాపాడుకునేటందుకు ఆయన పచ్చి అబద్ధాలు చెపుతున్నారనడంలో సందేహం లేదు. రిలయన్స్ వ్యవహారంలో ఫెయిర్‌ఫాక్స్‌ను నియమించినట్టు తమకు చెప్పలేదని ఆయన ఒక దశలో పార్లమెంటుకు చెప్పారు. ఫెయిర్‌ఫాక్స్ గురించి ప్రధాన మంత్రికి చెప్పడం జరిగిందని, అంతేగాక ఆ నియామకానికి ప్రధాని అనుమతి కూడా తీసుకున్నామని విశ్వనాథ ప్రతాప్‌సింగ్ ఇప్పుడు అంటున్నారు. మరొక దశలో బోఫోర్స్ వ్యవహారంలో మధ్యవర్తులు ఉండరని స్వీడిష్ ప్రధాన మంత్రి ఒలాఫ్ పామే తమకు హామీ ఇచ్చారని రాజీవ్‌గాంధీ పార్లమెంటుకు చెప్పారు స్వీడిష్ విదేశీ వాణిజ్య శాఖ మంత్రి అంతటి వ్యక్తి ఇప్పుడు స్వయంగా ఒలాఫ్ పామేకు అటువంటి హామీ ఇచ్చే అవకాశం లేదని, బోఫోర్స్‌తో ఆయనకు ప్రత్యక్ష సంబంధాలు లేవని అంటున్నారు.

కేవలం ఈ రెండు అబద్ధాలకే ప్రధానమంత్రిని పార్లమెంటరీ కమిటీ ముందర విచారించవచ్చును. ఈ రెండు రక్షణ వ్యవహారాలలో ఆయన పాత్ర గురించి నిశితంగా ప్రశ్నించవచ్చును. పార్లమెంటుకు అబద్ధం చెప్పడం అన్నది విదేశీయుల నుంచి డబ్బు తీసుకోవడం కన్నా తక్కువ ఏమీ కాదు. ఇంత కంటే తక్కువ ఘోరాలు చేసినందుకే అనేక మంది బ్రిటిష్ మంత్రులు పదవులు కోల్పోవలసి వచ్చింది. భారత దేశంలో ఎవరూ బయటకు నెట్టబడేటంత వరకూ వెళ్ళి పోరనుకోండి. అందువల్లనే, నేరస్తులైన ప్రధానమంత్రులను, వాళ్ళు ఏర్పరచినటువంటి ప్రభుత్వాలను తోసివేసే స్థానంలో రాష్ట్రపతి ఉండాలని నేను భావిస్తున్నాను.

ఖచ్చితంగా అటువంటి అవకాశం కోసమే రాష్ట్రపతి వేచిఉన్నారని నేను అనుకుంటున్నాను. ఠక్కర్ కమిషన్ ఏదో ఒరగబెడుతుందని నేను ఆశించడం లేదు. పైగా, భారతదేశంలో విచారణ కమిషన్లు కావలసినంత సమయం తీసుకుంటాయి. ఈ కమిషన్ నివేదిక వెలువడే సరికి పుణ్య కాలం గడిచిపోతుంది! ఐతే, స్వీడన్‌లో బోఫోర్స్ వ్యవహారాన్ని విచారించడానికి నియమించబడినటువంటి ఆడిట్ కమిటీ విషయం విభిన్నంగా ఉండవచ్చు కాని విదేశీ కమిటీలను కూడా మాయ చేయవచ్చు ఈ ఆడిట్ రిపోర్టు



ద్వారా కూడా చివరికి ఏమీ భైట పడకపోవచ్చు. ఎందుకంటే స్వీడిష్ ప్రభుత్వానికి కూడా తనసుతాను కాపాడుకోవడం ముఖ్యం కదా! కాని సత్యం భైట పడుతుంది. ప్రస్తుత పరిణామాల వేగాన్నిబట్టి చూస్తే, అది కొంచెం ఆలస్యం కావచ్చు మొత్తం వ్యవహారంలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం నత్త నడకతో ఎందుకు ప్రవర్తిస్తున్నదో ఇప్పుడు అర్థమవుతున్నది. మరీ ముఖ్యంగా ఆధారాలు చాలా ఎక్కువగా ఉన్న బోఫోర్స్ వ్యవహారంలో ప్రభుత్వం సాచివేతను అవలంబిస్తున్నది. ఫెయిర్‌ఫాక్స్ వ్యవహారంలో ఒక జుడిషియల్ కమిషన్ విచారణ సాగుతుండగా, జలాంతర్గాముల వ్యవహారంలో శాఖాపరమైన కమిటీ విచారణ సాగుతున్నది. ఈ విషయాలన్నీ ఇప్పుడు నీరు కార్చబడినప్పటికీ, పెద్దగా ఫలితమేమీ ఉండనప్పటికీ కనీసం ఈ విచారణలయినా ఉన్నాయి కాని ఈ మూడు వివాదాలలోను అతి పెద్దదైన, వంద కోట్లకు మించిన లంచాలతో కూడినటువంటి బోఫోర్స్ వ్యవహారంలో రాజీవ్‌గాంధీ ఇంత వరకు ఏమీ చెయ్యలేదు. ఈ వ్యవహారంలోనే స్వయంగా కాంగ్రెస్ (ఐ)కి చెందిన ప్రముఖులు లంచాలు పొందారనే ఆరోపణలున్నాయి స్వీడన్‌లోని రేడియో, ఇతర ప్రచారసాధనాలను అదుపు చేసేటటువంటి చర్యలు మొదలయ్యాయని నాకు అనిపిస్తున్నది. గత కొన్నాళ్ళుగా ఈ విషయంలో ఆ రేడియో మౌనం వహించటానికి ఇది ఒక కారణం కావచ్చు





న్యూఢిల్లీ లేఖ

ఫెయిర్‌ఫాక్స్‌కు చెందిన మైకేల్ హెర్ష్‌మాన్‌ను కూడా ఇటువంటి పద్ధతిలోనే మౌనం వహింపజేశారు గత కొన్ని వారాలుగా ఆయన నుంచి ఒక్క మాట కూడా వినబడలేదు

రాజీవ్ ప్రభుత్వం ప్రస్తుతం రాష్ట్రపతి పదవి కోసం ఒక సంతృప్తికరమైన అభ్యర్థిని వెతుకుతూ ఉండి ఉండాలి. ఆయన తమ ముందు బలమైన ఆధారాలున్నప్పటికీ మరో వైపు దృష్టి సారించగల వ్యక్తి అయి ఉండాలి అటువంటి అభ్యర్థిని ప్రతిపక్షాలు కూడా ఆమోదయోగ్యమైన అభ్యర్థిగా సమర్థిస్తే అది విచారకరమైన విషయం ఎందుకంటే, ఇటువంటి విషయాలలో అందరి ఆమోదం ఉండడానికి వీలు లేని సమయం ఇది ఎందుకంటే రాజీవ్‌గాంధీ, ఆయన మిత్రులు కలిసి చేసిన పనులు మన గణతంత్ర రాజ్యాన్ని మోసం చేసి, దాని సమగ్రతను చిన్నాభిన్నం చేసేటటువంటి కుట్ర కంటే తక్కువ ఏవీ కావు. ఇప్పటికి బహిర్గతమైనటువంటి ఆధారాలతో మరే దేశంలో అయినా వాళ్ళందరినీ మూటా ముల్లె సర్దుకొమ్మని అని ఉండేవాళ్ళు 'జాతీయ' దినపత్రికలనబడే వాటి సంపాదకులు అస్థిరతా ప్రమాదం గురించి ఊహలను వ్రాయడంలో నిమగ్నం కావడం సిగ్గు చేటయిన విషయం. ఎందుకంటే, ప్రస్తుతం ఇతరులపై అస్థిరత ఆరోపణలు చేస్తున్న వ్యక్తుల నుంచే నిజమైన అస్థిరత రూపు దిద్దుకొంటున్నది

అయితే, ఆశ పూర్తిగా పోలేదు నేను ఇప్పుడే మూడువేల కిలో మీటర్ల పర్యటన నుంచి తిరిగి వచ్చాను. మన దేశంలో అత్యున్నత స్థానాలలో ఉన్నటువంటి వ్యక్తులు అతి హీనమైన మోసాలు చేసారని నమ్మని మనిషిని ఒక్కరిని కూడ నేను చూడలేదు. అయితే, నేను ఏ ఒక్క 'జాతీయ' వార్తాపత్రిక సంపాదకుడిని కూడా కలవలేదు ప్లేగు లాగే వాళ్ళకి కూడా ప్రస్తుతం దూరంగా ఉంటున్నాను □





Vaani Krishna

నిత్య నూతన సీరియల్


కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ



వేయిపడగలు

(గత సంచిక తరువాయి)

ధర్మారావు మాటాడక భోజనము చేసి లేచి పోయెను. చావడిలో మంచము వేసికొని పండుకొనెను. ధర్మారావు తాత సోమన్నగారు తన కుమారునకు పెండ్లి కాదేమోనని మొదట దిగులు పడుచుండెను. రామేశ్వరశాస్త్రి గారు దేశము లన్నియు తిరిగి పలనాటి సీమ నుండి ఒక సంబంధము తెచ్చి ఎట్లయిన నేమి పెండ్లి చేసెను. తరువాత చాల నాళ్ళదాకా సంతానము కలిగినది కాదు దాని కొఱకు కొడుకుకన్న తండ్రియే ఎక్కువ తపించెను గంగాధరము గారి భార్య నాగమ్మ ఆమె నాయకురాలంతది మనిసి మోటు 'అజానుబాహు వయిన మనిషి నల్లని దేహచ్ఛాయ. నాగరికత అన్నది లేదు. నువ్వుగింజ బయటకు పోనీదు. ఆమె కాపురమునకు వచ్చిన తరువాత పది ఏండ్లకు ఒక ఆడ శిశువు కలిగెను. సోమన్నగారు మగశిశువు కానందుకు చాల దుఃఖించెను ఆ శిశువుకు మూడేండ్లు వచ్చెను. తరువాత మఱల ఇంకొక ఆడ శిశువు కలిగెను సోమన్న యీ సారియైన మగ శిశువు గలుగలేదను దుఃఖముచేత పుట్టిన పసిపిల్లలను వాకిట కూర్చుండి తెగ తిట్టి పోసెనట! సోమన్న మిక్కిలి వృద్ధుడయ్యెను. పెద్ద పిల్లకు నాలుగేండ్లు వెళ్ళి అయిదవయేడు వచ్చినంతనే ధర్మారావును చేసికొమ్మని రామేశ్వరశాస్త్రిగారి ప్రాణము తీసెను. "నేను ముసలివాడ నయినాను. మనుమడు కలుగుటయు వానిని చూచి శాంతముగా చచ్చిపోవుటయు దేవుడు నా మొగమున వ్రాయలేదు. సరే! ఈ పిల్లకైనను ముడిపెట్టి చూచి చచ్చిపోవలెనని ఉన్నదని రాపాడెను. "నీ కొడుకున కెక్కడో గొప్ప సంబంధము చేయవలయునని ఉన్నది కాబోలు, నీకువలెనే లక్షాధికారిని తెచ్చినను కలిసిన సంబంధమువంటిది ఎప్పుడునుకాదు" అని సాధించెను "ముసలిముండకొడుకుమీద నామీద నీకు దయ లేనందుకు చెప్పవలయును. ఏమో నీకును గంగాయికిని భేదములేదనుకొన్నాను. ఇంక నీ ఇష్టము" అని బతిమాలెను. ఇంట సావిత్రమ్మ గారు కూడ బలవంతపెట్టిరి. చివరకు రామేశ్వర శాస్త్రిగారు ఒప్పుకొని పదునొకండు సంవత్సరముల వయసు గలిగిన ధర్మారావునకు ఐదేండ్ల అరుంధతికి వివాహము చేసిరి. పెండ్లి అఖండముగా జరిగెను. కృష్ణమనాయడు స్వయముగా రంగాపురము పోయి వధూవరులకు వేయి రూపాయలు కట్నము చదివించెను. శాస్త్రిగారు పెండ్లికి అయిదాఱువేల రూపాయలు వ్యయము చేసిరి. బ్రాహ్మణ సంభావన అమోఘముగా జరిగెను. అధ్యయనము పూర్తిగా చేసినవారికి నవరసులిచ్చెను. రూపాయ చచ్చు సంభావన. పెండ్లిపీటమీద అరుంధతి కూర్చుండ లేకపోయినది. అర్భనాకారపు పిల్ల. చూచుటకు మూడేండ్ల పాపవలె నుండెను. ఎఱ్ఱతేలువలె ఎక్కడ కూర్చుండబెట్టిన అక్కడే అత్తుకొని పోయెను. మధుపర్కములు మోయలేక పిల్ల ఏడువగా పీటలమీద కూర్చున్నంతసేపే అవి కట్టి తరువాత తీసివేసిరి. చాలాసారులు పెండ్లికూతురు లేకుండానే హోమములు అవియు జరిపిరి. ఒకరోజు సాయంహోమవేళ అరుంధతి "బావా! నిద్దర వస్తోంది" అనెను ధర్మారావు తన తొడమీద



పరుండబెట్టుకొనెను. పిల్ల నిదురపోయెను. పసివాడైన ధర్మారావునకు ఆవులింతలు వచ్చుచుండెను. ఇంతలో అమ్మలక్కలరుంధతి ధర్మారావు తొడమీద నిద్రించుట చూచి ఎంతయిన ముచ్చట పడిరి. సోమన్నకు తాను తరించినట్లే ఉండెను. తరువాత రెండు మూడేండ్లకే రామేశ్వరశాస్త్రి వ్యవహారము వ్యవహారములదాక వచ్చెను. పిల్లకు శ్రావణ పట్టీలు పంపించలేదని, నడవడులు సరిగా జరుగలేదని నాగమ్మ సాధింపులు, దెప్పులు పడలేక సావిత్రమ్మగారి ఎముకలు చిక్కిము కట్టినవి. దానికితోడు గంగాధరముగారు కూడ అగ్నికి

వేయిపడగలు

సమిధ అయినాడు కాని, ఒకప్పుడును బావమఱది పక్షముగాని, అక్కగారి పక్షముగాని అవలంబించలేదు. అరుంధతి వ్యక్తురాలయిన తరువాత బంతికి మంచి చీర పంపించలేదని మఱియొక "యాగీ!".

మొత్తముమీద మేనమామకు ధర్మారావునకు పడుటలేదు. వియ్యపురాండ్రకు పచ్చగడ్డి వేసిన భగ్గుమనును.

అంత యిబ్బందులు పడుచున్నను మేనమామ ధర్మారావున కొక దమ్మిడీ పంపించిన పాపాన పోలేదు! ఒక బస్తా బియ్యము తోలిన కలుషాన పట్టలేదు.

ఇప్పుడు కార్యము చేసికొనినచో కావలసిన సంభార మెక్కడ నుండి వచ్చును? మేనమామ చిల్లిగవ్వ రానీయడు.

ధర్మారావు చావడిలో పండుకొని యింటివంక చూచెను. దేవిడీ అంత కొంప! ఇంట తానును, తన తల్లియు, తన భార్య కూడ వచ్చినచో ఇంటిలో ముగ్గురుందురు. ఇల్లింత బావురుమనదు. అరుంధతిని చూచి తానప్పుడే నాలుగేండ్లయినది. తన తండ్రి పోయినప్పుడు వారందరు సుబ్బన్నపేట వచ్చిరి. అప్పటికి పదేండ్లపిల్ల. అటు ఇటు గిలకవలె తిరుగుచుండెను. మగనికి సిగ్గు పడెను. అతడును పితృదుఃఖము, దారిద్ర్య బాధలలో ఆమె నంతగా పరిశీలించలేదు. అప్పటికి తానుకూడ పసివాడే! ఇప్పటివరకు మరల అరుంధతి కనిపించలేదు. అప్పుడెట్లున్నదో! బక్కపలుచని ఎఱ్ఱని మొగమున సౌందర్యము తాండవించుచున్న అరుంధతి ఇప్పుడెంత బాగుండునో! మఱునిమునముతో అరుంధతి వయ్యారముల(త్రోవ. పాతివ్రత్యమునకు పెన్నిధి, మందహాసముల పేటిక, తన వద్ద నున్నట్లు తా నామె కౌగిట పూనినట్లు ఆమె వచ్చినంతనే తన ఇల్లు లక్ష్మితో కలకలలాడినట్లు ధర్మారావు భావసోపానములు కట్టెను.

కార్యము చేసికొనినచో డబ్బు కావలయును. అది ఎచ్చటనుండి వచ్చును? ఏ మార్గము తోచలేదు. ఒక ఉపాయమున్నది. అది యిదివఱకే నాలుగైదు సారులు తన మనస్సులోనికి వచ్చినను ధర్మారావు దానిని మనస్సులోనికి రాకుండ పరిహరించెను. ఆ ఊహ యిది - తన యిల్లు తాకట్టుపెట్టినచో అప్పు పుట్టవచ్చునని. ఆ పని కృష్ణమనాయని దయను తిరస్కరించినట్లగునని అతడు చాలా బాధ పడెను. "గొడ్డు వచ్చిన వేళ కొమ్మ వచ్చిన వేళ" అన్నారు. తన భార్య వచ్చిన వేళా విశేషముచేత తాను బాగుపడునేమో! ఒక వంద రూపాయ లింటిమీద తెచ్చినచో అది క్రమముగా తీర్చ వచ్చును సంకల్ప వికల్పములమధ్య గతాగతకారి అయిన అతని మనస్సు చివరకు గృహముమీద డబ్బు తెచ్చుటకే నిశ్చయపరచెను. మనసులో భావజుడు పొడసూపిన అతనికి నిద్ర పట్టినదికాదు. కోడి కూసినవేళ నిద్ర పట్టువఱ కరుంధతీ పరిష్వంగములు మనసా సహస్రమయినవి. నిద్ర పట్టినది అతడు ప్రొద్దెక్కి లేచెను. తెల్లవాఱుటతో అతని మనసు మరల మారెను. ఇల్లు తాకట్టుపెట్ట మన సొప్పలేదు. ఆ మహారాజు భార్య తన్నంత గౌరవించెను. ఆయన అత్మ తన్ను నుసరించుచునే ఉండెను ఆయన యెడల ద్రోహము చేయుటయా? రెండు మూన్నాళ్ళయిన తరువాత ఊరిలో ఒక సిద్ధాంతి దగ్గరకు యాదాలాపముగ పోయి తన కార్యమునకు లగ్నము పెట్టుమనెను. ఆయనయు పది రోజులలో లగ్నము కుదిర్చెను మాఘము వరకు ఆగినను బాగుండెడిది లగ్నము శ్రావణ శుద్ధదశమి అయ్యెను. ఇంటికి వచ్చి తల్లితో లగ్నము పెట్టించితినని చెప్పి "అమ్మా! మాఘమాసము దాక ఆగరాదా?" అనెను. తల్లి నవ్వి అప్పటి కూరకుండి సాయంతనమున రంగాపురమునకు కబురంపెను మరునాడు కబు రంపించితినని ధర్మారావుతో చెప్పెను.

ధర్మారా వాశ్చర్యపడి "వద్దంటిని కదా!" అనెను. "నీ వెప్పుడు వద్దన్నావు" అని తల్లి అనెను.

మరల మాఘము దాక ఆగుమని ధర్మారావు కబురంపెనా మామగారు మండిపోవును. ధర్మారావు మౌనము వహించెను.

ఆ నాడు సాయంతనము ధర్మారావు నాగన్న సెట్టి యింటికి పోయెను. సెట్టి కుమారుడు వేంకటరత్నము పెద్దవాడై వ్యవహారములు తానే చూచుచుండెను. పల్లియు కాశ బస్తీయు కాకున్న సుబ్బన్నపేటలో వారు వర్తక మంతయు గుత్తకొనిరి. ధర్మారావుగారు వెళ్ళునప్పటికి తండ్రి కొడుకు లిద్దరు బయట దుకాణములోననే ఉండిరి. ధర్మారావును చూచి వారిద్దరిలో ఒకరును మాటాడలేదు. కృష్ణమనాయడు బ్రతికియున్న చివరి నాలుగేండ్లును నాగన్న సెట్టి ధర్మారావునకు వంగి వంగి నమస్కారములు చేయుచుండెను. తరువాత రాజాశ్రయము పోయినంతనే ధర్మారావు ఎడల అతనికి తృణీకార భావమే వృద్ధి పొందెను, తన రాక పరిగణింపకపోయినను కార్యావసరము కొలది ధర్మారావు పోయి అచట కూర్చుండి "సెట్టిగారూ! మీతో పని ఉండి వచ్చితి"ననెను సెట్టి యేదో పని చూచుకొనుచు ఆ మాటయే వినిపించనట్లు నటించి మరికొంచెము సేపటికి "ఏమి పని" అనెను ధర్మారావు "ఒక వంద రూపాయలు కావలయును, అప్పిప్పించెదరా?" అనెను.

సెట్టి : మీ అప్పుతోనే సగము చెడినాము సగానికి సగము వచ్చినది అయినను మీ కేమి ఉన్నదని చూచి ఇమ్మందువు?

ధర్మా . అయిదు వేల రూపాయల వెల చేయు ఇల్లున్నది కదయ్యా?


సెట్టికాశ పుట్టెను. పది వేల రూపాయల ఖరీదు చేయు ఇల్లు నాయడు సరియైన ధర అని అయిదు వేలకే కాజేసెను. ఇప్పుడు మరల ఆ గృహము తన వంక చూచుచున్నట్లయ్యెను. ఇంత ఊహ మనసులో దాచి "అయినను మా వద్దనిపుడు ధనము లేదు వంద రూపాయల కిల్లు తాకట్టుపెట్టెదవా?" అనెను.

ధర్మారావు కోమటి జిత్తులకు ఒడలు మండిపోయి "తాకట్టుపెట్టెదనని నేనంటినా?" అని మనసులో అనుకొని, ఆ మాట బయటన్నచో ఈ కొంచెము పొసగుట ఎక్కడ చెడిపోవునో అనుకొని మౌనము వహించెను. కొంత సేపాగి సెట్టి "రేపు ప్రొద్దున రండి" అనెను. ఇల్లు తాకట్టుతో "నీవు" పోయి "రండి" అను గౌరవపదము వచ్చినదని గ్రహించి, డబ్బు వచ్చినట్లే ధర్మారావు తలచి "రేపు ప్రొద్దుననా?" అని, సెట్టి "ఊఁ" అనగా ఇంటికి చనెను. మరునాడు ఉదయమున చనెను సెట్టి యింటి వద్ద లేడు. వెంకటరత్నము "మా బాబు ఎక్కడికో వెళ్ళెను. అయినను ప్రస్తుతము దొరకదు" అనెను. ఆ మాట తండ్రి చేతనే అనిపించుకొనవలయునని ధర్మారా వచటనే ఒకటి రెండు గడియలు కూర్చుండి సెట్టి ంతకు రాలేదని వెడలిపోయెను.

సాయంవేళ రంగాజమ్మగారు సావిత్రమ్మ గారిని చూడ బోయెను సావిత్రమ్మగారికి మొదటి రోజులలో రంగాజమ్మ గారననచో పడెడిదికాదు. ఆమె లేచి వచ్చినదనియు, పాంసుల అనియు ఆమె అనుచుండెను. అట్లన్నప్పుడెల్ల శాస్త్రిగా రామెను శిక్షించుచు వచ్చిరి. తరువాత సంసారము చిక్కి రంగాజమ్మగారు చిన్న చిన్న విషయములలో సాయపడుచు వచ్చినప్పటి నుండియు ఆమెకు రంగాజమ్మగారి మీద అనుకూల్యము తోచెను. ఇప్పుడు సవతు లిద్దరు కలిసినపుడెల్ల పిచ్చిపాటి మాట్లాడుకొందురు. ఇప్పుడు సావిత్రమ్మ గారు పరులతో రంగాజమ్మగారిని గూర్చి మాటాడవలసి వచ్చినచో "మా యింటి పెద్ద కోడలు" అనియు "మా రంగాజమ్మ" అనియు చెప్పును. ఈ వేళ సావిత్రమ్మ గారు రంగాజమ్మ గారితో ధర్మారావు కార్యమనియు లగ్నము పది రోజులున్నదనియు కుఱ్ఱవానికి డబ్బుంద లేదనియు, "సెట్టి వద్ద కేమో వెళ్ళెను, ఏ

జరిగిన కథ-8 : సుబ్బన్నపేట జమిందారు కృష్ణమనాయని మరణానంతరం రంగారావుగారికి పట్టాభిషేకం జరుగుతుంది. రత్నగిరిని నెందు సభలో రంగారావుగారి పెద తల్లి కుమారుడు రామేశ్వరముగారు అవమానపరుస్తారు. గిరికను బలవంతముగా తీసుకు రమ్మని కాసా వాన్ని పంపుతాడు. గిరిక ధర్మారావు వద్దకు వెడుతుంది. ఆమె రాదని చెప్పి కాసావానిని పంపి వేస్తాడు ధర్మారావు. ధర్మారావును గురించి సభలో చర్చ జరుగుతుంది. రంగారావుగారు రామేశ్వరమును మందలిస్తారు. పట్టాభిషేకానికి పది లక్షలు ఖర్చు తేలుతుంది. ధర్మారావుపై ప్రతీకారము తీర్చుకోవాలని అనుకుంటాడు రామేశ్వరము. రుక్మిణమ్మారావుగారు కబురు పంపగా ధర్మారావు కోటలోనికి వెడతాడు. రామేశ్వరముగారికి ధర్మారావు కోటలోనికి రావడం ఇష్టం ఉండదు.

గడుసులోకం —బాబు



మయినదో" అనియు అనెను రంగాజమ్మగారు మాటాడ కూరకుండెను. ప్రొద్దు క్రుంక వచ్చిన వేళకు రంగాజమ్మగారు వెడలిపోయెను. సరాసరి సెట్టి యింటికి నడచి సెట్టిని పిలిచెను. సెట్టి "అమ్మా! యింత ప్రొద్దు క్రుంకి వచ్చితిరేమి?" అని అడిగెను. అసలు రంగాజమ్మ గారన్నచో ఊరిలో అందరకు గౌరవము. అందులో పది ఎకరముల ఆసామి! రంగాజమ్మగారు సెట్టితో "ధర్మారావు మీ వద్దకు డబ్బు కోసము వచ్చెనట కదా!" అనెను. "అవును" "ఎంత అడిగెను?" "వంద రూపాయలు." "ఆ డబ్బు క్రొత్త ధాన్యము వచ్చిన తరువాత నేనిచ్చెదను.' కావలసినచో నోటు వ్రాసి యిచ్చెదను. రేపు పొద్దున ఆయనకు డబ్బు ఇప్పించండి." సెట్టి "చిత్తము, చిత్తము" అనెను రంగాజమ్మగారు వెళ్ళిపోయెను మరునాడు ధర్మారావు మరల సెట్టి యింటికి పోయెను తండ్రి కొడుకు లిద్దరు అతనిని చాల గౌరవము చేసి కూర్చుండబెట్టిరి. ధర్మారావునకీ మార్పులో అర్థము తెలియలేదు ఇంటి మీద ఆశ పుట్టినదని మాత్రము తలచెను. సెట్టి కొడుకుతో "ఒ రేయి! ముందు శాస్త్రులుగారి పని చూడరా!" అనెను. నోటు ఇదివరకే వ్రాయించి ఉంచిరి. బిళ్ళ కూడ అంటించిరి. ధర్మారావును దస్కతు చేయుమనిరి. అతడు చేసెను. వెంకట రత్నము బిళ్ళ అణా మినహాయించి, తొంబది తొమ్మిది రూపాయల పదునేనణాలు చేతిలో పెట్టెను ధర్మారావు "మతి తాకట్టు బదులు చేయుత్తరమయినను దీసికొ" మ్మనెను. సెట్టి "చిత్తము, చిత్తము అక్కర లేదండి. శాస్త్రిగారి కుమారులు, తమరు మాట తభావతు మనుష్యులా" అనెను. ధర్మారావునకు ప్రతిపదమున ఆశ్చర్యమే తోచెను. అదియేదో సెట్టి గొప్ప యెత్తే ఎత్తెను. ఏమిటో తెలియలేదు. ఇంటికి వచ్చిన తోడనే దర్మారావు పది రూపాయలు ఖర్చు పెట్టి ఉప్పులు, పప్పులు, నేయియు తెచ్చెను తల్లి యీ పది దినములు కొడుకునకు చక్కని పోషణ చేసెను ఈ పది నాళ్ళలో ధర్మారావు, చెక్కిళ్ళు కొంచెము బయటికి వచ్చెను రేపు కార్యమనగా ధర్మారావు వీధిలోనికి పోయెను. ఆ ఊరనున్న ముసలి కమ్మవారికి, ముసలి కాపులకు, ముసలి రెడ్లకు ధర్మారావన్నచో చాల ఆదరము-శాస్త్రి సంతానమని. ఒక ముసలి రెడ్డి పదునేనెకరముల ఆసామి తొంబది యేండ్లవాడు, ధర్మారావును చూచి "మనుమడు కార్యానికి తయారవుచున్నాడే" అనెను. ధర్మారావు కొంచెము సిగ్గుపడెను. ఆ కాలపు ముసలివాండ్ర పరాచిక మొక చిత్రము. మోటుగా కూడ ఉండును. ఆ ముసలి యిట్లనెను "ఈ కాలపువారికి ఒడలిలో సత్తువ యేది? తినను లేరు, అరగించుకొనను లేరు నేను చిన్నప్పుడు మణుగు మణుగు బెల్లపచ్చు లెత్తుకుపోయి ఒక్కసారిగా తినెడివాడను. ఊచబియ్యము రెండు శేర్లు, మూడు శేర్లు ఒక బుగ్గకు వచ్చెడివి కావు. నాగలి దున్నుట మొదలు పెట్టి ప్రొద్దున మొదలు సాయంకాలము వరకు కాడి దించకుండ దున్నెడివాడను. ఈ వైపు నుండి ఆ వైపుకు గుండేరు అలాకగా దూకెడివాడను." అట్లుత దనుచుండగా కబీరా త్రోవ ఏగుచుండెను ముసలి "యిదిగో చూడు! వీడు పెద్ద వస్తాదు కదా! నా చేతికి చేయి యిమ్మను"మని చేయి చాచెను. ఇదివరకు నాలుగైదు సార్లు కబీరా ముసలివానికి చేయి యిచ్చుట, గిలగిలలాడుట అయినది అందుచేత కబీరు నవ్వుచు దూరదూరముగ పోయెను. ముసలి "అదిగో! ఆ నలుబది యేండ్ల పడుచువాడు. నేన్ను తొంబది యేండ్ల తొక్కను. చూచితివా" అనెను. ధర్మారావు "తాతా? మీ కాలపు పుష్టి మా కెక్కడి నుండి వచ్చును? జొన్నన్నము, మొక్కజొన్నన్నము, రాగులు తిన్నవారు మీరు. వరి బియ్యము తినెడివారము మేము. అసలు మేము మీయీడు వచ్చు దాక బ్రతుకుదుమా!" అనెను. ధర్మారావచట నుండి సెట్టి దుకాణమునకు వెడలి, మరునాటికి కావలసిన గుడ్డలు, వక్కలు, లవంగాలు, చిల్లర అన్నియు తీసికొనెను. ఇంటిలోనికి మరికొంత సామాను కూడ తెచ్చెను సావిత్రమ్మగారు "ఆదివారము స్వధందలము, సోమవారము నాడు జోలి" మనిషి. ఈ పదినాళ్ళలో ధర్మారావు తెచ్చిన వన్నియు ఖర్చు పెట్టెను. ధర్మారావు కొందరు బంధుగులను రమ్మని ఉత్తరములు వ్రాసెను వారును వత్తురు. కనుక ఇంటిలోనికి మూడు వీశల నేయి, తక్కిన సామాగ్రియు కొనెను. అంతయు కలసి సెట్టి కరువది రూపాయలయ్యెను. ఇంక చేతిలో ఇరువది తొమ్మిది రూకలుండెను. పదునాలుగు రూపాయలు పెట్టి ఒక నవరసు కొనెను. ఇంక బదునేనురూకలు, రెండు రూపాయల చిల్లర, రంగాపురము దగ్గరనే కనుక, మరునాడే పోవుటకు నిశ్చయించిరి. ఆ రాత్రికి ధర్మారావు అక్కలు, బావలు, పిల్లలు అందరును గూడ వత్తురు. బంధుత్వములో అతియ! వట్టియపుడు తలలు బ్రద్దలుకొట్టికొనినను అక్కర వేళ చక్కగా కలసివత్తురు.

ప్రొద్దు క్రుంక వచ్చినది. అస్తమయ వేళనైన సూర్యదేవు నంతటి వాని రాగము వదలలేదు. పక్షులు "శ్రేణుల్ కట్టి నభోంతరాళమున" పరువు లెత్తెను. వాకిటనున్న అశ్వత్థాగ్రభాగము పశ్చిమాచలము వెనుక కొదిగిన సూర్యుని జరతా తపముచే అదియు రాగమే ప్రకటించెను. దేవదాసి ధర్మారావును చూడవచ్చెను. ఆమెను దూరము నుండి చూచియే ధర్మారావుపై ఉత్తరీయమును వేసుకొని వచ్చెను ఇద్దరు దేవాలయముల వైపు నడచిరి. దారిలో ధర్మారావును మంగ చూచెను. ప్రక్కనున్న సాతి రామితో "చూచితివా మా బాబును దొర!" అనెను. మంగ తన వంకనే చూచుచున్నదని ధర్మారావునకు తెలియును కాని ఆమె అతనితో ఎప్పుడును మాటాడ లేదు.

ఇద్దరును శివసన్నిధికి నడచిరి. అన్నాలోనికి పోయెను.


చెల్లెలు ముఖ మంటపముననే నిలిచెను. స్వామి ధర్మారావు బుజము మీది నుండి దేవదాసి వంక చూచెను. తనకన్న కృష్ణుడే అదృష్టవంతు డనుకొనెను

ధర్మారావు సగము విరాగి, కాని అతనికి వైరాగ్యమెంతయో లాలసత అంత, స్వామి వద్ద నున్న పార్వతీదేవిని చూచి "ఛీ సంసారము భగవంతునికే తప్పలేదు, నాకా!" అనుకొనెను. అర్చకుడు రుద్రపాదములు తీయుటలో పళ్ళెము మ్రోగెను. ధర్మారావు తన ఊహకు భృంగిరిటుడు నవ్వెనేమో అని తిరిగి చూచెను. తరువాత వేణుగోపాలస్వామి దర్శనము చేసిరి. ఆలయము నందున్నంత సేపు స్వామి దేవదాసి వంకనే చూచుచున్నట్లుండెను స్వామికి తన యందు దృష్టియే లేదు. కొద్దిగా చీకటి పడినది. ఇద్దరు ఇంటికి మరలిరి. గిరిక నింటి దాక తెచ్చి ధర్మారావు వెనుదిరిగెను. గిరిక "అన్నా!" అని పిలిచెను. ధర్మారావు వెనుకకు తిరిగెను. గిరిక "రేపు నీ కార్యమట కదా! వదిన వచ్చిన తరువాత మాతో మాట్లాడవు కాబోలు" అనెను. ధర్మారావు "పిచ్చి పిల్లవు" అనెను. గిరిక చేతి ఉంగరము తీసి "యిది ఒదినెగారికి నేనిచ్చితినని యిమ్ము!" అని యిచ్చెను.

ఆఱవ అధ్యాయము

మరునాడు ప్రొద్దున రంగాజమ్మగారి పొలము చేయుచున్న కాపు కట్టిన సవారిబండిలో, ధర్మారావు తల్లితో అక్కగార్లతో రంగాపురము చేరెను. బావమరదులు తానును నడచిపోయిరి. పెత్తనమంతయు పెద్ద బావగారు సూర్యనారాయణగారు చేసిరి. ధర్మారావు డబ్బు మిగిలిన దతని చేతిలో పెట్టి నడుపు మనెను. మధ్యాహ్నము పీటల మీద కూర్చుండు వరకు రెండు జాములయ్యెను. గంగాధర సోమయాజులుగారి జ్ఞాతులా ఊర ఉండిరి. వారిలో వారికిపడదు. పిలుపులో సాగలాగించుకొనుటలతో ప్రొద్దెక్కెను. చివరకు ఎట్లో సాగెను.

మధ్యాహ్నపు చీర పదునేను రూకలు పెట్టికొన్నది. కాని ఆ చీర నాగమ్మగారికి నచ్చలేదు ధర్మారావునకు



విశ్వనాథ పాఠం

పాంసుల = వ్యభిచారిణి

అనుకూల్యము = అనుకూలత

అశ్వత్థము = రావిచెట్టు

జరఠాతాపము = సాయంకాలం ఎండ

అష్టమచంద్రుడు

నైధనతార = పడకపోవుట

లేమి = లేనితనము

వేయిపడగలు


పెట్టిన బట్టలు నాల్గు రూపాయలు చేయవు. "మా పిల్ల ఒక నాడెతిగినదా? ఒక పట్టు చీర అయినను గతిలేదు. ఇంతకును వలదన్న కొలది అప్పకొడుకని యిచ్చి దాని గొంతు పిసికి"రని నాగమ్మ తన దుష్టతనము వెడల గ్రక్కెను. సావిత్రమ్మగా రూరకుండలేదు. "మాకు గతి లేక మీ పిల్లను చేసికొనలేదు. కావలినని మీ రేడ్చిననే చేసికొన్నాము. బంగారము వంటి చీర తెచ్చినను తృప్తిలేదు. సుబ్బన్న పేటలో అందరు చూచి చీర బాగున్నదమ్మా అన్నారు." అన్నది.

పొగ రాజి రాజి మండినది. సోమయాజులుగారు అటు ఇటు చెప్పక ఊరకుండిరి. సావిత్రమ్మ చివరకు కొడుకుని పిలిచి "రారా! నాయనా! పోదము. కార్యము అక్కరలేదు, గిర్యము అక్కరలేదు. ఈ వెధవ మాట లెవరు పడెదరు?" అని కుమారునితో ప్రయాణ సన్నాహము చేసెను. వారు వీరు కలిపించుకొని "అట్లు పోయినచో బాగుండునా? మీలో మీరు కావలసినవారు" అని సర్దిచెప్పి ప్రయాణము ఆపించిరి. సూర్యనారాయణగారు నాగమ్మగారి దేమియు తప్పులేదనియు తన అత్తగారిదే తప్పనియు వాదించిరి. దానితో ధర్మారావునకు కష్టము వేసెను. "అవునయ్యా! పది ఎకరములున్న వారి ఎడల తప్పులుండునా" అనెను. ఎట్లయిన ఏమి? ప్రొద్దు క్రుంకినది. జాము ప్రొద్దుపోవు వరకు ముహూర్తము సమీపించినదని పీటల మీద కూర్చుండ పెట్టిరి. పగలు జరిగిన పోరాటముతో అందరకు ఎవరికి కావలసినవి వారికయ్యెను. సద్దు మణగి ఉండిరి. పానుపు మీద భార్యాభర్తలను కూర్చుండపెట్టి ముత్తయిదువలు పాటలు పాడిరి, ఆ పాటలకు, ఆ హాస్యములకు, ఆ పరాచికములకు, నవ్వులకు మితిలేకపోయెను. రాతిరి రెండు జాములు అయినది. గదిలో నుండి ముత్తయిదువులు కదలరు. తమలపాకులు చుట్టి ధర్మారావుచేత కొరికించి, అరుంధతిని కొరుకు మనిరి. ఆమె కొరుకలేదు. "పెంకితనము పనికిరా"దని వారు వీరు కోపపడిరి. అరుంధతి యేడ్వ ఆరంభించెను. బంతులాడిరి. అరుంధతి సరిగా కాసుల పేరు మరల ధర్మారావు చేతిలోనికి విసరలేదు. ఎంత చెప్పినను వినలేదు. గంధము పూయించిరి. ధర్మారా వామె చేతులకు, మెడకు గంధము పూసెను. ఆమె మొగము త్రిప్పుకొనెను. ఎవరును అరుంధతి చేత ధర్మారావునకు గంధమే పూయించలేకపోయిరి. నాగమ్మ గారు మధ్యాహ్నము పోట్లాడి ఉండుటచే ఆమె ఆ చాలునకే రాలేదు. సావిత్రమ్మగారు వచ్చియు ప్రయోజనములేదు.

అందులో ఒక ముత్తయిదువ "ఆ! ఇవ్వేళ ఈ పెండ్లికూతురు పెండ్లి కొడుకు ఎముకలు కొరికినదే!" అనెను.

చివరకు మగవారు కోపపడి స్త్రీలందరను బయటకు పంపించు వరకు రెండు జాములు దాటెను. అరుంధతి పానుపు పైని ప్రవర్తనతో ధర్మారావునకు సగ ముత్సాహము చచ్చిపోయెను. తలుపు వేసినంతనే అరుంధతి పోయి తలుపు దగ్గర నిలుచుండెను. ధర్మారావు కొంత సేపుండి రమ్మని పిలిచెను. ఆమె రాలేదు. మరికొంత సేపటికి తానే పోయి ఆమె రెక్క పట్టుకొనెను. ఆమె విదుల్చుకొని యేడ్వ ఆరంభించెను. ఇటుల గడియ రెండు గడియలు ప్రయత్నించి ధర్మారావు మరల పోయి తాను శయనించెను. కాని నిద్దురపట్టలేదు.

అరుంధతికి వివాహమయిన తరువాత రెండవ యేటనే శాస్త్రిగారి పని సన్నపడినది. , అప్పటి నుండియు వారికిని, వీరికిని అష్టమచంద్రుడు నైధన తారగా నుండెను. పిల్లకు బుద్ధి తెలిసినప్పటి నుండియు ఆమె తన భర్తను గూర్చిన మంచి మాట తన యింట వినలేదు. తన అత్తగారిని గూర్చియు, చనిపోయిన తరువాత కూడ మామగారిని. గూర్చియు భర్తను గూర్చియు నిందావాక్యములే ఆమె వినెను. పసిపిల్లలకు తమ తల్లిదండ్రుల యందే సహజాభిమానమగుట వలన వారి



కిష్టములేని వారు తమ కిష్టము లేనివారుగా అయ్యేదరు. అందులో తన కేమియు అత్తవారు పెట్టలేదని నిత్యము తల్లి ఆమె చెవిలో నూరిపోసెను. శాస్త్రిగారు పెండ్లి వేళ పసిపిల్ల అగుటచే కోడలికి నగలేమియు చేయించలేదు. నగల క్రింద వేయి రూపాయ లిచ్చెను. ఆ దబ్బు సోమయాజులు గారు వడ్డీకి తిప్పుచుండెను దానితో పొలము కొనవలెనని ఆయన ఊహ. కూతురునకు నగ లేమియు చేయించలేదు. అరుంధతికీ సంగతియే తెలియదు. తన ఒడలు నగలు లేకపోవుటయే తెలియును. అత్తవారు తనకేమియు పెట్టలేదన్న పెట్టనే లేదనుకొన్నది. దీని కంతయు ఋజువుగా అత్తవారి లేమి అందరకును తెలిసినదే! అంతటితో అయిపోలేదు. ధర్మారావు నిష్ప్రయోజకుడనియు దౌర్భాగ్యుడనియు ఆమె తండ్రియు, ఇరుగమ్మలతో పొరుగమ్మలతో మాట్లాడుచు "మాకున్నాడుగా వరహాలరాశి, మా అల్లుడు, మా అమ్మాయి అదృష్టము కొలది దొరికినాడు" అని తల్లియు సర్వదా ఆమెకు తన భర్త యందనిష్టమే పెంపొందించిరి. ఈ రీతిగా ఆమె మనస్సు ధర్మారావు ఎడల కలుషితమై పోయినది.

రాత్రి మూడు జాములయ్యెను. ధర్మారావు మరల చని, ఆమెను చేతులలో పూని బ్రతిమాలెను "ఈ రోజు వచ్చునని పది రోజుల నుండి ఎదురు చూచుచుంటిని. నాధర్మపత్ని, నా యిల్లాలు, నా భాగ్యదేవతవు అయిన నీవు వచ్చినచో నా యింట మరల లక్ష్మితాండవించునని అనుకొంటిని. నేనేమి తప్పు చేసితిని ?"

– మరికొంత సేపు కోపపడెను. "నా మాట వినకపోతివా! రేపు నేను మా ఊరు పోయెదను. నిన్ను వదలిపెట్టెదను. లోకములో మగనిని వదలిన వారు లేరా? వారికేమి? అపనిందకాక మరేమియు లేదు! ఈ బుద్ధులు నీకే పుట్టినవా? ఎవరైన నేర్పినారా? నా అదృష్టము కొలది దొరికితివి"

– కొంత సేపు విసుగుపడెను, "ఇంతకు నా అదృష్టమిట్టిది రత్నాల రాశి వంటి దానవు నీవు నా దానవనుకొన్నాను. ఏడ్చుచు ఏరువాక సాగిన కాడిమోకులు దొంగలెత్తుకొని పోయినారట. అట్లున్నది నా స్థితి."

– కొంత సేపు బెదరించెను. "నా చేతిలో దెబ్బలు తినెదవు, నేనసలు చెడ్డవాడను. నాకు కోపము వచ్చినదా, నా యొడలే నాకు తెలియదు. ఇంతకు మంచిగా నా మాట వినుము. లేకపోయిన చెడిపోయెదవు, జాగ్రత్త!" – కొంతసే పామెను తిరస్కరించెను. "మీ తల్లిదండ్రుల బుద్ధు లిచటికి పోవును! మా నాయనగారు వీరిని బాగు చేసినందుకు వీరు మా మీద నేడు కక్షలు కట్టిరి. బిచ్చమెత్తుకొనుచున్న వీరితో మా తాతగారు సంబంధము చేసి వీరిని పైకి తెచ్చినందుకు వీరు మాకు నేడు మేకులయినారు. నీవు వారి కడుపున పుట్టలేదా? ఆవు చేనిలో మేసిన దూడ గట్టున మేయునా?" (ఇంకా ఉంది)

కబీరు భావాలు : ఆరుద్ర బట్వాడా




బాట – మాట

సకల సంభారముల నిచటే
సంతరించుట చాల మంచిది
ఎదుటి మార్గము ఎగుడు దిగుడులు
కుదుపు పయనము ముందరున్నది.

అంగడన్నది లేని తావున
అమ్మువాడూ లేని చోటున
అమర సౌఖ్యం కొనుక్కొనుటకు
ఎంత త్రొక్కిడి? ఎంత త్రొక్కిడి!

రంగు నుండే రంగు పుట్టును
రంగులన్నీ ఒకటి నిక్కము
జీవి జీవన వర్ణ మేమిటి?
చేతనైతే చిక్కు విప్పుము.

మనసు భద్ర గజమ్ము లొంగదు
మదము తిప్పే చోట్ల తిరుగును
చేయునేమిటి మావటీడిక
చేత అంకుశమైన లేకను.



చాల ఎక్కువ ఘూల్యమౌటను
శబ్దమును కొనువారె లేరట!
ధరను యివ్వక సరుకు దక్కదు
కనుక దారిని సాగిపోదురు.

బాట, పాపము!, ఏమి చేయను?
బాటసారులు గమ్య మెరుగరు.
దారి తప్పు ఎడారిలో పడి
వారు వేరు ఎడారి తొక్కిరి.

గుచ్చుకొన ఎడబాటు బాణము
గుండెగాయము మాన జాలదు
ఏడ్చి ఏడ్చుచు చచ్చిపోదువు
హీన స్వరముతొ తుదకు లేతువు.

శంక జగతిని పగుల గొట్టును
శంక నెవరూ చితుక గొట్టరు
శబ్దమర్మము నెరుగువాడే
శంక సాంతము యిడియగొట్టును.

నన్ను తెలిసిన వారలెవ్వరు?
నాకు అలనా డొకడె తెలియును
లోకరీతులు, వేదగీతులు
నాకు పట్టవు, లక్ష్యపెట్టను.

కాగితమ్ము సిరాల ముట్టడు
కలము నెపుడూ చేత పట్టడు
నాల్గు యుగముల గొప్పచాటును
నాల్కతో నె కబీరుదాసుడు.

– ఆరుద్ర

నీరసంగా కళ్ళు తెరిచింది అలేఖ్య

ఒకటి.....

రెండు.....

మూడు.....

నాలుగు.....

ఇకచాలు–జైలు ఊచలు లెక్కబెడుతూ ఆపింది. ఇక నాలుగు.....నాలుగే రోజుల్లో అందాల రబ్బరు బొమ్మలాంటి చిన్నారిబాబు....బాబా? పాపా?.... ఊహూ భగవంతుడు తన కోరిక మన్నించి తనకి ప్రసాదించిన వరం.....బుల్లిబాబు పుట్టి తన వెచ్చని పొత్తిళ్ళలో ఆడుకుంటాడు.

బాబు ఎలా వుంటాడో?

అందంగా ఉంటాడా?

ఏమో!

బాబు తండ్రి ఎవరో తనకి తెలిస్తేగా!

తను కోరుకున్నదల్లా ఒక్కటే–అమ్మ కావడం!!

అంత నీరసంలోనూ ఉప్పెనలా నవ్వు ముంచుకొచ్చింది అలేఖ్యకు.

స్కూలులో చేరేటప్పుడు బాబు తండ్రి పేరు ఏం రాయిస్తుంది?

ఆ! దేవుడిపేరు వ్రాయిస్తే?

ఏమని రాయించినా తనెలాగూ సంఘ పరిత్యక్తే.

అరె! జరిగిందంతా మరిచిపోయి యిలా పిచ్చిగా ఆలోచిస్తోందేమిటి? బాబు పుట్టగానే తనని ఈ చట్టం బ్రతకనిస్తుందా?

ఏడుపొచ్చిందామెకు.

తనని అమ్మని కానీకుండా ఎంతమంది ప్రయత్నించారో? అయినా తన ప్రాణాలన్నీ ఒడ్డి బాబుకోసం ఎంతగా పోరాడింది? ఈ చట్టాన్నికూడ ఎదిరించి నిలిచింది.

బాబు పుట్టాక మృణాళిని అక్కలా తనూ వాడి ఒళ్ళంతా ముద్దులతో. ముంచెత్తి......గట్టిగా తన గుండెల కదుముకుంటుంది. వాడు తన చిట్టిచిట్టి పాదాలతో గుండెలమీద తంతోంటే వాడి లేత గుప్పెళ్ళని ముద్దాడుతూ......

తన గుండెల్లోంచి అమృతాన్ని పొంగించి...... వాడిని చిరంజీవిని చేస్తుంది

మళ్ళీ ఆమెను వరదలా దుఃఖం ముంచెత్తింది.

వీళ్ళందరికీ తన బాబుమీద ఎందుకింత కక్ష?

తన బాబు ఎక్కువకాలం బ్రతకడని ఎందుకబద్ధాలు చెప్తున్నారు?

వీళ్ళు. ఈ మనుషులు తనని మోసంచేస్తున్నారు. తన బాబుని కడుపులోనే కరిగించెయ్యాలని ప్రయత్నించలేదూ?

ఆమె చెంపలమీదుగా కన్నీర్లు ఒలికి గుండెల్లోకి ఇంకిపోతోంది.

జరిగిందంతా అస్పష్టంగా కదుల్తోంది..... కళ్ళముందు

అలేఖ్య!!!

ఈ పేరు ఎవరు ఎప్పుడు పెట్టారో తనకి తెలియదు. బహుశా తనని ఈ నరకంలోకి అమ్మేసిన మనిషి పెట్టిందేమో!

అలేఖ్య .. అంటే... .. వ్రాయబడ నిది .... అని అర్థమట.. ఒకసారి తన పొందుకోరి వచ్చిన రసికుడొకడు తన పేరును మెచ్చుకుంటూ చెప్పాడు

ఉప్పెనలా నవ్వు .

అంటే. ఇంత చరిత్ర వ్రాయిస్తున్న తనకీ పేరు

ఎప్పుడు ఎలా వచ్చిపడిందో ఆ నరకంలోకి .

తెలిసీ తెలియని వయసులో .... తాటకి ఆ రాక్షసికి తను పెట్టిన పేరు అదే... తాటకి.... పాలు మీగడలతో తన బంగారు దేహానికి వన్నెలు తెస్తూంటే......తన తలకట్టును పట్టుకుచ్చులా పెంచుతూంటే..... "ఎంత ప్రేమో" అని మురిసిపోయింది.

కాని....

బలిపశువును కూడా జాతరకి ముందు అలాగే మేపుతారని తనకి తెలియదు.

మృణాళిని అక్క ఎప్పుడూ విచారంగా అంటూ ఉండే మాటలు చాలకాలం వరకూ తనకి అర్థమయ్యేవికావు

"అలేఖ్యా! నువ్వు ఏ రాజ వంశంలోనో పుట్టి వుంటావే! నీలాంటి సుకుమారిని... సౌందర్యరాశిని ... బంగారు తల్లిని ఈ తాటకి....... నరరూప రాక్షసులకు ఆహారంగా వేస్తుందే . ..."

మృణాళిని అక్క ఎక్కువ అందంగా లేకపోయినా ఆమె మనసు ఎంతో అందమైనది. ఆ మనసుపడే క్షోభ తాటకి కెలా తెలుస్తుంది?

అందుకే అక్కకి పుట్టిన పిల్లలు మటుమాయమయ్యేవారు

రెండుసార్లు

మృణాళినికి పుట్టిన బాబు లిద్దరూ పది రోజులకే మాయమయ్యారు. గుండెలవిసేలా అక్క ఏడుస్తూంటే తాటకి నానా తిట్లూ తిట్టేది వాతలు పెట్టేది–కనిపించని చోట.

"వాళ్ళు ఆడపిల్లలయినా బాగుండేదే అలేఖ్యా! మగపిల్లలు వృత్తికి పనికిరారని–తిండి దండగని–చంపించేసిందే!" మృణాళిని ఏడుస్తూ చెప్పిన మాటలు పదునైన బాకుల్లా తన మనసులో గాఢంగా నాటుకున్నాయి.

తనని రొంపిలోకి దింపాక.....

బాగాగిట్టుబాటవడం చూసి . ..

తాటకి ప్రేమ మరీ ఎక్కువైంది.

అదే తనపాలిట శాపం అయ్యింది.

మాతృమూర్తి అయితే తన అందం పాడవుతుందని .. తాటకి తనపట్ల తీసుకునే జాగ్రత్తలు తనకి ఆమెమీద కక్షను పెంచాయి.

అయినా తల్లి కావాలని తనకెందుకింత తపన?

ఏమో?

ఆ కోరిక బీజం ఎప్పుడు పడిందో?

అందుకే తను పెద్దమ్మను మోసంచేసింది

నెల తప్పినట్టు తెలియకుండా తనెన్నిపాట్లు పడినా .. జాగ్రత్తలు తీసుకున్నా ..తాటకి పసిగట్టేసింది.

తన కడుపులోని బాబుని విచ్ఛిన్నం చెయ్యాలని కుట్ర పన్నిన తాటకిని . ఆ మాయలాడిని తన జీవితాన్ని అరచేతిలో కీలుబొమ్మలా ఆడిస్తున్న ఆ వంచకిని.... తన శరీరంతో బంగారు మేడలు కట్టుకోవాలని తపించిపోతున్న రాక్షసిని

కసితీరా.. ...

కసికసిగా

పొడిచి పొడిచి చంపింది

చిక్కని ఎర్రని రక్తం.

ఆశ్చర్యంతో ప్రాణభయంతో నోరు తెరుచుకునే బిగుసుకుపోయిన తాటకి దేహం చూసి కళ్ళుతిరిగి పడిపోయింది

దుష్టశిక్షణ చేసి ఎందరో ఆడపిల్లల జీవితాలకు బంధవిముక్తి కలిగించినందుకు తనని అభినందించాల్సిన చట్టం. తనలాంటి వాళ్ళను నాశనం చేస్తున్నదని తెలిసినా.. తాటకిని ఏమీ చెయ్యని చట్టం..

"ఒక మనిషిని ఉద్దేశపూర్వకంగా చంపడం నేరం"–అంటూ ఈ ప్రపంచంముందు నేరస్థురాలిలా నిలబెట్టింది

"సెక్షన్ 302 ఐ. పి. సి ప్రకారం ఉద్దేశపూర్వకంగా దారుణంగా పంకజాన్ని చంపిన ముద్దాయి అలేఖ్యకు ఉరిశిక్ష విధించడమైనది కాని ముద్దాయి గర్భవతిగా వున్నందున శిక్షను ప్రసవానంతరం వరకు వాయిదా వేయడమైనది". .

మళ్ళీ తెరలు తెరలుగా నవ్వు.... ఎప్పుడు?

తనని మెడికల్ టెస్ట్ చేసిన డాక్టర్–

"మైగాడ్! ఈమెకి ఎయిడ్స్. ...గర్భవిచ్ఛిత్తికి అంగీకరిస్తుందేమో కనుక్కోండి .....ఒకవేళ బిడ్డ పుట్టినా బ్రతకడం కష్టం .. ...బ్రతికితే పసికందుకి కూడా ఎయిడ్స్. ..." అన్నప్పుడు!అయినా– తను ఎవరిమాటా లక్ష్యపెట్టలేదు

చిన్నారి బాబుతో "అమ్మా" అనిపించుకోవాలనేగా హత్యకూడ చేసింది. అటువంటిది బాబును కళ్ళారా చూసే అవకాశమే లేకుండాచేస్తానంటే..... తన ప్రాణంలో ప్రాణాన్ని..... కరిగించి వేస్తానంటే ఒప్పుకుంటుందా? తన జీవితం ఎలాగూ నెలల్లోనే వుంది.

ఎంత ఆపుకున్నా రెండు కన్నీటి బొట్లు చెంపల మీదుగా జారిపోయాయి తను రంగువెలిసిన బొమ్మ. .. మళ్ళీ కొత్త రంగుపులుముకుని తళతళలాడాలని కోరుకోవడంలేదు కాని ఇదేమిటి??

ఎయిడ్స్.......

ఏ మహానుభావుని పుణ్యమో

ఉరిశిక్ష పడకపోయినా తనెలాగూ బ్రతకదన్న మాటేగా...

ఆ భయంకర రోగం గురించి తమకందరికీ క్షుణ్ణంగా తెలుసు

దానిగురించి మొదట తెలిసిన రోజున.... మృణాళిని..... శారద తను చిగురుటాకుల్లా ఒణికిపోయారు.

ఏమో క్రిములు తమ నరనరాల్లో జరజరా



పొకుతున్న జుగుప్సానుభూతితో...... ఎన్నో రోజులు... నిద్రపోలేదు అప్పట్లో......

కాని....

నిజంగానే తనకా వ్యాధి వస్తుందని తెలిస్తే....... అమ్మ కావాలని కోరుకునేదేనా?

ఎందుక్కాదు?

తన జీవితం క్షణాల్లోనే ఉందనీ–చిన్నారి బాబును కళ్ళారా చూసి....

ఆ లేత చెక్కిళ్ళు తడిమి.....

వాడికి అమృతం పంచి.....

ఎంత ముద్దులు మూటకడుతున్నాడో బాబు?

అయ్యో పసివాడిని ఎంత నిర్దాక్షిణ్యంగా లాక్కుంటున్నారో పోలీసులు.....

అన్నట్టు వ్యాధి నయంచేస్తే తప్ప ఉరితియ్యకూడదటగా– మరి ఈ వ్యాధికి చికిత్సలేదుగా–

ఈ చట్టం ఏం చేస్తుందో?

తన ప్రాణం కాపాడి....తన ప్రాణం తీస్తుందా?

తెరలు తెరలుగా నవ్వు.....

అమ్మో......

తెరలు తెరలుగా నొప్పి.....

తను చచ్చిపోతుందా?.... కాదు... తన బాబు... పోలీసులు......

అలేఖ్య రెండు చేతులూ పొట్టను గట్టిగా అదుముకుంటున్నాయి. బాధ తట్టుకోలేక.....

ఆమెకి స్పృహ తప్పింది.

"పెయిన్స్" గార్డు పరుగు.....

....

అరుగంటలసేపు అలేఖ్య ఆశల పంటను బయటకు తీసేందుకు డాక్టర్లు చేసిన ప్రయత్నం ఫలించింది.

కాని........

అందరికీ అలేఖ్య ప్రాణం క్షణాల్లో వుందని తెలిసింది. బాబును చూడడంకోసం ఆమె తెగించి మృత్యువుతో పోరాడుతోంది.

"బా......బు......" అతి ప్రయత్నంమీద రెండక్షరాలు ఉచ్చరించి కళ్ళు తెరిచేందుకు విశ్వప్రయత్నం చేస్తోంది అలేఖ్య.

డాక్టర్ హృదయం కరుణతో కరిగిపోయింది. చిన్న మృతదేహాన్ని...... ఆమె అరు నెలలుగా ఎదురు చూస్తున్న కలల పంటని..... పొత్తిళ్ళలో తీసుకొచ్చి.....ఆమె ప్రక్కలో పడుకోబెట్టాడు.

గాలిలో తడుముకుంటున్న......... ఆమె చేతిని బాబువైపు తిప్పాలని ప్రయత్నించాడు.

కాని.......

అలేఖ్య...... చెయ్యి–మధ్యలోనే క్రిందకి వాలిపోయింది.

ఆ రంగు వెలిసిన బొమ్మ...... హృదయాన్ని ఛేదించుకుని....... ఆమె ప్రాణం..... అనంత వాయువులో లీనమైపోయింది.

అయినా.....

ఆమె కళ్ళు ఎవరినో చూడాలని తపించి పోతున్నట్టు ఆశగా తెరుచుకునే ఉన్నాయి. ఒకప్పుడు మీనాల్లా చంచలంగా ఎగిరెగిరిపడి కదులుతూ........ రసికుల్ని....... కకావికలు చేసి....... వెర్రెక్కించిన కళ్ళు........ □

విశాఖపట్నం మానసిక వైద్యశాల

మానవుని మనస్సుని పుష్పంతో పోలుస్తారు. ప్రాకృతిక ఒడి దుడుకులకు, సామాజిక కాలుష్యానికి, పారివారిక ఘర్షణలకు, బంధువుల మితిమీరిన పీడింపుకు, ఆత్మీయులనుకున్న వారు చేసే మోసాలకు దగాలకు, దుర్భాషలకు, అన్నింటికి మించి త్యాగానికి ఫలితంగా తృణీకారంతో పాటు ఊహించని భావించని అపకారం సంభవించినపుడు, జీవితంలో అనవసరపు ఊహలు అల్లుకొని అవి ఫలించనపుడు సున్నిత మనస్కులు తట్టుకోలేక మానసిక క్షోభకు గురయి విలవిల్లాడి మానసిక వైకల్యానికి గురవుతారు ఒక్కోసారి ఆ వైకల్యాన్ని సుకుమారమైన మనస్సు భరించలేక కొంచెం నలతపడి, భ్రాంతికి లోనయి ఆందోళనకు గురవుతుంది అప్పుడు ఆ వ్యక్తి సాధారణ దూరంగా, సాగర తీరంలో 50 ఎకరముల విస్తీర్ణంలో వివిధ లతానికుంజములు అనేక వృక్ష జాతుల సతత హరితజాలంతో, వివిధ జాతుల పుష్పముల పరిమళలహరులతో, దూర దూరంగ నిర్మించబడిన ప్రశాంత విశ్రాంత కుటీరములతో ఎంతో హాయిగా ఉంటుంది ఈ వైద్యశాల

ఈ ఆసుపత్రికి 130 సంవత్సరముల చరిత్ర ఉంది. ఇది మొదట ఫ్రెంచివారి జైలు తర్వాత కొంత కాలం విజయనగర రాజుల పశువులశాలగ ఉండేది ఆ తర్వాత ఇది మానసిక వైద్యశాలగ రూపొందింది మొదట 92 రోగులతో మొదలయిన ఈ వైద్యాలయం నేడు 300 పడకలతో, 350 మంది రోగులకు సేవ చేయగలిగేటంతగా పెరిగింది ఇక్కడ రోగి మెల్లగా పూర్వస్మృతని పొందుతాడు. కొంతకాలం జరిగాక, అతను పూర్వం ఏవి పనులు చేసేవాడో స్మృతిలో మెదిలి, మరెవ్వరి ప్రమేయం లేకుండ ఆయా పనులు తన సంకల్పంతో చేయడానికి ఉద్యుక్తుడౌతాడు.

అప్పుడతనిని "భరద్వాజ" యూనిట్‌కు మార్చుతారు ఇందులో నాలుగు విభాగాలున్నాయి ఇక్కడ రోగి పూర్వస్మృతిని పూర్తిగ పొంది మామూలుగానే వ్యవహరిస్తుంటాడు నూలు వడకుట, వస్త్రం నేయుట, బట్టలు కుట్టుట, తాపీపని, తోటపని, బొమ్మల తయారీ, రంగులు వేయుట, అల్లికలు మొదలయిన అతని వృత్తి లేక అభిరుచిని బట్టి తోచిన పనులు చేస్తుంటాడు అప్పుడతనిని మానసిక వికాసానికి గాను, మిగతా



రోగిని పరీక్ష చేస్తూ, వైద్య విద్యార్థులకు వివరిస్తున్న డాక్టర్ జయా నాగరాజు



సాంస్కృతిక ప్రదర్శనలు

సమాజానికి అతీతంగ ఉండి, వికృత వాతావరణాన్ని సృష్టించుకొని, సతత ఆందోళన– భయభ్రాంతుల మధ్య అశిష్ట వచన ప్రయోగం చేస్తూ వెకిలి చేష్టలు చేస్తూ ఉంటాడు. దీనిని మతిభ్రమణం అంటారు.

పై ప్రవర్తనను సానుభూతిపరంగ అర్థం చేసుకోలేని బంధువర్గం భూత ప్రేత పిశాచ పీడితంగానో, నటనగానో భావించి ఆ మతి భ్రమించిన వ్యక్తిని నానా హింసలకు గురి చేస్తారు. అప్పుడు ఆ వ్యక్తి మనస్సు మరి కొంత వికటించి వ్యాధి ముదిరి నిజంగా పిచ్చివాడయినప్పుడు, చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టు "మానసిక వైద్యశాలకు" తరలించి శరణు వేడతారు

దేశ వ్యాప్తంగా ఉన్న వైద్యశాలలను పోల్చి చూస్తే విశాఖపట్నంలో గల మానసిక వైద్యశాలకు చాల ప్రత్యేక ప్రాతినిధ్యం, వైవిధ్యం ఉంది. కారణం పది సంవత్సరాలుగా సూపరింటిండెంట్‌గా పని చేస్తున్న డాక్టర్ జయానాగరాజు అని చెప్పవచ్చు'

నగరంలో సహజంగా ఉండే రణగొణ ధ్వనులకు

వివిధ యూనిట్లు

ఇక్కడ సూపరింటిండెంట్‌తో సహా 7 గురు డాక్టర్లు, 15 నర్సింగ్ అసిస్టెంట్లు ఉన్నారు. అత్యంత పరిశీలనాత్మక రీతిలో మానసిక పరిణామ విధానంతో ఆసుపత్రిని కొన్ని యూనిట్స్‌గ విభాగం చేశారు.

మానసిక వికటోన్మాద ఘీంకారరవములతో ఊగిసలాడుతూ పట్టు వీలుకాని రోగులను మొదట "దుర్వాస" యూనిట్‌లో ఉంచుతారు. అనవసర ప్రేలాపన, కోపతాపాలు, అరుపులు, పెడబొబ్బలు, ఉన్మాదం కొంత ఉపశమించాక రోగిని "విశ్వామిత్ర" యూనిట్‌కు మారుస్తారు.

విశ్వామిత్రలో రోగి క్రమంగ తన పూర్వస్థితికి వస్తుంటాడు అప్పుడు అతనిని జాగ్రత్తగా పరిశీలిస్తూ, అతని మనస్సు ఏమాత్రం నొవ్వకుండా చూస్తుంటారు కొన్ని రోజుల అనంతరం రోగి మౌనంగా ఎక్కడో వేరే ధ్యాసలో ఉన్నట్టుంటాడు

పిదప అతనిని "వశిష్ఠ" యూనిట్‌కు మారుస్తారు. ఇందులో మూడు భవనాలున్నాయి మరి కొందరితో కలిపి ప్రకృతి విహారానికి గాను, సముద్ర తీరానికి లేక మరెక్కడికయినా తీసుకు వెళతారు. కొందరు చక్కని చిత్రలేఖనం చేస్తే, మరికొందరు కమ్మని గానలహరులతో వాతావరణాన్ని ఆహ్లాదపరుస్తారు. సినిమా, టి వి ప్రదర్శనలుంటాయి కొందరు ఆటలు ఆడతారు. పఠనాభిలాష గలవారికి మంచి గ్రంథాలయం ఉంది కొన్ని ప్రత్యేక సందర్భాలలో రోగులే (నయమయ్యాక) సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ఇస్తుంటారు.

చిన్న పిల్లలకు "ధృవ", మాదక ద్రవ్య సేవన బానిసలై మతిచలించిన వారికి "భార్గవ", మేధావులయిన వారికి 'బృహస్పతి' యూనిట్లు ప్రత్యేకంగా ఉన్నాయి స్త్రీలను మైత్రేయి, అరుంధతి యూనిట్లలో ఉంచుతారు. హత్యలు, దోపిడీలు, పెద్ద నేరాలు చేసి, మతి చలించిన వారిని (చలించినట్టు ప్రవర్తించే వారిని) "శ్రీ కృష్ణ" యూనిట్‌లో ఉంచుతారు రోగులు హాయిగా విహరించటానికి నందనవనం, బృందావనం చక్కని



మెల్లగా పూర్వ స్మృతిని పొందుతున్న రోగులు



కుట్లు, అల్లికలు, బొమ్మల తయారీ

•ఉద్యానవనాలున్నాయి.


వైద్య విధానం

మానసిక రోగుల్లో అధికంగా పురుషులే కన్పిస్తారు. కారణం సామాజిక ఒడి దుడుకులు వీరిపై ఎక్కువగా ఉండి మానసిక ఘర్షణ ఏర్పడుతుంది. పురుషులు, స్త్రీల రుగ్మత నిష్పత్తి 5:2 ఉంటుంది.

డాక్టర్లు, నర్సింగ్ అసిస్టెంట్లు రోగిని సహజ విధానంలో ఓదార్చటం, వ్యక్తిగతంగ- సామూహికంగ మానసిక ఆరోగ్యానికి వికాసానికి పరివర్తనకు తగిన విధంగ మసలుకోవడం, రోగిని వివిధ ప్రతికూల వాతావరణాల నుండి మార్చడం, మందులు వాడడం, ముఖ్యంగా మనస్సు తిరిగి పూర్వపు సౌకుమార్యం పొంది స్పందన కలిగేట్లు చూడడం చేస్తుంటారు. ఎవ్వరినీ, ఎన్నడు ఇబ్బంది పెట్టే విధంగ వ్యవహరించరు.

రోగులకు ఉదయం అల్పాహారం, కాఫీ, మధ్యాహ్నం భోజనంలో కూరలతో పాటు మాంసం, పెరుగు, పళ్ళు; సాయంకాలం టీ, రాత్రి తిరిగి భోజనం ఇస్తారు. మందులు, భోజనం దగ్గర నుండి రోగులకు అయ్యే ప్రతి ఖర్చు ప్రభుత్వం భరిస్తుంది.

చికిత్స పొందిన రోగి ఒకటిన్నర నెలల నుండి రెండు నెలల లోపు పూర్వస్మృతిని పొంది ఇంటికి తిరిగి వెళ్ళవచ్చు. కాని ఇంటికి వెళ్ళాక లోగడ జరిగిన ఘర్షణలు జరగకుండ బంధు వర్గం మసలుకోవాలి. అతనికి ఇష్టంలేని పనులు చేయటం, చేయించటం కూడదు. ఇష్టంలేని వ్యక్తులు దూరంగ ఉండడం చాలా అవసరం. రెండు సంవత్సరముల వరకు ప్రతి నెల వచ్చి రోగిని పరీక్ష చేయించుకొని మందులు విధిగా వాడాలి. అశ్రద్ధ



15 సంవత్సరముల నాడు రోగులను ఖైదీలలాగున గదులలో పెట్టి తాళం వేసేవారు

చేస్తే తిరిగి వ్యక్తి మానసికంగ చపలుడయి పోతాడు.

విశాఖపట్నం ఆసుపత్రి ప్రత్యేకతలు

సహజంగ ప్రతి వైద్యశాలలో రోగులు అక్కడ ఇవ్వబడే బట్టలు ధరించి, జైలులో లాగ తమ తమ గదుల నుండి బయటకు రాకూడదు. కాని విశాఖపట్నంలో గల ఆసుపత్రి పైరెండు విధానాలకు అతీతంగ ఉంటుంది.

రోగిని మానసికంగ పరివర్తన తీసుకు రావడానికి మనం ఇచ్చే దుస్తులు కొంత ప్రతిబంధకం కావచ్చు. అలాగే వారి జీవితాలను గదులకే పరిమితం చేస్తే మరికొంత మానసికాందోళనకు గురి కావచ్చు. కనుక ప్రకృతిపరంగ వారి మనస్సు ఆహ్లాదంగ ఉండాలంటే, రోగులు తమ స్వంత బట్టలే ధరిస్తారు. బట్టలు లేనివారికి ఆసుపత్రి వారే ఇస్తారు. రోగులను గదులలో పెట్టి బంధించకుండ హాయిగ ప్రశాంత ప్రకృతిలో తిరగనిస్తారు. భారత దేశం మొత్తం మీద "ఓపెన్ డోర్" విధానము గల వైద్యాలయం ఇది ఒక్కటి మాత్రమే! మొదట మరీ ఉన్మాదావస్థలో ఉన్నప్పుడు కొందరిని మాత్రం కొంత కాలం గదులలో పెట్టి తాళం బిగిస్తారు. నేరములు చేసి పిచ్చివారుగా వ్యవహరించే వారిని కూడా గదులలో పెట్టి తాళం వేస్తారు.

రోగి జబ్బు నయమయి ఇంటికి తిరిగి వెళ్ళాక అతను పూర్వం మానసిక రోగి అని సమాజం అతనికి జ్ఞప్తికి తీసుకు రాకూడదు. అతనితో చాల ప్రశాంతంగ మాట్లాడాలి. ఎక్కడ కూడా అతని మనస్సు నొవ్వకూడదు.

– కెప్టెన్ షేక్ మౌలాలీ

కుట్టుపని చేస్తున్న రోగులు



నూలు వడుకుతున్న రోగి



కొత్త సీరియల్ ప్రారంభం

ఆకాశం మీద రెండు గద్దలు రెక్కలల్లార్చి గిరికీలు కొడుతున్నాయి. అటు ఆకాశానికి అందనంత దూరంలో ఇటు భూమికి ఆమడ దూరంలో-

పుష్యమాసపు చివరిరోజులు.

తూరుపు ఎఱ్ఱబడి అట్టేసేపు కాలేదు.

చీకటిలోకానికీ వెలుగు ప్రపంచానికీ మధ్య జాలువారుతున్న మంచు తెరలు తప్పుకుంటున్నాయప్పుడే.

సంగమయ్య దుప్పటి తొలగించి కళ్ళు విప్పాడు.

ఎండ నులివెచ్చగా తగిలింది ముఖానికి. ఎద్దులు తమ విధిని నిర్వర్తిస్తూనే వున్నాయి. బండి చక్రాల కమ్మీల కిందపడి కంకర నలిగిపోతూనే వుంది.

బ్రతుకు గతుకుల్లోంచి బండి సాగుతూనే వుంది.

రథంలో మారాజులా కొరడా పట్టుకుని లేచి కూర్చున్నాడు సంగమయ్య. ఎద్లపై కొరడా ఝుళిపించాలనుకున్నాడు. కానీ చేతులు రాలేదు.

నోరులేని గొడ్లు.

తన బతుకు బాటకి దిక్సూచిల్లాంటి గొడ్లు-

నరాలు నమిలేసే చలిలో.... నాలుగో ఝామున బండి పూస్తే దినచర్యని ప్రారంభించాయి. నాలుగు గడ్డి పరకల్నీ యిన్ని కుడితి నీళ్ళనీ ఆశించి-


ఛ ఛ.

నోళ్ళు లేకపోతే వూడిగంచేసే బతుకులైపోతాయి గాబోలు! జంతువుల్లో నోరున్న జంతువైతే మనిషికి హడలే!

తొలి ఉషస్సులో తన తలలో ప్రవేశించే ఆలోచనలకు తనకు తానే ఆశ్చర్యపోతున్నాడు సంగమయ్య.

బండి దాదాపు నిలబడిపోయినట్లే కదుల్తోంది. క్రిందికి చూశాడు సంగమయ్య. చొడుపేటనీ మెటల్ రోడ్డునీ కలిపే కంకర రోడ్డు అంతటితో


చౌకరకంవి కొనడానికీ,మంచి నాణ్యమైనవి కొనడానికీ మధ్య
బోలెడు తేడా ఉంది...అందుకే కొనాలి నాణ్యమైన సర్ఫ్.
"తూచి చూస్తే మీకే తెలుస్తుంది—సర్ఫ్ యొక్క పవర్ ప్యాక్డ్ ఫార్ములా మీ డబ్బుకి మించిన విలువ ఇస్తుందని".
డబ్బుకి మించిన విలువా? అసలే సర్ఫ్ ఖరీదైనది కూడా కదా?
"చూడండి. దీనివల్ల ఎంత ఎక్కువ లాభమో గ్రహించారా మీరు. కేవలం సర్ఫ్ మాత్రమే నా బట్టల్ని అతి తెల్లగా ఉతుకుతుంది. పైగా వాటిని సంరక్షిస్తుంది కూడా. అంచేత అవి కొత్తవాటిలా కనిపిస్తూనే వుంటాయి. అంటే ఇంక ఆదాయే ఆదా. అందుకే డబ్బుకి మించిన విలువ ఇస్తుందని అన్నాను నేను".
సరేగానీ, లలితగారూ, ఆ మాత్రమే చాలంటారా మీరు?
"అబ్బే, ఇంకా ఎంతో వుంది! ఒక కిలో చౌక రకం పౌడర్ ఎంత వుంటుందో అంత ½ కిలో సర్ఫ్ ప్యాక్‌లో ఉంటుంది. అంటే ఒక కిలో చౌక రకం పౌడర్ ఉతికేటన్ని బట్టల్ని అర కిలో సర్ఫ్ ఉతుకుతుందన్నమాట.
అంటే సర్ఫ్ నుంచి మీరు మరింత లాభం పొందుతున్నట్లేగా మరి?"
1 కిలో చౌక రకం పౌడర్
½ కిలో సర్ఫ్
అంటే, కొనేందుకు సర్ఫ్‌ని మించినది లేదన్నమాట!
"అందులో సందేహం ఏముంది? సర్ఫ్ మరెంతో తెల్లగా ఉతుకుతుంది. మరే మామూలు పౌడర్లకన్నా రెట్టింపు బట్టల్ని. చౌక రకంవి కొనడానికీ, మంచి నాణ్యమైనవి కొనడానికి మధ్య బోలెడు తేడా ఉంది. అందుకే సర్ఫ్ కొనడంలో మరింత వివేకం ఉంది".
Surf



తీపిగురుతు

అఖరైంది. బండిని మెటల్ రోడ్ను ఎక్కించే ప్రయత్నంలో ఎద్లు సాయశక్తులా లాగుతున్నాయి. మెటల్‌రోడ్ను మెరక నుండటం వల్లా, బండినిండా సరుకు వుండటం వల్లా అడుగు ముందుకువేయబోయి రెండడుగులు వెనక్కి వేస్తున్నాయి.

బండి దిగి, చక్రాన్ని బలంగా ముందుకు తోసి, ఎద్దకు సాయం చేసి రోడ్డెక్కేడు సంగమయ్య.

అంతస్తు ఎదిగినట్లు ఆనందపడి, వూపిర్లు తీసుకున్నాయి ఎద్లు.

ట్రంకురోడ్డుమీద మెటల్ కమ్ములున్న బండి చక్రాలు సాఫీగా సాగిపోతున్నాయి-

బండెక్కి నడుంజారబెట్టేడు సంగమయ్య - ఎండ మాయమైంది - విశాలంగా పరుచుకున్న చెట్ల నీడలు చిరు చలిని సృష్టిస్తున్నాయి-

దుప్పట్ని గుండెల్దాకా లాక్కుని చుట్ట అంటిస్తూ ముందుకు చూశాడు.

కనుచూపు మేరలో గమ్యం కన్పించలేదు. కళ్ళు మూసుకుపడుకున్నా తనమీద ఆధారపడ్డ జీవులు తనని గమ్యం చేరుస్తాయి సుఖంగా.

సుఖమనేమాట మదిలో మెదిలేటప్పటికి సంగమయ్య ఆలోచనలు ఎక్కడెక్కడికో పోయాయి. సరిగ్గా.... క్రితం యేడు సంకురేత్తిరి సంబరాల్లో చూసేడు తను ఈశ్వరమ్మని - చూసినపుడేమనుకున్నాడో అదే అన్నాడు అయ్యతో - అంతే! కొత్తమాస్యకి తనింటోకాలు పెట్టింది ఈశ్వరమ్మ.

వెనకనించి బస్సు హారన్లు బోయ్‌మనడంతో వులిక్కిపడి లేచాడు సంగమయ్య.

"ఏట్రాయుడూ. బండి తోల్తన్నావా రాజ్యాలేల్తన్నావా?.... బండి కాస్త సైడుకి తియ్యా. మాక్కూడా దారియ్యా" పట్నంనించొస్తున్న ఫస్టు బండిలోని క్లీనర్ కుర్రాడు అదిలించాడు.

కొరడాకర్ర వీపుమీద తగిల్నట్టయింది సంగమయ్యకి-

కర్ర వీపుమీద తగిలేసరికే పక్కకుతప్పుకున్నాయి ఎద్లు-

బస్సు దూసుకుపోయింది - మళ్ళీ రోడ్డంతా నిశ్శబ్దం- నిర్మానుష్యం-

అశోకుడి కాలంనాడు నాటించిన రోడ్డు కిరుపక్కలా చెట్లు - అక్కడక్కడా ముదురుతున్న ఎండ బొట్లిమచ్చల్లా-

ఏటిమీది వంతెనను దాటుతోంది బండి-

ఏటివంక చూశాడు సంగమయ్య - ఇసక దిబ్బలు బంగారంలా మెరుస్తున్నాయి - కన్నీళ్ళింకిన కళల్లో తళుక్కుమన్న ఆశలా పది గజాలు వెడల్పున్న ఆ ఏటి యిసుక తిన్నెలమధ్య గజం వెడల్పున ఎల్పిగా పాయితోంది యేరు- బరువెక్కిన రెప్పల్లా అటూ యిటూ యిసుక తిన్నెలు-చెలమలు తీసి కడవల్లోకి కర్రతెడ్లతో నీరు నింపుకుంటున్నారు పడతులు-

పేరు తెలియని పక్షులేవో ఆకాశంలో అరుస్తూ ఎగురుతున్నాయి-

"ఏరుమాలచ్చిమి- కొండదేవుడి నెత్తిన పుట్టింది మా కడుపు నింపడానికే" అనుకున్నాడు సంగమయ్య-

వంతెన దాటింది బండి-

దూరంగా.... ఫేక్టరీవున్న వైపుగా ఆకాశంలో నల్లటి పొగ- సన్నగా ఏదో యినప చప్పుడు-

వెనక్కి చూశాడు సంగమయ్య - బండినిండా బంగారు తీగెలు కట్ట గట్టినట్లు చెరకుగడలు-

చేతికొచ్చిన పంట!

సంగమయ్యలో ఆనందం తాండవించింది.

* * * * * * *

ఫేక్టరీకి ఫర్లాంగు దూరంలో నే బండి ఆగిపోయింది- గేటు దగ్గిర బళ్ళు నిలిపే స్థలమంతా నిండిపోగా రోడ్డుమీదే ఒక ప్రక్కగా ఎన్నో బళ్ళు చెరకు గడల భారంతో నిలబడి వున్నాయి- వాటి వెనుక ఆగింది సంగమయ్య బండి.

బండి దిగి ఎద్లను విప్పి వాటిముందు కాస్త ఎండు గడ్డి పడేసి నాలుగడుగులు ముందు కేసి చూశాడు. తనూరు వాళ్ళుగాని తెల్సిన వాళ్ళుగాని కన్పిస్తారేమోనని. అతననుకున్నట్టే లకారం రైతు కన్పించాడు-

"ఏట్రాయుడూ. ఎప్పుడొచ్చినావు?" పలకరించేడు.

"ఏటడక్కి-నిన్నరేతిరి పొద్దోయిపూసినాం బండి- అర్ధరాతిరవుద్ది యీడకొచ్చి- గొప్ప సరుకొచ్చేసిందో కేపాలి - సలికి కొయ్యగట్టుకు పోనామంటే నమ్ము-"

సంగమయ్య సంతోషించేడు- అతగాడు చలిలో సచ్చినందుక్కాదు- తను తెలివైన పనే చేశాడని-

"ఇంకేపాటి ఆలీస్యముంటాదటా?"

"అదేంవో! ఈరోజికి మాత్తరం తెల్పుండవ్- అది కాయం. బళ్ళెన్నున్నాయో నారీలూ అన్నీ వొచ్చేసినాయి-"

కాస్సేపు ఫేక్టరీ గేటు వైపు దృష్టి సారించాడు- నిజమే- ఆ లెఖ న తానీ రోజంతా వుండక తప్పదు- అనుకుని వెనక్కి తిరిగొచ్చి బండ పక్కన రోడ్డు దిగి చెట్టు నీడన గడ్డిలో కూర్చుని చిక్కంలో మడతపెట్టివుంచిన చీటీ తీసి చూసుకున్నాడు





ఆంధ్రపత్రిక ప్రచురణ

బాలరంజని

చిన్నపిల్లల మాసపత్రిక

(పెద్దవారు కూడా చదవవచ్చు)



తిపిగురుతు

"సేర్ దనమెంత? ముందు బండి రైతు గాబోలు అడుగుతున్నాడు

ఓయ్

"పేక్టరీలో నీ సేర్ దన మెంతో యీ?

లేదు

ఏటి? సేటీ కొనుక్కో డమే?

ఔనన్నట్లు తలూపేడు సంగమయ్య-

ఎంతగ్గొన్నావ్?

పదీ అన్నాడు సంగమయ్య

ఎటో ఎవుడి బ వలాడివి- నాలుగు సేర్లున్నాయ్ నాకు పేక్టరీలో- సేరు దనం వందగదా నాలుగు సుట్లు నాలుగొందలు షావుకారుకాడ అప్పుజేసి ఎసనాను ఏట్లాబం? అంటూ వచ్చి సంగమయ్యకు కాస్త దూరంలో కూలబడ్డాడు

అదేం?

అదేమంటావేటి ఎర్రిబాగులోళ్ళాగ యీటి మతలబులు నెకు తెలవేటి'

తెలీవన్నట్లు తలూపేడు సంగమయ్య

దెలీవు- మా అయ్య జూసుకునేవోడు- అయినా పేక్టరీకి సొమ్ము కట్టి చెరుకు తోలగలిగేంత మోతుబర్లంకాము సన్నకారోళ్ళం

అద్దలాజెప్పు సాగుబడి ఎంతేటి?

ఏదీ - సొంతానికున్న ముక్క తిండి గింజలకి కూడ సరిపోదు మరో ముక్క బాగానికుంది ఓ అరెకరా పాయికారీ భూమ్మీద తోటున్నా అది రెండేళ్ళమట్టి వివరించేడు సంగమయ్య

అయితే తిప్పలు అప్పటికాళ్ళించి ఆరంభమయ్యాయన్నమాట- బెల్లమాడతారా?

ఔనన్నట్లు తలూపేడు సంగమయ్య

అయితే యినుమరి రైతోళ్ళంతా వందేసి సేరుదనం ఏసుకుని యీ పేక్టరీని పెట్టేం గదా ఆనక గవర్మెంటోళ్ళిచ్చిన అప్పుందనుకో- అది వేరే సంగతి అంటే యిది రైతోళ్ళ పేక్టరీ అన్నమాట ఇందల సేరు దనమున్నవోడు సేరుకి ఎడున్నర టన్నుల చెరుకుదోలాల అది నీకూ తెల్సు మరి చెరుకుతోట నాటాలంటే పెట్టుబడుండాలా?

ఉండాలిగదా మరి

"దానికోసం రుణాలిస్తారు- ఆనక చెరుకు తోల్నాక ఆ డబ్బు యిరగ్గోసుకుంటారు అది తీరందె మళ్ళీ రుణమివ్వరు పాయినేడుగాక మున్నేడు పంటపోయింది చెరుకు తోల్లేదు కష్టం జెప్పుకుంటే పూరుకున్నారు కానీ రుణమివ్వలేదు షావుకారుకాడికిపోనాం ఈ పాలీడబ్బురాదు పాత రుణానికే జమవుద్ది

ఈమారు కొంత అర్దమైంది సంగమయ్యకి సేరు దనమున్నవాళ్ళకే సరుకెయ్యమని చీటీ లిస్తారు తమలాంటివాళ్ళకి చీటీ లుండవు ఎవరి దగ్గరో కొనుక్కోడమే-

ముందునున్న బళ్ళు కదలడంతో తన బండినీ ముందుకు తోలి రోడ్డు పక్కనించి బళ్ళు నిలిపే స్థలంలో పెట్టాడు సంగమయ్య అప్పటికే ఎండ బాగా ముదిరింది చల్దులు తినేసి నీడని విశ్రమించేరు రైతులు బళ్ళన్నీ పది పన్నెండు వరసల్లో వున్నాయి- తను కూడ చల్దన్నం తిని చెట్టు నీడన మేను వాల్చేడు

అతని మస్తిష్కంనిండా గజిబిజిగా ఎవేవో ఆలోచనలు'

* * * * * * * *

పడమటి దిక్కున కూడ ఎరుపు మాయమై మసక చీకటి తెరలు జారేయి చిరు చలి కూడ గాలిలో జొరబడింది నీళ్ళ పని పూర్తి చేసి ముఖం కడుక్కొని పెళ్ళినాటి తెల్ల చీర కట్టుకుని నుదుట రాగిపైసంత బొట్టు దిద్దుకుని ముంగిట్లో బంతిపూవు మొక్కల పక్కనున్న బండమీద కూర్చుని వీదిలోకి చూపు సారించింది ఈశ్వరమ్మ ఆ చూపులో నిరీక్షణ వుంది

రామకోవిల అరుగుమీద చిరుగుల కంబళీ కప్పుకుని కూర్చుని నాటురోడ్డుమీంచి వస్తున్న బళ్ళను చూస్తున్నాడు రంగన్న- అతని చూపులో నిరీక్షణ వుంది- ఆశ వుంది అభిమానముంది- భవిష్యత్తుమీద కన్న కలల రూపముంది ఆ బండిని అమడ దూరంనించే కనిపెట్టేయగలడు- ఆ బండికి కట్టిన ఎడ్లు పదేళ్ళక్రితం కొన్నవి అప్పట్లో అవి వెయ్యి రూపాయలు- ఒక రకంగాచూస్తే అవీ తనకు ఆస్తే- ఆమాటకొస్తే తనేం ఆస్తిపాస్తులు పోగు చేశాడని? తాతల తండ్రుల ద్వారా సంక్రమించిన నాలుగెకరాల ముక్కనీ ముగ్గురన్నదమ్ములూ పంచుకుంటే తన వాటాకు మిగిలింది ఎకరం పొలం నాలుగొందల రూపాయల అప్పు పెద్దన్న దమ్ముడు కాలం చేసి పదేళ్ళయింది అదృష్టమంతుడు కొడుకు ఎదిగి తెలివి తేటల్తో మరో రెండెకరాలు కొన్నాడు

రెండోవాడు తను- యింటి పరిస్థితులకు తట్టుకోలేక అరెకరా అమ్మి అప్పులు తీర్చేడు మిగిలిన ముక్కతోనే కాలక్షేపం చేస్తున్నాడు

మూడోవాడు కాయకష్టం చేయలేక తన వాటాని అమ్ముకుని పశువుల వ్యాపారంచేసి కాస్తంత లాభం కళ్ళజూడగానే పట్నం చేరిపోయాడు

ఏటి రంగన్నా ఏటాలో చిత్తన్నావ్ సొట్ట సోములు పలకరించేడు

ఏట్లేదు బండింకా రాలేదేటాఅని జూస్తున్నాను

అదేటి? సంగమయ్య బండేనా? ఒచ్చేసింది సోములు మాటలతో లేచాడు రంగన్న నాలుగడుగులు వేసేసరికి ఎదురుగ్గా బండి'

ఎటి? శానా బళ్ళొచ్చినాయేంటి యింతాలీసెమైపోనాది అన్నాడు కొడుకుతో

మరేం పేక్టరి ఆపకుండా ఆడుతున్నా శానా బళ్ళు నిలబడిపోనాయి దారి కటూ యిటూ అంటూ పేక్టరీ దగ్గర జరిగిన విషయాలన్నీ చెప్పడం మొదలెట్టేడు సంగమయ్య

వింటూ బండి వెనకాలే నడిచాడు రంగన్న

వారి మాటలు దూరంనించే విని ఆనందపు రేఖలు ముఖంమీద తాండవించగా లేచింది ఈశ్వరమ్మ ఇంటి ముందు బండి దిగి యిన్ని మంచినీళ్ళడిగి తాగి గుడిసె ముందున్న బండమీద చతికిలబడ్డాడు సంగమయ్య బండిని తీసుకెళ్ళి ఎడ్లను విప్పి పాకలోకి తోలి వాటి దాణా చూడ్డంలో నిమగ్నమయ్యేడు రంగన్న మొగుడికి ఉడుకు నీళ్ళు కాచిచ్చి ఎసరు పడేసింది ఈశ్వరమ్మ

అప్పటికి చీకట్లు పూర్తిగా అలుముకున్నాయి

* * * * * * * * * *


పంతులుగోరూ

వీదిలోనించి వచ్చిన కేకకు సంధ్యావర్ధనం పూర్తిచేస్తున్న వెంకటేశు అటుగా చూసి

ఏం? అన్నాడు

బాబుగారులేరా అన్నాడు అప్పిగాడు కర్రబద్దలతో చేసిన గేటు తోసుకుని వీదివాకిట్లోకొస్తూ

ఎందుకురా అడిగింది అప్పుడే నూతి దగ్గర్నించి మడి గట్టుకుని నీళ్ళు తెస్తున్న సుభద్రమ్మగారు



తీపిగురుతు

చినశెట్టి పంతులుగోర్ని బేగిపొమ్మని చెప్మన్నారు అన్నాడు చేతులు నలుపుకుంటూ

ఏవిఁటప్పుడే కొలువుకో బాగుందిరా బాబూ అటు తూరుపు తెల్లారిందో లేదో అప్పుడే ఇటు ఎలుపు మోసుకొచ్చేవా? నిన్న రాత్రాయన వొచ్చేసర్కి పదకొండయింది లేచ స్నానం చేశారంతే పూజాపునస్కారమ్మైనా కాలేదు వస్తారని చెప్పు అంటూ శెట్టిమీద కోపాన్ని అప్పిగాడిమీద చూపించి విసురుగా లోపలి కెళ్ళిపోయిఁదావిడ

బావుంది మద్దె నేనేటిసేత్తునూ అంటూ వెనుదిరిగి గేటు దాటి వెంకటేశు వంక చూసి బాబూ రెండు పువ్వులియ్యవా అని చేయి చాపేడు

నీకెందుకూ వూలు పూజ చేస్తావా?

మాకు పూజ లెందుకుబాబూ మా ఆడదాని తల్లోకి ఎగ్గుపడ్డాడు

నాలుగు పువ్వు లేరి యిచ్చాడు వెంకటేశు

ఈలోగా సుబద్రమ్మగారు మళ్ళీ రానే వచ్చారు-

వాడికెందుకురా పూలు దేవుడికే చాలవు ఏనాడన్నా వాడు ఏ మొక్కకైనా చెంబుడు నీళ్ళు పోసాడా? ఆవు ముందు యిన్ని గడి పరక లేశాడా? అంటూ తడిబట్టతో ఖాళీ బిందె పట్టుకువెళ్ళిందావిడ

బావుందమ్మోయ్ మాకేం బూవుఁలా? వ్యవసాయమా? గడ్డిపరకలు నా నెక్కడ్నుంచి తెస్తాను' బియ్యాలు కొనుక్కో లేక మాఁవే గడ్డి పరకలు తినాల్సివస్తోంది

మీరలాగే అంటార్రా మీ శెట్టి సల్లగుంటే మీకేమిటి లోటు? అన్నిటికన్నీ మీవే ఎటూ చెందక మాలాంటివాళ్ళే చెడేది అంటు వెళ్ళిపోయిందావిడ-

మారుమాట్లాడకుండా అక్కడ్నుంచి కదిలేడు అప్పిగాడు

★ ★ ★ ★ ★ ★ ★ ★

ఉదయం ఎనిమ్మిన్నర అయ్యింది అప్పటికే రామకోటిగారి ఆఫీసు గది రైతులతో కిటకిటలాడిపోతోంది గంగన్న తోటరాజు తవిటయ్య పైడన్న మొదలైన కాస్త మోతుబరి రైతులు కూడ ఆపీసురూంలో కాస్సేపు తచ్చట్లాడి పంతులుగారి రాకకోసం నాలుగుమార్లు వీదిలో కెళ్ళి వచ్చి చివరికి వీదరుగుమీదే చుట్టలు వెలిగించుకుని కబుర్లలో పడ్డారు

అదిగో పంతులొచ్చిండెయ్

ఎవరిదో గొంతు వినబడింది-

అంతా సర్దుకుని లేచారు

ఖద్దరు పంచ ఖద్దరు లాల్చీ చొక్కా బుజంమీద కండువా నుదుట ఎర్రని బొట్టు చిన్న క్రాపింగుకు వెనుక సన్నని ఎలకా పొట్టిగా రాజమండ్రి ఎర్రజాంపండులా లోపలికొచ్చారాయన

దండాలండీ అన్నాడు సోమినాయుడు- అక్కడితో దండాల పరంపర అందుకుంది

పంతులుగారు డస్కు దగ్గరున్న తన పరుపుమీద కూర్చుని అప్పిగాడి వంక చూశారు-

ఆ చూపు అర్థమైంది వాడికి

తాళాలు తెమ్మంటారా అన్నాడు

శెట్టిగార్ని కూడ రమ్మను- అని వాడి వైపు నుంచి దృష్టి మరల్చుకుని ఆపీసు గదిలో నేలమీద కూర్చున్న రైతులవంక చూశారు-


గది నిండుగా వున్నారు వాళ్ళు

రాంకోటి శెట్టిగారి వ్యాపారమంతా రైతులతోనే-

చెరుకు పండించే రైతులకు అప్పులిస్తారు పంట చేతి కొచ్చాక రైతులు గానుగాడి వచ్చిన బెల్లాన్ని శెట్టిగారి కొట్టుకు అప్పజెప్తారు బెల్లానికి దర కట్టించుకుని తీసుకున్న అప్పులు వడ్డీలతో సహా చెల్లించి మిగిలిన సొమ్ము పట్టుకెళ్తారు- అలా ఏం మిగిలితే అదే రైతులకు లాబం

పంటపోయినా మరోవిదంగా రైతు నష్టపోయినా అప్పులూ వడ్డీలూ పాతవి అలాగే వుండి కొత్త అప్పులు మొదలౌతాయి

ధర్మపథం   పశ్చాత్తాపం



తప్పు చెయ్యడమనేది సాధారణంగా అందరిలోనూ కానవస్తుంది ఏదో ఒక చిన్న తప్పయినా చెయ్యకుండా ఉండడం సాధ్యం కాదు కాని, ఉచితజ్ఞులు తొందరపాటు వల్ల గాని, మరే కారణం వల్ల గాని తప్పు చేస్తే, ఆ తర్వాత తను చేసిన తప్పునకు పశ్చాత్తాపపడతారు అట్టి పొరపాటు ఇక ముందు జరక్కుండా తగిన జాగ్రత్త తీసుకుంటారు చేసిన తప్పునకు ప్రాయశ్చిత్తం పశ్చాత్తాపం మాత్రమే వారు, ఆ తర్వాత ఎట్టి తప్పూ చెయ్యరు

కొందరు తప్పు చేసినా, చెయ్యలేదని వాదిస్తారు వారు తాము చేసిన తప్పు పనికి పశ్చాత్తాపడతారు ఒక వేళ ఆ తప్పు రుజువయి, ఒప్పుకోక తీరని స్థితి సంభవించినప్పుడు తప్పు చేశామని ఒప్పుకుని క్షమాపణ వేడినా, అది తాత్కాలికం మాత్రమే! వారు పశ్చాత్తాపపడరు ఇక మీద తప్పు చెయ్యకూడదనే సంకల్పం కూడా వారికి కలగదు వారి పద్ధతి "చంకలో దుడ్డు కర్ర పెట్టుకొని 'శరణార్థిని' అన్నట్లు" ఉంటుంది

అపరాధులకు ప్రభుత్వం వారు దండన విధిస్తారు అది జరిమానా రూపంలోనూ, జైలు శిక్ష రూపంలోనూ కూడా ఉంటుంది. అలా శిక్ష పొందిన వారు బాధను అనుభవించి "ఇకమీద తప్పు చెయ్యకూడదని" చెడ్డ మనస్సును మార్చుకోవచ్చును వేసిన తప్పును ఒప్పుకోనప్పుడు పోలీసులు తీవ్రంగా బాధను కలిగిస్తే, ఆ బాధలు సహించలేక నిజం చెప్పడం సర్వసాధారణంగా కానవస్తుంది శిక్ష యొక్క అభిప్రాయం చెడ్డ మనస్సును మార్చి సక్రమ పద్ధతిలో ప్రవర్తించేటట్లు చెయ్యడమే! కొందరి మనస్తత్వాలు మారక, చెరసాల నుండి విడుదల పొందిన తర్వాత కూడా వెనుకటి చెడ్డ పద్ధతినే ప్రారంభించడం ఉన్నది అట్టి వారు తిరిగి అపరాధం చేసినపుడు, వారిని కఠినంగా శిక్షించడం కలదు చెరసాలలో ఉన్నప్పుడు ఊరికే కూర్చోపెట్టక, దోమల చేత, వారి వారికి తగిన పనులు చేయిస్తారు. అలా శ్రమ పడడం వల్ల కూడా వారి మనస్సు మారవచ్చును ఇలా కష్టపడే దొంగలు అయ్యో! ఇలా కష్టించి, డబ్బు సంపాదించే వారి సొమ్మును మనం శ్రమ పడకుండా కొద్ది కాలంలోనే అపహరించాము గదా!" అనే జాలి కలగడానికి అవకాశం ఏర్పడుతుంది పశ్చాత్తాపం కలగవచ్చు

తప్పు చేసి, చేసిన తప్పు గ్రహించి, పశ్చాత్తాపం పడేవారు ఎన్నటికి అట్టి తప్పు చెయ్యరు తప్పు చెయ్యకూడదనే దృఢ సంకల్పం వారికి కలుగుతుంది

శిక్ష కంటే పశ్చాత్తాపమే బలవత్తరమయినది ఒకసారి శిక్షను అనుభవించిన వాడు, ఆ శిక్షను లెక్కించక తిరిగీ తప్పు చెయ్యడానికి పూనుకోడు అలా పూనుకుంటే వానికి పశ్చాత్తాపం కలగలేదనే భావించాలి.

—బులుసు వేంకట రమణయ్య

దీనివల్ల శెట్టిగారికి అప్పులమీద నూటికి రూపాయిన్నర వడ్డీతో సహా రైతుల ద్వారా వచ్చిన బెల్లం మార్కెట్లో వేలం వెయ్యగా వచ్చిన కమిషను మొత్తం లాభంగా కిడుతుంది

ఈ వ్యాపారం రాంకోటి తాతల తండ్రుల దగ్గర్నించీ వుంది-

దానిమీద లక్షలు గడించి వెనకేశారు

ఏం సోమినాయుడూ ఏమాత్రం బెల్లం ఆడేరు? ప్రశ్నించేరు పంతులుగారు, ఎదురుగా కూర్చున్న సోమినాయుడిని-

అతగాడి ముఖం దిగాలుపడిపోయింది- రెండు పాదాలమీదా కూర్చుని చేతులు నలుపుకుంటూ

ఈ పాలి అట్టే ఆడలేదండయ్యా- అన్నాడు

ఏం? అంతా ఫేక్టరీకేతో లేశావా?

అదేంటండయ్యా - ఆళ్ళకీ బాకీ పెట్టేను - సగం తోట తెగులు పట్టేసింది

పంతులుగారి దృష్టి ఆ పక్కనున్న పరాంకుశదాసుమీద పడింది-

ఏంటోయ్- నీ సంగతేంటి?

కొంత బెల్లం రేపు కొట్టుకు దోల్తాను బాబూ

అంటే యీ యేడూ బాకీ చెల్లు చేయలేవా?

మౌనం వహించేడు పరాంకుశదాసు-

ఆసరికే రామకోటిగారు గదిలో అడుగు పెట్టారు-

వాళ్ళిందుకు మాట్లాడతారూ? యిచ్చిన డబ్బు తిరిగిరాక మతులుపోయి మనం అరవాలే తప్ప వాళ్ళు మాటాడరు-"

గదిలో అంతా నించున్నారు ఆయన్ను చూసి కొందరి దండాలందుకుని, కొందరి వంక చూడకుండానే పంతులుగారి పక్కనున్న తన సీట్లో ఆసీనులయ్యారు రామకోటిగారు ఆయనగారి ముఖం ధుమధుమలాడుతూనే వుంది-

బాబూ పంతులుగారూ మా డబ్బు జమ కట్టేసుకోండి అవతల ఎడ్ల సంత కెళ్ళాల అచ్చిన్నాయుడు గొంతు విని తలెత్తారు రామకోటిగారు- అచ్చిన్నాయుడు పక్కనున్న పందొడుపాలెం గ్రామంలోని మోతుబరి రైతు- వేలమీదే డబ్బు పట్టుకెళ్తాడు- సంవత్సరం తిరగ్గానే బెల్లం తోలి వడ్డీతో సహా చెల్లు జేస్తాడు

అలాగలాగే సంతోషించేరు రామకోటిగారు- ఆయనగారి ముఖం అప్పుడు విప్పారింది

(ఇంకా ఉంది)

వ్యక్తిగతం



అమితాబ్ బచ్చన్ పేరు తెలియని వాళ్ళుండరు ఆయన పేరులో ఒక్క అక్షరం మారిస్తే ఆయన తమ్ముడి పేరు వస్తుంది ఆ పేరు ప్రస్తుతం భారత రాజకీయ వాణిజ్య రంగాలలో అత్యంత వివాదాస్పదమైనటు వంటిదిగా ఉంది ఆవ్యక్తి పేరు అజితాబ్ బచ్చన్ నిజానికి ఆయన ప్రముఖుడు కాదు పారిశ్రామిక వేత్తగా కొద్ది మందికి పరిచితుడైన అజితాబ్ మొదట అమితాబ్ వ్యవహారాల నిర్వాహకుడుగా, ప్రస్తుతం దేశంలోనూ విదేశ వాణిజ్యంలోనూ అనేక అనుమానాలకు దారి తీసేటటు వంటి లావాదేవీలతో సంబంధం ఉన్న వాడుగా ప్రఖ్యాతి పొందుతున్నారు ప్రస్తుతం ఆయన వయసు 39 సంవత్సరాలు రెండు దశాబ్దాల క్రితం నెలకు 750 రూపాయల ఉద్యోగంతో ప్రారంభించిన అజితాబ్ బచ్చన్ కొంత కాలం షావాలెస్ కర్మాగారంలో పని చేశారు 1972–73ల్లో కొద్ది పాటి పెట్టుబడితో కొందరు మిత్రులతో ఆయన ఔషద పరిశ్రమను ప్రారంబించారు క్రమంగా రసాయనాలు ఎగుమతులు వంటి రంగాలలోకి కూడా ఆయన ప్రవేశించారు ఈ పరిశ్రమల మదుపు విషయంలో అన్న నుంచి పెద్దగా సహాయం పొందలేదని ఆయన చెప్పుకుంటారు కాని ఏమీలేని స్థితిలో ప్రారంబించానని ఆయనే చెప్పుకునే పరిశ్రమ ప్రస్తుతం సాలీనా 35 కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నది గత సంవత్సరం మద్యలో ఆయన హఠాత్తుగా కుటుంబంతో సహా స్విట్జర్లాండ్ వెళ్ళి పోయారు ఆయన వెంట అమితాబ్ బచ్చన్ పిల్లలు కూడా అక్కడికి వెళ్ళి పోయారు ఇక్కడ చాలా లాభ సాటిగా నడుస్తున్న పరిశ్రమను వదిలిపెట్టి విదేశాలకు వెళ్ళి పోవడం, అందులోనూ రహస్య ఖాతాలకు పేరు బడిన స్విట్జర్లాండ్‌లో నివాసం ఏర్పరచు కోవడం చాలా అనుమానాలకు దారి తీసింది అక్కడ ఒక పరిశ్రమలో ఉద్యోగిగా ఉంటూ వ్యాపార సంబందాలు నెరపు తున్నానని ఔషద పరిశ్రమను పెంపొందింప జేసుకునే టందుకే అక్కడ ఉంటున్నానని అజితాబ్ బచ్చన్ అంటున్నారు కాని ఆ పరిశ్రమ పేరు భైట పెట్ట డానికి ఆయన ఇష్టపడలేదు మరొక వైపు బియ్యం ఎగుమతిలో ఆయుదాల కొనుగోలు లావాదేవీలలో అమితాబ్, అజితాబ్ సోదరులకు సంబంధం ఉన్నదని, తద్వారా వారు చాలా సొమ్ము చేసుకుని స్విస్ రహస్య ఖాతాలలో దాచు కున్నారని స్విస్ ఖాతాలలో భారతీయుల డబ్బు ఈ మధ్య హఠాత్తుగా పెరిగిందని ఆరోపణలు వస్తున్నాయి అజితాబ్ ఈ ఆరోపణలను ఖండిస్తున్నారు □

వారఫలం

5-6-1987 శుక్రవారం నుండి 11-6-1987 గురువారం వరకు

★ **మేషం** : రాజకీయంగా మేలుగాదు చక్కని అవకాశం జారిపోవచ్చు బాద్యతగల పదవియైనా అనుకోకుండా ఊడిపోవచ్చు సోమ, మంగళ వారాల్లో కొందరు గ్రహిస్తారు పెద్దలచుట్టూ తిరిగి తిరిగి వేసారుతారు స్త్రీలకు కొందరకు పదవి లబ్యం ఆదాయం

★ **వృషభం** : ఏమిటో! ఏమి జరుగునో వారఫలాలు అనుకోవద్దు కొందరకు ఈవారం ప్రమాద సూచితం కొందరకు వృత్తిలో ప్రగతి నిశ్చయం ఆటపాటల్లో ప్రావీణ్యమున్నవారికి చక్కని అవకాశాలు స్త్రీలకు 'సినీ'రంగావకాశాలు కొందరకు హటాత్తుగా శుబం జరుగుట కొందరకు చెప్పవచ్చు

★ **మిధునం** . వ్యాపారాన లాబమున్నది కొందరు ప్రయాణాలు చేసి అనవసరమను కొంటారు దూరభారాలకు వెళ్లటం న్యాయంగాదు తోటలు, దొడ్లు మరమ్మత్తు చేయవలసిన పరిస్థితులు కొందరకు వ్యవహారరీత్యా ప్రయాణాలు కొందరకు స్త్రీలకు అప్రయత్న దనాదాయం

★ **కర్కాటకం** : రాజకీయవాదులకు మేలుగాదు మీ పదవి ఊడుతుందేమో! జాగ్రత్త ఎంత శ్రమించినా లాబం లేదు అనుకూల వార్తా శ్రవణం బిడ్డల అబివృద్ధికై చేసే పనులందు ప్రగతి కనిపిస్తుంది శని, ఆదివారాలందు అనుకూల వార్తాశ్రవణం స్త్రీలకు నూత్న విదాన ఆదాయం వృత్తియందు ప్రగతి

★ **సింహం** : కొందరకు తప్పనిసరిగా ప్రయాణాలు చేయవలసిన అగత్యమున్నది విద్యా విషయంగా పెంపు చేకూరుటకు అవకాశమున్నది స్నేహితవర్గంవలన ఆదాయమున్నది స్థితిగతులు వివాదగ్రస్తమవుతవి ఎలా నడచుకొంటారో? స్త్రీలకు దనలబ్ది ఉత్తమ సాహచర్యం

★ **కన్య** : ఆదాయమున్నది విశ్రాంతికి సమయం కొన్ని అనవసరపు గొడవలు రావచ్చు విచక్షణతో వ్యవహరించటం న్యాయం రాజకీయంగా మేలుగాదు పని పాటల వారి విషయంలో తగు జాగ్రత్తతో వ్యవహరించవలె స్త్రీలకు కోపతాపాలు అధికమవుతాయి, కొందరకు ప్రయాణాలు కళారంగావకాశాలు కొందరకు

★ **తుల** · మీరు పత్రికా సంబందమైన వ్యాసంగంలో ఉంటే అనుకూలమే ఇంటికి బంధువులో, మిత్రులో రానున్నారు అదికవ్యయ సూచక వారం అనవసర త్రిప్పుట కూడా ఉండవచ్చు స్త్రీలకు అనుకూల వార్తా శ్రవణం

★ **వృశ్చికం** : దిన దిన గండంగా ఉంటుంది ఆశించినవిదంగా డబ్బు అందుతుంది స్థితి గతులను, గూర్చి కొంత రగడ జరుగవచ్చు ఉత్తముల స్నేహం లబ్యమగుట గమనింపదగిన అంశం ఉత్తరాల మూలమున సంకట పరిస్థితులు ఏర్పడతాయి స్త్రీలకు ఉద్యోగ రీత్యా కొంత మేలు గ్రహించాలి

★ **దనుస్సు** : ఇష్టం వచ్చినట్లు తిరుగుటవలన ఉష్ణోగ్రత అదికం కావటం వలన, అలసటవలనకొన్ని వ్యవహారాలు బగ్నమవుతాయి విసుగు జనిస్తుంది కార్యాలు చెడుతవి ఏమయినా నిబ్బరంగా ఉండాలి స్త్రీలకు కృషి లోపం లేకుంటే ఆదాయముంటుంది శుబ వార్తా శ్రవణం

★ **మకరం** · ఎవరేమనుకొన్నా మీ పద్ధతి మారదు మార నవసరములేదు వ్యాపార సంబందంగా కొందరకు ప్రయాణములు చెప్పదగిన సమయం విద్యావేత్తల సహాయం లబ్యం కాగలదు కుటుంబ పరిస్థితులందు మార్పులు రావచ్చు స్త్రీలకు ఆదాయం కార్యానుకూలం శుబ ప్రస్తావనలు

★ **కుంభం** : ఇంటిలోని పెద్ద వారి విషయంగా అంటే వారి ఆరోగ్యరీత్యా జాగ్రత్త పడవలసిన సమయం ధన రాబడిలో లోటులేదు, రాదు కొందరకు సబా పత్రికా గౌరవములు చెప్పవచ్చు స్త్రీలకు ఉద్యోగ వృత్తులందు వికాసం, స్వల్పాదాయం చెప్పవచ్చు

★ **మీనం** : ఆహార విహారములందు జాగ్రత్తగా వ్యవహరింప తగిన సమయం వేచి చూచి జాగరూకతతో కార్యరంగాన దిగవలె రచనా విదానమునగాని, సాహితీపరంగా గాని, కళారంగానగాని మీకు చక్కని అవకాశాలు చిక్కనున్నవి ఎవరు వ్యతిరేకులో ఎవరు కారో తెలిసికొని సంచరింపవలసిన సమయం స్త్రీలకు విలాస వస్తు సేకరణ విశ్రాంతికు అనువైన వారం

-విద్వాన్ కోట సత్య రంగయ్యశాస్త్రి


నోటి దుర్వాసన పోగొట్టుకోండి. దంతక్షయాన్ని ఎదుర్కోండి.




మీ కుటుంబంలోని వారికి కోల్గేట్ రక్షణ చక్రాన్ని ఇవ్వండి!

క్రమం తప్పకుండా కోల్గేట్ ని వాడటంతో మీ కుటుంబంలోని
వారి నోటి శ్వాస శుభ్రంగా, తాజాగా ఉంటుంది, వారి పళ్ళు యింక దృఢంగా,
ఆరోగ్యంగా ఉంటాయి. కోల్గేట్ రక్షణ చక్రం చేసేది అదే,
వారికది యివ్వడం అందుకే.


మీరు పళ్ళు తోముకున్న ప్రతిసారి, కోల్గేట్ యొక్క
నమ్మకమైన ఫార్ములా చేసేదిది–చూడండెలాగో



మీ పళ్ళలో యిరుక్కుపోయిన ఆహారపు
తునకల్లో దుర్వాసన, దంతక్షయం కలిగించే
సూక్ష్మజీవులు పెరుగుతాయి.



కోల్గేట్ లోని అద్వితీయమైన శక్తిగల నురగ
లోపలికి దొచ్చుకుపోయి, అక్కడ గల దుర్వాసన
కలిగించే ఆహారపు తునకల్నీ, దంతక్షయాన్ని
కలిగించే సూక్ష్మజీవుల్ని తొలగిస్తుంది



క్రమం తప్పకుండా కోల్గేట్ తో పళ్ళు
తోముకుంటే, దాంతో యింక మీకు శుభ్రమైన,
తాజా శ్వాస, దాంతోటే దృఢమైన,
ఆరోగ్యమైన పళ్ళూను.

భోజనం చేసిన తర్వాత ప్రతిసారి మీ కుటుంబంలో వారంతా
కోల్గేట్ తో పళ్ళు తోముకుంటున్నారని ధృవపరుచుకోండి
నోటి దుర్వాసన పోగొట్టుకోండి దంతక్షయాన్ని ఎదుర్కోండి.
వారికి కోల్గేట్ రక్షణ చక్రాన్ని యివ్వండి



B84 55 Tel

దీని తాజా పిప్పరమెంట్ రుచి మీకెంతో నచ్చుతుంది!

గొప్పవాడు

కోరుకొండ సత్యానంద్

సమయం పదకొండు గంటలయ్యింది

పెన్ను మూత పెట్టేసి ఒక్క నిముషం ఏదో ఆలోచనలో పడ్డారు రంగనాథంగారు గుండె బరువేదో దిగిపోయినట్టు తేలిగ్గా ఉన్నా ఇల్లు చిన్నబోయి మనసు మూగవోయినట్టుగా ఉంది ముసురుతున్న ఆలోచనల్ని ప్రక్కకు పెట్టేసి టేబిల్ లైటు ఆర్పేయడానికి స్విచ్ మీద వేలు పెట్టారు

లక్ష్మి ఇక్కడే కూర్చుని చదువుకొనేది ఇప్పుడీ టేబులు, కుర్చీ ఈ ఇల్లు ఖాళీ అయిపోయినట్టు, ఎందరో ఉండి వెళ్ళిపోయినట్టుగా ఉంది అని మనసులో అనుకొని టేబుల్ లైటు ఆర్పేసి బెడ్ లైటు వేశారు

అంతలోనే వ్రాసిన నాలుగు ఇన్‌లాండ్ లెటర్లని అంటించలేదన్న విషయం గుర్తొచ్చి మరలా టేబుల్ లైటు వేసి మూడు ఉత్తరాల్ని అంటించారు నాలుగో ఉత్తరాన్ని కూడా అంటించబోయి ఆగిపోయారు

కారణం ఆ ఉత్తరాన్ని మరలా ఒకసారి చదవాలనిపించింది అతనికి మడతపెట్టిన ఉత్తరాన్ని విప్పిన రంగనాథంగారి దృష్టి అందులోని అక్షరాల వెంట పరుగులు తీసింది

చిరంజీవి కుమారుడు సుందరానికి నీ తండ్రి ఆశీర్వదిస్తూ వ్రాయునది

ఉభయక్షేమానంతరం

లక్ష్మి పెళ్ళి మొన్నటి రోజున అంటే 22 9 86 తేదీన జరిగిపోయింది ఈ విషయం కోడలికి చెప్పు చి సౌ కోడలికి ఆశీస్సులు పిల్లలికి ముద్దులు

ఉంటాను ఇట్లు నీ తండ్రి

రంగనాథం!

ఆ ఉత్తరాన్ని చదివి భారంగా నిట్టూర్చారు మిగిలిన మూడు ఉత్తరాల్లోనూ అదే విషయాన్ని అలాగే వ్రాశారు ఆ ఉత్తరాన్ని కూడా అంటించేసి లైటు ఆర్పేశారు

భారంగా లేచి మంచం మీద వాలిన రంగనాథంగార్ని ఆలోచనలు చుట్టుముట్టాయి

అతని ఆలోచనలన్నీ ఈ మధ్య జరిగిన ఆ సంఘటనలోని సంభాషణ చుట్టూనే తిరుగుతున్నాయి అలాంటి మాటల్ని తను వినాల్సి వస్తుందని, వాళ్ళు అలా మాట్లాడతారని కలలో కూడా ఊహించలేదు రంగనాథంగారు ఆ మాటలు విన్న ఆ సమయంలో రంగనాథంగారు ఆశ్చర్యపోయారు ఆవేశపడిపోయారు శరీరంలోని రక్తం అంతా గుండె మీద దాడి చేస్తున్నట్టు మెదడు ముక్కలైపోతున్నట్టు నరాలు తెగిపోతున్నట్టు గుండెలో బాధ కడుపు తీపిని హత్య చేస్తున్నట్టు చేదు అనుభూతి, ఆకస్మిక వైరాగ్యం!

అతని కళ్ళల్లో వాళ్ళ రూపాలు భావాలు అతని చెవుల్లో వాళ్ళ కంఠాలు వాటి మాటలు

* * * * * * * * * *

ఎందుకు నాన్నగారూ మా అందర్నీ ఒక్కసారే వ్రాశారు రమ్మని? అని అడిగాడు పెద్దకొడుకు సుందరం

చెప్తాను భోజనాలు కానీయండి అన్నారు రంగనాథంగారు

పెద్దకొడుకు అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు

ఇప్పటికి నలుగురూ అడిగేసారు ఎందుకు రమ్మన్నారని వాళ్ళకు ఎందుకో ఆతృతగా ఉంది కొడుకులికి ముసలి తల్లిదండ్రులు రమ్మన్నారంటే అలాగే ఆతృతగా ఉంటుందేమో? ఆస్తులు పంచుకోవచ్చుని ఆశపడతారు అయినా ఈ ఇల్లు తప్ప నాకుమాత్రం ఆస్తిపాస్తులింకేమున్నాయి? వాళ్ళ నిప్పుడు పిలిచింది ఆస్తుల పంపకాల గురించి కాదని, బాధ్యతను పంచడానికని తెలిస్తే దాంతోపాటూ ఈ ఇల్లు సంగతి తెలిస్తే

అలా ఆలోచిస్తుంటే ఎందుకో కాస్త బెరుగ్గా ఉన్నా, పెద్దయ్యాక చేతి కందొస్తారని, బరువు బాధ్యతల్ని పంచుకోడానికి ఉంటాగని తమ వంశంలో చాలా మందికి ఒక్కొక్క సంతానమే కలుగుతుండగా తనకు చక్కగా కొడుకు తర్వాత కొడుకు పుడుతున్నాడని ఆనందించి కన్న నలుగురు కొడుకులూ ఇప్పుడేం చేస్తారో చూడాలన్న కుతూహలం కూడా ఉంది రంగనాథంగారికి

భోజనాలయ్యాయి

రంగనాథంగారి ఎదురుగా కూర్చున్నారు సుందరం శంకరం, గోపాల్ కృష్ణ టేబిల్ ప్రక్కన స్టూలుమీద కూర్చుంది లక్ష్మి

రంగనాథంగారు ఒక్కసారి నలుగురు కొడుకుల్నీ చూసారు ఆ తర్వాత లక్ష్మి వైపు చూసి అమ్మా లక్ష్మీ! నువ్వెళ్ళి పడుకోమ్మా! అన్నారు

లక్ష్మి అక్కడ్నుంచి వెళ్ళిపోయింది

మీ అందర్నీ ఒక్కసారే రమ్మని ఇబ్బంది పెట్టాను కదూ!?

ఇందులో ఇబ్బందేం ఉంది నాన్నగారూ?

ఇబ్బంది అనుకుంటే ఎలా నాన్నగారూ?

ఇబ్బందేం లేదండి

పాసే కదండీ నాకు

కొడుకుల సమాధానాలు విన్నాక ఒక నిముషం నేల వంక చూసి ఆ తర్వాత సుందరం వైపు చూస్తూ

ఒరేయ్! లక్ష్మికి పెళ్ళీడు వచ్చింది దాన్నో ఇంటిదాన్ని చేయాల్సిన తరుణం వచ్చింది అందుకే మిమ్మల్నందరినీ రమ్మన్నాను అన్నారు

మేం కూడా అదే అయ్యుంటుందని అనుకున్నాం నాన్నగారూ! అన్నాడు సుందరం కానీ ముఖంలోని భావంలో ఏదో మార్పు కన్పించింది రంగనాథంగారికి

అదే అనుకుంటే ఫర్వాలేదు ! చెప్పండి ఏం చేద్దాం?

సంబంధం ఏదయినా చూసారా నాన్నగారూ? అని అడిగాడు శంకరం

శంకరం వైపు అదోలా చూస్తూ దానికి నలుగురు అన్నయ్యలుండగా నేను చూడ్డం ఎందుకురా? అన్నారు రంగనాథంగారు

అహఁ నా ఉద్దేశం అదికాదు నాన్నగారూ ఏదైనా సంబందం వచ్చిందేమో నని తడబడుతూ అనిగాడు శంకరం

ఇంకా ఏం లేదురా చూడాలి సంబంధం చూసే ముందు మీకు చెప్పాలి కదా, ఎంతకు తూగ్గలమో చూసుకుని కదరా, మనం సంబందాలు చూడాల్సింది?

మీ ఉద్దేశం ఎలా ఉంది నాన్నగారూ? అన్నాడు గోపాల్

ఒక్కగానొక్క కూతురు నాకు అన్నీ బాగానే జరిపించాలని ఉంది నా ఉద్దేశం ఎలా ఉన్నా నా దగ్గర ఉన్నది ఏముంది? అంతా మీ ఒపికమీద ఆదారపడి ఉంది

ఆ మాట అన్నాక రంగనాథంగారు నలుగురు కొడుకుల వేపూ పరిశీలనగా చూసారు నలుగురి దృష్టీ నేలమీదనే తారట్లాడుతోంది

ఒక నిముషం గడిచాక, చెప్పండిరా, ఏం చేద్దాం అంటారు? అని అడిగారు రంగనాథంగారు

ఏదో సింపుల్‌గా కానిస్తే బాగుంటుంది అన్నాడు నెమ్మదిగా సుందరం

అవును సింపుల్‌గా కానిసే బాగుంటుంది నీకు మరి మీకెలా అయితే బాగుంటుందిరా? అని మిగిలిన ముగ్గురి వైపూ చూసి అన్నారు రంగనాథంగారు

ఎవ్వరూ ఏమీ మాట్లాడలేదు

చెప్పండిరా మీ అభిప్రాయం కూడా చెప్పండి మీ పెళ్ళిళ్ళు నేను ఎలా ఎలా చేశానో దృష్టిలో ఉంచుకొని చెప్పండిరా సింపుల్‌గా అంటే ఎలా చేద్దామని మీ ఉద్దేశం?

నాన్నగారూ, మా అభిప్రాయాన్ని కాస్త ఆలకించండి పెళ్ళికి చేసే ఖర్చుల్లో చాలా అనవసరమయినవే ఉంటాయి అలాటివాటిని మానేస్తే బాగుంటుందని నా అభిప్రాయం ఏమంటారా మీరు అన్నాడు శంకరం

నాన్నగారి ఇష్టం అన్నారు సుందరం, గోపాల్

నువ్వన్నది నేను కాదనను కానీ ఒక్కగానొక్క కూతురని నాకు, ఒక్కగానొక్క చెల్లెలని మీకు ఉన్నా లేకపోయినా ఒక్కగానొక్క కూతుర్నని,

నలుగురన్నయ్యలకు ఒక్కగానొక్క చెల్లెల్ని దానికి ఆ మాత్రం వైభవంగా చేసుకోవాలని ఉంటుందని నేననుకొంటున్నాను పైగా అది మీ పెళ్ళిళ్ళను చూసిందాయె అన్నారు రంగనాథంగారు

మా పెళ్ళిళ్ళు జరిగింది మాకొచ్చిన కట్నాలతోనే కదా? ఆడపిల్ల విషయంలో కట్నకానుకలిచ్చి అంత వైభవంగా చెయ్యాలంటే చాలా కష్టం అని దానికి మాత్రం తెలీదా? అన్నాడు కృష్ణ

ఆఖరి కొడుకు మాట విని విస్మయంగా చూస్తూ

నువ్వింకా ఏమీ మాట్లాడలేదేమిటా అనే ఎదురు చూస్తున్నానురా ఆఖరువాడివి నీ తర్వాత దానికోసం నువ్వెలా మాట్లాడతావో అనుకున్నాను గానీ, నువ్వుకూడా చక్కగానే మాట్లాడుతున్నావురా

ఆడపిల్ల విషయంలో అన్నీ ఇచ్చి వైభవంగా పెళ్ళి చేయడం కష్టం అన్నావ్ మరి మిమ్మల్ని చేసుకున్నవాళ్ళు కూడా ఆడపిల్లలే కదరా మరి వాళ్ళెలా చేసారంటావ్? అని అడిగారు రంగనాథంగారు

వాళ్ళంటే ఉన్నవాళ్ళు

అంటే నీ చెల్లెలు లేనిదా? దానికి ఎవరు లేరురా? తల్లి తప్ప అందరూ ఉన్నారు అంతకు మించి పెద్దపెద్ద ఉద్యోగాలు చేస్తున్న నలుగురు అన్నయ్యలున్నారు ఇంకా ఏం కావాలిరా దానికి?

వాడితో ఏమిటిలెండి నాన్నగారూ దాని పెళ్ళి ఎలా చేద్దామో చెప్పండి మీరు చెప్పినట్టుగానే చేద్దాం అన్నాడు సుందరం

రంగనాథంగారు పెళ్ళికొడుకు హోదా దగ్గరనుండి పెళ్ళి మంటపం, పెట్టుపోతలు పెళ్ళిబో జనాలు, సారె అలా అన్నీ చెప్పారు

మరి కట్న కానుకల గురించి ఏ మాలో చించారు? అని అడిగాడు శంకరం

కట్నం గురించి మనం ఊహించలేం కదరా మనమ్మాయి నచ్చినతను ఎంత అడుగుతాడో ఏమో లక్ష్మికి పెట్టే బంగారం మాత్రం ఈ ఖర్చులో కలవదు మీ అమ్మ నగలు దానికిద్దామని నా ఉద్దేశం ఆపైన మీరింకేదయినా చెప్తే చెప్పండి ఆలోచిద్దాం!

అమ్మ నగలు దానికి ఒక్కర్తికే ఇచ్చేస్తే ఒదినలు ఏమంటారో? అన్నాడు కృష్ణ

ఒదినలేమంటారో నని అంటావేరా నీ భార్య ఏమంటుందో అడిగి చెప్పు నీ తల్లికున్న ఆ కొద్ది నగలు దానికిచ్చేస్తే బాగుంటుందో అందరికీ పంచితే బాగుంటుందో ఆలోచించి చెప్పమను అన్నారు రంగనాథంగారు

ఆ మాటలకు ఎవ్వరూ ఏమీ అనలేదు

మళ్ళీ రంగనాథంగారే అన్నారు ఆ నగల విషయం తర్వాత ఆలోచిద్దాం లేరా, ముందు ముఖ్యమైన వాటి గురించి చెప్పండి ఏం చేద్దాం!?

మీరు చెప్పినదాన్నిబట్టి చూస్తే కట్నం కాక కనీసం ఏభైవేలేనా ఉండాలి అన్నాడు సుందరం

అవును నేను చెప్పినట్టుగా అన్నీ అలా చేయాలంటే ఆ మొత్తం ఉండాలి అందులో



ఏమ్మైనా తగ్గించాలని అనుకుంటే తగ్గిద్దాం ఎంత తగ్గించినా ముప్పై నలభైవేల మధ్య అవుతుంది మనలాంటి కుటుంబాల్లో ఆడపిల్ల పెళ్ళికి అమాత్రం ఖర్చు తప్పదు పుస్తెలు పట్టుకొని గుడిలో చేసేద్దాం అంటే అది సులభమే అయినా అవతలివాళ్ళు ఒప్పుకుంటారా? ఎవర్నీ పిలవకుండా పెళ్ళిఅయిపోయింది అని అనిపించగలమా? అలా చేసెయ్యడానికి నాకు మనస్కరిండంలేదు కనీసం మీకున్నంత హోదా గలవాడ్నైనా దానికి భర్తగా తేవడం సమంజసం అని నేననుకుంటున్నాను

అవును నాన్నగారూ, ఎంత తక్కువలో చేయాలన్నా ఆ మాత్రం ఉండాలి చేతిలో మా చెల్లెలి భర్త మాకంటే గొప్పవాడే అయుండాలి గానీ, మాకంటే తక్కువవాడు కావడం మాకు ఇష్టంలేదు కానీ అంత మొత్తాన్ని

అన్నదమ్ములైన మీరే భరించాలి ఈ విషయాన్ని నేను విడమరచి చెప్పక్కర్లేదు కుటుంబంలోని బాధ్యతల్ని కుటుంబ సభ్యులే వహించాలికదా?

అవుననుకోండి కానీ నా దగ్గర ప్రస్తుతం ఏమీ లేదు మీకు తెలుసుకదా మొన్ననే ఇల్లు కట్టాను నేను దానికోసం చేసిన అప్పు ఇంకా అలాగే వుంది అన్నాడు సుందరం

నా పరిస్థితి మీకు తెలియందేముంది నాన్నగారూ? మీ కోడలికి పిల్లలికి ఎప్పుడూ అనారోగ్యమే కదా, నా జీతం ఇంటికే సరిపోవడం లేదు అన్నిలోన్లూ తీసేసాను అన్నాడు శంకరం

ఇలాంటి పరిస్థితిలోనే సమయానికి చేతిలో డబ్బు లేకపోయిందని నా కెంతో బాధగా ఉంది ఆఫీసుకు వెళ్ళడం ఇబ్బందిగా ఉందని మొన్ననే స్కూటర్ కొనేసాను లోన్లు ఏమ్మైనా పెట్టినా జీతం తెగిపోతుంది. ఆ తర్వాత జీతం సరిపోక చాలా బాదపడాల్సివస్తుంది అన్నాడు గోపాల్

నేను జాబ్‌లో చేరి ఎన్నాళ్ళయ్యింది నాన్నగారూ? నా దగ్గరేం డబ్బులేదు ఏ లోన్‌కీ ఎలిజిబిలిటీ రాలేదు అన్నాడు కృష్ణ

ఒకరి తర్వాత ఒకరు వరుసగా అన్న ఆ మాటలు విని రంగనాదంగారి గుండె బరువెక్కిపోయింది

గొప్పవాడు

ఆయనకు కొడుకుల్ని ఎన్నో మాటలు అనాలని ఉన్నా గుండెలోంచి వెల్లువలా పొంగివస్తున్న బాద అతని గొంతుక్కి అడ్డుపడిపోయింది

ఒక నిముషానిగ్గానీ ఆయనేమీ మాట్లాడలేక పోయారు

అందరికీ అన్ని కారణాలూ ఉన్నాయి నాకూ కారణం ఉంది చెప్పడానికి, చెప్పి తప్పించుకోడానికి కానీ నేను కూడా మీలాగే మాట్లాడి తప్పించుకోగలనంటారా? లక్ష్మి పెళ్ళి చేయడానికి మరే మార్గం లేదంటారా? దాని జీవితాన్ని పట్టించుకోవాల్సిన అవసరం మనకెవరికీ లేదంటారా?"

లేదని ఎందుకంటాం నాన్నగారూ? తప్పించుకోవాలని ఎందుకుంటుంది ఎవరికైనా? సమయానికి అందరి పరిస్థితీ బేలగా వుంది అందుకే ఒకపనిచేద్దాం నాన్నగారూ ! అన్నాడు శంకరం

ఏంచేద్దాం?

ఓ నాలుగేళ్ళు ఆగుదాం లక్ష్మికి అప్పుడే ఏం వయసొచ్చిందని?

అవును దానికింకా పెద్దవయసు రాలేదు ఆ విషయం నాకూ తెలుసు నాలుగేళ్ళు ఆగితే దాని పెళ్ళికోసం మీరంతా కష్టపడి డబ్బు దాయడానికి అవకాశం ఉంటుంది అదేగా మీ ఆలోచన? ఆ ఆలోచన నాకూ వచ్చింది నచ్చిందికూడా!

మీకు నచ్చితే ఇంకేం నాన్నగారూ? అలాగే చేద్దాం! ఏం అన్నయ్యా ఏరాగోపాల్, కృష్ణా మీరేమంటారు? అన్నాడు సంతోషంగా శంకరం

నాన్నగారిష్టం అలాగే చేద్దాం! అన్నారందరూ

అందరి ముఖాల్లోనూ సమస్య మబ్బులా విడిపోయిందన్న సంతోషం కానీ రంగనాదం గారిలో కోపం ఉవ్వెత్తున లేస్తోంది

దాన్ని అతి కష్టంమీద తమాయించుకొని మీ అందరూ కలసి చక్కని నిర్ణయానికి వచ్చారు కానీ నాకో అనుమానం, ఇంకో నాలుగేళ్ళు దాటితే దానికి పెళ్ళి చేసుకొనే వయసు దాటిపోతుందేమో? ఆ తరువాత దాన్ని చేసుకోడానికి ఎవ్వరూ రాక పోవచ్చునేమో? ఆఖరికి రెండో పెళ్ళివాడితో తప్ప మీరు ఎంత డబ్బు ఖర్చుపెట్టినా దాని పెళ్ళి చేయలేరేమో? అని అన్నారు

తండ్రి మాటలకు నలుగురికీ నోటివెంట మాట రాలేదు తండ్రి మాటల్లోని ఆ ఎత్తిపొడుపు వాళ్ళకు చికాకు కలిగించింది

అయితే మీ ఉద్దేశం ఏమిటో చెప్పండి అన్నాడు సుందరం

లక్ష్మి పెళ్ళి ఈ సంవత్సరంలో జరిగితీరాలి! అన్నారు నిశ్చయంగా రంగనాదంగారు

లక్ష్మి పెళ్ళి ఈ సంవత్సరంలోనే చేయాలనుకుంటే దానికి ఒక్కటే మార్గం నాన్నగారూ! అన్నాడు సుందరం

ఏమిటది? అన్నట్టుగా చూసాడు రంనాదం గారు కొడుకు వైపు

మనిల్లు అమ్మేసి వచ్చే ఆ డబ్బు సరిపోయేలా అన్నీ ప్లాన్ చేసుకుంటే సరి! అన్నాడు సుందరం

పెద్ద కొడుకు ఏమంటాడో అని అనుకున్నారేగాని ఇల్లు అమ్మేద్దామని అంటాడని ఊహించని రంగనాదంగారు ఆ మాట విని మ్రాన్పడిపోయారు

అవున్రా! ఇల్లు సంగతి నేను మరిచేపోయాను- అలాగే చేద్దాం! కానీ నువ్వు అమ్మేస్తే బాగుంటుంది అన్నది నువ్వు పుట్టి పెరిగి పెద్దవాడవై చదువుకొని ప్రయోజకుడవై పెళ్ళి చేసుకొని ఓ ఇంటివాడివైన ఈ పాత ఇంటి గురించా? లేక నీ తెలివి తేటలో జాగ్రత్తతో కష్టపడి కట్టించిన క్రొత్త ఇంటి గురించా? మనిల్లు అన్నావ్ ఏదిరా మనిల్లు? నాదా? నీదా?

ఎంత అణుచుకోవాలని ప్రయత్నించినా తన ఆవేశాన్ని అణచుకోలేక పోయారు రంగనాదం గారు


మేం ఏం చెప్పినా మీరు అదోలానే మాట్లాడుతున్నారు మనసులో ఏధైనా ఉంటే సూటిగా అనేయండి గానీ ఇలా నిష్ఠూరంగా మాట్లాడడం దేనికి? చేతిలో డబ్బులేదని అన్నాం, ఏం చేద్దాం అని అడిగితే ఏదో మార్గం ఆలోచించి బాగుంటుందా లేదా అని అడుగుతున్నాం ఇంతకంటే మేం ఏం చేయాలో చెప్పండి చేస్తాం! అన్నాడు సుందరం

ఏం చేయమంటార్రా అప్పులు చేసేసి దాన్ని అత్తగారింటికి పంపేయ మంటారు అంతకంటే ఏం చేయమంటారీయన? అన్నాడు శంకరం

అలాగే ఉంది ఊరుకుంటే మన మావగార్లు ఇచ్చిన బంగారాలు అమ్మేసి చేసేయ మంటారు మనం ఏమైపోయినా ముందు ఇమీడియట్‌గా దానిపెళ్ళి జరిగిపోవాలి ఆయనకు అన్నాడు గోపాల్

ఆ ముగ్గురు మాటలు విన్న రంగనాథం గారు అవాక్కై పోయారు కొడుకులు కాస్త అదో రకం అనుకున్నారు గానీ ఇంతలా మాట్లాడతారు అని అనుకోలేదు రంగనాదం గారు

ఏరా! ఆఖరువాడివి నువ్వు ఏమీ అనవే



దేంరా? అన్నారు కృష్ణ వైపు చూసి

అనడానికి ఏముంది? ఏమన్నా మమ్మల్ని అపార్థం చేసుకోవడం తప్ప మీరు పరిస్థితిని అర్థం చేసుకోరుగా? అన్నాడు కృష్ణ

అవున్రా! నేను మిమ్మల్ని అర్థం చేసుకోలేక పోతున్నాను మీ అంత తెలివి తేటలు నాకు లేవు మరి కలసి పూనుకొని చేయాల్సిన చెల్లెలు పెళ్ళి గురించి నేను కదిపితే తప్ప మీరేమీ మాట్లాడ లేదు మాట్లాడే మాటలు కూడా చేయాల్సిన కార్యక్రమాన్ని ప్రారంభించేలా లేవు నలుగురూ కలసి నాలుగు అక్షింతలు వేస్తారను కున్నాను గానీ ఈ ఇంటి నాలుగు స్థంబాల్నీ పెకిలించి వేద్దాం అని అంటారనుకోలేదు ఎందుకంటే మీకు పుట్టి పెరిగిన ఇంటి మీద మమకారం ఉంటుందను కున్నాను నా పిచ్చిగానీ రక్తాన్ని పంచుకొన్న వాళ్ళ మీద లేని మమకారం ఈ ఇంటి మీద మీ కెందుకుంటుంది? మీరు చెప్పినట్టు నేను ఈ ఇంటిని అమ్మేసైనా కూతురు పెళ్ళి చేసేవాడిని కానీ ఈ ఇంటి మీద బోలెడంత అప్పు ఉంది పెళ్ళి విషయం తేలిన తర్వాత ఈ విషయం కూడా చెప్పి ఇది మరొకరికి హస్తగతం కాకుండా చేసుకోవాలి అని అందామను కున్నాను కానీ పురిటిలోనే సంధి జరిగింది

ఈ ఇంటి మీద అప్పా? మా కెప్పుడూ చెప్పలేదేమండి? ఆశ్చర్యంగా అన్నాడు శంకరం

ఎందుకురా అంత ఆశ్చర్యంగా అడుగు తున్నావ్? మీ తండ్రి సంపాదన మొదట్లో ఈ ఇంటిని కొన్నా. ఆ తర్వాత మీ చదువులు, మీ అవసరాలు, మీ ఇంటర్వ్యూలు వీటన్నింటికీ అదొక్కటే సరిపో లేదురా నీ ప్రశ్నకు నా సమాధానం అప్పుడే అర్థం కాదురా బాధ్యతలు పెరుగుతూ ఉంటే వాటి ముందు సంపాదనలు వెలవెలబోతుంటే అప్పుడు అర్థం అవుతుంది ఎప్పుడూ చెప్పలేదేమని అడిగావ్, మీకు చెపుదామనుకుంటే అప్పుడు మీకు రెక్కలు రాలేదు రెక్కలు వచ్చాక నాకు చెప్పే అవకాశం రాలేదు అవకాశాన్ని కల్పించుకొని చెప్పిన విషయాలకు మీ దగ్గర్నుండి సరియైన సమాధానం రాలేదు నేను సూటిగానే మాట్లాడు తున్నాను, మీరే చెల్లెలి పెళ్ళికి మేము బాధ్యత వహించలేం అని సూటిగా చెప్పలేక పోతున్నారు

ఈ సమయంలో మీ అమ్మ ఉండి ఉంటే భరించలేక పోయేది పోయి అది చాలా అదృష్టం చేసుకుంది ఎండుటాకులా ఉండి నేనివన్నీ వినాల్సిన దురదృష్టాన్ని చేసుకున్నాను మిమ్మల్ని ముఖ్యంగా రమ్మని వ్రాసింది లక్ష్మి పెళ్ళి గురించే కాదు ఈ ఇంటి మీదున్న అప్పు గురించి చెప్పడానికీ కాదు ఒక సంతోషమైన వార్తను చెప్పి ఆ తర్వాత ఈ విషయాలు చెబుదామను కున్నాను కానీ ఈ విషయాలు చెప్తే మీ మాటలు ఎలా ఉంటాయో విని ఆ తర్వాత చెప్పొచ్చులే ఆ విషయాన్ని అనుకొని ముందు ఈ విషయాలు చెప్పాను

తండ్రి మాటలు నలుగురు కొడుకులికి విస్మయాన్ని కలిగించాయి తండ్రి చెప్తున్న దేమిటో వాళ్ళకు పూర్తిగా అర్థం కాలేదు ఆ సంతోషమైన వార్త ఏమిటో తెలుసుకోవాలని వాళ్ళలో ఆతృత బయల్దేరింది

ఏమిటి నాన్నగారూ సంతోషమైన వార్త అంటున్నారు?

చెప్తానురా కాస్త బాధను దిగమ్రింగు కోనీయండి అని కాసేపు ఆగారు రంగనాథం గారు

అన్నదమ్ము లందరూ ఆ కాసేపు ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు

నిజంగా నేనేనాడో అదృష్టం చేసుకున్నానని అనుకున్నాను మీ నలుగురూ పుట్టినప్పుడు అప్పుడప్పుడూ గర్వపడేవాడిని కూడా నాకీ రోజు గర్వభంగం జరిగినా ఎవరికి వాళ్ళు ఏదో చెప్పేసి తప్పించుకుంటున్నా నేనింకా అదృష్ట వంతుడ్నేరా నేను అదృష్టవంతుడ్ని కాబట్టే ఈ వయసులో ఈ అవసరంలో నాకు పది లక్షల రూపాయల లాటరీ తగిలింది దాంతో నా కూతురు పెళ్ళి అతి వైభవంగా చేసి నా శేష జీవితాన్ని దర్జాగా నలుగురు కొడుకుల్నున్నా నన్ను చూస్తారో లేదో నన్న బెంగ లేకుండా హాయిగా గడిపేస్తాను మీ మనసులు అర్థమయ్యాయి కాబట్టి అందులో చిల్లిగవ్వ కూడా మీ కివ్వను మీ కోసమంటూ అందులోది ఒక్క పైసా మిగల్చను ఇంక వెళ్ళండి నిద్రపొండి అని లేచారు రంగనాథం గారు

నలుగురు కొడుకులూ విషయం విని నిశ్చేష్టులై అలాగే ఉండిపోయారు

★★★★

మొదట్నించీ వాళ్ళ ప్రవర్తనలు నాలో అనుమానాన్ని కలిగించినా వయసులో ఉన్నవాళ్ళు, ఈ మధ్యనే ఎదుగుతున్న వాళ్ళు కదా అని సరిపెట్టుకుంటూ వచ్చాను కానీ చెల్లెలు పెళ్ళి విషయంలో ఇలా మాట్లాడి ఆఖరుకు తప్పించు కుంటారని అనుకోలేదు

కానీ వాళ్ళ మాటలు ఎలా ఉంటాయో ముందుకు వచ్చి బాధ్యతను పంచుకోవాల్సిన ఈ సమయంలో వాళ్ళు ఎలా ప్రవర్తిస్తారో చూద్దామను కున్నాను వాళ్ళ మాటల్లో ఘోరమైన చేదును చవి చూసాను వాళ్ళ ఆ మాటలు విన్నప్పుడు కాస్త చలించిన మాట నిజం! కానీ ధైర్యం తెచ్చుకొని అడుగు ముందుకు వేయబోయాను


అంతలో అదృష్టం కొద్దీ అనుకున్నదాని కంటే ఎక్కువే జరిగింది నా సమ్మతం లక్ష్మికి సంతోషాన్నిచ్చింది లక్ష్మి సంతోషం నాకు సంతృప్తినిచ్చింది

చెల్లెలు పెళ్ళి తాము లేకుండా జరిగిపోయిందన్న బాధతో కాకపోయినా ముఖం మీదకు' తెచ్చిపెట్టుకున్న బాధతో, మరో దానిమీద ఆశతో వాళ్ళు తప్పకుండా వస్తారు రాకుండా ఉండలేరు!

గడియారం ఒక గంట కొట్టింది

తనలో తనే జరిగిందాన్ని గుర్తుకు తెచ్చుకొని జరగబోయే దాన్ని ఊహించుకొని అలా నిద్రలోకి జారిపోయారు రంగనాథంగారు

★ ★ ★



రంగనాథంగారు అనుకున్నట్టుగానే ఉత్తరాలు అందిన వెంటనే నలుగురు అన్నదమ్ములూ కలసి వచ్చేసారు వాలు కుర్చీలో మౌనంగా కూర్చున్న అతని చుట్టూ చేరారు

మీరు వ్రాసిన ఉత్తరం అందింది ఉపోద్ఘాతంలా అన్నాడు సుందరం

మీరు వస్తారని ఊహించాను కోడళ్ళు పిల్లలు అందరూ బాగున్నారా? అన్నారు రంగనాథం గారు

బాగానే ఉన్నారు

వాళ్ళను కూడా తీసుకు రావాల్సింది

శెలవులు ఎక్కువ లేవు గాబట్టి నాలుగు రోజులు ఉండడానికి వీలవ్వదని తీసుకు రాలేదు అన్నాడు శంకరం

పోనీ వాళ్ళు ఉండేవారుగా నాలుగు రోజులు

మేం కూడా అదే అన్నాం కానీ మీరు చేసిన పనికి వాళ్ళు చాలా బాధపడ్డారు అన్నాడు గోపాల్

మీ అందరూ ఉండేది వేరు వేరు ఊళ్ళల్లో కదరా

గొప్పవాడు

ఒక్కచోట ఉన్నట్టుగా కలసికట్టుగా ఎలా వచ్చారు? ఒకరి కొకరు మాట్లాడుకున్నట్టుగా మీ బార్యలు రాకపోవడానికి ఒకే కారణం ఎలా చెప్తున్నారు?

మా ఆఫీసుల్లో ఫోన్లున్నాయి కదా! అన్నాడు శంకరం

ఓహో పోన్ల ద్వారా మాట్లాడుకొని కలసి వచ్చారా? మీ బార్యలు అంత బాదపడ్డారా? వాళ్ళకు ఆడపడుచు పెళ్ళి జరగడం ఇష్టం లేదా?

ఇష్టం లెక బాదపడ్డం కాదు నాన్నగారూ! ఎంతైనా ఒక్కగానొక్క ఆడపడుచు కదా ఆ మాత్రం బాద ఉండదా? అన్నాడు సుందరం

పోన్లే, వాళ్ళకైనా ఆ మాత్రం అబిమానం ఉంది

వ్రాసే ఆ ఉత్తరం పెళ్ళికి ముందు వ్రాసి ఉంటే ఎంత బాగుండేది నాన్నగారూ? అన్నాడు కృష్ణ

మీ చెల్లెలు లక్ష్మి కూడా పెళ్ళికి ముందే వ్రాయమంది కానీ నేనే వ్రాయలేదు

మేమంటే అంత కోపం ఎందుకు నాన్నగారూ, మేమేం చేసామని? అన్నాడు గోపాల్

అవును చెల్లెలి పెళ్ళికి మీరేం చేసారని మీకు ముందుగా వ్రాయాలి?

పైవాళ్ళ కన్నా అద్వాన్నం అయిపోయింది మా పరిస్థితి తనలో తనే గొణుక్కున్నాడు సుందరం

పైవాళ్ళలాగే ప్రవర్తించారుగా మీరు? దాని గురించి పట్టించుకుంటే మీ మావగార్లు పెట్టిన బంగారాలు అయిపోతాయని బయపడ్డారు కానీ అది అదృష్టవంతురాలు అందుకే దాని జీవితం బంగారు మలుపు తిరిగింది ఒక విదంగా మీరూ అదృష్టవంతులే, అందుకే మీకు నయాపైసా ఖర్చు కాలేదు చెల్లెలి పెళ్ళి నిమిత్తం! అన్నారు రంగనాథం గారు

ఒక్క క్షణం ఎవ్వరూ ఏమీ మాట్లాడలేదు తర్వాత సుందరం అన్నాడు

ఆ రోజు నిజంగా మా చేతుల్లో డబ్బులేక అలా మాట్లాడవలసి వచ్చింది గానీ లక్ష్మి పెళ్ళి చేయడం మా అందరి బాద్యతా కాదా నాన్నగారు? వెళ్ళిపోయాక మేం అందరం బాదపడ్డాం తొందరపాటుగా మాట్లాడామమోనని ఎవో అమ్మేసి లక్ష్మి పెళ్ళి చేసేద్దాం అనుకుంటుండగానె దాని పెళ్ళి జరిగి పోయిందని మీరు ఉత్తరం వ్రాసారు క్రితం సారి మేం వచ్చిన మర్నాడు మీతో ఎన్ని మాట్లాడినా మమ్మల్ని వెళ్ళిపొమ్మన్న మాట తప్ప మీరింకేమీ మాట్లాడలేదు మీకు కోపం తగ్గాక మరోసారి వద్దామనుకొని వెళ్ళిపోయాం అప్పుడు అయిపోయిందేదో అయిపోయింది గానీ ఇంతకూ లక్ష్మి బర్త, అదే మా బావగారు ఎవరు? ఏ ఊరు? ఏం చేస్తున్నారు?

సుందరం మాటలు విని రంగనాథం గారు నవ్వారు చిన్నగా

ఎవరో చెప్తే మీకు తెలిసి పోయేంత గొప్పవాడు కాదు గానీ అతని గురించి చెప్తే మంచి మనసున్న వాళ్ళెవరైనా గొప్పవాడేనని అంటారు అతని పేరు క్రాంతి ఈ ఊరే వాళ్ళది స్టేట్ బ్యాంకులో ఆఫీసరు

నిజంగా మన లక్ష్మి అదృష్టవంతురాలు పదండి నాన్నగారూ వెళ్ళి వాళ్ళను చూసొద్దాం అన్నాడు సుందరం

మళ్ళీసారి వెళ్ళొచ్చులేరా చూడ్డానికి, ఇప్పుడు వాళ్ళు లేరు పెళ్ళైన క్రొత్త కదా, ఓ పది రోజులు తిరిగి రావడానికి వెళ్ళారు

అంటే హనీమూన్‌కి వెళ్లారన్న మాట అన్నాడు శంకరం నవ్వుతూ

నాన్నగారూ, బ్యాంక్ ఎంప్లాయి కదా అందులోనూ ఆఫీసరు కట్నం ఎంతిచ్చారండి? అని అడిగాడు గోపాల్

ఇంత అని ప్రత్యేకంగా ఏమీ ఇవ్వలేదురా నాకున్నదంతా వాళ్ళకే ఇచ్చేసాను

అంతా వాళ్ళకే ఇచ్చేస్తే మరి మేం ఏమైపోవాలని మీ ఉద్దేశం? అన్నాడు శంకరం

మిక్కూడా కావాలంటే ఇస్తాను ఒక్కొక్కళ్ళకూ పదేసి వేలు పడుతుంది ఈ ఇంటిమీద అప్పు

అంటే అప్పు మాకు ఆస్తి వాళ్ళకూ ఇస్తారా? అని అడిగాడు కృష్ణ

ఆస్తా? నా దగ్గరేం ఉందిరా అప్పుకు సరిపడే ఈ ఇల్లు ఆ పైన నా పెన్షనూ తప్ప!

మరి లాటరీలో వచ్చిన పది లక్షలూ? అడిగాడు సుందరం

నేనెప్పుడైనా లాటరీ టిక్కెట్లు కొనడం చూసారా మీరు?

మరి మీకు లాటరీ వచ్చిందని అన్నారు? అన్నాడు కృష్ణ

అన్నాను ఆ రోజు మీ మాటలు విని నా మనసు మండిపోయింది అలా అంటే ఎందుకు అలా మాట్లాడేమా అని మీలో మీరే బాదపడి పోతారని విలవిలలాడి పోతారని అలా అన్నాను ఆ రోజు అలా అనబట్టే కదరా మీరీ రోజు ఇలా వచ్చేరు?

మీరు మాతో అబద్ధం చెప్తున్నారు అన్నాడు శంకరం

నేనంత పిరికివాడ్ని కాదురా నిజంగా అంత డబ్బే నాకు వచ్చి ఉంటే దాన్ని మీకు దక్కకుండా చేయాలనుకుంటే ఎన్నో మార్గాలున్నాయి అసలు నాకంత డబ్బు వచ్చిందనే చెప్పక పోయేవాడ్ని దాన్నంతటినీ నా కూతురు అల్లుడికే దక్కేలా చేసేవాడ్ని మీరు నాకంటే ఎక్కువే చదువుకున్నా అనుబవంలో మీ కంటే పెద్దవాడిని ఆ మాత్రం మేనేజ్ చేయలేక పోయేవాడ్ని కాదు

అయితే లక్ష్మి పెళ్ళి !

ఎలా చేసాననా నీ అనుమానం గోపాల్ ! లక్ష్మి పెళ్ళి నేను చేయలేదురా అతనే అన్నీ చేసుకున్నాడు అతనికి నేనిచ్చింది నా కూతుర్నేరా దాంతో పాటూ ఈ ఇంటి మీద అప్పునీ నా మంచి చెడ్డల్ని చూసే బాద్యతనీ అతనే తీసుకున్నాడురా!


మీరు చెప్తున్నది నేను నమ్మలేక పోతున్నాను నాన్నగారూ! అన్నాడు సుందరం

ముందే చెప్పానుగా అతను గొప్పవాడని అలాంటి పురుషులు ఈ సమాజానికి ఎంతో అవసరం అయినా అలాంటి వాళ్ళు చాలా కొద్ది మంది మాత్రమే ఉంటారు కాబట్టి మీకు నమ్మకం కుదరక పోవచ్చు మీరు నమ్మినా నమ్మకపోయినా నేను చెప్పేది నిజం! లక్ష్మి, క్రాంతి ప్రేమించు కున్నారు లక్ష్మి పెళ్ళి గురించి మనం మాట్లాడుకున్న తర్వాత మీరు వెళ్ళిపోయాక నేను సంబందాల కోసం ప్రయత్నిస్తుంటే లక్ష్మి చెప్పింది తను అతనిని ప్రేమిస్తున్నానని ఆ తర్వాత అతనిని తీసుకు వచ్చింది అతన్ని చూసాక అతని మాటలు విన్నాక నాకు నమ్మకం కుదిరింది కాదంటే జరిగేదేమిటో వాళ్ళ మాటల్లో అర్థమయ్యాక నేను కాదనలేక పోయాను

అయితే అతని కులం? మన వాళ్ళేనా?

మన కులం కాదు కానీ నాకు కూతురు, మీకు చెల్లెలు అయిన లక్ష్మికి బర్త కాబట్టి అతను, అతని వాళ్ళు మనవాళ్ళే!

చాలా బాగుంది నాన్నగారూ! ఇది మన పరువు ప్రతిష్ఠలు వంశ మర్యాదలకు సంబంధించిన విషయం అని కొంచెం కూడా ఆలోచించకుండా



చాలా మోసం చేసారు ఇప్పుడు నలుగురిలోనూ తలెత్తుకు తిరగడం ఎలాగండీ? అన్నాడు చాలా కోపంగా బాధగా సుందరం

ఏరా ఇందులో తలెత్తుకు తిరగలేక పోవడానికి ఏముంది? నేను చేసిన పని అంత తప్పుగా కన్పిస్తుందా? నాకు మాత్రం నేను చేసిన పని తప్పనిపించడం లేదు

మీకు అన్పించదు లెండి మా మీద పంతంతో ఇలాంటి పని చేస్తారని ఎప్పుడూ అనుకోలేదు అప్పుడు మాతో అన్నారుగా ఎవర్నీ పిలవకుండా పెళ్ళిలా చేస్తామని? ఇప్పుడు బంధువులు కాదు కదా, కన్న కొడుకుల్ని కూడా పిలవకుండా దాని పెళ్ళి జరిపించేసారు మాతో మాట్లాడినప్పుడు చాలా ఖర్చు అవుతుందన్నారు మేము తట్టుకోలేమని అంటే నిష్ఠూరంగా మాట్లాడేరు ఇప్పుడెలా చేసారు ఈ పెళ్ళి? ఒక్క ఉత్తరం వ్రాసి ఉంటే వచ్చి ఈ ప్రేమ గొడవేమిటో తేల్చేసి ఏదో సంబంధం చూసి మెడలు వంచి దాని పెళ్ళి చేసేవాళ్ళం! అన్నాడు ఆవేశంగా శంకరం

అవున్రా, నువ్వన్నదీ నిజమే! అప్పుడలా అనుకున్నాను కట్నాలు, కానుకలు ఇలాంటి ఖర్చులయ్యే మామూలు పెళ్ళి నా కూతురికి చేద్దామని అనుకున్నాము కానీ ఇప్పుడు దాని మనసుకు నచ్చినట్టు చేసాను మెడలు వంచి చేసేది పెళ్ళి కాదురా! మనసుల్ని అర్థం చేసుకున్నవాళ్ళు జీవితాన్ని పంచుకుంటే బాగుంటుందని అన్పించింది అందుకే వాళ్ళ పెళ్ళికి ఒప్పుకున్నాను మీరిలా మాట్లాడి వాళ్ళ మనసుల్ని బాధ పెడతారనే వాళ్ళిద్దరూ ఎంత చెప్పినా పెళ్ళి ముందు మీకు తెలియ పరచలేదు

మీరీ పెళ్ళికి ఎందుకు ఒప్పుకున్నా నలుగురూ కూతురి పెళ్ళి చేయలేక ఇలా చేసారని అనుకుంటారు! అన్నాడు కృష్ణ

మీ మనసుల్ని తెలుసుకున్నాక మీరైతే ఇలాగైనా చేస్తారని నేననుకోలేదురా ఎవరేమనుకున్నా నాకేం ఫర్వాలేదురా వాళ్ళు సుఖంగా ఉండడమే నాకు కావాల్సింది

సుఖం ఈ సుఖం ఎన్నాళ్ళుంటుంది నాన్నగారూ? ఇలా రెండు కులాలకు చెందిన వాళ్ళు పెళ్ళి చేసుకుంటే వాళ్ళకు పుట్టిన వాళ్ళ కులం ఏమిటని ఈ సమాజం అడిగినప్పుడు, దానికి సమాధానం ఏం చెప్పాలో తెలియక తడుముకున్నప్పుడు తెలుస్తుంది ఇలాంటి వివాహాల్లో ఉన్న సుఖం ఏమిటో? అన్నాడు వెటకారంగా గోపాల్


క్రాంతి లక్ష్మిని ప్రేమిస్తున్నానని, పెళ్ళి చేసుకుంటానని చెప్పినప్పుడు సరిగ్గా నేను కూడా మీలాగే ఆలోచించి అలాగే అన్నాను అప్పుడు క్రాంతి ఏమన్నాడో తెలుసా? "మాకు పుట్టిన వాళ్ళ కులం మానవత్వం, మతం సమానత్వం!" వాళ్ళు ఎదిగే సరికి ఆ కులం, ఆ మతం వాళ్ళే వాళ్ళను పెళ్ళి చేసుకుంటారు ' అని అన్నాడు అతని ఆ మాటలు విన్నాకనేరా, నేను వాళ్ళ పెళ్ళికి ఒప్పుకుంది ఈ విషయం గురించి ఇంత వాదన అనవసరం

అనవసరం అయితే మేము వాళ్ళను చూడ్డం కూడా అనవసరమే! వాళ్ళను మా వాళ్ళుగా భావించలేం లక్ష్మికి మాకు ఇంక ఎటువంటి సంబంధమూ లేనట్లే!

ఇదే మీ నిర్ణయం అయితే అలాగే కానీయండి ఇప్పుడు ఎవ్వరికీ ఎటువంటి నష్టమూ లేదు ఎవరి బ్రతుకు వాళ్ళు హాయిగా బ్రతికితే చాలు!

మీ అభిప్రాయం కూడా అదే అయితే మేం చేసేది ఇంకేం లేదు మేం వెళ్తున్నాం! అని లేచాడు సుందరం వెంటనే శంకరం గోపాల్ కూడా లేచి నిలబడ్డాడు

రంగనాథంగారు కూడా లేచి నిలబడుతూ అలా అనుకుంటే ఇక్కడ మీరు చేయడానికి కూడా ఏమీలేదు గానీ వెళ్ళండి! అని ఇంకా కూర్చున్న కృష్ణ వైపు చూస్తూ, ఏరా నువ్వు లేవలేదేం? నువ్వూ వాళ్ళలాంటి వాడివేగా నీదీ అదే అభిప్రాయమా? అని అడిగారు



కృష్ణ లేచి నిలబడి అలాంటి పని చేసిన దానిదగ్గర పవిత్రమైన మా అమ్మ నగలు ఉండడానికి వీలు లేదు అమ్మ జ్ఞాపకంగా వాటిని మాకిచ్చేయండి! అన్నాడు

ఆఖరి కొడుకు అన్న ఆ మాటలు విని రంగనాథంగారు అదోలా నవ్వారు

ఒరెయ్! నా కొడుకు లందరిలోనూ నిజంగా నువ్వే గొప్పవాడివిరా! ఎందుకంటే బ్రతికున్న వాళ్ళనే మరచిపోడానికి సిద్ధమయ్యారు వాళ్ళు ఎప్పుడో పోయిన నీ తల్లి పవిత్రతను నువ్వు మరచిపోలేక ఆమె నగల్ని ఇచ్చేయ మంటున్నావ్! నేనా నగల్ని లక్ష్మికి ఇస్తున్నప్పుడు లక్ష్మి వాటిని తీసుకోలేదు మీరు ఆ నగల్ని అడగడం లక్ష్మి విన్నదట వాటిని మీకే ఇచ్చేయమంది, వాటిని మీకివ్వడానికే నా దగ్గర ఉంచాను ఈ మాటల్లోపడి వాటి విషయం నేను మరచిపోయినా, నీ అన్నలు మరచిపోయినా నువ్వు మాత్రం మరచిపోలేదు అందుకే నువ్వు గొప్పవాడివి అని అన్నాను అని ఆ గదిలో ఓ మూలనున్న బీరువా తెరచి అందులోంచి ఆ నగలు బయటికి తీసారు రంగనాథం గారు

ఒరెయ్ కృష్ణా! ఇవిగోరా, తీసుకో మీ అమ్మ జ్ఞాపకార్థంగా వీటిని తీసుకో అని కృష్ణకు ఆ నగల్ని అందిస్తుండగా ఆ నగల మీద మా అందరికీ హక్కుంది అన్నాడు శంకరం

ఆ హక్కుల గురించి నాకేమీ తెలియదు వాటిని మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి అని వాటిని కృష్ణ చేతికి అందించారు రంగనాథం గారు

వాటి విషయం తర్వాత చూడొచ్చులేరా ఇంక నడవండి! అన్నాడు సుందరం

నలుగురూ ఆ గదిలోంచి బయటికి వెళ్ళిపోయారు వాళ్ళ వెనుకే రంగనాథంగారు కూడా వెళ్ళారు

కొడుకులు వరండాలోంచి బయటకు అడుగు పెట్టబోతుండగా,, ఒరెయ్! ఆగండి అన్నారు రంగనాథం గారు

నలుగురూ ఆగి వెనక్కి తిరిగి చూసారు

చిన్నమాట ' ఆ నగల్ని మీరు ఏం చేసుకున్నా నాకేమీ అభ్యంతరం లేదు పోయిన వాళ్ళ జ్ఞాపకార్థం వాళ్ళ నగలే ఉండనక్కర్లేదు వాళ్ళ మీది ప్రేమ గుండె నిండుగా ఉంటే చాలు ఒకవేళ మీరు వాటిని పంచుకుంటే మాత్రం పంచుకుంటున్నప్పుడు ఎటువంటి గొడవలూ పడకండి అన్ని విషయాల్లోనూ కలసి కట్టుగా ఒకేమాట మీదున్నారు ఇంతవరకూ, ఈ విషయంలో కూడా అలాగే ఉండండి వెళ్ళండి! అన్నారు రంగనాథం గారు

ఆ మాట విని విసురుగా వెళ్ళిపోయారు నలుగురూ!

గుమ్మం లోంచి వరండాలోకిగిరుక్కున తిరిగి వచ్చిన రంగనాథం గారికిఎదురుగా గోడ మీద భార్య ఫోటో కన్పించింది ఆ ఫోటోనే అలా చూస్తూ ఉండిపోయిన రంగనాథం గారి కళ్ళలోంచి రెండు కన్నీటి చుక్కలు చెంపల మీదకు జారిపడ్డాయి! □

పాఠకుల శీర్షిక

గర్భస్థ శిశువు చెప్పిన కథలు


"బాబూ! నా పాపానికి నిష్కృతి లేదురా!"

రాజేష్ ఆరోజు ఆఫీసులో చాలా పనుంది పెందరాళే వెళ్ళాలని చెప్పాడు కమల వంట పని తొందరగా ముగించి ఆయనకు భోజనం పెట్టి ఆఫీసుకు పంపింది తరువాత తను కాసేపు విశ్రాంతి తీసుకుందామని పడుకుంది

ఒక అంగంట గడిచేసరికి స్నేహితురాలు కిరణ్మయి వచ్చిందని లేచి ఆమెతో కాసేపు కబుర్లు చెప్పి, ఉప్మా చేసి పెట్టింది ఆమె టిఫిన్ తింటూ ఉండగా బాత్‌రూమ్‌కు వెళ్ళి వస్తూ కళ్ళు తిరిగి పడిపోయింది

టిఫిన తింటున్న కిరణ్మయి ఉన్నపళంగా లేచి కమలను పట్టుకొని ముఖముపై నీళ్ళు జల్లింది కమల తేరుకున్నాక మంచినీళ్ళు త్రాగించి ఏమిటే! అలా పడిపోయావు నేనెంత ఖంగారు పడిపోయానో తెలుసా! నదు హాస్పటల్‌కు వెడదాం అని వెంటనే బయలు దేరదీసింది

లేడీ డాక్టర్ పరీక్షచేసి ఏమీ ఫరవా లేదమ్మా! అమ్మాయి నెల తప్పింది, అంతే కొంతమందికి కళ్ళు తిరగడం, వేవిళ్ళు రావడం సహజమేగా! అని చెప్పి టాబ్లెట్సు వ్రాసి పంపింది



ఏమే కమలా! యింత తెలివితక్కువ పని చేశావెమిటే? పెళ్ళయి యింకా మూడు నెల్లయినా కాలేదు అప్పుడే నెల తప్పడమేమిటి? మీరు తగు జాగ్రత్తలు తీసుకోలేదా! పెళ్ళయ్యాక హాయిగా ఒక సంవత్సరమయినా చిలకా, గోరింకల్లా ఉండవలసిందిగదా! యిలా చేశారేమిటే! మేము అలా జాగ్రత్త పడటం నీకు తెలుసుకదా! యిప్పుడయినా ఫరవాలేదు నా మాట విని అబార్షన్ చేయించుకో! నే చెప్పడం చెప్పాను తర్వాత నీ యిష్టం అని చెప్పి వెళ్ళిపోయింది

కమల యీ విషయమై చాలా తీవ్రముగా ఆలోచించింది తను గూడా యిప్పుడు నెల తప్పడం సుఖ సంతోషాలకు అవరోధమనే భావించింది కిరణ్మయి చెప్పినదే సరైన మార్గమనుకొన్నది ఆ రాత్రే రాజేష్‌కు విషయం చెప్పి, ఏమండీ! మనకు యిప్పటినుండే పిల్లలెందుకండీ! అంటూ గారాలు పోతూ తన అభిప్రాయాలు చెప్పి అబార్షన్ చేయించుకుంటానంది అతను కూడా ఆలోచించి సరే అని ఒప్పుకున్నాడు ఆయన అనుమతి, తీసుకొని ఆ మరుసటిరోజే హాస్పటల్‌కు వెళ్ళి అబార్షన్ చేయించుకుంది

ఒక సంవత్సరం గడిచింది రాజేష్ తన స్నేహితుల యిళ్ళకు వెళ్ళినప్పుడు, వారి పిల్లలను చూసినప్పుడు, వాళ్ళు మాట్లాడే ముద్దు మాటలు విన్నప్పుడు, వాళ్ళ చిరునవ్వులు చూసినప్పుడు తనకు గూడా అలాంటి పిల్లలు కావాలనుకున్నాడు దానికితోడు ఒకసారి తన సహ ఉద్యోగి ఇదిగో రాజేష్ మనకు పెందరాళే పిల్లలు పుడితే వాళ్ళు మనము రిటైర్ అయ్యేనాటికి చెయ్యందుతాగు అన్నాడు నాటినుండి రాజేష్ పిల్లలకోసం తహతహలాడు తున్నాడు

నాల్గు సంవత్సరాలు గడిచినా కమల గర్భం దాల్చలేదు డాక్టరును సంప్రదించి పిల్లలకోసం తగు జాగ్రత్తలు, మందులు తీసుకొంది పిదప గర్భం దాల్చింది ఆ దంపతులు ఎంతో సంబరపడ్డారు కానీ విధి వక్రించింది ఆ గర్భం నిలబడలేదు దానికి చాలా బాధ పడ్డారు

తర్వాత కొన్నాళ్ళకు కమల మరల గర్భం దాల్చింది నెమ్మదిగా నెలలు నిండుతున్నాయి ఒకరోజు తెల్లవారు ఝామున కలలో అమ్మా! అమ్మా! అని తీయని పిలుపు వినబడింది ఆ పిలుపు ఎవరిదా అని ఆశ్చర్యపడుతున్నంతలో నేనేనమ్మా! నీ కొడుకునమ్మా! నీవు నిర్దాక్షిణ్యంగా నేను బయట ప్రపంచం చూడకుండా అబార్షన్ చేయించు కున్నావుగదమ్మా! గుర్తు లేదా! పోనీలేమ్మా! నీవు నాకు తల్లివై పాలిచ్చి పెంచే యోగ్యత, మాతృత్వములోని మాధుర్యము అనుభవించే యోగ్యత నీకు లేదమ్మా! పోనీలే నా విషయం వదిలేయి ఈసారి నీకు పాప పుట్టబోతోంది అంటే నాకు చెల్లెలన్నమాట అయ్యో కొడుకు కాదని అన్యాయం చేస్తావో, మహాలక్ష్మి పుట్టిందని సరిపెట్టుకుంటావో నీ యిష్టం

ఒక్కసారిగా కమలకు మెలుకువవచ్చి కళ్ళు తెరిచి చూసింది ఎవరూ లేరు రాజేష్ ప్రశాంతంగా నిద్రపోతున్నాడు కల గుర్తు చేసుకొని బోరున ఏడవ సాగింది బాబూ నీ కెంత అన్యాయం చేశానురా! నా పాపానికి నిష్కృతి లేదురా! అని జుట్టు పీక్కుంటుంటే రాజేష్ లేచి ఏమయ్యిందని అడిగాడు వెక్కి వెక్కి ఏడుస్తూ జరిగింది చెప్పింది

రాజేష్ ఓదారుస్తూ కమలా! జరిగిందేదో జరిగిపోయింది యిక దాని విషయం వదిలెయ్యి ఇప్పుడు మనకు, బాబు పుట్టినా పాప పుట్టినా సంతోషమే ఎవరయితే ఏమిటి? ఈరోజుల్లో ఎవరైనా ఒకటే! అంటూ ఆమె కళ్ళ నీళ్ళు తుడిచాడు కమల రాజేష్ ఒళ్ళో తల దాచుకుంది

-కృష్ణవేణి, పంగిడిగూడెం □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

గర్భస్థ శిశువు చెప్పిన కథలు

కథ వ్యాసం రాసిన వారి పేరు ________________

____

పూర్తి చిరునామా ________________

ఎన్ కోడ్ ________________


నెస్టమ్ బేబి సిరియల్
ప్రారంభించేందుకు ఆదర్శప్రాయమైనది
పెరుగుదలకు ఆదర్శప్రాయమైనది
నెస్టమ్, పాలు-పూర్తి పోషక విలువలున్న ఆహారం.
మీ బాబు సుమారు 4 నెలలవాడయ్యేసరికి, కావాలి పాలతోపాటు ఘనఆహారం. పాపాయికి తేలిగ్గా జీర్ణమయ్యేట్టు, ప్రత్యేక శ్రద్ధతో తయారయిన నెస్టమ్ బేబి సిరియల్ ని పెట్టడం ప్రారంభించండి. ముందుగా మరిగించి పెట్టిన గోరువెచ్చటి పాలతో కలపండి. ఇక, పూర్తి పోషక విలువలున్న ఆహారం సిద్ధమవుతుంది.
పాపాయి ఆరోగ్యంగా, బలంగా పెరిగేందుకు తోడ్పడుతుంది.
నెస్టమ్‌తో వివిధ వంటలు-పాపాయి ఆహారంలో బోలెడన్ని రకాలు
మీ పాపాయి ఎదుగుతున్న కొద్దీ కొత్త రకాలు రుచి చూపించండి.
ఉడికించిన కూరముక్కలూ, పండ్ల ముక్కలూ, పప్పు-పెరుగు నెస్టమ్‌తో కలిపి పెట్టండి. బాబు, కుటుంబంలో వారు తినే ఆహారాన్ని తీసుకోవడం నేర్చుకునేందుకు ఇది తోడ్పడుతుంది.
నెస్టమ్®
రైస్
ఇనుము-విటమిన్లతో కూడినది
పాలలో కలపండి.
ఉచితం
మీ బాబు, తన ఆహారంలో, కొత్త రుచులను కోరుతాడు అందుకని-మీ ఉచిత నెస్టమ్ వంటల పుస్తకం కోసం రాయండి.
నెస్టమ్
పోస్ట్ బాక్స్ నెం. 6016,
న్యూ ఢిల్లీ-110008.
Nestlé
Nestlé
Nestum
baby cereal
Rice
mix with milk
Nestlé
Nestum
baby cereal
Rice
mix with milk

ఇదా ప్రగతి

పి. సాయిరమేష్ (రాధ)

ఈ మధ్యే స్వదేశాన్ని సందర్శించ టానికి వచ్చాను యింగ్లాండు నుంచి వచ్చే ముందు బ్రిటన్‌లో వున్న తెలుగు వారు తెలుగుదేశం నుంచి బంధు మిత్రులు తెలియఁజెప్పింది ఒకే ఒక్క సందేశం– అమ్మో యిండియాలో ఎంత మార్పు వచ్చిందో వెళ్ళి చూడండి మీకే తెలుస్తుంది' అని

స్వతంత్ర భారత దేశంలో చెప్పుకో దగ్గ ప్రగతి వచ్చిందనీ వస్తూనే వుందనీ రకరకాల దేశాల టెలివిజన్ డాక్యుమెంటరీలలో సంక్షిప్త వార్తలలో ఎన్నో సార్లు సచిత్రంగా చూడడం జరిగింది ఆ బేక్‌గ్రౌండ్ విశేషాలలో భారత దేశం నిస్సందేహంగా మరో వున్నత స్థాయిని చెరుకుందనీ అక్కడ మానవతా విలువలు మరో మలుపు తిరిగి భారత మాత వన్నెకి మెరుగులు దిద్దుకున్నాయనీ కొండంత ఆశించి కోటి వూహలతో బొంబాయి యింటర్నేషనల్ విమానాశ్రయంలో అడుగు పెట్టాను. ఓ ఐదు వారాల క్రితం. కాని నా ఆశలు అడియాశలే అయ్యాయని చెప్పటానికి ఎంతగానో చింతిస్తున్నాను. మొదట నన్ను స్తబ్దుణ్ని చేసింది. నా వూహల్ని కనిపించనంతగా చిన్న బుచ్చింది విమానాశ్రయంలో సిబ్బంది చూపించిన తీరులో నగ్నంగా దాగి వున్న లంచగొండితనం. అంత పెద్ద అమెరికా దేశంలో 'టిప్' పేరున చలామణీ అవుతున్న లంచగొండితనం మన దేశంలో మాత్రం వుంటే తప్పేముందని సర్ది పుచ్చుకుని తెలుగుదేశం తరలివస్తే నన్ను మరింత కలవర పరిచింది వరకట్న పిశాచం. ఆపైన కులమత భేదాలు వాటన్నింటి పైనా మన ప్రజలు స్త్రీ జాతిపట్ల చూపిస్తూన్న పక్షపాత వైఖరి.

చాన్నాళ్ళకి స్వదేశం వచ్చాను కదా అని ఓ పెద్ద మనిషి నన్ను పలకరించటానికి వచ్చాడు పాపం ఎంతో శ్రమపడి. మాటల సందర్భంలో ఆయన తన కుమార్తెకు పెళ్ళి సంబంధాలు చూస్తున్నానని చెప్తూ ఓ చిన్న కథ చెప్పాడు యిలా:–

మొన్నీ మధ్య ఓ వుద్యోగం వున్న కుర్రవాడి కుటుంబ సభ్యులు అమ్మాయిని చూసుకోటానికి వచ్చారు. ఎప్పటిలా పెళ్ళి చూపుల పేరు పెట్టి ఓ పూట మా యింట మకాం వేసి, కావలసిన తినుబండారాలన్నీ కడుపారా ఆరగించి, కాఫీ ఫలహారాలు తృప్తిగా సేవించి సిలింగుకి వ్రేలాడుతున్న పంకా సుతారంగా పిల్ల వాయువుల్ని వీయిస్తుంటే (కరెంట్ బిల్లు సంగతి ఆలోచించే వాడ్ని నేను తప్పించి యింకెవరుంటారు చెప్పండి కట్టేవాడ్ని యింటికి ఏకైక సంపాదకుడ్ని నేనేగా) పెళ్ళి కుమారుడి తల్లి తాయారమ్మ చల్లగా మెల్లగా యిలా అడిగారు– యింతకీ అమ్మాయికి ఆస్తి రూపేణా (తెలివైన యిల్లాలు వరకట్నం వూసు ఎత్తితే రికార్డు చేసి ఎక్కడ అధికారులకి వినిపిస్తానో ఏమిటో) ఎం ముట్ట చెప్పాలనుకుంటున్నారు?

అమ్మాయికి చెప్పించిన ఎమ్ కామ్ చదువు + ఏదో వంటి మీద వ్రేలాడుతున్న ఐదారు కాసుల బంగారం తప్పించి యింకేమి యివ్వలేమని నాకు తెలుసు. దూరంగా నిలబడి దిక్కులు లెక్కిస్తోన్న నా జీవితార్థాంగి జగదాంబకు తెలుసు. అందుకే ఏం సమాధానం చెప్పాలో తోచక ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నాం!

'మీకు తెలియందేముంది' నేను నసిగాను, మధ్య వర్తి మాగురించి మీకు వివరంగా అన్నీ తెలియఁజేసి వుండాలే అన్నట్లు సూచిస్తూ.

'ఆ..... ఆ..... ఎందుకు తెలీదు.. మార్తాండ శాస్త్రి (మా మధ్యవర్తి లెండి) అంతా చెప్పాడు... అమ్మాయి చందనపు బొమ్మలా వుంది. అందులో సందేహం ఏమాత్రం లేదు..... కాని పెళ్ళి కుమారుడి సంగతి మీరు కూడా కాస్త ఆలోచించాలిగా అన్నయ్యగారూ..... కష్టపడి బి. యి. చదివాడు చేస్తోన్న కంపెనీ ప్రయివేట్‌దే అయినా.... చేస్తున్న పనిమాత్రం అసిస్టెంట్ యింజనీరుగానే.... గుమాస్తా మాత్రం కాదు... పోతే వాడికి వచ్చే జీతం సిగరెట్లకీ, సెంటు బుడ్లకీ కూడా సరిపోదు..... ఈరోజుల్లో ఓ మోస్తరుగా బ్రతకాలన్నా కనీసం ఐదారు వేల రాబడైనా వుండాలి. నెలనెలా... పైగా వీడైతే యింజనీరాయే.... చూస్తూ చూస్తూ ఆఫీసుకుర్ర్కులా ఎలా బ్రతకగలడు మీరే చెప్పండి.... మీ అమ్మాయి కాస్తో కూస్తో తెచ్చుకుంది అనుకోండి హాయిగా లక్షణంగా సంసారం చేయగల్గుతుంది... పిల్ల పాపల్ని మహా గొప్పగా పెంచుకు వస్తుంది..... ధన ధాన్యాదులు ఈరోజు వుంటాయి రేపటికి హరించుకు పోతాయి కాని మన పిల్లలు మనకిచ్చే ఆత్మతృప్తి మాత్రం వుంది చూశారా అది పెర్మనెంటే మరి మనం నిదానంగా ఆలోచించంకాని మా అక్కాయి మొహమాటస్తురాలు కాని తలచుకుంటే అయిదారు లక్షలు యిచ్చేవాళ్ళు యిట్టే వస్తారు!" సుదీర్ఘంగా శలవిచ్చింది పెళ్ళి కుమారుడి తల్లిగారి చెల్లెలు గార్లైనా అండాళమ్మ అసలు విషయం ఆఖరికి వెళ్ళగక్కుతూ నా నోట్లో వాక్కాయ చెట్టుకి వెలక్కాయ చెట్టుకీ క్రాస్ చేస్తే వుద్భవించే వృక్షానికి దేనికో పుట్టిన పచ్చికాయ లాంటి దేదో అడ్డం పడ్డట్లయ్యింది ఆక్షణం!

అహోరిస్తే సరి ఈడ్చి తన్నితే యింట్లో అయిదారు వేల కేష్ అయినా లేదు ఐదు లక్షలు ఎక్కడ నుంచి తెస్తావురా సుబ్బరామశాస్త్రి అని ఆక్రోశించాడు నా ఆత్మగాడు ఇక మా ఆవిడ సంగతి వేరే చెప్పాలా ఆ పది నిముషాల్లో మా అద్దె యింటి దూలాలు ఓ యిరవై పర్యాయాలన్నా లెక్కించి వుంటుంది ఆ మహా యిల్లాలు పాపం?

"చూడు బాబు..." ఓ స్థాయికి వచ్చాక యింట్లోకంటూ ఓ టి.వి. బయటకంటూ ఓ స్కూటర్ లేకపోతే ఏం బాగుంటుంది చెప్పు.. అనుభవించేది మీ అమ్మాయేగా.... మనం కష్టపడి కాస్తో కూస్తో వెనుక వేసేది ఎవరి కోసం... మన వారసులకేగా... నీకు మాత్రం, ఎందరున్నారు కనుక హైరానా పడటానికి... యిద్దరే యిద్దరు కూతుళ్ళు అవునా... పోతే నువ్వేమో మున్సిపల్ ఆఫీస్‌లో ఓ పది సంవత్సరాలు పైగా హెడ్ గుమాస్తాగా పని చేస్తున్నావని విన్నాను.... బాగా రాబడి వున్న వుద్యోగమేనటగా... ఆ మాత్రమో, ఈ మాత్రమో పొదుపు చేసే వుంటావు... యిలాంటి అవకాశం అవసరం మళ్ళీ మళ్ళీ కలుగుతాయా చెప్పు... గుండె దిటవు చేసుకుని తీసి ఖర్చు పెట్టాలే తప్పించి... నువ్వు మాత్రం ఎంత కాలం దాయగలవు గడిఛిందంతా...' సాగదీస్తూ శలవిచ్చింది పెళ్ళి కుమారుడి పితామహురాలు పేరిందేవమ్మ.


ఏదో అంటువ్యాధి అర్థాంతరంగా వచ్చినట్లు అంటుకున్నాయి నా కళ్ళు. నా ముప్పై సంవత్సరాల సర్వీస్‌లో ముప్పై పైసలయినా లంచంగా పుచ్చుకున్న పాపాన పోలేదు. అలాంటి నన్ను ఆ మహా యిల్లాలు కాస్తో కూస్తో గడించి వుంటావుగా అని వెటకరిస్తుందా. ఆవిడకేమి తెలుసు నాకు లంచగొండితనం అబ్బనందువలన ఎన్నిసార్లు పై అధికారులతో చీవాట్లు తినవలసి వచ్చిందో, ఎన్నిసార్లు రావలసిన ప్రమోషన్ వచ్చి మరీ ఆగిపోయిందో? నాకు వళ్ళు మండింది. కాని మా ఆవిడ నీళ్ళు కారే ముఖం చూడగానే చల్లబడి పోయింది మరుక్షణంలో.

మర్యాదగా గృహ ద్వారం చూపించి వెళ్ళి రండని సవినయముగా మనవి చేసుకోటం కంటే నేను చేసేది ఏమీ లేకపోయింది.

ఇది బాబు మా అమ్మాయి పెళ్ళి చూపుల పురాణంలో మొదటి అధ్యాయం.

ఆ తరువాత అధ్యాయాల్లో యిలాంటివే ఓ ఐదారు





సంబందాల కథలున్నాయి వివరాలన్నీ చెప్పి నిన్ను విసిగించటం సబబు కాదు కాని ఏదో ఆడపిల్ల తండ్రిని కాబట్టి మనసు పట్ట లేక చెప్తున్నాను ఏమీ అనుకోమోక ఆ పడమటి దేశాల్లో యిలాంటి గొడవలు వింటామా కంటామా

ఆ తరువాత ఆయన మాటల్ని బట్టి నాకు అర్థమయింది యిది–

ఆ అమ్మాయిని చూసుకోటానికి వచ్చిన వాళ్ళలో కొందరు అమ్మాయికి పాట పాడటం, సంగీతం ఎందుకు రాదు అన్న వాళ్ళు- ఎమ్ కామ్ ఎందుకు చదివావు వుద్యోగం చేస్తావా అన్న ఎదురు అడిగిన వాళ్ళు- ఎమ్ కామ్ ఎందుకు చదివావు ఎమ్ ఎ ఎందుకు చేయలేదు అని అర్థం లేని సంబాషణ సాగించిన వాళ్ళు ఎందరో వున్నారనీ సుమారు అందరూ వరకట్నం పేరు ఎత్తకుండా పెళ్ళి లాంచనాలన్న మారు పేరుతో కొసరి కొసరి బేరం ఆడిన వాళ్ళే అని అలా ప్రతి ఒక్కరూ ఆయన నిజాయితీని సహనాన్ని పరీక్షించటం మొదలు పెట్టడంతో విసుగెత్తి యిప్పుడు ఎవరైనా పిల్లని అడగటానికి వస్తే వీది గుమ్మం దగ్గరే నిలబెట్టి నిలదీసి యిలా చెప్పేస్తున్నాడట పాపం ఆ పెద్ద మనిషి–

చూడండి మా అమ్మాయి బర్రె కాదు ఖరీదైన పెయింటింగ్ కాదు బేరాలాడ అమ్ముకోటానికి, వేలం వేసి కొనుక్కోటానికీను చదువుకున్న ఆడ పిల్లండీ మీ అబ్బాయిలానే కష్టపడి చదివిం దండీ జ్ఞానం పరిజ్ఞానం వున్న మనిషండీ ఏదో సంఘం మారిందనీ, నైతిక విలువలు పెరిగాయనీ కల్లబొల్లి మాటలు చెప్పే మగ పిల్లల తల్లి దండ్రులకి నేను చెప్పేది ఒకే ఒక సమాదానం నా కూతురికి పెళ్ళి కాకపోయినా పర్వాలేదు కాని ఆమెని మాత్రం వరకట్నానికి మారు పేరు పెట్టి బేరాలాడే మీలాంటి వారికి మాత్రం చచ్చినా అమ్మను మైండ్ దట్

ఇలాంటి హృదయ విదారకమైన కథలు వింటే వాటికి అలవాటు పడ్డ మీలో ఎందరికో ఆశ్చర్యం కలగకపోవచ్చు అసహ్యం పుట్టకపోవచ్చు కాని దేశం ఎంతో మారిందని విన్న నాకు మాత్రం తీవ్రమైన వ్యదను కలిగించాయని చెప్పటంతో వింతేమీ వుండదని ఎవరైనా వప్పుకుంటారేమో?

ఇంతే కాదు యింకా వుంది వినండి-

పడిపోతున్న మా పాక యిల్లు కొట్టించి క్రొత్త యిల్లు కట్టించాలన్న వుద్దేశంతో టౌన్ ప్లానింగ్ కమీషనర్స్ ఆఫీసుకి వెళ్తే- ప్లానింగ్ పర్మిషన్‌కి పదిహేను వందలు, సిమ్మెంటు కోటాలు యిప్పించటానికి కొంత ముత్తం యిలా ప్రతీదానికీ ఎంతో కొంత ముందే నిర్ణయించబడిన లంచం వుందని తెలిసినప్పుడు నాకు అనిపించింది ఒక్కటే- పది సంవత్సరాల క్రితం నేను యిండియా వదిలినప్పుడు పరిస్థితి ఎలా వుందో యిప్పటికీ అలాగే వుందని (కొన్ని కొన్ని విషయాల్లో మరింత అద్వాన్నంగా వుందని) నాకు కనిపించిని పైపై ప్రగతి అంతా టూకీగా చెప్పాలంటే యిది-

తప్పకుండా ప్రొడక్షన్ ప్రారంబిస్తుందని చెప్పుకో బడుతున్న వుక్కు ప్యాక్టరీ

పేరుకి చెప్పుకోదగ్గ దూరదర్శన్ యంత్రాలు- అందులో అంతంత మాత్రంగా వస్తున్న ఒకే ఒక్క రాజకీయ పార్టీ వార్తలు

యింటికో వాహనం

ఓ వెలుగు వెలుగుతోన్న ఖాళీ స్థలాల వ్యాపారాలు

కాని అనాదిగా మనని అంటి వస్తోన్న వరకట్న పిశాచాలు, కుల మత అవస్థలు లంచగొండితనం యింకా మన అత్యున్నత విబిన్న సాంప్రదాయాల్ని కరచి పట్టుకుని అలాగే వున్నాయి అవి మాత్రం మాసిపోయాయంటే నేనే కాదు మీరు మాత్రం నమ్ముతారా మీరే చెప్పండి?

తిరిగి ఫలస వెళ్ళే నన్ను మన దేశస్థులు ఎదురైనప్పుడు మన దేశం ఎలా వుందని అడిగితే జ్యోతి లక్ష్మి చీర కట్టింది చీరకే సిగ్గేసింది అని పాడి చెప్తే బాగుంటుందంటారా లేక దేశం మారింది కాని మారవలసిన తీరులో మారలేదు అనమంటారా? డ్రయినేజ్‌లు లేని పేటల్లో పేలస్‌లాంటి బవంతులు మనుషులు నడవటానికి చాలని వీదుల్లో లెక్క లేనన్ని మర యంత్రాలు వెలసినందుకు సంతోషిద్దాం కాని వరకట్నానికి బదులుగా ఏర్పడ్డ పెళ్ళి లాంచనాలు జీతాలకి ఎడిషనల్‌గా ఏర్పడ్డ మామూళ్ళు బలీయంగా వున్నాయనీ ఒక వేళ ఎవరైనా యిండియా తిరిగి వెళ్ళి పిల్ల పెళ్ళి చేద్దామన్నా యిల్లు కట్టి చూద్దామన్నా ముందుగా పై వాటి గురించి ఆలోచన పెట్టుకోండి అని హెచ్చరించమంటారా?

లేక స్త్రీ సంక్షేమం సంగతి మరచి, నీతి నిజాయితీల సంగతి ప్రక్కన పెట్టి, గుడిలో దేముడికి దణ్ణం పెడ్తే వాటి విషయం యిట్టే సర్ది పుచ్చుకోవచ్చుని తృప్తి పడి బారత దేశపు టెక్నాలజీ ప్రగతికీ రాజకీయపు అభ్యుదయానికీ పరిశ్రమల విప్లవానికీ ప్రస్తుతానికి గర్విద్దామని వూరడించ మంటారా??? □

వాట్ డు యు సే!!!

సినిమా

గీతాలు రాశారు. పి. లక్ష్మణ్ ఛాయ, సురేష్ నృత్యాలు, వేమూరి రవి కూర్పు, టి. ఎ. కుమార్ నిర్మాణతతో వనపర్తి నరేంద్రబాబు, పి. క్రాంతికుమారి నిర్మించిన ఈ చిత్రానికి కె. సత్యం దర్శకుడు.



"మిస్టర్ ఇండియా"లో శ్రీదేవి

క్రాంతిమోహన్‌ను పరిచయం చేసే "కసాయి గుండెలు"

"మేం పరిచయం చేసే క్రాంతిమోహన్‌కు శాస్త్రీయ నృత్యం తెలిసినందువల్ల ఎంతో చక్కగా డాన్స్ చేశారు. ఫైట్స్ కూడా చురుకుగా చేశారు. కూరలమ్ముకునే యువతి అనూహ్య మైన రీతిలో స్మగ్లర్‌గా మారుతుంది. ఈ పాత్రను పూర్ణిమ అసమాన చాతుర్యంతో పోషించింది. ఏప్రిల్ నెలలో ఊటీలో మూడు పాటలు చిత్రీకరించడంతో మొత్తం షూటింగ్ పూర్తయింది. త్వరలో విడుదలకు సన్నాహాలు చేస్తున్నాం", అన్నారు "కసాయి గుండెలు" చిత్ర నిర్మాతలు. శ్రీ నరేంద్రా మూవీస్ వారి ఈ చిత్రంలో సుదర్శన్, బాలాజీ, సాగరిక, పండరీబాయి, పి. జె. శర్మ, నర్రా, కాకరాల, వెంకట్, హనూజ ఇతర పాత్రధారులు. మధు మాటలు, సత్యం స్వరకల్పనలో జాలాది, గోపి

"మన్మథలీల– కామరాజు గోల"లో కల్పన రాజేంద్రప్రసాద్,




నేషాలు

_జి.వి.జి.

రవిరాజా పినిశెట్టి దర్శకత్వంలో అర్జున్ "సిరిపురం చిన్నోడు"

"తన నేస్తం శ్రేయస్సు కోసం హమేషా కష్టించే నిస్వార్థ పరుడైన ఓ యువకుడు ధనంతో దేన్నయినా

"అల్లరి పాండవులు"లో అశ్వని, తులసీరాం






"ఇదా ప్రపంచం"లో జీవిత

కొనవచ్చు ననుకునే గడుగ్గాయి యువతికి తగు గుణపాఠం నేర్పుతాడు. అంతేకాదు, అనుమానంతో అర్ధాంగిని ఏలుకోకుండా నిరాకరించిన వ్యక్తికి, తాను నిరక్షర కుక్షి అయినా కళ్ళు తెరిపిస్తాడు. ఈ చిత్రంలో ఒక కొత్త అర్జున్ కనిపిస్తాడు," అన్నారు రవిరాజా పినిశెట్టి. ఈయన డైరెక్ట్ చేసే విశ్వచిత్ర ప్రొడక్షన్స్ వారి పై చిత్రంలో దగ్గుబాటి రాజా, రజని, జీవిత, రమణమూర్తి, తనికెళ్ళ భరణి, విద్యాసాగర్, పద్మ తక్కిన నటవర్గం. ఇ. ప్రకాష్ రెడ్డి కథకు తనికెళ్ళ భరణి సంభాషణల కర్త. చక్రవర్తి సంగీతం, కె. ఎస్. హరి ఛాయ, కుదరవల్లి నాగేశ్వరరావు శిల్పం, ఉదయ్ - లక్ష్మణ్ సహకార దర్శకత్వం, ప్రసాద్ ప్రొడక్షన్, రవి కూర్పుతో ఈ చిత్రాన్ని నిర్మించే జి. ఆర్. కె. రాజు "పాచ్ వర్క్ మినహా షూటింగ్ దాదాపు పూర్తయినట్లే," అన్నారు.

ఆంధ్రసచిత్రవారపత్రిక



పాఠకులకు
శత చిత్ర నటి సుమలత
సమాధానాలు!

త్వరలో ప్రారంభం!

తెలుగు సినిమా ప్రేక్షకుల ఆదరాభిమానాలని విశేషంగా చూరగొన్న శత చిత్ర నటి సుమలత ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకుల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారని తెలియచేయటానికి సంతోషిస్తున్నాము త్వరలో ప్రారంభం కాబోయే ఈ శీర్షికకి పాఠకులు అర్థవంతమైన ప్రశ్నలని మాత్రమే పంప గోరుతున్నాము వారం వారం ప్రచురింపబడే ఈ శీర్షికలో ప్రతివారం సుమలత ఎన్నిక చేసిన ఉత్తమ ప్రశ్నని పంపిన వారికి ఆటోగ్రాఫ్‌తో ఉన్న ఆమె అందమైన ఫోటో బహుమతిగా లభిస్తుంది ప్రశ్నలు పంపేవారు తమ ప్రశ్నని ఈ కింది కూపన్‌లో స్పష్టంగా సిరాతో లేదా బాల్ పాయింట్ పెన్‌తో రాసి తమపేరు, పూర్తి చిరునామాతో - సహా సుమలత సమాధానాలు శీర్షిక పేర సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ –520003 అన్న చిరునామాకి పంపాలి ఒక కూపన్‌లో ఒక ప్రశ్నని మాత్రమే రాయాలి విడిగా రాసి పంపినవి పరిశీలింప బడవు

పాఠకులు ఈ అవకాశాన్ని ఉత్సాహంతో వినియోగించుకోగలరని ఆశిస్తున్నాము

-------------------- కూపన్ --------------------

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
సుమలత సమాధానాలు

ప్రశ్న

పంపినవారి పేరు

పూర్తి చిరునామా

సినిమా
చిత్రీకరణ ముగిసిన "అగ్నిపుత్రుడు"


కలెక్టర్ గారి అబ్బాయి హిట్ చిత్రం అనంతరం ఎ ఎన్ ఆర్ నాగార్జున తండ్రీ కొడుకులుగా నటిస్తున్న తదుపరి చిత్రమిది మంచి కోసం మంచిని మంచితనంతోనే సాధించాలనే హిందూ మతోద్ధారకుడు హరిహర భరద్వాజగా నాగేశ్వరరావు-గారు, సత్కార్య సాధన కోసం ఎదురు తిరిగినా తప్పు లేదనే ఉడుకు నెత్తురు గల మానవత్వాన్ని ఉద్ధరించే పాత్రలో నాగార్జున, అటు ఆలోచనకు ఇటు ఆవేశానికి మధ్య సయోధ్యగా సతమతమయ్యే పాత్రలో శారద ఒక అపురూపమైన పాత్రలో శివాజీ-గణేశన్ ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండే నటనను మరోసారి ప్రదర్శించారు రామేశ్వరం, ధనుష్కోటి ఊటీ అనంతరం చివరి షెడ్యూల్ హైదరాబాద్‌లో మే 2 నుంచి పక్షం రోజుల పాటు జరిగింది , అన్నారు కె రాఘవేంద్రరావు ఈయన దర్శకత్వంలో శ్రీమతి అక్కినేని అన్నపూర్ణ 70 ఎం ఎం స్టీరియోఫోనిక్ సౌండ్ సిస్టమ్‌లో సమర్పించే అన్నపూర్ణా స్టూడియోస్ అగ్నిపుత్రుడు చిత్రంలో సత్యనారాయణ నూతన్‌ప్రసాద్ గొల్లపూడి చాట్ల శ్రీరాములు, రాళ్ళపల్లి, వేలు పి ఎల్ నారాయణ చలపతిరావు బాలాజీ, విద్యాసాగర్, అరుణ జ్యోతి, వై విజయ రజిత, జానకి ఇతర పాత్రధారులు పరుచూరి సోదరులు, వేటూరి చక్రవర్తి కె ఎస్ ప్రకాష్, బాస్కరరాజా, రఘు ఏ ఎస్ రెడ్డి రామారావు, కె వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ తెర వెనుక కృషి చేశారు అక్కినేని వెంకటరత్నం ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వెంకట్ అక్కినేని నిర్మాత ☐

నా బరువు పెరుగుతుంటే పారితోషికం తగ్గుతోంది– అదీ నా సమస్య!



అభిమాన తారలపై అభిప్రాయం

నేటి తెలుగు సినీ పరిశ్రమలో విజయశాంతి ఒక ఆణిముత్యం నటనలో నవరసాలూ పండించి మెప్పించగల నటీమణి మా అభిమాన నటి విజయశాంతి ప్రతిపటనలో తన అసమాన నటనా ప్రతిభతో ప్రతి ఒక్క తెలుగు ప్రేక్షకుని మనస్సులో చెరగని ముద్రగా నిలిచిపోయింది వందేమాతరం





రేపటి పౌరులు వంటి చిత్రాలు ఆమె నటనకు మైలు రాళ్ళుగా నిలచిపోతాయి గ్లామర్ + నటన = విజయశాంతి అని అందరి నోట అనిపించిన నేటి మేటి నటి జాతీయ అవార్డు త్వరలో పొందాలని అభిమానిగా నా ఆకాంక్ష

-వల్లం ప్రవీణ్‌కుమార్, అహ్మదనగర్ (మహారాష్ట్ర)

★ ★ ★

చిత్ర వినీలాకాశానికి ధృవతార' ఆరుకోట్ల ఆంధ్రుల హృదయ సామ్రాజ్యాధినేత అకుంఠితదీక్షాపరుడు శ్రీ మోహన్‌బాబు నా అభిమాన నటుడు మన టు టౌన్ రౌడీ'గా యున్న కేటుగాడు తన తప్పునెరిగి 'ప్రతిజ్ఞ చేసి 'ధర్మపోరాటంతో అగ్ని జ్వాల లా 'ప్రళయగర్జన చేస్తూ 'సంచలనం సృష్టించాడు శ్రీమతి కావాలి అంటూ గృహలక్ష్మి'తో గృహ ప్రవేశం చేయటం ద్వారా 'ఏడడుగుల బంధం'నకు చిహ్నంగా 'కళ్యాణ తిలకం దిద్ది 'ఈ తీర్పు ఇల్లాలిది అంటూ 'ఇల్లాలికో పరీక్ష చేసిన రంగుల పుల 'పద్మవ్యూహం ను చేదించిన వీరప్రతాప్' మన 'బలరాముడు' ప్రతీ పాత్రకు జీవం పోయగల సమర్థత, సహజత్వాన్ని చూపగల నైపుణ్యత






డైలాగ్స్ చెప్పటంలో తనదైన నీతిగల మోహన్‌బాబు చలన చిత్ర పరిశ్రమకే కలికితురాయి, రాజకీయాలకు దూరంగాయుండాలని నా అభిలాష

-కడియం బాలసుందరశాస్త్రి, పాలకొండ

★ ★ ★

అఖిల భారతదేశ చరిత్రలో శతాధిక శతదినోత్సవ అధినేత, ద్విశత చిత్ర సుందరుడు, శతవర్ష పర్యంత నిత్య నూతన అందాల ఉత్తమ, అత్యుత్తమ, ఉత్తమోత్తమ నటనా విశారదుడు, మహోజ్జ్వల మధుర మనస్వి, తెలుగు చలనచిత్రరంగ మార్తాండుడు అయిన డైనమిక్ హీరో సుప్రీం చిరంజీవి ఎవ్వరి ప్రమేయం లేకుండా చలనచిత్ర పరిశ్రమలో ప్రవేశించి తన నటనా చాతుర్యంతో పెక్కుమంది ప్రేక్షకులు, నిర్మాతలను ఆకట్టుకొని ఎన్నో బాక్సాఫీస్ రికార్డులను సృష్టిస్తూ, నిర్మాతల పాలిట కల్పవృక్షంలా అభిమానుల గుండెల్లో విజేతగా స్థానం సంపాదించి అపజయం అంటే ఎరుగక అగ్రశ్రేణి తారగా శోభిల్లుతున్నాడు. ఆయన అభిమానిగా ఆయనకు నా సలహా ఏమిటంటే మంచి క్యారెక్టర్ ఉన్న చిత్రాలలోనే నటించాలని కోరు





కుంటున్నాను.

- పాలివు గంగాధర్‌రావు, సత్యానంద్ నగర్, కాకినాడ

★ ★ ★

నా అభిమాన హీరో యువకిశోర్ వెంకటేష్. అతను నటించిన మొదటి చిత్రము "కలియుగ పాండవులు"





తోనే నటుడిగా చిత్రసీమలో ప్రత్యేక స్థానము ఏర్పర్చుకొని ఇటు ప్రేక్షక లోకములో ముఖ్యముగ యువతరం మనస్సుల్లో యువతరం డైనమిక్ హీరోగా నిల్చిపోయారు ఇప్పుడు అతని రెండవ చిత్రం బ్రహ్మ రుద్రులు లో అతని నటన అగ్రశ్రేణి నటీనటుల స్థాయిలో ఉన్నది యువతరం మనస్సులో బ్రహ్మరథం పట్టించింది కేవలం మాస్ చిత్రాలకే పరిమితం కాకుండ ప్రేమ కుటుంబ పరమైన సెంటిమెంట్ చిత్రాలలో నటించి సూపర్ స్టార్ కావాలని, అభిమానిగా నా కోరిక

-ఎ నారాయణరావు, శ్రీకాకుళం

★ ★ ★

నేడు మన చిత్ర పరిశ్రమలోనే కాకుండా ప్రజలలో కూడా శ్రీ అక్కినేని నాగేశ్వరరావు గారికి విశిష్ట వ్యక్తిగా పేరు ఉంది దానికి కారణం ఆయన మొదటి నుండీ పాటిస్తున్న క్రమశిక్షణ అందుకే ఆయన్ను నటుడిగానే కాకుండా వ్యక్తిగా కూడా అభిమానిస్తాను గౌరవిస్తాను బగ్గ ప్రేమికుని పాత్రలో నటించడంలో ఆయనకు ఆయనే సాటి వయస్సు పెరుగుతున్నా నేటికీ చిత్రాలలో ఆయన నటనా సామర్థ్యం ఏమాత్రం తగ్గలేదు అనడానికి




ఆది దంపతులు, బ్రహ్మరుద్రులు కలెక్టర్ గారి అబ్బాయి చిత్రాలు నిదర్శనం నాటి దర్మపత్ని నుండి నేటి కలెక్టర్ గారి అబ్బాయి చిత్రం వరకూ విభిన్న పాత్రలు పోషించిన మహానటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు గారు ఆయన రాజకీయ రంగములో ప్రవేశిస్తారని ఇటీవల కొన్ని వార్తలు వస్తున్నాయి రాజకీయాలలో ప్రవేశించ వద్దని ఆయన అభిమానిగా నా అభిప్రాయం తెల్పుకొంటు న్నాను

—పి వి దివాకర్, విశాఖపట్టణం

★ ★ ★

నా అభిమాన నటి రాధిక తమిళ చలన చిత్రరంగంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించి, తెలుగు చలన చిత్ర రంగంలో ప్రవేశించి అనతి కాలంలోనే మంచినటిగా ఆంధ్ర ప్రేక్షకులకు చేరువయి స్వాతిముత్యం చిత్రంలో అసమాన నటనతో ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందిన నటీమణి రాధికగారు దేవి- శ్రీదేవి' కార్తీక పౌర్ణమి బందం బాగ్యరాజా నిర్మించిన 'అమ్మాయిలూ జాగ్రత్త చిత్రాల్లో ఆమె నటన మరువలేనిది చిరంజీవి గారితో ఆమె నటించిన




చిత్రాలు అన్ని విజయవంత మయినాయి దొంగమొగుడు చిత్రంలో ఆమె నటన ఎంతో బాగుంది రాధికగారు ఇంక ముందు స్వాతిముత్యం వంటి . ఉత్తమ చిత్రాల్లోని పాత్రలు ధరించి మహానటిగా పేరు పొందాలని ఆమె అభిమానిగా కోరుకుంటున్నాను

– ఎ నాగయ్యనాయుడు, నెల్లూరు

ఆమె మదుమోహిని ఆమె హాస ం జగన్మోహనం ఆమె వదనం చంద్రబింబం ఆమె కనులు వెన్నెల దొన్నెలు ఆమె అదరాలు అమృత బాండారాలు ఆ సౌందర్య సుదాలాహిరి మదురనామం తలచినంతనే నాలో పొంగేను అబిమానపు వరద! ఆ అప్సరాంగన అసాధారణమైన అందం ఏ కవి వర్ణనలకూ అందని అపురూపమైన సుమగందం ఆమె వాలుకన్నులు వర్షించే ప్రేమదారలలో హాయిగా జలకమాడుతుంది నా ఎద ఇంతకీ ఆ




విశ్వసౌందర్యవిబావరి ఎవరనుకొంటున్నారు? పాల వంటి స్వచ్ఛమైన నవ్వుతో అందానికే అందాన్నిచ్చే సంపెంగ నాసికతో కలలు రేపే కోల కళ్ళతో హంపి శిల్పాలను తలదన్నే ఇంపైన వంపు సొంపులతో నెమలికే నాట్యం నేర్పే అద్భుత నాట్య కళావిబవంతో యావద్భారతానికే అందాల తారగా, యువతకు నిద్రను దూరం చేసే స్వప్నసుందరిగా మూర్తీబవించిన శృంగార దేవతలా ఉజ్వలంగా సినీ వినీలాకాశ వీధుల్లో వెలుగుతున్న సితార జయప్రద లో తప్ప ఇన్నిన్ని

అభిమాన తారలపై అభిప్రాయం

అందాలింకెవరిలో ఉంటాయి?! ఆమె మధుర దరహాసం నవ్వినపుడు జనించే శ్రావ్యమైన ధ్వనీ గొప్ప ప్రత్యేకత ఉన్న కంఠస్వరం ప్రేక్షక మనోమందిరాలను హాయిగా అలరిస్తాయి నా అనురాగ సుధ అలా అలా అలవోకగా చూస్తే జనత గుండెల్లో నవ్య చంద్రికలు ఆ నర్తన విశారద నృత్య వస్త్రధారణంలో సుతారంగా నడిచి వస్తే అఖిలాంధ్రుల హృదయాలూ రంగస్థలులౌతాయి! అలనాటి శకుంతల - వరూధిని మేనక వంటి ప్రబంధ నాయికలను సరిపోల్చగల సాటిలేని మేటి సోయగాలఖని కనుకనే ఆ సుందరీలలామ అంటే నాకు అత్యంతాబిమానం! ఎంత అందంగా ముగ్ధంగా జిగిబిగి చూపుతూ, సింగారాలొలికిస్తుందో అంత గంబీరంగానూ రాజసంగా, దర్పంగా ఎదుటి వారిని ఆజ్ఞాపించేలా నటించడం ఒక్క జయప్రద కే చేతవ్ను సీతారాములు, సింహాసనం, తాండ్రపాపారాయుడు ఆమె అపూర్వ నటనా కౌశలానికి గీటురాళ్ళు నా బావ విభావరి ప్రద ఎన్నో ఎన్నో ఎన్నెన్నో కీర్తి శిఖరాల నదిరోహించాలనీ, అవార్డుల వర్షంలో తడవాలనీ ఆశిస్తాను

-వేములవాణి, అల్లూరు (నెల్లూరు)

అందాలనటి బ్యూటీ క్వీన్ మందాకిని నా అబిమాన నటి అందాలనటి మందాకిని హిందీ చిత్రాలలో అమితమైన పేరు ప్రఖ్యాతులు సంపాదించారు అంతే కాకుండా తెలుగు సినీ పరిశ్రమలో కూడా ఇప్పుడు ఖ్యాతి సంపాదించారు ఈమె కళ్ళల్లో మెరిసే స్వచ్ఛమైన అమాయకత్వం దోబూచులు ఆడుతుంది సింహాసనం బార్గవ రాముడు చిత్రాలలో అద్భుతంగా నటించింది ఈమె ఎంతో అమాయకత్వంగా, ఠీవిగా చాలా అందంగా




నటిస్తారు నృత్యం చేస్తూ ప్రేక్షకులను కట్టుకునే శక్తి ఈమెకి ఉంది

ఆమెని అబిమానించే అబిమానిగా నా సూచన ఏమనగా నృత్య సన్నివేశాలు గల చిత్రాలలో ఎక్కువగా నటించ వలసినదిగా - నా అబిలాష తెలుగు సినీ పరిశ్రమలో ఎక్కువ చిత్రాలలో నటించి ఎక్కువ చిత్రాలను అందిస్తారని ఎదురు చూస్తున్నాను

-ఎస్, భారతీదేవి, బ్రాడీపేట, గుంటూరు □

సినీ ప్రపంచం విస్తీర్ణం 38 చ. మైళ్ళు!

ప్రపంచ ఖ్యాతి వహించిన సినీ ప్రపంచం హాలీవుడ్ 38 చదరపు మైళ్ళ విస్తీర్ణం కలదట ఇందులో సుమారు రెండు లక్షల మంది నివసించ వీలున్నదట ఈ హాలీవుడ్ పుట్టి మొన్న ఫిబ్రవరి 2 వ తేదీకి వంద సంవత్సరాలయ్యాయట

12 ఏళ్ళ బాలిక అపహరణ!


పూనా రైల్వే స్టేషనులో పళ్ళు అమ్ముకునే వైశాలి అనే 12 ఏళ్ళ అమ్మాయిని గార్డ్సుకు చెందిన వో రిక్షా తోలుకునే వ్యక్తి బలవంతాన గార్డ్సుకు తెచ్చి, వో యింట్లో దాచాడట మరాఠీ తప్ప ఏ ఇతర బాషా రాని ఆమెను అతను అమ్మడానికి ప్రయత్నించాడట ఈ విషయం బట్టబయలు కావడంతో అతడు పరారై పోయాడట

పట్టించుకోని బ్యాంకు ఖాతాలు!

బ్యాంకులలో ఖాతాలు ప్రారంబించి, అనక వాటి సంగతి పట్టించుకోని ఖాతాదార్ల సంఖ్య నానాటికీ ఎక్కువయి పోతోందట్ట 1985 నాటికి ఈ ఖాతాదారులు వదిలేసిన సొమ్ము మొత్తం 2708 లక్షలని లెక్కలు తేలాయట

న్యూయార్క్‌లో బొద్దింకల బాధ!

బొద్దింకల బెడదకు న్యూయార్క్ రెప రెపలాడుతున్నదట నూయార్క్‌లో ఎక్కడ చూసినా ఆఫీసూ, ఇల్లు, దేవుని గుడి, పార్కు అన్న తేడా లేకుండా బొద్దింకలు వీర విహారం చేస్తున్నాయట చిట్టచివరికి ఫ్లారిడాలోని డిస్నీ లాండ్ కూడా యీ బొద్దింకల బెడదకు



తట్టుకోలేకపోయిందట దాంతో డిస్నీలాండ్ హాలీడే రిజర్వేషన్లు రద్దు చేసిపారేసిందట ఇహ వీటి బాధ బరించలేని పెద్ద పెద్ద హోటళ్ల యజమానులు జుట్టు పీక్కుని ఆయాసపడుతున్నారట ఏ మందులకూ లొంగని యీ బొద్దింకలనెలా అరికట్టేదని క్రిమి సంహారకాదికారులు ఎవరి జుట్టు వారే తగు మాత్రంగా పీక్కుంటున్నారట

15 ఏళ్ళ అమ్మాయిలను మానభంగం!

పశ్చిమ గోదావరికి చెందిన గుడ్డిగూడెం అనే గ్రామానికి చెందిన బేతా రామకృష్ణ, గంద్రోతు కృష్ణ అనే యిద్దరు యువకులు తాటి చెట్ల పుంతలో పుల్లలు ఏరుకుంటున్న 15 ఏళ్ళ అమ్మాయిలనో యిద్దర్ని మానభంగం చేసి, తమ కామ వాంచ తీర్చుకున్నారట వీరిద్దర్ని పోలీసు స్టేషనుకు, యిద్దరాడ పిల్లల్నీ కాకినాడ ఆసుపత్రికి పంపారట

భర్తను చంపిన భార్య!

వండలూరుకు చెందిన సుశీల అనె వో హామె పోలీసు స్టేషనుకు వెళ్ళి తన బర్త కందస్వామి కనుపించటం లేదని రిపోర్టిచ్చిందట ఆ రిపోర్టుకు విచారణ ప్రారంబించిన పోలీసులు బర్త కనబడక విచారంగా వుండాల్సిన సుశీల ఎంచక్కా ముస్తాబయి, టింగు రంగా అని తిరగడం చూసి, అసలు విషయాన్ని వొదిలి యీ తీగ లాగి డొంకంతా కదిపారట 48 ఏళ్ళ కందస్వామితో కామ తృప్తి చెందని సుశీల తన బర్త ఆఫీసులో పని చేసే మురుగన్ అనే ఒక యువకునితో అక్రమ సంబందం పెట్టుకుని ఆ ప్రియుని సహాయంతో తన బర్తను చంపి, పెరట్లో పాతి పెట్టి తమ మీద అనుమానం రాకుండా వుండడానికి పోలీసు రిపోర్టిచ్చిందట బర్తకు తమ వ్యవహారం తెలిసిందనీ, ఆయన తనను మందలించి ఆకోర్కె తీరకుండా చేయడం వల్ల హత్యే శరణ్యమయిందనీ ఆమె అన్నదట- ఆహా!

హత్యకు దారి తీసిన తగాదా!

కర్ణాటక శ్రీరంగ పట్టణానికి చెందిన శ్రీనివాసయ్య అనే అయనకూ, అదే వూరుకు చెందిన సోమశేఖరయ్య అనే వో ధనికునికీ ఏదో తగవు వచ్చి, ఆ పోట్లాటలో శ్రీనివాసయ్య ఆ సోమశేఖరయ్యను చెప్పుతో కొట్టాడట చూపరులు ఆ ఘట్టాన్ని అంతతో ఆపి యిద్దర్నీ వారి వారి ఇళ్ళకు పంపేశారట ఇంటికి చేరిన శ్రీనివాసయ్య హమ్మయ్య అని కుర్చీలో కూలబడేలోగా సోమశేఖరయ్య తన స్నేహితుడు సురేంద్ర అనే అతనితో వెళ్ళి ఆ శ్రీనివాసయ్యను పిస్టల్‌తో కాల్చి చంపేశాడట పోలీసుల నోళ్ళకు చేతులకు చేతలకు డబ్బు అడ్డంగా పెట్టి హతునికి దహన సంస్కారాలు గమ్మున జరిగేలా చేస్తుండగా శ్రీనివాసయ్యబార్య పోలీసుపై అధికారులతో ఫిర్యాదు చేసి కాలే కాలే తన బర్త శవాన్ని ఆపించి పోస్ట్‌మార్టమ్‌కు పంపేలా చేసిందట కేసిప్పుడు నడుస్తోందట!

జైలు మరుగు దొడ్డిలో ఆత్మహత్య!


తాడేపల్లి గ్రామంలో ఊరి మురళీకృష్ణ అనే ఆయన ఇంట్లో పని చేసే 50 ఏళ్ళ కాడా వీరమ్మ, ఆమె కూతురు దుర్గ కలసి తన ఇంట్లో దొంగతనం చేశారని ఆ మురళీకృష్ణ పోలీసు పిర్యాదు చేస్తే ఆ యిద్దరినీ పోలీసులు అరెస్టు చేశారట జైలు మరుగుదొడ్డిలో ఆ వీరమ్మ తన చీరతో ఉరి పోసుకుని చనిపోయిందట ఈ సంఘటన ఆత్మహత్య కాదని హత్యే అయ్యుంటుందని వూరు వూరూ ఆగ్రహావేశాలతో పళ్ళు నూరుతున్నారట!

కడుపు నొప్పి భరించలేక ఆత్మహత్య!

విజయవాడ సత్యనారాయణపురంకు చెందిన 22 ఏళ్ళ కొల్లూరి పార్వతి ప్రసూన అనే వివాహిత తన కడుపు నొప్పి బాదను బరించలేక మే 10వ తేదీ ఉదయం ఉరి పోసుకుని చనిపోయిందట ఇంట్లో ఆమె కూతురు ఏడాది పసి పాప ఒక్కతే వుందటా సమయంలో ఈమెకు వివాహమై 8 సంవత్సరాలయిందట

ముద్దుల వర్షం- ముందు పళ్ళు స్థాన భ్రంశం

న్యూ మెక్సికోలో కారులను ముద్దు పెట్టుకునే ఓ పందెం ఆడవారికి ఆరంబిస్తే అందులో పాల్గొన్న పదకొండు మంది బామలలో రెబకా ఆర్చులేటా అనే ఆమె 34 గంటల 20 నిముషాల పాటు వో బుజ్జి



కారును (ఆట కారు కాదు) ముద్దెట్టుకుని, పరీక్ష గెలిచి ఆ కారునే బహుమతిగా కొట్టేసిందట అంతసేపు ముద్దులకా అమ్మడి ముందు పళ్ళు కదిలాయట- కదలవా మరి! □

ప్రేమసాగరమథనం

డాక్టర్ కొత్త రవీంద్రబాబు



(గత సంచిక తరువాయి)

దీప్ పంజాబ్ బాంక్ నుండి సరాసరి దీప్ ఎంటర్ ప్రైజెస్ ఆఫీసుకు వెళ్ళాడు ఆఫీసు రూం లోపల కూర్చుని సూట్‌కేస్‌లోని డబ్బు లెక్కపెట్టాడు

వంద రూపాయల కట్టలు చిన్నవి పెద్దవి మొత్తం ఎనిమిది లక్షల పైచిలుకు వున్నాయి! నోట్ల కట్టలు తిరిగి సూట్‌కేసులో పెట్టి సూట్‌కేస్ ఐరన్ సేఫ్‌లో వుంచాడు

డాడీ చనిపోబోయే ముందు చెప్పిన విషయం నిజమేనని రూడి అయింది దీప్‌కు!

విజయవాడ దగ్గర సిరివాడకు వెళ్ళి డాడీ మేనగోడలుకు ఆ డబ్బు యిచ్చి రావాలని, ఆ విధంగా తండ్రి ఆత్మకు శాంతి కల్గడమే కాకుండా ఆయన జీవితంలో చేసిన ఒకే ఒక పాపానికి ప్రాయశ్చిత్తం చేసినట్లు అవుతుందని అనుకున్నాడు దీప్!

★ ★ ★ ★

మమ్మీ! కర్మకాండ యావత్తూ ముగిసింది చనిపోబోయే ముందు డాడీ తన అస్థికలు కృష్ణా నదిలో కలపమని చెప్పారు! ఈ రోజే ప్లేన్‌లో హైదరాబాద్ వెళ్తున్నాను! అన్నాడు దీప్

భర్త జ్ఞాపకాలు మనసును కలచి వేయగా కనుల నీరు తుడుచుకుంటూ వుండిపోయింది షాలిని

మమ్మీ దగ్గర్నుండి తాత ప్రద్యుమ్నసింగ్ గది దగ్గరకు వెళ్ళాడు దీప్ ఆయన ఉత్తరప్రదేశ్‌లో యస్ పి గా పని చేసి రిటైరయ్యాడు భార్య పోయిన దగ్గర్నుండి కూతురు యింట్లోనే వుంటున్నాడాయన ఆయనకు షాలిని ఒక్కతే కూతురు!

తాతా! డాడీ ఆఖరి కోర్కె తీర్చటానికి నేను హైదరాబాద్ వెళ్తున్నాను! అన్నాడు దీప్

అలాగే అన్నట్లు తల్పూపాడాయన డెబ్బై ఏళ్ళొచ్చినా దార్ఢ్యం తగ్గని శరీరం ఆయనది

సర్వీస్‌లో వున్నన్నాళ్ళు నిప్పులా బతికాడాయన

మమ్మీ మంచీచెడూ చూడటానికి ఇంట్లో తాత వున్నాడన్న ధైర్యంతో ముందుకు కదిలాడు దీప్ చేతిలోని సూట్‌కేస్‌లో బట్టలు భుజానికి తగిలించుకున్న జిప్ బాగ్‌లో ఎనిమిది లక్షల పైచిలుకు డబ్బు – మనసులో తండ్రి ఆఖరు కోర్కెను తీర్చబోతున్నానన్న ఆత్మస్థైర్యం

ఎయిర్ బస్‌లో కూర్చున్నాక దీప్ మనసులో మరలా ఆలోచనలు ముసురుకొన్నాయి

డాడీ మేనగోడలు పేరేమిటో? ఆమె ఎలా వుంటుందో? వాళ్ళ పరిస్థితి ఎలా వుందో? ఆమె తన కంటే సంవత్సరం పెద్దదయి వుండాలి! సవతి తల్లి ఆమెను సరిగా చదువుకు పంపి వుండదు! బహుశ తెలుగులో తప్ప మాట్లాడలేదేమో!

అదృష్టవశాత్తు డాడీ ప్రోద్బలంపై తను తెలుగు సెకండ్ లాంగ్వేజీ తీసుకున్నాడు అందువలన తెలుగు చదువను వ్రాయనువచ్చు

మేనమామ డబ్బు పంపాడంటే ఆమె ఎలా రియాక్టవుతుందో?

కన్నతల్లిని హత్య చేసి తన జీవితం పరమ నికృష్టమయంగా చేసిన వ్యక్తిని ఆమె క్షమించగలదా? ఆయన తాలూకు డబ్బును ఆమె గ్రహిస్తుందా?

అసలు విషయం మరుగుపరచి అజ్ఞాత వ్యక్తి ఎవరో తనకు డబ్బు పంపారని చెబితే నమ్ముతుందా

నమ్మితే డబ్బు తీసుకుంటుందా? లేక ముక్కూ ముఖం తెలియని వ్యక్తి పంపిన డబ్బు తీసుకొన నిరాకరిస్తుందా?

సిరివాడ వెళ్ళి ఆమెను చూచి పరిస్థితి గమనించాక గాని భవిష్యత్ కార్యక్రమం నిర్ధారించుకొనటానికి వీలు లేదని అనుకున్నాడు దీప్

★ ★ ★ ★

హైదరాబాద్ విమానాశ్రయం వద్ద టాక్సీ ఎక్కబోతూ విజయవాడ దగ్గర సిరివాడకు వెళ్ళాలి అని చెప్పాడు దీప్

సిరివాడ ఎక్కడుందో తెలియదు! ముందు విజయవాడ వెళ్ళి అక్కడ వాకబు చేద్దాం! అన్నాడు టాక్సీ డ్రైవర్

టాక్సీ విజయవాడ పొలిమేరల వద్దకు రాగానే సిరివాడ వూరు వెళ్ళాలంటే దారెటు? అని అడిగాడు డ్రైవరు రోడ్డు మీద కనుపించిన అతన్ని

అతను డ్రైవరును ఎగాదిగా చూసి సిరివాడా? అదెక్కడుంది? ఎప్పుడో సిటీలో కలిసిపోయింది! అన్నాడు

డ్రైవర్ సిరివాడ ఎటు వెళ్ళాలి? అదే సిటీలో ఏ వైపుకు వెళ్ళాలి అని? అడిగాడు మళ్ళీ

గవర్నరుపేట మీదుగా సత్యనారాయణపురం మీదుగా వెళితే సిరివాడ వస్తుంది అన్నాడతను

ఓహో! సత్యనారాయణపురం పక్కనే వుందా సిరివాడ! అంటూ ముందుకు పోనిచ్చాడు టాక్సీ డ్రైవర్

పది నిముషాలున్నాక సిరివాడ వచ్చాం సార్! ఎవరింటికి వెళ్ళాలి? అని అడిగాడతను

రాఘవరావు గారింటికి అన్నాడు దీప్ టాక్సీ ఆపి రోడ్డు మీద నుల్చున్న అతనిని ఏమండీ! రాఘవరావు గారిల్లెక్కడ? అని అడిగాడు డ్రైవర్

జరిగిన కథ –1 నారాయణరావు తాను స్వయంగా తన అక్కను హత్య చేశాననే రహస్యం కొడుకు సందీప్‌కు చెప్పి కన్ను మూస్తాడు ఉత్తర భారతదేశం పారిపోయి వచ్చి షాలినిని వివాహం చేసుకున్న నారాయణ రావుకు వ్యాపారంలో కలిసి వస్తుంది అక్క కూతురిని ఆదుకొమ్మని సందీప్ మీద బాధ్యత పెడతాడు నారాయణరావు

డ్రైవర్‌ను పురుగును చూసినట్లు చూస్తూ అదుగో ఎదురుగా ఆకాశాన్నంటుకున్నట్లు వుందే! అదే రాఘవరావు మేడ! అంటూ వెళ్ళిపోయాడతను రాఘవరావు కోసం వచ్చిన వాళ్ళతో మాట్లాడటం కూడా యిష్టం లేనట్లుంది అతని వాలకం

'డ్రైవర్ కారు ముందుకు నడుపబోయాడు కారు వెనక్కు పోనీయ్! వెనక అరమైలు దూరంలో జ్యోతి హోటల్ కనపడింది అక్కడాపు' అన్నాడు దీప్

హైదరాబాదు నుండి తీరా యింత దూరం వచ్చి మళ్ళీ తిరిగి వెళ్ళమంటాడేమిటి? అని మనసులో అనుకున్నా మళ్ళీ వెంటనే అతనెక్కడ దిగితే నాకెందుకు? బాడుగ తీసుకుని ఓ చుక్క మందేసుకుని కాసేపు పడుకుని తిరుగుబాడుగ చూసుకుని వెళ్ళిపోతా అనుకుంటూ టాక్సీని జ్యోతి హోటల్ దగ్గరకు తీసుకుని వెళ్ళాడు

హోటల్ దగ్గర దిగి లోపలకు వెళుతూ టాక్సీ అతని చేతిలో బాడుగ వుంచాడు దీప్

అనుకున్న దాని కంటే యాభై రూపాయలు ఎక్కువగా వుండటంతో హుషారుగా యీల వేసుకుంటూ వెళ్ళాడు డ్రైవర్

జ్యోతి హోటల్ మూడంతస్థుల మేడ కింద అంతస్థులో మీల్సు కాఫీ సెక్షన్ రెండు మూడంతస్థులలో లాడ్జింగ్ సెక్షన్ వుంది

రిసెప్షనిస్టు దగ్గరకు వెళ్ళి 'సింగిల్ రూం కావాలి అని అడిగాడు దీప్

303 ఎయిర్ కండిషన్డ్ రూము వుంది అన్నాడు రిసెప్షనిస్టు దీప్ తలూపగానే

అరే! శివా! యీయన్ను 303 కి తీసుకొని వెళ్ళు అంటూ రిజిష్టరు దీప్ ముందుకు నెట్టాడు



ప్రేమసాగర మథనం

అసలు పేరు రాయడం యిష్టంలేని దీప్‌కు ఆంధ్రదేశంలో సత్యనారాయణ అనే పేరు ఎక్కువ మంది పెట్టుకుంటారు అని డాడీ ఎవరితోనో మాటల సందర్భంలో అనటం గుర్తొచ్చింది

పి సత్యనారాయణ కాచిగూడ, హైద్రాబాద్ వ్యాపారం నిమిత్తం అని వివరాలు రాసాడు రిజిష్టరులో

303 రూమ్‌లో ఒకే వొక మంచం వుంది గాని అది బాగా వెడల్పుగా డబల్ బెడ్ కంటే పెద్దదిగా వుంది! డ్రెస్సింగ్ మిర్రర్ టేబిల్ సోఫా టీపాయ్, ఎటాచ్డ్ బాత్‌రూమ్ ఎయిర్ కండిషను ఫోను అన్ని సౌకర్యాలు వున్నాయి డ్రెస్సింగ్ టేబిల్ పక్కన న్యూడ్ వీనస్ ఫోటో వుంది బెడ్ స్ప్రెడ్ ఫ్రేంలో మేరిలిన్ మన్రో సెమి న్యూడ్ ఫోటో వున్నది!

ఫోటో వంక ఆశ్చర్యంగా చూస్తున్న దీప్‌తో ఈ హోటల్‌లో ఫామిలీ రూములు తక్కువ! ఎక్కువ సింగిల్ రూమ్‌లే! అన్నాడు శివ

డబల్ రూములు ఫామిలీతో వచ్చిన వాళ్ళకు యిస్తారని ఒంటరిగా వచ్చే యువకులకు ఖుషీగా కాలం గడపటానికి వీలుగా మిగిలిన రూములు సింగిల్ రూములు యిస్తారని అర్థం అయింది దీప్‌కు!

శివ మంచం మీద బెడ్‌షీట్స్ మార్చి బాత్‌రూంలో టవల్ సోపు వుంచి వెళ్ళిపోతూ

సార్! మీకేం కావాలన్నా నాతో చెప్పండి! అన్నాడు ఏంకావాలన్నా అన్న మాట నొక్కి పలుకుతూ! వాకిలి దగ్గర నిలబడి వెనుదిరిగి మళ్ళీ–

మా హోటల్‌లో వున్నట్లు రూం సర్వీసు మరే హోటల్‌లోనూ వుండదు! అన్నాడతను కొంచెం గర్వంగా!

సరే శివా! అని దీప్ అనగానే వెళ్ళిపోయాడతను

ఒంటరిగా వచ్చే బ్రహ్మచారులను ఖుషీగా వుంచటానికి కావలసిన ఏర్పాట్లన్నీ వున్న హోటలులో చేరానని అర్థం అయింది దీప్‌కు

టాక్సీ రామవరావు మేడ దగ్గరకు వెళ్ళినా దీప్‌కు మేడ లోపల అడుగెట్టాలనిపించలేదు

మేడ చూస్తే ఆకాశహర్మ్యం లాగా వున్నది డాడీ మేనగోడలుకు తన మేనమామ మీద ఏ విధమైన భావాలున్నాయో తెలుసుకోవాలని రాఘవరావు పరిస్థితి ఏమిటో తెలుసుకోవాలనీ ఇంట్లో రామవరావు పెద్ద కూతురు స్థితి ఏమిటో తెలుసుకోవాలనీ అనిపించి మేడ లోపలకు వెళ్ళకుండా తిరిగి వచ్చాడు!

ప్రయాణపు బడలిక తీరేలా వేడినీళ్ళ స్నానం చేసి రూమ్‌కు మీల్సు తెప్పించుకుని భోం చేసాడు దీప్ భోం చేసాక శివ తెచ్చి యిచ్చిన కిళ్ళీ నములుతుండగా అతను

సార్! రాత్రికి



మీల్సు బయట చేసి వస్తాను! అన్నాడు దీప్

విస్కీ బాటిల్, సోడాలు తెమ్మంటారా?

అక్కర్లేదు శివా!

ఆశ్చర్యంగా దీప్ వంక చూస్తూ నిలబడిపోయాడు శివ మందు సీసా సోడా సిగరెట్ పాకెట్‌లు ఇంకా ఇంకా సప్లయి చేసి మంచి బక్షీష్ సంపాదిద్దామని ఆశ పెట్టుకుని వున్నాడతను దీప్‌ను చూచిన దగ్గర్నుండీ! దీప్ జవాబుతో కొంత నిరుత్సాహ పడిపోయాడు శివ

శివా! ఇరవై రూపాయల నోటు అతనికిస్తూ ఒక పని చెప్తాను! చేసి పెడతావా? అని అడిగాడు దీప్

శివ ముఖం వికసించింది ఈ సార్‌ని ఖుషీగా వుంచటానికి మంచి అందమైన పిల్లదాన్ని రూమ్‌కి తీసుకు రావాలి అనుకున్నాడు

నీకు సిరివాడ తెలుసా? దీప్ ప్రశ్నకు నీరుగారిపోతూ తెలుసు అన్నట్లు తలూపాడు శివ

రామవరావుగారు తెలుసా?

ఎవరు? బ్రాకెట్ కంపెనీ రామవరావు గారా? నాలుగంతస్థుల మేడ వుంది! ఆయనేనా?

ఆ! ఆయనకు బ్రాకెట్ కంపెనీ వుందా?

ఒక బ్రాకెట్ కంపెనీ ఏంది సార్! అన్నీ వున్నాయి! మొదటి భార్య చనిపోతే ఆమె తమ్ముడి తాలూకు యిళ్ళూ పొలమూ స్వాధీనం చేసుకున్నాడు

బ్రాకెట్ కంపెనీ పెట్టాడు! సిరివాడకు మైలు దూరాన క్లబ్బు పెట్టాడు

అక్కడ దొరకందంటూ లేదు!

నాలుగంతస్థుల మేడ కట్టించాడు!

శివా! రామవరావు క్లబ్బు ఎప్పుడు తెరిచి వుంటుంది?

ఏమిటి సార్! అలా అడుగుతారు! వోపెన్ చేసిం దగ్గర్నుండీ ఆ క్లబ్బు యింత వరకూ మూతబడనే లేదు! ఇరవై నాలుగు గంటలూ తెరిచే వుంటుంది!

శివా! ఈ హోటల్‌లో నీ డ్యూటీ ఎప్పుడయిపోతుంది?

ఇంకో అరగంటలో అయిపోతుంది సార్!

రామవరావు క్లబ్బు దగ్గరకు వెళ్దాం వస్తావా?

అలాగే సార్! అని నిముషమాగి

సార్! ఆ క్లబ్బు దగ్గరకు వెళితే జేబులు గుల్ల అయితే గాని బయటకు రారు సార్! మీకు ఏం కావాలన్నా నాతో చెప్పండి సార్! నేను నిముషంలో ఏర్పాటు చేస్తాను

శివా! డబ్బులు పోతాయన్న దిగులు లేదు నాకు! నీ డ్యూటీ అవగానే టాక్సీ ఒకటి పిలువు! రాఘవరావు క్లబ్బుకు వెళదాం

అలాగే సార్! అంటూ వెళ్ళాడు శివ అతను వెళ్ళిపోయాక లేచి రూం అంతా సర్వే చేసాడు దీప్

జిప్ బాగ్‌లో వున్న ఎనిమిది లక్షల పైచిలుకు డబ్బు ఎక్కడ దాచాల అని ఆలోచించాడతను

మంచం మీద యుఫోం బెడ్ పైకి తీసి చూచాడు బెడ్ కింద ప్లైవుడ్ ప్లాంక్ వుంది ప్లాంకు పైకి లాగి చూచాడు ప్లాంకు కింద చెక్క చట్రంలో ఖాళీలున్నాయి చట్రం అడుగున మరో ప్లైవుడ్ చెక్క బిగించి వుంది జిప్ బాగ్‌లో నోట్ల దొంతరలు తీసి చెక్క చట్రం లోపల ఖాళీలలో అమర్చాడు పైన ప్లైవుడ్ ప్లాంకు వుంచి యుఫోం బెడ్ మామూలుగా వుంచాడు

సూట్‌కేస్ తెచ్చి మంచం మీదుంచి అందులోంచి వంద రూపాయల నోట్ల కట్టలు కొన్ని తీసి పాంటు జేబులో వుంచుకున్నాడు సూట్‌కేస్ తాళం వేసి తాళం జేబులో వుంచుకుని వెళ్ళి సోఫాలో కూర్చున్నాడు


సార్! రూం తలుపుపై సన్నగా టాప్ చేస్తూ పిలిచాడు శివ

వెళ్ళి తలుపు తీసాడు దీప్

సార్! టాక్సీ రెడీగా వుంది! అన్నాడు శివ అతను క్రాఫు నున్నగా దువ్వాడు ముఖానికి పౌడరు పులుముకొని వున్నాడు!

రూం తాళం వేసి కిందకు దిగి వెళ్ళారు దీప్, శివ రూం తాళం చెవి కౌంటర్ దగ్గర వున్న అతనికి యిచ్చి వెళ్ళి టాక్సీలో కూర్చున్నాడు దీప్

రూంకు వేరే సొంత తాళం వేసి తాళం చెవి జాగ్రత్తగా దగ్గరుంచుకుంటే



కన్న కలలు ఫలించాయి.


పైలట్! పైలట్ కావలనే మావాడు ఎప్పుడూ కలకనేవాడు చిన్నతనంలో ఎప్పుడు మాట్లాడినా సరే దాని గురించే చెబుతూ ఉండేవాడు. మంచి బలంగా, ఆరోగ్యంగా, దారుఢ్యంగా పెరిగి పెద్దయ్యేందుకు రోజుకి రెండుసార్లు హార్లిక్స్ తాగమని వాడికి చెప్పేదాన్ని, నాకు జ్ఞాపకం ఉంది

ఇప్పుడు అవన్నీ నిజం అయ్యాయి రోజుకి రెండుసార్లు హార్లిక్స్ తాగడం వాడికి అలవాటు చేశాం నాకు ఎంతో సంతోషంగా ఉంది ఇన్నేళ్ళు కూడా అదే వాడిని ఆదుకుంది!



పెరిగే పిల్లలకు చాలా మంచిది.

మాల్టెడ్ బార్లీ వెన్నతో కూడిన పాలు, బంగారు వన్నె గోధుమలలోని పోషక శక్తుల మంచితనమంతా చక్కగా రంగరించబడిన హార్లిక్స్ ఎంతో రుచికర మైన పానీయం పోషక శక్తిని సమకూర్చేందుకు ఉత్తమ మార్గంగా అందరు నమ్ముతారు 100 సంవత్సరాలకు పైగా ప్రపంచమంతటా లక్షలాది కుటుంబాలు హార్లిక్స్‌ని నమ్ముకున్నాయంటే ఆశ్చర్యం ఏముంది?



ంచి పుష్టికరమైనది

ప్రేమసాగర మథనం

ఎవరికైనా అనుమానం వస్తుంది – లోపల ఏదైనా విలువైన వస్తువులుంచారేమోనని'

తాళం చెవి కౌంటర్ దగ్గర యిచ్చి వెళితే ఎవరికీ ఏ విధమైన అనుమానం రాదు అనుకున్నాడు దీప్

శివ వచ్చి ముందు సీటులో కూర్చోగానే టాక్సీ ముందుకు దూసుకుపోయింది

సిరివాడలో రాఘవరావు మేడ దాటి మరో మైలు వెళ్ళాక టాక్సీ యంగ్ మెన్స్ రిక్రియేషన్ క్లబ్ గేటు ముందాగింది

టాక్సీ అతనికి డబ్బిచ్చి పంపి క్లబ్ ఆవరణలోకి అడుగెట్టాడు దీప్

విశాలమైన ఆవరణ చుట్టూ ఎత్తైన ప్రహరీ గోడ చుట్టుకొని వుంది

ఎదురుగా వున్న మేడ మీద జాలీబార్ అని బోర్డు కనపడింది జాలీబార్‌కు యిరు వైపులా పొడవాటి పాకలలో బారులు తీర్చి టేబిల్స్ వున్నాయి ఆ టేబిల్స్ చుట్టూ వున్న కుర్చీలకు అతుక్కుపోయి వివిధ వయసుల వాళ్ళు పేకాటలో నిమగ్నులయి వున్నారు

జాలీబార్ పక్కనే ఈట్ వెల్ కాంటీన్ అన్న బోర్డు వున్న డాబా వుంది ఆ డాబా నుండి మసాలా వాసన గుప్పుమని వస్తున్నది

బార్‌కు కాంటీన్‌కు మధ్యన వున్న దారి నుండి లోపలకు తీసుకు వెళుతూ

ఉండాల్సిందంతా ముందుంది సార్' ఇప్పుడు మనం చూసిందంతా కంటి తుడుపు వ్యవహారం అన్నాడు శివ

సార్? అతడే రాఘవయ్య పెద్దకొడుకు సుందరం', అని ముందు వెళుతున్న యువకుడిని చూపించాడు శివ

శివ చూపించిన అతనికి ఇరవై ఏళ్ళుంటాయి, గళ్ళలుంగీ సిల్కు లాల్చీ, నడకలో తూలుతున్నాడు రింగులు తిరిగిన క్రాపు తల చుట్టూ నాలుగంగుళాల ఎత్తున వున్నది

అతను 'డిస్కో డాన్సు హాలు అని బోర్డు వున్న డాబాలోకి వెళ్ళటం చూసాడు దీప్

ఇంకొంచెం ముందుకు సాగాక త్రిశంకు స్వర్గం అని బోర్డు కనపడిందో డాబా ముందు

సార్' ఇందులో గంజాయి, దమ్ములాగుతారు' అన్నాడు శివ

చేదు వాసనతో పొగ ఆ డాబా కిటికీల నుండి వస్తూ దీప్ నాసికా పుటాలను తాకి వింత అనుభూతిని కల్గించింది

సార్' ఆ పోయే అతను నాగరాజు రాఘవరావు బావ మరిది' స్మగ్లింగ్ వ్యాపారంలో యీ ప్రాంతాలలో కల్లా మకుటంలేని మా రాజు' అంటూ ఒక ముప్పైఅయిదేళ్ళ అతన్ని చూపించాడు శివ

నాగరాజు అన్న అతను సన్నగా రివటలా వున్నాడు. గ్లాస్కో పంచెకట్టి లాల్చీ వేసుకున్నాడు వేళ్ళకు ధగధగమని రవ్వల వుంగరాలు మెరుస్తున్నాయి'

ఆవరణ ఆఖరులో వున్న చిన్న డాబా గది ముందు బోర్డు లేదు లోపల ఒకే ఒక బల్ల చుట్టూ నలుగురు కూర్చుని పేకాట ఆడుతున్నారు

సార్' ఇక్కడ ఆడినంత హైస్టేక్ ఎక్కడా ఆడరు స్టేకుకు వెయ్యి రూపాయలు పెట్టి ఆడతారు అదుగో అక్కడ కూర్చున్నాయనే రాఘవరావు అని ఒక నడివయసాయన్ను చూపాడు కుదవేసిన దూది గోతాంలా వున్నాడాయన బుగ్గ మీసాలు క్రాపు ఎగదువ్వాడు కళ్ళలో ఎర్రజీర జుట్టు సగభాగం నెరసి వుంది

ఏందిరా శివా' యిలా వచ్చావు? అంటూ గది నుండి ఖాళీ సోడా సీసాలు తెస్తూ పలకరించాడు ఒక నడివయసతను

కనకయ్ మామా! ఈ సార్ క్లబ్ చూస్తానంటే తీసుకు వచ్చా'అన్నాడు శివ

ఈడ దొరకని వస్తువు లేదు! రాఘవబాబు కంటే ధనవంతుడీ సిటీలో లేదు! కాని యింతైశ్వర్యం వున్నా ఆయన పెద్దకూతురు పొట్ట తిప్పలు కోసం గుడ్డల కొట్లో సేల్స్‌గర్ల్‌గా చేస్తుంది' అన్నాడు కనకయ్య (ఇంకా ఉంది)



ఎమ్ వి ఆర్ కె సికింద్రాబాదు

★ సమస్యల పరిష్కారానికి చావే దారనుకునే వారికి మీ సలహా?

● చద్దామనుకున్న వారికి సలహాలు రుచించవు కాని మనెదుటి సమస్యను ఎదుర్కొనే ధైర్యం మీద కూడా నమ్మకం పెంచుకుంటే – సగం సమస్య పరిష్కారం అయినట్టేనని నేననుకుంటూ వుంటాను

వై ఆర్ శ్రీకాకుళం

★ ఈ రోజుల్లో ఆడవాళ్ళకి ఉద్యోగాలు రావడం సులభం అంటారు కాని అది శుద్ధ అబద్ధం అంటాను మీరేమంటారు?

● అబద్ధమే కాని స్త్రీ పట్ల వుండే తేలిక భావం అందరి చేతా అలా అనేలా చేస్తుంది కాస్త శుభ్రంగా ఆఫీసుకు వెళ్తున్నా యింట్లో తోడబుట్టిన వాళ్లే – చెత్త కామెంట్లు వేస్తారు ఉద్యోగాని కెడుతోంది గాని ముష్టికి వెళ్ళడం లేదన్న జ్ఞానం యింట్లో వారికే ఉండనప్పుడు బయట వారిలో వుండాలని ఎదురు చూడడం అత్యాశ – అని ఉద్యోగినులైన అమ్మాయిలు గ్రహించి ధైర్యంగా వుండడమే దారి

జి వి ఆర్ సికింద్రాబాదు

★ వయసు పెరిగిన కొద్దీ వేషం ఎక్కువవుతుం దెందుకు? కె రా

● సింపుల్ మైడియర్ వాట్సన్ వెలుగు ఎక్కువైన కొద్దీ – మన ముఖాలు మనం అనుకున్న దానికంటే దారుణంగా కన్పించ ప్రారంభించడమే!

★ జీవితంలో చేదు పోవాలంటే?

● చిన్న చిన్న మన్ననలు –పాటించడం ఒక్కటే దారి చిన్న విషయాలే ఎక్కువ సంతోషం కల్గించేది

★ మీరు చిత్రాలకి మాటలు రాయకూడదా? మీ సమాధానాలింత బాగుంటాయే?

● మనలాంటి వారి మాటలకి చింత కాయలు రాలవు! వాటికి చౌకబారు మసాలా బరువైన నిట్టూర్పులూ కడివెడు కన్నీరూ టన్నుడు పాదధూళీ! చాలా చాలా కావాలి అవి నాకు చేతకాలేదు

★ ఈ మధ్య ఎక్కడో విన్నాను భక్తరామదాసు మీవారు రాస్తున్నారని నిజమేనా! అయితే రామదాసు ఎవరు?

● సినిమా సంగతి నాకు తెలియదు గాని– క్రితంలో రూపవాణి కార్యక్రమంగా శ్రీకృష్ణదేవ రాయలు చేసినట్టు భక్తరామదాసు చేయమని ఓ ప్రపోజల్ వుంది శ్రీకృష్ణదేవరాయలు ఆంధ్రలో దరిదాపు వెయ్యి ప్రదర్శనలు చూసింది కన్నడంలోకి అనువదింపబడి అఖండవిజయం సాధించింది

కె ఆర్ బి రెడ్డిపల్లి

★ డాక్టర్ రామలక్ష్మిగారూ మీరు వ్రాసిన నవలలు పురుషులు చావడానికి ఉపయోగపడతాయన్నారు కొందరు మరి కొందరు ఆరుద్ర రచయిత కనుక ఆయనగారిచేత నవలలు కథలు వ్రాయించి అవి మీ పేరుమీద అచ్చువేస్తున్నారా అంటున్నారు వారి మాటలు నమ్మశక్యంగా లేవు మీరేమంటారు!

● నరంలేని నాలుక ఏమైనా వాగగలదు పురుషుల మరణం (హత్య?) అంతసులభమైతే – నాకంటే యిలాంటి నవలలు రాయవలసిన వాళ్ళు – ఆడవాళ్ళు చాలా మంది వుంటారు! నేను మగవాడి అంతస్వేచ్ఛగా బ్రతకగలిగిన స్త్రీని నాకు మీమాట వర్తించదు ఇక ఆరుద్ర రాసి నాపేర పెట్టడం – హాస్యాస్పదంగా లేదూ?! పాపం – యీ సాదా సీదా నవలలకోసం ఆ మేధావి బుర్రకావాలా?! మీకు తెలుసో లేదో 1953 లో నా కథల సంపుటిక ఆరుద్ర ముందుమాట రాశారు అప్పటికి మాకు పెళ్ళి కాలేదు!

ఎన్ కె ఆర్ పర్లాకిమిడి

★ సద్విమర్శల ద్వారా జీవితం బాగుపడకలదా?

● పడవచ్చు కాని సద్విమర్శ ఎవరు సహృదయంతో స్వీకరిస్తున్నారిప్పుడు? ఎవరికివారు సద్విమర్శలు రాయించుకునే రోజులివి

బి హెచ్ పి ఆర్ శ్రీకాకుళం

★ నాటి మన భారత రామునికి నేటి మన ఆంధ్ర రామునికి తేడా ఏమిటి?

● ఎలా చెప్పడం అతగాడి వేషాలు మనం చూడలేదు, ఇతగాని వేషాలు చూస్తున్నాం

★ ప్రతివారు ఉద్యోగాన్ని ఆశించి చదివితే!

● మరెందుకు చదవడం – విజ్ఞానాభివృద్ధికా? అలా అయితే - చదువూ లేదు! ఉద్యోగం రాదు!

★ మనదేశం రాజకీయంగా అభివృద్ధి చెందుతోందా! ఆర్థికంగానా?

● దేశం ప్రస్తుతం కుక్కలు చింపిన విస్తరిగా తయారైంది దీన్ని భోంచేసే విస్తరీ అనడానికి లేదు పారేసే పుల్లాకూ అనడానికి లేదు మనకర్మ!

కె వి ఆర్ సికింద్రాబాదు

★ చదివినవాడజ్ఞుండగు అంటే?

● చదివినవాడు అజ్ఞానుడు! అని కాదా?! అయ్యో చదివి పనిలేనివాడు కురవని మేఘంలాంటి వాడే! నిరుపయోగం

★ విప్లవ భావాలవల్ల ప్రయోజనం?

● విప్లవ భావాల వెనుకనే – విప్లవాయుధాలు చేతికి వస్తాయి! తిట్టుకున్నాకనే కదా – కర్రకి పని?

ఆర్ కె ఖర్గపూరు

★ మీ శ్రీవారు నిరుద్యోగి అయితే?

● నిరుద్యోగే! 9–5 దాకా పని చేయరు!

★ మీకు యింత మంది అభిమానులు వున్నారు మీవారు ఏమీ అనుకోరా?

● ఏమనుకోవాలని మీ ఉద్దేశ్యం? అభిమానులేం కర్మ ఆరాధకులు కూడా వున్నారు

★ న్యాయదేవత కళ్ళకి గంతలు కడతారు నోటికో?

● అది సాక్షులకి న్యాయవాదులు కడతారు!

★ పోస్టల్ చార్జీలు పెరిగాయి బాధగాలేదా?

● ఎందుకు? కవర్లు రాయకండి – కార్డులే రాయండి అని నేను చెప్పక్కరలేదు


★ నేను చాలా చిక్కిపోయాను మీలాగ వుండాలంటే ఏం తినాలి?

● ఏం తినక్కరలేదు ఎవర్ని చూసి ఏడవకుండా వుంటే చాలయ్యా!

బి ఎస్ ఆర్ విజయనగరం

★ కొందరు సినీ తారలు కొన్ని సన్నివేశాలలో గ్లిజరిన్ లేకుండానే కన్నీరు కారుస్తారనడం ఎంత వరకు నిజం?

● నిజమే అయ్యుంటుంది – రావలసిన డబ్బు చేతికి రాని కష్టం, డబ్బొచ్చాక యింటి వాళ్ళు పెట్టే బాధల గాథలు వెరసి సిసలైన కన్నీరు కారేలా చేస్తాయేమో □





అనాథ

మందరపు ఉమాలక్ష్మి

అప్పటివరకు సూర్యుడు తన ప్రతాపాన్ని చూపించి, నెమ్మది, నెమ్మదిగా పడమటి దిక్కుకి ఒరిగి పోతున్నాడు అది వేసవి కాలం అవడం వల్ల, చల్ల గాలికి చాలా మంది ఆ పార్కుకి రాసాగారు

అప్పటికే సాయంత్రం ఆరు గంటలవడంతో ఆ పార్కంతా జన సందోహంతో నిండి పోయింది కొంత మంది సిమ్మెంటు బెంచీలమీద కూర్చుని మాట్లాడు కుంటున్నారు మరి కొంతమంది వారపత్రికలు చదువు కుంటున్నారు కొందరు జంటలుగా వచ్చి చెట్ల చాటున పచ్చ గడ్డిలో కూర్చుని గుసగుసలాడు కుంటున్నారు చిన్న పిల్లలు అక్కడున్న జారుడు బల్ల ఎక్కి జారుతున్నారు మరి కొందరు రంగులరాట్నం ఎక్కి సంతోషంతో కేరింతలు కొడుతున్నారు

అక్కడున్న వారందరి ముఖాల్లో సంతోషం తాండవిస్తోంది ఆ పార్కులో ఒక ప్రక్కగా ఉన్న సిమ్మెంటు బెంచీ మీద కూర్చున్న రామారావు మనసు మాత్రం ఆందోళనతో నిండి పోయింది అతడి చూపుల్లో ఆరాటం, మనసులో ఆందోళన నిండి ఉండడంతో చీటికి మాటికి, పార్కు గేటు వైపు చూస్తున్నాడు ఏ క్షణానైనా తన స్నేహితుడు వస్తాడేమోనని, ఆశగా చూస్తున్నాడు కానీ అతడి జాడ లేదు

అసలు ఈ రోజు ఇంత ఆలస్యం చేసే రేమిటి? ఎప్పుడూ తనకన్నా ముందే వచ్చి ఈ పార్కులో కూర్చునే కృష్ణారావు ఇంతవరకు అయిపు లేడంటే మహా ఆశ్చర్యంగా వుంది

అతడి మనసంతా కృష్ణారావు గురించిన ఆలోచనలతో నిండి పోయింది

తనకి, కృష్ణారావుకి పరిచయమై ఆరు నెలలు అయ్యింది ఈ ఆరు నెలల కాలంలోనూ, తనూ, కృష్ణారావు కలుసుకోకుండా ఒక్క రోజు కూడా ఉండలేదు ఈ వయసులో అతడితో స్నేహం నిజంగా తన అదృష్టమే!

అసలు తనకి, కృష్ణారావుకి పరిచయం విచిత్రంగా జరిగింది తమ కిద్దరికి పరిచయం జరిగింది, స్నేహం పెరిగింది ఈ పార్కులోనే

ఆ రోజు తనకింకాగుర్తు!

తను ఇలాగే చల్లగాలికి పార్కుకి వచ్చి కూర్చున్నాడు ఆ వేళ కూడా పార్కులో ఎక్కువ జనమే నిండి వున్నారు తను ఆలోచిస్తూ సిమ్మెంటు బెంచీ మీద కూర్చున్నాడు

ఇంతలో పార్కులో గలాటా మొదలయ్యింది

ఏమైందో చూద్దామని తనూ అటు నడిచాడు

అక్కడ ఒక పన్నెండేళ్ళ కుర్రాడిని పట్టుకొని, అందరూ దొంగ, దొంగ అని చీతకబాదుతున్నారు

ఆ పిల్లాడు నేను దొంగతనం చెయ్యలేదు నా మాట వినండి నేను దొంగని కాను నన్ను నమ్మండి అని ఏడుస్తూ కళ్ళు తుడుచుకుంటున్నాడు

నోర్మూయ్ వెధవా! అతిగా వాగావంటే, పోలీసులకి అప్పజెబుతాను మర్యాదగానా పర్సు ఇయ్యి అంటున్నాడు ఆ కుర్రాడినిపట్టుకున్న వ్యక్తి

ఇంతలో ఒక వ్యక్తి ఆ గుంపును త్రోసుకుంటూ వచ్చి, ఎందుకు ఆ కుర్రాడిని అలా కొడుతున్నారు? అని అడిగాడు

'ఈ దొంగ వెదవ, నా వెనకే, బాబూ! ఆకలి ధర్మం చెయ్యండి' అని తిరిగి నా జేబు కొట్టేసాడు అన్నాడు ఆ వ్యక్తి కోపంగా!

ఆ కుర్రాడు మీ జేబు కొడుతుండగా పట్టుకున్నారా?

లేదు ఈ దొంగ వెధవ అంత తేలిగ్గా దొరుకుతాడా! నా పర్సు కొట్టేసి, ఎటో పరిగెత్తబోయాడు చప్పున పట్టుకున్నాను

నేను దొంగతనం చెయ్యలేదు బాబూ! అల్లా బెంచీకాడ, కూకున్న బాబు రొట్టిముక్క పారేస్తే, కుక్క లాగేసుకుంటాదని, పరిగెత్తబోయాను అన్నాడు ఆ కుర్రాడు వెక్కిళ్ళ మధ్య!

చూసారా! ఎలా అబద్ధాలు చెప్తున్నాడో! మరి నాలుగు తగలనిస్తే గాని, బుద్ధి రాదు అని కొట్టడానికి చెయ్యెత్తాడు

అనవసరంగా ఆ పిల్లాడిని కొట్టకండి ఈ పర్సు మీదేనా!' అని తన జేబులో పర్సు తీసి, అతడికి చూపించాడు కృష్ణారావు

ఆఁ ఇది నాదే! ఇది మీ దగ్గర కెలా వచ్చింది?

'ఇందాక మీరు నా ప్రక్కన కూర్చున్నారు చూడండి అప్పుడు పొరపాటున మీరు అక్కడ మర్చిపోయారు- ఇందాకటి నుండి మీ కోసం వెతుకుతున్నాను

థాంక్యూ సర్! అన్నాడతడు కృతజ్ఞతగా!

'ముందు వెనకా ఆలోచించకుండా అనవసరంగా ఆ కుర్రాడి మీద చెయ్యి చేసుకున్నారు ఆ పిల్లాడి దరిద్రం, ఆకలే మీ దృష్టిలో ఆ కుర్రాడిని నేరస్తుడిని చేసాయి

'ఐయామ్ సారీ! అని ఆ వ్యక్తి అక్కడి నుండి వెళ్ళిపోయాడు

'బాబూ! ఆకలిగా వుందా? ఈ పది రూపాయలు తీసుకొని కడుపునిండా భోజనం చెయ్యి అని ఆ కుర్రాడి చేతిలో పది రూపాయలు పెట్టి అక్కడ నుండి కదిలాడు కృష్ణారావు

ఆ దృశ్యాన్ని చూసిన తన మనసు చలించిపోయింది ఈ రోజుల్లో కూడా ఇంత మంచి వ్యక్తులున్నారా అని క్షణకాలం ఆశ్చర్య పోయాడు

అంతే! ఆ క్షణంలో నే అతడిని అభినందించి, తన ఆనందాన్ని వ్యక్త పరిచాడు

ఆ క్షణం నుండి కృష్ణారావు తన మిత్రుడై పోయాడు తనూ కృష్ణారావు, ఒకరి నొకరు చూసుకోకుండా, ఒకరితో ఒకరు మాట్లాడుకోకుండా ఒక్క రోజైనా ఉండ లేదు

అసలు కృష్ణారావు ఎందుకు రాలేదో! తనే వెళ్ళి కనుక్కుంటే గాని, సంగతి తేలేటట్లు లేదు' అని ఆలోచిస్తూ లేచి నిల్చున్నాడు

అప్పటికే ఏడు గంటలు అవడంతో పార్కులో జనం పల్చబడ్డారు అప్రయత్నంగా వాచీ చూసుకొని, తను కృష్ణారావు గురించి, ఆలోచిస్తూ ఇంత సేపు కూర్చున్నాడా అని ఆశ్చర్యపోయి, ఇక అక్కడ ఉండడం ఇష్టంలేక ఆ పార్కు గేటు దాటాడు

* * * * *

అప్పటికే ఎనిమిది గంటలు అవడంతో, ఆ వీదంతా నిద్ర పోతున్నట్లుంది ఊరికి కాస్త దూరంగా ఉండే ఆ వీధిలో ఎక్కువ మనుష్య సంచారం ఉండదు సిటీ బస్సుల, మోటారు సైకిళ్ళ రణగొణ ధ్వనులేవీ లేకుండా అతి ప్రశాంతంగా ఉంటుందా వీధి ఆ వీధిలో అక్కడక్కడా స్ట్రీట్ లైట్లు వెలుగుతున్నాయి

రిక్షాలో కూర్చుని, ఆ వీధిని పరిశీలనగా చూస్తున్న రామారావు, రిక్షా సడన్‌గా ఆగిపోవడంతో, ఆశ్చర్యపోయి ఏదో అనబోయాడు

దిగండి బాబూ! కృష్ణారావు బాబుగారి ఇల్లొచ్చేసింది అన్న రిక్షావాడి పిలుపుతో, తనలోని ఆలోచనలకు తనే చిన్నగా నవ్వుకొని రిక్షా దిగాడు

ఆ వీదిలోకెల్లా అందమైన మేడ, పెద్ద మేడ కృష్ణారావుదే! ఇంటి ముందు పెద్ద ప్రహరీ గోడ, ఆ ప్రహరీలో అందమైన గులాబి చెట్లు, ఆకుపచ్చ తివాచీ పరచి నట్లుండే పచ్చటి లాన్, అతడి మనసు దోచుకున్నాయి ఒక్క క్షణం

ఆ ఇంటి వరండాలో వెలిగే మెర్క్యురీ లైటు కాంతి, ఆ చుట్టు ప్రక్కలంతా వ్యాపిస్తోంది ఆ ఇల్లు అతి నిశ్శబ్దంగా వుంది

ఏమిటి? కృష్ణారావు అప్పుడే నిద్రపోయాడా! ఇంత రాత్రివేళ వచ్చి, తను అతడిని డిస్టర్బ్ చెయ్యడం లేదు కదా! ఏమిటో అతడిని చూడాలన్న ఆరాటం, తనని పిచ్చివాడిని చేసింది ' ఆలోచిస్తూ బజర్ నొక్కాడు

ఎవరూ పలక లేదు

మరి రెండుసార్లు బజర్ మ్రోగించాడు

కానీ ఎవరూ పలక లేదు

అప్పుడు చూసాడు ఆ ఇంటి తలుపుకి తాళం వేసి ఉండడం

అరె! కృష్ణారావు తనతో చెప్పకుండా ఏ ఊరైనా వెళ్ళాడా! తను అతడి ఆలోచనలో పడి, ఎంత పిచ్చిగా ప్రవర్తిస్తున్నాడు తాళం వేసి ఉన్నది చూడకుండా పిచ్చివాడిలా బజర్ మ్రోగించాడు' అని తనలో తనే చిన్నగా నవ్వుకొని, ఆ ఇంటి గుమ్మం దాటబోయాడు

ఇంతలో ఎవరు బాబూ! అన్న ఒక ముసలి వ్యక్తి కంఠం విని, కృష్ణారావు గారి కోసం వచ్చాను ఆయిన లేరా! అని అడిగాడు

మీకు తెలవదా బాబూ! ఆ బాబుని స్కూటరు గుద్దేసింది సానా రక్తం పోయింది పెద్దాసుపత్రిలో ఏసారు అన్నాడు ఆ తాత వణికేకంఠంతో!


అతడి మాట వినడంతో నే, రామారావుకి కాళ్ళ క్రింద భూమి కదిలినట్లయ్యింది ఒక్క క్షణం కళ్ళు చీకట్లు క్రమ్మినట్లయ్యింది

ఇక అక్కడ ఉండడం ఇష్టంలేక, భారమైన మనసుతో అక్కడి నుండి కదిలాడు

* * * * *

మూడు రోజులుగా కృష్ణారావు ఆస్పత్రిలో స్పృహ లేకుండా పడి ఉన్నాడు రామారావు అనుక్షణం కృష్ణారావు దగ్గరే ఉండేవాడు ఈ మూడు రోజులు, కృష్ణారావుతో బాటు, రామారావు కూడా నిద్రాహారాలకి దూరమయ్యాడు

కృష్ణారావుకి ఆ రోజే స్పృహ వచ్చింది కానీ మనిషిలో ఏమాత్రం ఓపికా లేదు చాలా రక్తం పోవడం వల్ల, బాగా నీరసించి పోయాడు కళ్ళు విప్పి చూస్తున్నాడే తప్ప, నోరు తెరచి మాట్లాడలేక పోతున్నాడు స్పృహ వచ్చినప్పుడు కళ్ళు తెరిచి చూసేవాడు తర్వాత మగతలోకి జారిపోయే వాడు అతడికి అర్జంటుగా రక్తం ఎక్కిస్తే గానీ, మనిషి దక్కడని, డాక్టర్లు చెప్పడంతో రామారావుకి మతిపోయి నట్లయ్యింది తన ఒంట్లో రక్తం తీసుకొని, అతడిని బ్రతికించమని, డాక్టర్లని వేడుకున్నాడు కానీ అతడి గ్రూపు రక్తం, కృష్ణారావు



రక్తానికి సరిపడలేదు ఆస్పత్రిలో అతడి గ్రూపుకి సంబంధించిన రక్తం నిల్వలేక పోవడంతో, పెద్ద సమస్య వచ్చింది

ఎవరైనా అతనికి రక్తాన్ని ఇస్తే, తప్పకుండా బ్రతుకుతాడని డాక్టర్లు చెప్పారు

కానీ కృష్ణారావుకి రక్తాన్ని ఇచ్చేవాళ్ళు ఎవరున్నారు? అతడి తర ఫు బంధువు లెవరూ లేరు అతడికి పుట్టిన బిడ్డలూ లేరు ఈ కష్ట కాలంలో కడుపున పుట్టిన బిడ్డలుంటే, ఎంతగా ఆదుకునే వారో! కానీ పాపం కృష్ణారావు దురదృష్టవంతుడు భార్యని, బిడ్డల్ని పోగొట్టుకొని, అనాథగా మిగిలి పోయాడు

ఈ ప్రపంచంలో ఏ వ్యక్తికీ అంతటి దురదృష్టం పట్టకూడదు పిల్లలు లేకుండా, అనాథగా మిగిలిపోయి, దిక్కులేని చావు చచ్చి పోవడం కంటే వేరే నరకం మరొకటి లేదు

ఈ వయసులో తను కూడా ఒంటరిగా ఉంటున్నాడు తులసి అన్నట్లు ఈ ఊరు వదలి తామిద్దరూ ఏ కొడుకు దగ్గరకో వెళ్ళిపోతే మంచిది తనకి మాత్రం ఈ ఊర్లో ఎవరున్నారు? ఉన్న పొలాన్ని, ఇంటిని అమ్మేసి, హాయిగా పెద్దాడి దగ్గరకు వెళ్ళిపోతే తనని కళ్ళల్లో పెట్టుకుని చూసుకొంటాడు కొన్నాళ్ళు పెద్దవాడి దగ్గర, మరి కొన్నాళ్ళు చిన్నకొడుకు దగ్గర ఉంటే, తమ ఇద్దరి బ్రతుకులు తెల్లవారి పోతాయి తనకీ వయసు మళ్ళింది ఏ క్షణంలో ఏం జరుగుతుందో, ఎవరు

అనాథ

'చెప్పగలరు? తనకేమైనా అయితే, ఒంటరి ఆడది తులసి, ఏం చెయ్యగలదని? ఏమిటో ఈ మధ్య తన ఆరోగ్యం కూడా బాగుండడం లేదు బిడ్డలుండి కూడా తను ఇంకా ఈ ఊరు పట్టుకొని వ్రేలాడడం మంచిది కాదు

కృష్ణారావు కూడా తనతో ఎన్నోసార్లు అనేవాడు ఈ వయసులో మీకెందుకండీ ఈ బాధలన్నీ హాయిగా ఏ కొడుకు దగ్గరకో వెళ్ళి, కాలు మీద కాలు వేసుకొని కూర్చోక నా కంటే ఎటూ ఎవ్వరూ లేరు, బిడ్డలున్న మీరు కూడా ఎవరూ లేనట్లు, ఇక్కడ పడి ఉండడం దేనికి?' అని

దానికప్పుడు తను చిన్నగా నవ్వేవాడే గాని, పట్టించుకునే వాడు కాదు కానీ ఈ రోజు కృష్ణారావు పరిస్థితి చూస్తుంటే, తనకి భయమేస్తుంది అందుకే రేపే తను వాళ్ళిద్దరికి ఉత్తరాలు వ్రాయాలి ముందుగా తమని ఎవరి దగ్గరికి రమ్మంటారో! ఆలోచిస్తూ నిద్రలోకి ఒరిగిపోయాడు రామారావు

* * * *

ఈ మూడు రోజులుగా కృష్ణారావుని చూడ్డానికి ఎంతో మంది వచ్చి, పోతున్నారు కృష్ణారావుకి ఆ ఊర్లో ఉన్న పలుకుబడికి ఆశ్చర్యపోయాడు రామారావు కృష్ణారావు బ్రతకాలని, కొందరు పూజలు చేయించి, ఆ కుంకుమ అతడి నుదుటన పెడుతున్నారు

ఈ మూడు రోజులుగా, అతడి పిలుపు కోసం, చకోరాల్లాగ ఎదురు చూసిన వాళ్ళు, కృష్ణారావుకి స్పృహ వచ్చిందనేసరికి, ఎంతో సంతోష పడిపోయారు కృషారావుకి రక్తం కావాలని తెలిసేసరికి, రక్తం మేమిస్తామంటే, మేమిస్తామంటూ ఎందరో ముందుకు వచ్చారు

క్షణ కాలం క్రిందట కృష్ణారావుకి ఎవరూ లేరు, అనాథ అని విచారించిన, రామారావు మనసు ఈ సంఘటనతో కుదుట పడింది

కృష్ణారావుకి రక్తదానం చేసి, అతడిని బ్రతికించుకున్నారు ఆ ఊరి ప్రజలు

కొద్ది రోజుల్లోనే అతడి ఆరోగ్యం కుదుట పడింది

* * * *

కాల గమనంతో మరో ఆరు నెలలు సునాయాసంగా గడిచిపోయాయి

ఇప్పుడు కృష్ణారావు ఆరోగ్యం పూర్తిగా కుదుటబడడంతో, మళ్ళీ సాయంత్రం వేళ పార్కుకి వెళ్ళడం మొదలు పెట్టేడు

ఎప్పటిలానే కృష్ణారావు, రామారావు ఆ పార్కులో కలుసుకుంటున్నారు ఒకరి కష్టసుఖాలు ఒకరు చెప్పుకుంటున్నారు ఒకరితో మరొకరు ఆప్యాయంగా మాట్లాడుకుంటున్నారు అరవయ్యోపడిలో పడినా, ఇద్దరూ చలాకీగా, హుషారుగా తిరుగుతున్నారు

ఆ రోజు రామారావు ముభావంగా, దిగులుగా

ఉందడం చూసి, ఏమిటండీ! ఈ రోజు మీరు దిగులుగా కనిపిస్తున్నారు మీ మనసులో బాధ ఏమిటో నాతో చెప్పకూడదా! అన్నాడు కృష్ణారావు

చెప్పడానికే ముందండీ ఆ మధ్య, తులసి నానా గొడవ చేస్తే, పెద్దాడికి, చిన్నాడికి ఉత్తరాలు వ్రాసాను దానికి వాళ్ళు ఇంత కాలానికి జవాబిచ్చారు

ఏదో పని గొడవల్లో పడి, ఉత్తరం వ్రాయడం ఆలస్యం చేసారేమో! దానికి మీరు బాధ పడడం అనవసరం అన్నాడు కృష్ణారావు

నేను దానికి బాధపడ లేదండీ, అసలు వాళ్ళ ఉత్తరాలు వ్రాయకపోయినా సంతోషించేవాడిని

ఏమిటండీ? అసలు ఏం వ్రాసారు?

తులసికి కొడుకు, కోడళ్ళ దగ్గర, మనవల దగ్గర ఉండాలని ఆరాటం దానికి నేను సరేనన్నాను దిక్కులేని పక్షుల్లా ఇక్కడ ఉండడం కన్నా, పిల్లల దగ్గర కెళ్ళిపోతే, సుఖంగా ఉంటుందని, మేమిద్దరం మీ దగ్గరకి రావాలనుకుంటున్నాం మీ అభిప్రాయాలు చెప్పండి అని ఉత్తరాలు వ్రాసాను దానికి వాళ్ళేం వ్రాసారో తెలుసాండీ అన్నాడు గద్గద స్వరంతో

ఏమన్నారు? ఆతృత పెరిగింది కృష్ణారావులో!

పెద్దకొడుకు, మా ఇద్దర్లో ఎవర్నో ఒకర్నే భరించగలనని వ్రాసాడు తామిద్దరూ ఉద్యోగానికి వెళ్ళిపోతారు కాబట్టి, పిల్లల్ని చూసుకోవడానికి, ఇంటి పనులు చేసుకోవడానికి, అమ్మని పంపిస్తే బాగుంటుందని వ్రాసాడు

అంత మాట అన్నాడా

'చిన్నకొడుకు కమల్ అసలు మమ్మల్నిద్దరినీ తన దగ్గరికే రావద్దన్నాడు వాడు మరి కొద్ది నెలల్లో బొంబే వెళ్ళిపోతాడట! అక్కడికి మమ్మల్ని, ఇద్దరిని తీసుకు వెళ్ళడం శ్రమతో కూడిన పనట! అంతగా అయితే వాళ్ళన్నయ్య దగ్గరకి వెళ్ళిపొమన్నాడు తన వంతుగా ఇద్దరి ఖర్చులకుగాను వంద రూపాయలు పంపుతాడట!

చూశారా! నా బిడ్డ లిద్దరూ రత్నాల్లాంటి వాళ్ళని, పెద్ద ఉద్యోగాలు చేసుకుంటున్నారని, ఇన్నాళ్ళు సంతోషపడ్డాను ఇప్పటికి వాళ్ళ నిజ స్వరూపం బయటపడింది వాళ్ళు అసలు నా బిడ్డలే కాదనుకుంటాను పుట్టిన బిడ్డలు పురిట్లోనే చచ్చిపోయారనుకుంటాను అంతేగాని, కన్న కొడుకు దగ్గరకే, పనిమనిషిలా నా భార్యని అక్కడికి పంపలేను అభిమానాన్ని చంపుకొని, నేను వాళ్ళ దగ్గరికి వెళ్ళలేను నేను వాళ్ళ దగ్గర నుండి ఆశించింది ఆప్యాయత, అభిమానం ఆ రెండూ వాళ్ళు ఇవ్వలేకపోయినప్పుడు, ఇక నేను అక్కడికి వెళ్ళి ప్రయోజనమేమిటి?' ఆవేశంగా అన్నాడు రామారావు

మీరు చెప్పిన విషయాలు వింటుంటే, చాలా బాద వేస్తుంది బిడ్డలుండిమీరు, బిడ్డల్లేక నేను అనాథ ల్లాగ మిగిలిపోయాం నిట్టూరుస్తూ అన్నాడు కృష్ణారావు.

'లేదండీ! మీరు అనాథ కారు మీకు బిడ్డల్లేకపోయినా, మీ కోసం సర్వం సమర్పించడానికి సిద్ధంగా ఉన్నారు ఈ ఊరి ప్రజలు మీ మంచితనమే మీకు శ్రీరామరక్ష మీ దయాగుణమే మీకు కొండంత అండ మీకున్న కీర్తి ప్రతిష్టలే మిమ్మల్ని పూలరథం మీద నడిపిస్తాయి నాలాంటి అనామకుడు, బిడ్డలుండి కూడా దగాపడ్డ, విధి వంచితులు మాత్రమేనండి, ఈ లోకంలో అనాథలుగా మిగిలిపోతారు" గద్గద స్వరంతో అన్నాడు

'నో మీరెప్పుడూ అలా అనుకోవద్దు ఈ కృష్ణారావు బ్రతికి ఉన్నంత కాలం మీరు అనాథ కారు మీరు నాకు స్వంత అన్నదమ్ముడితో సమానం మీకే కష్టమొచ్చినా, ఈ కృష్ణారావు ఉన్నాడని మరచిపోకండి!

"ఈ జీవితంలో మిగిలింది, మీలాంటి సహృదయుల స్నేహమే పదండి ఇప్పటికే చాలా సమయం అయ్యింది' అని లేచాడు రామారావు తేలికపడ్డ మనసుతో

ఇద్దరూ ఒకరి భుజాల మీద, మరొకరు చేతులు వేసుకొని, ఆ పార్కు దాటి వెళ్ళిపోయారు □

ఈ·వేమన·పద్యాలు



ముందరి పోటుల మాన్పను
మందెందైనను గలదుర మహిలో పలనే
నిందెల మాటల మాన్పను
మందెందైనను గలుగదు మహిలో వేమ.

రచయిత పశుపాలనా దక్షుడు శ్రీ బొజ్జా సత్యనారాయణ



1963 నుండి 1974 వరకూ ఎడ్ల పరుగు పోటీ ఎడ్లజత
యీ ఎద్దుల పేర్లు, నైజాం ఎద్దు – అందిలీ ఎద్దు

తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం పట్టణము దాదాపు ఒక శతాబ్దము నుండియు కవులకు, కళాకారులకు, కళాపోషకులకు పుట్టినిల్లయి విలసిల్లినది

కీ శే పానుగంటి, దేవులపల్లి కృష్ణశాస్త్రి, మొక్కపాటి (బారిష్టరు పార్వతీశం) మొదలగు కవులకు, పెండ్యాల సత్యభామ వంటి కళాకారిణీమణులకు పీఠికాపుర సంస్థానాధీశులు కళా పోషకులుగా నుండి పీఠికాపుర మందిర పందిళ్ళలో శారదాదేవిచే నాట్యమాడించారు కాని అది అంతయు ఒకనాటి వైభవం

నేడు కూడా ఈ పిఠాపురంలో కవులకు, పండితులకు కొదువలేదు యథాశక్తి తమ విజ్ఞాన సంపదను ప్రజలకు పంచిపెడుతూనే యున్నారు

అట్టివారిలో కవి, పశుపాలనాదక్షుడు అయిన శ్రీ బొజ్జా సత్యనారాయణగారొకరు వీరు శ్రీ బొజ్జా దొరయ్య–వెంకయ్యమ్మ దంపతులకు 1936 నవంబరులో జన్మించారు వారి పెదతండ్రి స్వర్గీయ బుచ్చిరాజు జోగయ్యమ్మ దంపతులకు దత్తతగా వెళ్ళారు

శ్రీ సత్యనారాయణగారు పాఠశాలకు వెళ్ళి చదివింది తక్కువైనా, ఆకాలంలో విశేషంగా లభించే తెలుగు గ్రంథాలు, హిందీ, బెంగాలీ ఆంగ్ల గ్రంథ అనువాద గ్రంథాలు చదివి, ఎంతో విజ్ఞానం సంపాదించారు కవి పండితులు జరిపే గోష్టులలో పాల్గొని వారితో సాన్నిహిత్యాన్ని ఏర్పరచుకొని 1970 సం నుండి రచనా వ్యాసంగాన్ని చేపట్టారు

శ్రీ సత్యనారాయణగారు ఇప్పటివరకు వ్రాసిన నాటికలు, నాటకాలు, నవలలు, కథలు, వ్యాసాలు ఎన్నో వున్నాయి ఇందు కొన్ని ముద్రితాలు మరెన్నో అముద్రితాలు

బెజవాడ లారీ యూనియన్ పత్రికలో 1975లో వీరి "మూగ ప్రాణులు' కథ మొదటిసారిగా ప్రచురణ జరిగింది తరువాత 1979లో జనసుధ వారపత్రికలో 'ఫిలాసఫీ ప్రొఫెసర్ నవల సీరియల్‌గా వచ్చింది ప్రధానంగా ఆంధ్రపత్రిక, విశాలాంధ్ర దిన పత్రికలలో 'ఆంధ్రప్రదేశ్ ఎడ్ల పోటీల చరిత్ర మరియు దేవాలయాల చరిత్ర' లకు సంబంధించిన వ్యాసాలు అనేకం శరపరంపరగా దాదాపు 80 వరకు ప్రచురింపబడ్డాయి

వీరిఖ్యాతిని నిలబెట్టుటకు నిజానికి ఆ వ్యాసాలు చాలును

శ్రీ సత్యనారాయణగార్కి చిన్నతనం నుండీ పశుపోషణ పట్ల మక్కువ ఎక్కువ 1945లో పిఠాపురం మహారాజా శ్రీ రావు వేంకటకుమార్ మహీపతి సూర్యారావుగారి షష్టిపూర్తి సందర్భాన జరిగిన పశుప్రదర్శనలో తువ్వాయిని పాల్గొనపెట్టి, వెండి మువ్వను శ్రీ రాజాగారి ద్వారా అందుకున్నారు సత్యనారాయణగారు

ఎడ్ల పరుగు పోటీలలో 1962 నుండి 1974 వరకు తూర్పు కృష్ణా జిల్లాలలో జరిగిన వాటిలో ఎన్నో ప్రథమ, ద్వితీయ బహుమతులను గెలుచుకున్నారు

1964 నుండి పిఠాపురములో స్వయంగా ఎడ్ల పరుగు పోటీలు నిర్వహిస్తూ 1980 సం నుండి విజేతలకు సన్మానములుకూడా జరిపించుచున్నారు

1983 సం ములో కృష్ణాజిల్లా గుడివాడలో జరిగిన ఎడ్ల లాగుడు పోటీల సందర్భముగా శ్రీ సత్యనారాయణగారి సాహిత్యసేవకు, పశుపోషణకు గుర్తింపుగా గుడివాడ తాలూకా రైతులు అప్పటి వ్యవసాయమంత్రి శ్రీ కుందూరు జానారెడ్డిగారిచే సన్మానము, తెనాలితాలూకా పెద్దపూడిలోనూ జరిపించినారు 1986లో విజయవాడలో జరిగిన ఎడ్ల లాగుడు పోటీ సందర్భాన హోంశాఖా మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావుగారు సత్యనారాయణకు సన్మానం చేశారు తెనాలి తాలూకా, అమృతలూరు ఎడ్ల పోటీలో సన్మానించారు

శ్రీ సత్యనారాయణగారు 1981 సం లో వారు వ్రాసిన నాటిక, నాటకాల ప్రదర్శన సందర్భముగా శ్రీ పీసపాటి నరసింహమూర్తిగారికి సన్మానము, కవులకు సత్కారాలు జరిపించారు 1982 సం లో కూడా పై సందర్భములో రంగస్థల నటి శ్రీమతి బి కమలకుమారికి సన్మానం చేసారు

పై రెండు సందర్భాలలోను శ్రీ సత్యనారాయణగార్కి పిఠాపురం గ్రామము తరఫున శ్రీ కొత్తం సూర్యరావుగారు సన్మానముతో సత్కరించారు

ఈవిధముగా నిరంతరము వీరి సాహిత్య, పశుపోషణ కార్యక్రమము సాగుచున్నది కాని నిజానికి వీరి ప్రతిభకు లభించవలసిన గౌరవము లభించుటలేదనియే నా నమ్మకము

28–3–87న విజయవాడ, లబ్బీపేట, బెంజికంపెనీ ఏరియాలకు రజక సంఘం సెక్రటరి–శ్రీ అంతర్వేద వినాయక గణేశ్‌గారు బొజ్జా సత్యనారాయణను ఉలెన్ మఫ్లరుతో సత్కరించారు


శ్రీ నందమూరి బసవరామతారకం మెమోరియల్, ఆంధ్రప్రదేశ్ ఎడ్ల లాగుడు పోటీల బహుమతి ప్రదానోత్సవం 12–4–87న జరిగిన సందర్భంలో శ్రీ బొజ్జా సత్యనారాయణకు ఖాదీ వస్త్రాలతో సన్మానం జరిగింది 15–4–87న కొల్లూరులో జరిగిన స్పెషల్‌బండ ఎడ్లలాగుడు పోటీ సందర్భాన జి చంద్రశేఖర్ (తెనాలి డి ఎస్ పి)గారి సమక్షంలో శ్రీ బొజ్జా సత్యనారాయణకు సన్మానం జరిగింది

ప్రస్తుతము వీరు పిఠాపురమునందే నివసించుచున్నారు శ్రీ సత్యనారాయణగారు ఇప్పుడు "పీఠికాపుర చరిత్ర" అను గ్రంథమును వ్రాయుచున్నారు దాదాపు ఆ గ్రంథము పూర్తికావచ్చినది అందు కొంత భాగము వారు నాకు చూపించిరి, ఈ గ్రంథము నందు పిఠాపురమునకు సంబంధించిన చరిత్ర యంతయు సమగ్రముగా నున్నట్లు నాకుతోచినది

శ్రీ సత్యనారాయణగారు రచించిన ఈ గ్రంథము ప్రచురణ జరిగి పాఠకులకు లభించిన ఆంధ్రపాఠకుల అదృష్టము అప్పుడు పండినట్లు తలచవలెను

భాషాప్రవీణ పెన్మెత్స బలరామరాజు


సమర్పిస్తున్నాం
ఇమామి
కేర్ టాల్క్
emami Care Talc
Cool as Spring
*Contains real french perfume
emami Care Talc
Wild as Forest
*Contains real french perfume
emami Care Talc
*Contains real french perfume
మూడు క్రొత్త ఫ్రెంచ్ సువాసనలలో
అవేమనగా—'కూల్ ఏజ్ స్ప్రింగ్', 'వైల్డ్ ఏజ్ ఫారెస్ట్', 'ఫ్రెష్ ఏజ్ ఫ్లవర్స్' సరిపోల్చేందుకు సాటిలేని మూడు క్రొత్త ఫ్రెంచ్ సువాసనలు. అదొక నూతన భావం. అదొక క్రొత్త లాలన. సున్నితం, పట్టుమృదుత్వం, చక్కదనం. ఎంతో ప్రేమ పూరితం. మిగుల జాగ్రత్త తీసుకొవేది. క్రొత్త ఇమామి కేర్ టాల్క్. కేవలం రు 8.40*కి, ప్రేమతో అర్పించిన కానుక.
*స్థానిక పన్నులు అదనం.



(గత సంచిక తరువాయి)

"హవ్వ! మాకాలంలో మేం ఎరుగం తల్లీ. రాత్రి తెల్లవార్లూ ఆ యికయికలు, పకపకలు! ఏమిటో! వాళ్ళతో పాటు ఇంటిల్లిపాదీ జాగారం చెయ్యాల్సి వచ్చింది. ఇంట్లో ఇద్దరు పెళ్ళి కావల్సిన పిల్లలున్నారు. ఇంటినిండా బంధువులున్నారు. మరి ఇంత సిగ్గులేని తనమా? దాన్నని ఏం లాభం? మా వెధవకి బుద్ధుండక్కర్లేదూ? నిన్న కాక మొన్న తాళికట్టించుకున్న పిల్ల చెవులు పట్టి ఆడిస్తూంటే గంగిరెద్దులా తలూపుతున్నాడు. తల్లిని. చిలక్కి చెప్పినట్లు చెప్పిన నా మాటలన్నీ గాలికి పోయాయి. పిచ్చి కాలం పిచ్చి బుద్ధులూను. రాత్రి తెల్లవార్లూ భాగోతం కట్టి బారెడు పొద్దెక్కే వరకూ తలుపులు బిగించుకుని, మొగుడి పక్కలో పడుకోవడం అనుకుంటోంది అత్తింటి కాపురం అంటే. చూస్తా! చూస్తా! ఇలా ఎన్నాళ్ళు సాగుతుందో? అసలు ఆయన గారి అలుసు చూసుకుని కదూ ఈపిడగారిలా తైతక్కలాడుతోంది......" అదూ ఆపూ లేకుండా సాగిపోతున్న అత్తగారి వాగ్ధోరణి వింటూ బొమ్మలా నిలబడి పోయింది మాలతి.

కళ్ళల్లో నీళ్ళు నిండ గండి పడినట్లు ఉబికి వస్తున్నాయి.

తను వింటున్నట్లు తెలిసే అత్తగారు అలా మాట్లాడుతోందని గ్రహించగానే మరింత దుఃఖం ముంచుకొచ్చింది.

ఇంటి కొచ్చిన చుట్ట పక్కాలముందు కోడలి గురించి ఇంత హేళనగా మాట్లాడితే తనకి మాత్రం పరువు తక్కువ కాదూ?

"ఏమైందమ్మా ఇలా నిలబడి పోయావ్?" మామగారి రాకతో కళ్ళు గబగబా తుడిచేసుకుని తడి కళ్ళు ఆయన కంట పడనీయకూడదని ముఖం పక్కకి తిప్పుకుంది మాలతి.

"ఈకాలపు ఆడపిల్లలు మాచెడ్డ గడుసు పిండాలు. ఒక్క రోజులోనే మొగుణ్ణి కొంగున ముడేసుకుని కోతి పిల్లని ఆడించినట్లు ఆడిస్తారు. మనమూ ఉన్నాం ఎందుకు? ఈ విడ్డూరాలు మన మెప్పుడైనా చూశామా? చేశామా? కట్నం లేని పెళ్ళీ ఒక పెళ్ళేనా? చీర సారె తేని కోడలూ ఓ కోడలేనా అన్నారు వెనుకటి కెవరో పెద్ద మనిషి. అసలు ఆమాటకొస్తే వదినా....."

హాల్లో అంటున్న భార్య మాటలు విన్న మారుతీరావు గారికి మాలతి కన్నీటికి అర్థం తెలిసింది.

జరిగిన కథ –10 : మాలతి తండ్రి ప్రకాశరావును చాలకాలం తర్వాత కలిసిన మారుతీరావు మాలతి అణకువకు ముచ్చట పడతాడు. ఆమెను తన కోడలుగా చేసుకునే ఉద్దేశ్యం ప్రకటిస్తాడు. వేణుగోపాల్ ముందు అంగికరించ నప్పటికీ మాలతి ఫోటో చూసిన తర్వాత పెళ్ళికి ఇష్టపడతాడు. పెళ్ళి జరుగుతుంది. మాలతి అత్త, ఆడబిడ్డల కోపాన్ని, వ్యతిరేకతను ఎదుర్కొంటుంది.

"పిచ్చిదానా! ఈ మాత్రానికి ఇంత బాధపడితే ఎలా? మీ అత్తగారి స్వభావం ఎటువంటిదో నీకు ముందే చెప్పాను. ఆవిడ మాటలు, చేష్టలు వింటూ చూస్తూ ఊరుకో... చెప్పను గానీ, సాధ్యమైనంత వరకూ తప్పించుకుని ...కోవడం నేర్చుకో" అన్నారు ఆప్యాయంగా కోడలి తల నిమురుతూ.

"అలాగే మావయ్యా. కొత్తగదా! కొద్దిగా బాధనిపించింతే" నవ్వేసింది మాలతి.

"గుడ్! అబ్బాయి యింకా లేవలేదామ్మా?"

"లేదు మావయ్యా." అంతవరకూ లేని సిగ్గు అప్పుడు ముంచుకొచ్చి తలదించుకుంది.

"పడుకోనీయమ్మా ఇంత పొద్దున్నే లేచి వాడు చేసే పనేముంది కనుక? అన్నట్లు కాఫీ తాగావామ్మా?"

"లేదు, ఏదీ .... ఇప్పుడేగా స్నానం చేసి వస్తున్నాను. తాగుతాన్లెండి మావయ్యా."

"తాగుతాన్లే అని బిడియ పడుతూ నువ్విలా కూర్చుంటే కొత్త పెళ్ళి కూతురి వని నీకెవరూ అందించరమ్మా. ఈ యింట్లో మనుషుల స్వభావాలు ఎటువంటివో నీకీపాటికి బాగా అర్థమయ్యే ఉంటుంది.

ఇది నీయిల్లు. నీకు కావలసిన వేవో నువ్వే సమకూర్చు కోవాలి. పుట్టింట్లో అమ్మ లేక పోవడం వల్ల ఆ యింటికి నువ్వే పెద్దదిక్కుగా అన్నీ చక్కబెట్టుకున్నావు ఇన్నాళ్ళు. ఇక్కడ అత్తగారున్నా లేనట్టే లెక్క. కాబట్టి అన్నీ చక్కబెట్టుకోవలసిన బాధ్యత నీదే".

"మావయ్యా! బాధ్యత అంటూ ఇప్పుడే నా నెత్తిన ఇంత బరువు మోపాలని తొందర పడకండి. ముందు ఈ యింట్లో నా స్థానాన్ని సుస్థిరం చేసుకోనివ్వండి. ఆ తరువాత అక్షరాలా మీరన్నట్లు జరుగుతుంది". దృఢంగా అంది మాలతి.

"గుడ్...... అదీ అలా ఉండాలి. ముందు వెళ్ళి నీకో కప్పు, నాకో కప్పు మంచి కాఫీ కలిపి తీసుకురా. ఇందాకా ఆ వంటవాడు చల్లారి పోయిన నీళ్ళకాఫీ తీసుకొచ్చి నా మొహాన పార బోశాడు" అన్నారు చేతిలో ఉన్న న్యూస్ పేపరు మడత పెడుతూ.

"అలాగే మావయ్యా. రెండు నిముషాల్లో తెస్తాను." అంటూ వంట గదిలోకి వెళ్ళింది.

ఇంకా చుట్టాలు కొంతమంది ఉండి పోవడం వల్ల వంట వాళ్ళని వాళ్ళు వెళ్ళే వరకూ ఉండమన్నారు.

ఒక వంట అతను కట్టెల పొయ్యి మీద పెద్ద పెనం పెట్టి పెసరట్లు వేస్తూ మధ్య మధ్యలో మరో పొయ్యి మీదున్న ఉప్మాని కలియ బెడుతున్నాడు. ఆ ఉప్మాలో సగానికి సగం జీడిపప్పులు.

గ్యాస్ స్టౌ మీద పెద్దగిన్నెలో పాలు కాగుతున్నాయి. పక్కనే ఒక గిన్నెలో 'కాఫీ' డికాక్షను, మరో గిన్నెలో టీ డికాక్షను.

చిన్న గిన్నెలోకి పాలు తీసి కాఫీ కలిపి గోడనున్న మేకుకి తగిలించి ఉన్న ఫ్లాస్కు తీసి శుభ్రంగా కడిగి నిండా కాఫీ పోసి గట్టిగా మూత పెట్టింది

ఒక పెద్ద ప్లేటు తీసుకుని నాలుగైదు గరిటెలు ఉప్మా ఒక పక్కగా వేసి, మరో పక్క ఓ అరడజను పెసరట్లు పెట్టి పైన ఒక ఆకు కప్పి గదిలోకి తీసి కెడుతూంటే సుగుణ చూసి తల్లికి ఆ వార్త అందించ డానికి కాబోలు తల్లి ఉన్న గదివైపు పరిగెత్తింది

చెప్పుకోనీ! నాకేం భయం అనుకుంటూ మావగారు ఉన్న గదిలోకి నడిచి, ప్లేటు ఫ్లాస్కు టేబులు మీద పెట్టి ఆ పేపరక్కడ పెట్టి ఇలా రండి మావయ్యా తరువాత చదువుకోవచ్చు పిలిచింది

ఊ! వచ్చావా? ఇంకా రాలేదేమిటా– అక్కడ ఎవరేం అంటే ఏడుస్తూ కూర్చున్నావో నని గాబరా పడుతున్నాను అంటూ నవ్వారు మారుతీరావు గారు

బలేవారే! ఇదిగో ఈ పెసరట్లు ఇంకా వేస్తున్నారు అందుకని కాసేపు ఆగాను అంటూ కొంత ఉప్మా, రెండు పెసరట్లు చిన్న ప్లేటులో పెట్టి ఆయన ముందుకి జరిపింది మాలతి

నువ్వు కూడా తీసుకోమ్మా

తరువాత తింటాను మీరు కానివ్వండి మావయ్యా

అప్పటికి అక్కడ ఖాళీ గిన్నెలు కూడా మిగలవమ్మా

నవ్వి ఆకు మూత తీసి పెద్ద ప్లేటులో ఉన్న ఉప్మా, పెసరట్లు చూపించింది

వెరీగుడ్! అబ్బాయి లేచాక ఇద్దరూ కలిసి తినండి అప్పటికి చల్లారిపోతాయేమో? పోన్లే! అసలు లేకపోవడం కంటే నయంకదూ! అంటూ తినడం ముగించి లేచి చెయ్యి కడుక్కున్నారు


ఫ్లాస్కులో ఉన్న కాఫీ రెండుకప్పుల్లో పోసి ఆయన కొకటిచ్చి, తనొకటి తీసుకుంది

ఏ పదేళ్ళనుంచో కాపురం చేస్తున్నట్లు ఏమిటో ఆ విరగబాటు తనం ఆ బోడి స్వతంత్రమూను తిండికి కూడా మొహం వాచి ఉన్నారు కాబోలు, తెచ్చి ఇచ్చే వరకూ ఆగలేక చాటుకి తీసికెళ్ళి ఆ మెక్కడం ఏమిటో? మీ కక్కుర్తి బుద్ధులు కాకెత్తుకెళ్ళ! ఇందుకే అంటారు వియ్యానికైనా కయ్యానికైనా సమ ఉజ్జీ కావాలంటారు కుక్కని తీసికెళ్ళి సింహాసనం మీద కూర్చో బెడితే మాత్రం దానిలేకి బుద్ధులు ఎక్కడికి పోతాయి? – సాగిపోతోంది దుర్గమ్మ గారి వాగ్ధోరణి

తల దించుకుని గోటితో టేబులుమీద గీతలు గీస్తూ కూర్చుంది మాలతి

భార్య మాటలు స్పష్టంగా వినిపిస్తున్నా విననట్లు పేపర్లోకి తల




మళ్ళీ మళ్ళీ తిరిగి చూస్తారు జనం
సూపర్ రిన్‌తో తళతళలాడే
ఆ తెల్లదనం
250 గ్రాముల
బిళ్ళ కూడా దొరుకుతోంది
SUPER
RIN
STRIKES WHITER
సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు
మరే ఇతర డిటర్జంట్ బిళ్ళ లేదా బార్ కంటే తెలుపు
హిందూస్తాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

ప్రత్యూష పవనాలు

దించుకున్నారు మారుతీరావుగారు

ఒక వేళ తను వెళ్ళి కలుగ జేసుకుంటే అయ్యో! ఇప్పుడు నేనెవర్ని ఏం అన్నానని? గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లు మి కెందుకీ ఉలికిపాటు తనం? అంటూ దీర్ఘాలు తీస్తూ నంగనాచి కబుర్లు చెప్తుంది భర్త అని గౌరవం అని అయినా లేకుండా నోటి కొచ్చినట్లు అనేస్తుంది అందులోనూ పెళ్ళిళ్లో నోరునొక్కి బలవంతంగా గదిలో కూచో బెట్టాననే కోపం ఒకటుంది దాన్ని ఇప్పుడీ విధంగా తనమీద తీర్చుకుంటుంది తామిద్దరే ఉన్నప్పుడు ఎన్ననుకున్నా ఆడుకున్నా అది వేరే విషయం నలుగురిలో అల్లరి పడడం ఏం బాగుంటుంది? అలా అని ఎన్నాళ్ళు? ఇప్పటికి దాన్ని పెళ్ళి చేసుకున్నాక ఈ ఇరవై మూడేళ్ళనుంచీ ఇలా నిరాటంకంగా సాగుతూనే ఉంది భాగవతం నలభయ్యవ పడిలో పడింది జీవితం ఇకనైనా ప్రాణానికి సుఖం లేక పోతే ఎందు కొచ్చిందీ జీవితం?? ఎవరికోసం రాత్రి పగలూ ఇంత కష్టపడి సంపాదించడం అసలు దీనికంతకీ కారణం

మావయ్యా! ఇందాకా నాకు చెప్పి ఇప్పుడు మీరే నెర్వస్ అయిపోతున్నారు" మాలతి మాటలతో ఆయన ఆలోచనా ప్రవాహానికి ఆనకట్ట పడింది

"అబ్బే-- ఆదేం లేదమ్మా నేనేదో మిల్లు విషయాలు ఆలోచిస్తున్నాను మి అత్తగారి మాటల్నీ చేష్టల్నీ పట్టించు కోవడం మానేసి ఇరవై ఏళ్ళు అయింది అన్నారు నవ్వడానికి ప్రయత్నిస్తూ

ఆయన బలవంతంగా నవ్వే ఆనవ్వు వెనుక చోటు చేసుకున్న నీలినీడలు గమనించ లేనంత అమాయకురాలేం కాదు మాలతి

కానీ తనే విధంగా ఆ సమస్యని పరిష్కరించ గలదు? ఎంత ఆలోచించినా అర్థం కాలేదామెకి

ఇక నుంచీ భర్త ఆలనా పాలనతో పాటు తండ్రిని మించిన తండ్రిలా అభిమానించే మావగారి ఆలనా పాలనా కూడా తన భుజస్కంధాల మీదే వేసుకుని కొద్దిగా నైనా ఆయనకి మనశ్శాంతి చేకూర్చాలని నిశ్చయించు కుంది అలా అనుకున్నాక ఆమెకి తృప్తిగా అనిపించింది

అబ్బాయి లేచాడేమో వెళ్ళి చూడమ్మా హెచ్చరించారు

అలాగే మావయ్యా అమె వెళ్ళబోతూంటే వెనక్కి పిలిచి ఆప్లేటు, ఫ్లాస్కు తీసి కెళ్ళమ్మా లేకపోతే నువ్వు మళ్ళీ వచ్చే సరికి ఖాళీగా నిన్ను వెక్కిరిస్తాయి' అన్నారు

నవ్వుతూ వాటిని తీసుకుని పక్క గదిలోకి నడిచింది మాలతి

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

రాత్రి పదకొండు దాటింది

భర్త కోసం ఎదురుచూస్తూ గదిలోనే అసహనంగా అటు ఇటు తిరుగుతోంది మాలతి

అలా కాసేపు బయట తిరిగి వస్తానని సాయంకాలం ఐదు కావస్తూంటే వెళ్ళారు ఇంత సేపు ఏం చేస్తున్నట్లు? ఏ ఫ్రెండ్సుతో నైనా సెకండు షోకి వెళ్ళారేమో? సరిపెట్టుకుంది.

నిద్ర రాక లేచి దగ్గరగా వేసి ఉన్న తలుపుల్ని తెరుచుకుని బయటికి వచ్చింది

అందరూ పడుకుని ఉన్నారన్నట్లు గుర్తుగా అన్ని గదుల్లోను లైట్లు తీసేసి ఉన్నాయి

హాలుకి ముందు ఉన్న వరండాలోకి వెళ్ళ బోతూ సర్ప వష్టలా ఆగిపోయి, గభాల్న తలుపు చాటుకి తప్పుకుంది మాలతి

ఊపిరి పీల్చడం మానేసింది

'ఒరేయ్! నువ్వు మరీ ఇంత చవటవని నేనెప్పుడూ అనుకో లేదురా! ఇన్నాళ్ళూ పెంచి పెద్ద చేసిన నాకంటే నిన్న కాక మొన్న వచ్చిన ఆ వగలాడి నీకు ఎక్కువ అయి పోయిందా? దాని కంటే అందగత్తెలు ఈ లోకంలోనే లేనట్లు ఏమిట్రా నీ చపల చిత్తం? మావగారు తండ్రితో సమానం అనే జ్ఞానం లేకుండా మి నాన్ననే మరిగిందిరా అది! పైకి అలా కనిపిస్తుంది గానీ, జగజ్జంత్రీరా అది నువ్వింక ఇలా నంగినంగిగా ఊరుకుంటే లాభంలేదు నన్ను గడ్డి పరకలా తీసి పారేసి నట్లే రేపట్నుంచి నిన్నూ తీసి పారేస్తుంది ముందు నుంచే అదుపులో పెట్టాలి గానీ, చేతులు కాలాక ఆకులు పట్టుకుని ప్రయోజనం లేదు ఇష్టమైతే ఉంటుంది లేకపోతే దాని దారిన అది పోతుంది ఇది కాకపోతే దీని బాబు లాంటి వాళ్ళు 'కో' అంటే కోటి మంది వస్తారు, వేలకి వేలు కట్నాలతో సహా అసలు మీ నాన్నకి ఈ దరిద్రపు మొహం ఎలా దొరికిందో బుర్ర బద్దలు కొట్టుకున్నా నాకు అర్థం కావడం లేదురా.

ఇంక వినలేక చప్పుడు కాకుండా మెల్లగా గదిలోకి వచ్చి పక్క మీద వాలి పోయింది మాలతి

ఆమెబుర్ర గిర్రున తిరిగి పోతోంది గుండెల్లో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు పరిగెడు తున్నాయి

తల్లి కొడుక్కి బుద్ధులు చెప్పే పద్ధతి ఇదా! చెప్పాల్సిన మాటలు ఇటువంటివా? లోకంలో ఇటు వంటి తల్లులు కూడా ఉంటారని ఇప్పుడే ఈక్షణంలోనే తెలిసింది చెడ్డ పిల్లలు ఉంటారు గానీ, చెడ్డ తల్లులు ఉండరు అని ఏదో పుస్తకంలో చదివి నిజమేనని పిచ్చిగా నమ్మి, తనకి తల్లి లేని దురదృష్టాన్ని తల్చుకుని ఎన్నో సార్లు కుమిలి కుమిలి ఏడ్చింది తను ఇదో కొత్త అనుభవం ఆ రాక్షసి బారి నుంచి ఆయన్ని కాపాడుకోవడం ఎలా? కడవెడు పాలల్లో ఒక్క ఉప్పురాయి చాలు వాటిని చెడగొట్ట డానికి పది సార్లు చెవిలో జోరీగలా గుయ్యిమంటూంటే కొన్ని అయినా వంట బట్టక మానవు ఆయన స్వతహాగా చాలా మంచిమనిషి కానీ, ఆ తాటకి ఆయన్ని తనకి కాకుండా చెయ్యాలని కంకణం కట్టుకున్నట్లు అర్థం అవుతోంది ఇప్పుడు నేనేం చెయ్యాలి తల గట్టిగా పట్టుకుంది అయినా పగిలి పోతుందేమో నన్న భావన

తలుపు భళ్ళున చప్పుడు కావడంతో దిగ్గున లేచి కూర్చుంది వేణు వాలకం చూసి అతను తాగి వచ్చాడని ఇట్టే గ్రహించుకుంది

"ఏమే లం ! ఒక్క రోజు నేను లేక పోతే ఆ ముసలాణ్ణి మరుగుతావా? జుట్టు పట్టి మంచ మ్మీద నుంచి కిందకి లాగి ఎడా పెడా వాయించడం మొదలు పెట్టాడు వేణు

మందు తాగిన మైకం ఒక్కటే కాక చెప్పుడు మాటల మైకం దానికి తోడై అతనిలోని మానవత్వాన్ని పూర్తిగా మసి చేసిందని గ్రహించుకున్న మాలతి తనేం చెప్పినా అతను వినే స్థితిలో లేదని భావించి, అతన్ని ప్రతిఘటించే ప్రయత్నం కూడా చెయ్యకుండా శిలా ప్రతిమలా నిలబడిపోయింది.

ఏనాడూ చిన్న దెబ్బకూడా ఎరుగని ఆమె శరీరం కమిలి పోయి నెత్తుటి ముద్దలా ఎర్రగా అయింది

బయటి నుంచి రెండు జతల కళ్ళు లోపల జరిగే హింసా కాండని తిలకించాలని ఆరాట పడుతూ బల్లుల్లా గోడని అంటి పెట్టుకుని ఉంటాయన్న విషయం మాలతికి తెలుసు,

అమ్మా మాలతీ! ఒరే అబ్బాయ్! తలుపు తియ్యండి ఏమిటా చప్పుళ్ళు



ప్రత్యూష పవనాలు

బయటి నుంచి మారుతీరావు గారి గొంతుతో పాటు తలుపు తడుతున్న శబ్దం వినిపిస్తూన్నా మాలతి కదల్లేదు

కొట్టి కొట్టి అలిసి పోయి మంచానికి అడ్డంగా వాలిపోయాడు వేణు

నిల్చున్న చోటనే కుప్పలా కూలబడి పోయింది మాలతి

లోపల్నుంచి ఎటు వంటి అలికిడీ లేక పోవడంతో కొడుకూ, కోడలు ముందు ఏదో కలహించుకున్నా చివరికి రాజీ పడి పోయారేమో నని ఊహించుకున్న మారుతీరావుగారు అలుమగల మధ్య పోట్లాటలు ఎర్రగా కాలిన పెనం మీద పడిన నీటి చుక్కల్లా ఇట్టే సమసి పోతాయి అందులో కొత్త దంపతులు కాసేపటికే రాజీ పడిపోక ఏం చేస్తారు అనుకుని నవ్వుకుంటూ తనగదిలోకి నడిచారు

తను గాఢనిద్రలో ఉండడంతో అఖరిక్షణంలో గానీ మెలకువ రాలేదనిగానీ, మెలకువ వచ్చి లైటు వేసే సరికి కొడుకు గది పక్కన చేరి విడ్డూరం చూస్తున్న దుర్గమ్మ, సుగుణలు గప్ చిప్‌గా తమ గదుల్లో దూరడంగానీ ఆయనకి తెలిసి ఉంటే అలా నవ్వుకుంటూ తన గదిలోకి వెళ్ళి హాయిగా నిద్రపోయేవాడు కాదు

తెల్లవారి లేచాక ఏడు దాటినా కోడలు లేచి గదిలోనుంచి బయటికి రాకపోయే సరికి అప్పుడు అనుమానం వచ్చింది మారుతీరావుగారికి

కొడుకు ఆలస్యంగా నిద్రలేవడం అలవాటే కానీ మాలతి చీకటితోనే నిద్రలేచి శుభ్రంగా స్నానం చేసి అందరూ నిద్రలేచే సమయానికి పూజ కూడా ముగించడం ఈ పదిపదిహేను రోజుల నుంచీ యధావిధిగా కొనసాగుతున్న నిత్య కృత్యం

ఈవేళ ఇంత ఆలస్యం అయినా ఇంకా లేవలేదంటే ఒంట్లో బాగులేదేమో? అనుకున్నారు

ఆ అనుమానం రాగానే కంగారుగా వెళ్ళి "ఒరే వేణూ! అమ్మా మాలతీ తలుపు తియ్యండి' అంటూ తలుపు దబదబా బాదారు.

ఆయన చెయ్యి నొప్పెడుతోంది గాని ప్రయోజనం శూన్యం. ఆయన కంగారు మరింత ఎక్కువైంది

హాల్లోకి వెళ్ళి కుర్చీ తెచ్చి గుమ్మం ముందు వేసి అది ఎక్కి ద్వారబంధం పైనున్న వెంటిలేటర్లో నుంచి లోపలికి తొంగిచూశారు

వాడిన మల్లె చెండులా నేల మీద పడి ఉన్న మాలతిని చూడగానే ఆయన గుండె గుభేలు మంది

అస్తవ్యస్తంగా పక్కమీద పడుకుని ఉన్న కొడుకుని చూసి ఇక తలుపు తట్టి ప్రయోజనం లేదని గ్రహించి గునపం తీసుకొచ్చి తలుపులు పగలగొట్టారు

ఒంటి నిండా దెబ్బలతో స్పృహ లేకుండా పడిఉన్న మాలతిని చూసి కొయ్యబారి పోయారు

ఒళ్ళు పెనంలా కాలిపోతోంది

కొడుకు మీద చెప్పలేనంత కోపం వచ్చింది

ఏదో చోద్యం చూస్తున్నట్లు దూరంగా నిలబడి ఉన్న భార్యా కూతుళ్ళని నరికి పారెయ్యాలనిపించింది

మాలతిని రెండు చేతులతో ఎత్తుకుని తీసికెళ్ళి తన గదిలో తన బెడ్ మీద పడుకో బెట్టారు

ఫోను చేసి క్షణాల్లో డాక్టర్ని ఇంటికి పిలిపించారు

డాక్టరు వచ్చి మాలతిని పరీక్ష చేసి ఇంజక్షను చేశాడు అవసరమైన మందులు రాసి ఇచ్చి అవి వాడ వలసిన విధానం వివరించి, దెబ్బలు బాగా తగిలాయి అంటూ అసలు విషయం రాబట్టాలని తనకేసి అనుమానంగా చూస్తూంటే ఆయన చూపుల నుంచి తప్పించు కోడానికి చాలా ఇబ్బంది పడ్డారు మారుతీరావు గారు

తనే స్వయంగా వెళ్ళి మందులు, గ్లూకోస్, బ్రెడ్డు, బిస్కెట్లు, బత్తాయిలు కొనుక్కొచ్చారు

సుశీలని పిలిచి కాఫీ కలిపి తీసుకు రమ్మని చెప్పారు ఏమనుకుందో గానీ, తల్లి వారిస్తూన్నా వినక కాఫీ కలిపి తీసుకొచ్చింది సుశీల

టాబ్‌లెట్ మాలతి నోట్లో వేసి వేలితో లోపలికంటా తోసి స్పూనుతో కొద్ది కొద్దిగా కాఫీ ఆమె నోట్లో పోశారు

'అమ్మా సుశీలా! ఒక టవల్ తడిపి తెచ్చి వదిన ముఖం, ఒళ్ళు శుభ్రంగా తుడువమ్మా ఆ బొట్టు సరిచేసి, జుట్టంతా దగ్గరకు చేసి ఏ రిబ్బను ముక్కతోనో కట్టు అన్నారు

అలాగే నాన్నా' అంటూ తండ్రి చెప్పిన వన్నీ చేసింది

ఆరోజంతా భోజనం అయినా చెయ్య కుండా కోడలు మంచం పక్కన కుర్చీ వేసుకుని కూర్చుని వేళకి మందులిస్తూ, గ్లూకోజు నీళ్ళు, కాఫీ, హార్లిక్సు కొద్ది కొద్దిగా ఆమె చేత తాగిస్తూ కాలక్షేపం చేశారు

జ్వర తీవ్రత వల్ల ఆరోజంతా కళ్ళు తెరవలేదు మాలతి

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

సాయంకాలం ఐదు కావస్తూంటే మెలకువ వచ్చింది వేణుకి ఇంకా తల దిమ్ముగా ఉన్నట్లు అనిపిస్తూ ఉంటే వెళ్ళి బాత్‌రూములో దూరి తలారా స్నానం చేశాడు రిలీఫ్‌గా అనిపించింది

అద్దంముందు నిలబడి తల దువ్వుకుంటూ తను లేచాడో లేదో చూడ్డానికి వచ్చిన సుశీలతో "సుశీ! మీ వదిన్ని కాఫీ తెమ్మని చెప్పు అన్నాడు


వదినకి జ్వరం కదా! నేను తెస్తానుండు పరుగెట్ట బోతూంటే రెక్క పట్టి ఆపి మీ వదినకి జ్వరమా? ఎక్కడుంది? అడిగాడు ఆదుర్దాగా


అవును నాన్నగారి గదిలో ఉంది' అని చెప్పి తుర్రుమంది సుశీల

గబగబా తండ్రిగది లోకి నడిచాడు వేణు కుర్చీలో వెనక్కి జార్లబడి కళ్ళు మూసుకుని కూర్చుని ఉన్న మారుతీరావు గారు అడుగుల చప్పుడు విని చటుక్కున కళ్ళు తెరిచారు

కొడుకుని చూడగానే అంత వరకూ అణిచి పెట్టుకున్న కోపం బుస్సున పొంగింది


'దౌర్భాగ్యుడా! చదువు సంధ్యలు లేకుండా అడ్డ గాడిదలా తిరుగుతూ అడుక్కు తిండానికి కూడా పనికి రాకుండా పోతున్నావని -- కన్న కొడుకనే మమకారం చంపుకో లేకబంగారం లాంటి ఈ పిల్ల బ్రతుకుని నాశనం చేశానురా





కార్టూనిస్టులకు సూచనలు !

- ★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి.
- ★ ప్రతీ కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.
- ★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి !
- ★ వ్యాఖ్య చిన్నదిగా, క్లుప్తంగా వుండాలి. అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి ! కార్టూన్ మీదే పేరూ, వూరూ అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి.
- ★ సొంత చిరునామాగల తపాలా బిళ్లలు అంటించిన కవరుగల కార్టూన్‌లను త్రిప్పి పంపడం జరుగుతుంది. "దారిలో పోయేవాటికి మా బాధ్యత లేదు.
- ★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది. పరిశీలనకు ఐదారు వారాలు పట్టవచ్చు.
- ★ పండుగల కార్టూన్‌లు — బాగా ముందుగా వాటి కవరుమీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం.
- ★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి.
- ★ మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరు జతచేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.



ఎన్. ఎస్. బి. – పెనుమాక

నా వయస్సు 30 సంవత్సరములు నన్ను కార్డియాలజిస్టులు పరీక్షించి పల్మోనరీ స్టినోసిస్ అనే హార్టుకంప్లైంట్ వుందన్నారు అపరేషన్ చేసిన 3, 4 సంవత్సరములకు మరల ఆపరేషన్ చెయ్యాలా? వుంటే అలా ఎన్ని మార్లు చెయ్యాలి? పల్మోనరీ స్టినోసిస్ అంటే ఏమిటి?

ఆపరేషన్ విజయవంతంగా జరిగిన తర్వాత మరలా చెయ్య వలసిన అవుసరం ఉండదు. హృదయం నుండి ఊపిరితిత్తులకు చెడు రక్తాన్ని తీసుకు వెళ్ళే పల్మోనరీ ఆర్టరీ మొదలయ్యే భాగంలో ఉన్న కవాటం లోని ద్వారం మామూలు కన్నా మూసుకు పోయి ఉండటాన్ని పల్మోనరీ స్టినోసిస్ అని అంటారు.

సి. ఆర్. ఆర్. – నల్లగండ్ల

రుమాటిజం, సిఫిలిస్ రెండూ ఒకటేనా? రుమాటిజం ఎందు వలన వస్తుంది? సిఫిలిస్ ప్రథమ దశ రాకుండా నర్వ్‌సిఫిలిస్ వచ్చే అవకాశం వుందా? వీటిలో ఏది ఎక్కువ ప్రమాద కారి? వీటిని గుర్తించటం ఎలా?

రుమాటిజానికి, సిఫిలిస్‌కి ఏ సంబంధమూ లేదు. నాకు వచ్చే ఉత్తరాలలో చాలా మంది పొరపాటుగా 'రుమాటిజం' అని వ్రాయటానికి బదులుగా 'రొమాన్‌టిజం' అని 'రొమాంటిజమ్' అని వ్రాస్తూ ఉంటారు. రొమాన్‌టిజం (రొమాన్స్) అంటే ప్రేమవల్ల కలిగే రోగం కాబట్టి మీరు ఈ సంబంధం అంటకట్టి వుండవచ్చును.

ప్రథమ దశ లేకుండా నర్వ్ సిఫిలిస్ రావటం గ్రుడ్డు లేకుండా పిల్ల పుట్టినట్లే. రోగ లక్షణాలను వైద్యుల చేత గుర్తింప చేయటం చాలా అవసరం. మీకు మీరే తీర్మానించ కూడదు.

కె. కె. ఆర్. – మద్రాసు

నా వయస్సు 20 సంవత్సరములు నేను మలద్వారము లేకుండా పుట్టాను అదే రోజు ఆపరేషన్ చేసారు తిరిగి 11 నెలల తర్వాత మరల చేసారు నేను మూత్ర విసర్జన చేసేటప్పుడు మలద్వారము నించి గూడా వస్తుంది అలాగే మూత్ర ద్వారము నుండి మలము కొద్దిగా వస్తుంది దీనికి ఆపరేషన్ ఏమైనా అవుసరమా? లేక మందుల వల్ల తగ్గుతుందా? ఆలస్యము చేస్తే ఏమైనా ప్రమాదమా? ఈ విషయంలో ఎవరిని ఎక్కడ సంప్రదించాలో పూర్తి వివరములు తెల్పండి

దీనిని రెక్టో యూంత్రల్ లేక రెక్టో వెసైకల్ ఫిస్టులా అని అంటారు ఫిస్టులా వున్న ప్రాంతాన్ని బట్టి పై మాటలను వాడటం జరుగుతుంది దీనికి తప్పక శస్త్ర చికిత్స అవుసరం.

ఆపరేషన్ చేసేముందు సర్జన్లు ఫిస్టులా మార్గాన్ని కనుగొనటానికి కొన్ని పరీక్షలు చేస్తారు. మీరు మీ ఊళ్లో వున్న ప్రముఖ వైద్యులను సంప్రదించండి. □

ప్రత్యూష పవనాలు

అన్ని దెబ్బలు కొట్టడానికి అసలు నీకు చేతులు ఎలా వచ్చాయిరా? నువ్వసలు మనిషివా? రాక్షసుడివా? అన్ని అప్రాచ్యపు పన్లు చేస్తోందని తెలిసినా కళ్ళారా చూసినా ఇంతవరకూ ఏనాడూ మీ అమ్మ మీద చెయ్యి చేసుకోలేదురా నేను ఒరేయ్! నువ్వేదో బాగు పడి, నన్ను ఉద్ధరిస్తావనుకుని కాకి ముక్కుకి దొండపండులా మాలతిని తీసుకొచ్చి నీకు కట్టబెట్టడం నాదే తప్పురా వజ్రాన్ని చూసినా దాని విలువ తెలియని వాడు రాయని భ్రమించి విసిరి పారేస్తాడు సీ. పాపిష్టి బతుకు తగలెయ్య! ఏళ్ళొస్తున్నాయి ఎందుకురా, తెలివి తేటలు, విచక్షణా జ్ఞానం రాక పోయాక ఇంతకంటే నువ్వు చచ్చినా నేనింత బాధపడే వాడిని కాదురా ఒరేయ్! ఇంక ఇంక ఆదేవత మొహం కూడా చూసే అర్హత నీకు లేదురా నీ గాలి సోకితే ఆ అమ్మాయికి పాపం అంటుకుంటుంది గెటౌట్! గెటౌట్ ఫ్రం హియర్ ఒక్క తోపుతో కొడుకుని బయటికి నెట్టి తలుపులు మూసేశారు

తండ్రి మాటలు మొండి బాకుల్లా గుండెల్లో దిగబడి చిత్ర హింస పెడుతూంటే, అచేతనంగా పడి ఉన్న మాలతి రూపం గుండెని తడి బట్ట పిండి నట్లు పిండేస్తుంటే జరిగిన దేమిటో గుర్తు తెచ్చుకోడానికి ప్రయత్నిస్తూ మెల్లగా బయటికి నడిచాడు కడుపులో ఏమీ లేక పోవడం వల్ల కాళ్ళు తేలిపోతున్నట్లు, కళ్ళు తిరుగు తున్నట్లు అనిపిస్తున్నా మొండిగా ముందుకి పోసాగాడు వేణు

ఒక హోటల్లోకి వెళ్ళి టిఫిను తిని, కాఫీ తాగాడు ఆత్మారాముడు శాంతించడంతో గుండెల్లోని అలజడి కాస్త తగ్గినట్లు అనిపించింది

ఎదురుగా ఉన్న సినిమా థియేటరులోకి వెళ్ళి కూర్చుని సినిమా చూడడం మానేసి ఆలోచనలో పడ్డాడు ఎంత ఆలోచించినా జరిగిన దేమిటో గుర్తు రాలేదు గానీ, తలనొప్పి మాత్రం వచ్చింది సినిమాలో సూర్యకాంతం కొడుకుతో కోడలి మీద నేరాలు చెప్పడం, ఆ కొడుకు వెళ్ళి పెళ్ళాన్ని చావగొట్టడం చూశాక చటుక్కున గుర్తు వచ్చింది

రాత్రి తను తాగి ఇంటికి రావడం, గుమ్మంలోనే ఎదురుపడి తల్లి ఏవేవో చెప్పడం, తను వెళ్ళి మాలతిని జుట్టు పట్టి గుంజి ఇష్టం వచ్చినట్లు కొట్టడం మొదలైన దృశ్యాలు సినిమాకి బదులుగా అతని కళ్ళముందు నిలిచాయి

మై గాడ్! ఎంత ఘోరం జరిగిపోయింది! ఇంక మాలతికి తన ముఖం చూపించడం ఎలా?" పిచ్చిగా జుట్టు పీక్కున్నాడు


తల్లి మీద చెప్పలేనంత కోపం వచ్చింది

నిజం తెలుసుకున్న సినిమాలోని ఆ కొడుకు తల్లిని అసహ్యించుకుని ఇంట్లో నుంచి పొమ్మంటున్నాడు ఆ కోడలే వచ్చి అడ్డుపడి భర్తకి నచ్చచెప్పి అత్తగార్ని లోపలికి తీసుకెళ్ళింది.

చర చరా ఇంటికి వచ్చేశాడు వేణు

తల్లి దగ్గరకు వెళ్ళి ఛీ! నువ్వసలు తల్లివా? నేను తాగుడుకు బానిసనవుతున్నానని తెలిసీ, పేకాటకి అలవాటు పడుతున్నానని తెలిసి కూడా అవేవో పెద్ద ఘనకార్యాలన్నట్లు అడిగినంత డబ్బులిచ్చి నన్ను ఎంకరేజ్ చేశావు కోడలు కట్నం తేలేదనే అక్కసుకొద్దీ, నీకు లాంఛనాలు ముట్టలేదనే కోపం కొద్దీ మాలతి మీద పగబట్టి నాకేం నూరి పోస్తుందోనని గుంటనక్కలా తలుపు పక్కన నక్కి సందుల్లోంచి లోపలకి చూస్తూ కాలక్షేపం చేసి రాత్రి తెల్లవార్లూ మాకు కాపలా కాశావు మొన్నటి దాకా కిటికీకి, తలుపుకీ కర్టెన్లు అడ్డుకట్టి నీ ఆట సాగనివ్వకుండా చేసింది మాలతి ఆ కోపం మనసులో ఉంచుకుని నా బలహీనతని ఆధారంగా చేసుకుని నాకు డబ్బిచ్చి ఫ్రెండ్సుతో సరదాగా తిరిగిరమ్మని పంపించి, తాగిన మైకంలో ఉన్న నాకు మాలతి మీద లేనిపోని. నేరాలు చెప్పి తనని చావగొట్టించి, నువ్వు తృప్తి పడ్డావు నువ్వసలు తల్లివి కాదు, రాక్షసివి బ్రహ్మరాక్షసివి" అంటూ తల్లిని కొట్టినంత పని చేశాడు

ఆ గందరగోళం విని మాలతి దగ్గర నుంచి బయటికి వచ్చిన మారుతీరావుగారు కొడుకు మాటలు విని నిశ్చేష్టులయ్యారు (ఇంకా ఉంది)


బైద్యనాథ్ ....
ఇద్దరికీ ఆరోగ్యము మరియు పెరుగుదల కొరకై
జీవితమంతా
మీరు భాగస్వాములు కనుక
మీరు శ్రద్ధవహిస్తారు కనుక
మీరు ఒకరికి మరియొకరు ఆనందముగా ఉండుటకు శ్రద్ధ తీసుకుంటారు.
మీకు శక్తిని, బలమును కలుగచేసి రోజు రోజుకు సంవత్సరముల తరబడి విటా-ఎక్స్ మిమ్ములను కాపాడును.
స్త్రీ పురుషులకు బలవర్థకమైన ఔషధము.
బైద్యనాథ్ విటా-ఎక్స్
మొటిమలా?
మొటిమలు, మచ్చలు, ఉడుకు పొక్కులు మరియు చర్మరోగములకు ఆదర్శమైన నివారిణి మంచి రక్తశుద్ధికరము, చర్మమును పరిశుద్ధముగా ఉంచును,
बैद्यनाथ सुरक्ता स्ट्रांग
బైద్యనాథ్ సురక్తాస్ట్రాంగ్
రక్తమును శుద్ధి చేయును. చర్మమును నిర్మలముగా ఉంచును.
మామూలు పండ్లపొడికాదు ఔషధముకూడా దంతక్షయము మరియు చిగుళ్ళ వ్యాధులకు అత్యవసరమైన నివారిణి ఆరోగ్యకరమైన దంతములు బలమైన చిగుళ్ళు ఆరోగ్యముగా చింతలు లేకుండా ఉంచును.
బైద్యనాథ ఎర్ర పండ్లపొడి మాత్రమే ఈ పనిచేయును
బైద్యనాథ్ ఆయుర్వేద పండ్లపొడి

83P97T

అందమూ కొరడే

కె. వి. వి. సత్యనారాయణ రాజు

"రూపను చూస్తే నాగుండె తరుక్కుపోతోందిరా అన్నాడు కుమార్ భరత్ ఏమీ మాట్లాడలేదు అతడికి తెలుసు – రూప పరిస్థితి ఆలోచించిన వాడి కెవడి కైనా బాధ కలిగిస్తుందని

'పెళ్ళైన మూడు నెలలకే భర్తను గోదాట్లో కలిపింద'ని అత్త వారింట్లో అన్నవాళ్ళే మళ్ళీ మళ్ళీ అన్నారు, రూపనుద్దేశించి

జాతీయ స్థాయిలో గజ ఈతగాడిగా పేరొందిన తమ కొడుకు– పడవ ప్రమాదంలో తలక్రిందులైన పడవ లోంచి నీట్లో పడి అర్థాంతరంగా అసువులు బాయడం – కోడలి మహిమగాక మరేమిటని నిలదీశారతడి తల్లి తండ్రులు, తమ నోదార్చడాని కొచ్చిన బంధు వర్గాన్ని

తండ్రి పోయాక, చెల్లెలి పెళ్ళి బాధ్యత నెత్తిన వేసుకుని, నానా గడ్డి కరిచి సంపాదించిన సొమ్ముతో ఆమెనో ఇంటి దాన్ని చేసిన కుమార్ – బావగారి అకాల దుర్మరణ వార్త విని, చెల్లెల్ని ఇంటికి తీసుకు రావడానికని వెళ్ళి – అక్కడ తన చెల్లెలు అనుభవిస్తోన్న మానసిక వ్యధను కళ్ళారా చూసి– తట్టుకో లేక ఆ రోజే ఆమెను ఇంటికి తీసుకొచ్చేశాడు

అప్పటికే ఆ విషయం చాలా సార్లు మిత్రుడినోటి నుంచి విని ఉండడం చేత జరిగిన విషయాలన్నీ పూస గుచ్చినట్టుగా తెలుసు భరత్‌కు అతడూ నిజంగానే బాధ పడ్డాడు రూప పరిస్థితికి

మిత్రుడి మొహంలోకి చూస్తూ అన్నాడు కుమార్, మన వివాహ వ్యవస్థ అంటేనే నాకు అసహ్యం వేస్తోంది పెళ్ళి గాక ముందు పూలు పెట్టుకొని, బొట్టు ధరించే స్త్రీ, పెళ్ళయ్యాక దురదృష్ట వశాత్తూ భర్త మరణిస్తే వాటి నెందుకు వదులు కోవాలి?

మిత్రుడి మాటలు వింటోంటే, ఆరు నెలల క్రితం అదే విషయమై తమిద్దరి మధ్యా జరిగిన చర్చ గుర్తొచ్చింది భరత్‌కు కాక పోతే ఇప్పుడు కుమార్ వేసిన ప్రశ్ననే అప్పుడు తను వేశాడు

పూర్వం బాల్య వివాహాలు చేయడానికీ, భర్తల్ని కోల్పోయిన స్త్రీలకు కట్టూ, బొట్టుల మీద ఆంక్షలు విధించడానికీ సంబంధముందన్నా డతడు పెళ్ళి గాక ముందు గర్భవిచ్ఛిత్తికి పాల్పడ వలసిన అవసరం అప్పటి వాళ్ళకు లేక పోవడానికి కారణం, బాల్య వివాహాలే అన్నాడు కుమార్

'విధవలు అందంగా అలంకరించుకుంటే వాళ్ళను చూసి ఏ జల్సా పురుషుడో మోజు పడే అవకాశమూ, వయసు పోరు నుంచి తప్పించు కునేందు కందుకనుగుణంగా స్పందించే అవసరమూ ఉన్నాయి కాబట్టే వాళ్ళ కటువంటి ఆంక్షలు విధించారని, సమాజ నియమాలను సమర్థించాడు కుమార్

మిత్రుడి మాటలతో ఏకీభవించక పోయినా అతణ్ణి చిన్న బుచ్చడం ఇష్టం లేక –'ఎక్కడో అరుదుగా జరిగే అటువంటి అనాచారాలను దృష్టిలో ఉంచుకొని – భర్తను కోల్పోయిన ప్రతి స్త్రీకి అటువంటి ఆంక్షలు విధించడం ఘోరాతి ఘోర'మన్నాడు తను

అందుకు బదులుగా – ' ఎవరైనా అలంకరణ ఎందుకు చేసుకుంటారు? నలుగురికీ ఆకర్షణీయంగా కనబడాలనే కదా? అటువంటప్పుడు, భర్తను కోల్పోయిన స్త్రీ – ఇతరుల నాకర్షించే ఉద్దేశ్య మామెకు లేక పోతే, పూల మీదా, బొట్టు మీదా, రంగు రంగుల చీరల మీదా, ఇతర సౌందర్య సాధనాల మీదా అంత మోజు చూపించడ మెందుకు? అన్నాడు కుమార్,

తన భావాల నంత వస్ వేగా అతడు చెప్పినపుడు, అదే విషయం మీద తనింకా వాదించడంలో అర్థం లేదనిపించి ఆ ప్రస్తావన అంతటితో ఆపు చేశాడు తను

తిరిగి ఈ రోజు – తనానాడు వేసిన ప్రశ్ననే అతడు వేస్తోంటే, 'తన వరకూ వస్తే గానీ ' సామెత గుర్తొచ్చింది భరత్‌కు.

కానీ దెప్పడానికది సమయమూ, సందర్భమూ కాదని, పైగా అతడి మిత్రుడిగా అలా చేయడంలో ఔచిత్యం ఎంత మాత్రమూ లేదని గ్రహించిన భరత్ అన్నాడు – నిజమే! అప్పట్లో సంఘం ఏవో నియమాల నేర్పరిచింది కానీ వాటిని గుడ్డిగా ఆచరించాల్సిన అవసరం ఈనాడు లేదు – నిజంగా మనకు నచ్చని సమాజ నియమాలను ఆచరించ నక్కర్లేదనే గుండెధైర్యం ఉంటే "

ఊపిరి బరువుగా పీల్చి వదిలాడు కుమార్, మిత్రుడి మాటలకు భరత్ తిరిగి అన్నాడు – రూపను రేపటినుంచి అందరాడ వాళ్ళలా మామూలుగా ఉండమను ఎవరేమంటారో చూద్దాం

కుమార్ ఉలిక్కిపడ్డాడు

ఏం భయపడుతున్నావా? సంఘ నియమాల్లోని లోపాలను విమర్శించే ముందు అందుకనుగుణంగా ప్రవర్తించగలమో లేదో అనుమానం ఉండకూడదు

కుమార్ అన్నాడు – నువ్వు చెప్పింది బాగానే ఉంది కానీ రూప రేపటినుంచీ అందరిలా అలంకరించుకుంటే

'ఏమవుతుంది? మొగుడు పోయిన మూడోనాడే సింగారించుకుందని నలుగురూ అంటారు అంతేగా? అననీ! అందువల్ల పోయిందేముంది? అన్నాడు భరత్

నువ్వు చాలా థియరిటికల్‌గా ఆలోచిస్తున్నావు సమాజ నియమాలకు వ్యతిరేకంగా బ్రతకడానికి ఎంతో మనోస్థయిర్యం కావాలి అదిలేనినాడు, ఉన్న మానసిక శాంతి కూడా పోతుంది – సమాజానికి వ్యతిరేకంగా నడిస్తే అన్నాడు కుమార్

మిత్రుడి మాటలకు భరత్‌కు కోపం రాకపోగా నవ్వువచ్చింది ఒక దురాచారం నీకు నచ్చలేదని నోరునొప్పి పుట్టేలా వాదించగలవు కానీ సమాజం ఆమోదించని ఓక విషయానికి వ్యతిరేకంగా పోరాడ గలిగే శక్తి నీకులేదు కానీ సమాజం మాత్రం రాత్రికి 'రాత్రే మారిపోవాలి!

కడుపునిండినవాడు ఆకలి గురించి ఆలోచించడు అతడి కటువంటి పదమనేది ఒకటుందని కూడా తెలియదు కానీ కడుపుకాలిన వాడికి ఆకలంటే ఏమిటో తెలుస్తుంది అయినా తన ఆకలిని తీర్చుకోవడాని కతడు ప్రయత్నించనపుడు, అతడికా విషయం తెలిసి ఏం లాభం?

కుమార్ ఏమీ మాట్లాడలేదు

* * *

వారం రోజుల తర్వాత మిత్రుడింటికి వెళ్ళాడు భరత్, సాదరంగా ఆహ్వానించాడు కుమార్ సతీ సమేతంగా

వారం రోజులక్రితం అతడి మొహంలో వ్యక్తమైన దిగులు ఛాయలు మచ్చుకైనా అతడి మొహంలో లేవు తన సూచన నతడు ప్రయోగాత్మకంకాదని మొదట్లో తిరస్కరించినా, తరువాత ఆలోచించి ఉంటాడు అందుకే అతడి మొహంలో అంత వెలుగు కనిపిస్తోందని అనుకున్నాడు భరత్ కానీ ఆ ప్రస్తావన తిరిగి తెచ్చి అతడిలో వస్తోన్న మార్పును తిరోగమింపజేసే సాహసం లేక మౌనంగా ఉండిపోయాడు

భార్య ట్రేతో తెచ్చిన కాఫీ కప్పుల్లో ఒకదాన్ని మిత్రుడి కందిస్తూ అన్నాడు కుమార్ – నువ్వన్న విషయం ఆలోచించాను కానీ సమాజాన్నెదిరించే స్థైర్యం నాకు లేదనే నిర్ధారణ కొచ్చాను ఇహ ధాని బ్రతుకంతే! మాతోనే ఉంటుంది కాకపోతే అది సాధ్యమైనంత బాధపడకుండా ఉండేలా మాత్రం మసలుకుంటాను

అదొక్కటే నేను చేయగలిగింది ఈ విషయంలో

నా భార్యను అభినందించాలి అందరిలా కాకుండా, భర్తృ విహీన అయిన ఆడపడుచంటే ఎంతో ప్రేమ తనకు మేమిద్దరం ఇంత ప్రేమగా చూసుకోవడం రూపకు వేరే అదృష్టమేముంటుంది?

'ప్రేమగా చూసుకోవడమంటే, రోజూ రెండు పూటలా భోజనంపెట్టి, కనీసావసరాలు చూడడమేనా?' అనుకున్నాడు భరత్ కానీ ఆ మాటలతడి నోట్లోంచి బయటకు రాలేదు

మిత్రుడిచ్చిన కాఫీ చేదుగా తగిలిందతడి నోటికి

* * *

'ఏవండీ,

పరిచితమైన గొంతువిని ఎటో చూస్తున్నదల్లా తల ఇటు తిప్పింది రూప భరత్‌ను చూసి పవిట భుజాల నిండుగా కప్పుకొని తలదించుకొని కూర్చుంది

పలకరించడమైతే పలకరించాడు గానీ ఆమెతో ఏం మాట్లాడాలో, ఎలా ప్రారంభించాలో అర్థం కాలేదతడికి

ప్రతిరోజూ వాహ్యాళికి ఎక్కడికో ఒకచోటికి వెళ్ళడం అలవాటైన భరత్, ఆ రోజు ఊరికి దూరంగా విసిరేసినట్టున్న శివాలయానికి చేరుకున్నాడు ఆ ఊళ్లో అతడిష్టపడే ప్రదేశాల్లో శివాలయం కూడా ఒకటి

పచ్చటి చెట్ల మధ్య కోనేటి కెదురుగా ఉన్న ఆ ఆలయపు ప్రాంగణంలోకి ప్రవేశిస్తేనే మనసెంతో ప్రశాంతంగా ఉంటుంది ఆలయం వెనుకవైపు ఉన్న చప్టామీద వెల్లకిలా పడుకొని ప్రపంచాన్ని మరచిపోవడమంటే ఎంతో ఇష్టం అతడికి ఆ రోజూ అదే ఉద్దేశ్యంతో అతడక్కడికి వచ్చాడు

కానీ అత డూహించని విధంగా రూప అక్కడ కూర్చొని శూన్యంలోకి చూస్తోంది రూపను పెళ్ళిగాక ముందునుంచీ అతడు చూస్తున్నాడు పెద్ద అందగత్తె కాదు గానీ ఆమెనోసారి హఠాత్తుగా చూసినవారి నెవరినైనా తిరిగి మరోసారి తనవైపు తిప్పుకోగలిగిన ఆకర్షణ ఉండేదామెలో

కానీ ఇప్పుడు నల్లంచు తెల్లచీరలో, అసలే విశాలంగా ఉండే ఆమె నుదురు మరింత విశాలంగా కన్పించి, అంత ఆకర్షణీయమైన మొహమూ వెలవెల బోయినట్టనిపించిందతడి కాక్షణంలో

అతడు తన దగ్గరగా రావడం చూసి ముడుచుకుపోతూ లేచి నిలబడింది రూప

భరత్ కంగారుపడ్డాడు 'అహహ కూర్చోండి లేవకండి' అంటూ ఆమె కెదురుగా కొంచెం దూరంలో ఆ రాతి చప్టామీద కూర్చున్నాడు

లేచి నిలబడిందల్లా అతడన్న మాటల కప్రయత్నంగా అదే చప్టామీద ఓ మూల కూర్చుం దామె గతంలో కుమార్‌తో అతడు వాదించినపుడు, ఆమె ఇంట్లోనే ఉంది అతణ్ణి చూడగానే ఆమెకా విషయం గుర్తొచ్చి గుండె గుబ గుబలాడింది

అంతలోనే భరత్ అన్నాడు, నేనేం కొత్తవాణ్ణి కాదుకదా? ఎందుకలా బెదిరిపోతారు?

ఇబ్బందిగా నవ్విందామె

మీరే మనుకోనంటే ఒక మాటడగాలని ఉంది అన్నాడు బరత్ ప్రశ్నార్థకంగా చూసిందామె

మేమా రోజు వాదించుకొన్న విషయాలు మీరు వినే ఉంటారు మీరూ అందరాడవాళ్ళలా ఎందు-కలంకరించుకోరు?

ఆమెలో బెరుకుపోయింది, అతడంత సూటిగా విషయానికి రావడంతో మొన్న మీరు మా ఇంటి కొచ్చినపుడు మా అన్నయ్యేమన్నాడో మీకు గుర్తుండే ఉంటుంది అంది రూప

ఒక్క క్షణం అప్రతిభుడై – గుర్తుంది మీరలంక



అందరూ కోరేది

రించుకుంటే తట్టుకునే మనోస్థైర్యం తనకు లేదన్నాడే తప్ప, మీకు లేదని అతడనలేదు కదా? అన్నాడు భరత్ తెలివిగా

బదులుగా నవ్వి అందామె –, అతడి పంచన నేను బ్రతుకుతున్నపుడు అతడికి లేని స్థైర్యం నాకుండేం లాభం?'

ఆమె మాటల్లోని లాజిక్‌కంటే అంతర్లీనంగా ఆమె మాటల్లో ఉన్న బావమే అతడికెక్కువ ఆనందం కలిగించింది

మెరిసేకళ్లతో ఆమె వైపు చూస్తూ అన్నాడు భరత్ – "అతడి విషయం వదిలేయండి అలా ఉండడం మీ కిష్టమే కదా?

వ్యక్తిగతంగా ఇష్టమే! కానీ రెండు పూటలా తిండిపెట్టి పోషిస్తున్నందుకు, సాంఘిక భద్రత కలగజేసినందుకు, సాధ్యమైనంతవరకు అతడి మనసు కష్టపెట్టకుండా ప్రవర్తించడం నా కనీస ధర్మం కదా? అంది రూప

మీ అభిప్రాయంతో పూర్తిగా ఏకీభవించక పోయినా మీ మాటలకు విలువనిస్తాను కానీ ఆకర్షణీయంగా మీరలంకరించుకోవడంవలన సమాజపరంగా తాత్కాలికంగా అతడి కళాంతి కలిగినా – జీవితాంతమూ మిమ్మల్ని పోషించి, సాంఘిక భద్రత కలగజేయడానికి, అంటే పెళ్లి చేసుకునేందు కెవరైనా ముందు కొచ్చే అవకాశం ఉంది కదా? అన్నాడు భరత్

"పై పై మెరుగులు చూసి జీవితాంతమూ పోషించాలనే నిర్ణయానికొచ్చిన వ్యక్తి మనసు ఎంతకాలం స్థిరంగా ఉండగలదని మీ అభిప్రాయం?

ఆమె అంత లాజికల్‌గా మాట్లాడగలదని భరత్ ఎంత మాత్రమూ ఊహించలేదు

తిరిగి అంది రూప – కట్టూ బొట్టూ మీద నాకు మోజు లేదని నేను చెప్పను కానీ కేవలం కట్టూ, బొట్టూ చూసి పెళ్లి చేసుకునేందుకు ముందు కొచ్చే వ్యక్తి ప్రేమ శాశ్వతంగా ఉండదని మాత్రం చెప్పగలను ఆ మాత్రం దానికి నన్నాప్యాయంగా చూసుకునే వారిని బాధపెట్టడం దేనికి?"

మెచ్చుకోలుగా ఆమెవైపు చూస్తూ అన్నాడు భరత్ – 'మిమ్మల్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను అలాగే మీరు మెచ్చే పనొకటి చేసి మీచేత అబినందింప జేసుకోవాలని ఉంది నాకు.

రూప కను బొమలు ముడిపడ్డాయి

అప్పుడామె నుదుటి మీద కనుబొమల మధ్య నిలువుగా ఏర్పడిన చార ఆమె మొహాని కెంతో శోభను చేకూర్చింది

మీ రొప్పుకుంటే జీవితాంతమూ ప్రతిరోజూ నిద్రలేవగానే మీ మొహాన్ని బొట్టు ఉంచాలని ఉంది నాకు అన్నాడు భరత్

ఉలిక్కి పడింది రూప

దరహాసంతో ఆమెవైపు చూస్తూ అన్నాడు భరత్ – ఆదర్శం కోసం లేదా మీమీద జాలితో నే నిందుకు సిద్ధంకాలేదు మిమ్మల్ని మనస్ఫూర్తిగా ఇష్టపడ్డాకే నేనీ నిర్ణయానికొచ్చాను మీ మనస్తత్వమేమిటో మనం ఇప్పుడు జరిపిన సంభాషణ ద్వారా అవగతమైంది నాకు

మీ కభ్యంతరంలేని పక్షంలో కుమార్‌నెలా ఒప్పించాలనే విషయం నా కొదిలేయండి

* * *

'రూపను చూస్తే గుండె మండిపోతోందిరా' అన్నాడు కుమార్

'విషయ మేమిటన్నట్టు చూశాడు భరత్

ఈ మధ్య దాని ధోరణి విపరీతంగా ఉంటోంది ఇక్కడకు తీసుకొచ్చిన కొత్తల్లో దాన్ని చూస్తే గుండె తరుక్కుపోయేది కానీ ఇప్పుడు దాని పద్ధతి చూస్తోంటే, త్వరలో నే నాకు తలవంపులు తెచ్చేలా ఉంది

పోనీ ఆ చేసే షోకులేవో చేసుకొని ఇంట్లోనే ఉంటే నేనంత బాధపడకపోయే వాణ్ణేమో? కానీ ప్రతిరోజూ సాయంత్రం విధిగా బయటకు వెళ్లి వస్తోంది ఓ రోజు సినిమాకు, మరో రోజు షికారుకు, మరో రోజు బజారుకు – ఇలా ఏదో విధంగా బయటకు వెళ్లడమంటే ఆసక్తి చూపిస్తోంది

తన గుణం మంచిదే! కానీ రోజులు బాగోలేవు కదా? ఏక్షణాన్నేం జరుగుతుందోనని భయంగా ఉంది' అన్నాడు కుమార్

మిత్రుడి మాటలు విని అతడి మనసులోని భావమర్థమై అన్నాడు భరత్ – అంటే టు బి ఫ్రాంక్ తనెవరితోనైనా వెళ్లిపోతుందని నీ బయమా?

తలదించుకున్నాడు కుమార్

భుజం తడుతూ భరత్ – అటువంటి ప్రమాదం జరుగుతుందనే అనుమానం నీకుంటే ఆమెకో వరుణ్ణి వెదకొచ్చుకదా?

మిత్రుడి ప్రపోజల్ అతడి కానందం కలిగించినా, అతడు సూచించిన పరిష్కారం, ఆచరణలో అంత తేలిగ్గా సాదించదగ్గది కాదు కనుక అతణ్ణి తిరిగి నీరసం ఆవహించింది

అప్పుడన్నాడు భరత్ – నీకు నిజంగా ఆ ఉద్దేశ్యం ఉంటే అందుకు నువ్వు పెద్దగా కష్టపడనవసరం లేదు నీ కభ్యంతరంలేని పక్షంలో రూపను నేను పెళ్లి చేసుకుంటాను

కుమార్ మొహం కాంతితో వెలిగిపోయింది మిత్రుణ్ణి గాడాలింగనం చేసుకున్నాడు, తన ఆనందాన్ని మాటల్లో చెప్పలేక ఆ సమయంలో తన మిత్రుడి కులమూ, తన కులమూ ఒకటి కాదనే విషయం అతడికి స్ఫురించినా, దాన్నతడు లెక్క చేయదలచుకోలేదు

* * *


పెళ్లయ్యాక రూపతో అన్నాడు బరత్ – నీ భవిష్యత్తేమవుతుందోననే బయం అతడిలో కలగ జేయకపోతే మన పెళ్లి కింత సరళంగా, త్వరగా ఒప్పుకొని ఉండేవాడు కాదు కుమార్ డైరెక్ట్‌గా నేనతడితో, 'నీ చెల్లెల్ని పెళ్లి చేసుకుంటానంటే ఒప్పుకునేస్థైర్యం అతడికుందని నేననుకోను

అందుకే నీ ప్రవర్తనలో వచ్చిన మార్పు ద్వారా నీ భవిష్యత్తేమవుతుందోననే భయం అతడికి కలిగేలా ప్రవర్తించమన్నాను చెల్లెలెవరితోనో లేచి పోవడంకంటే ఒకవ్యక్తికి – అతడు తన కులంవాడు కాకపోయినా – చట్టపరంగా భార్య అయితేనే మంచిదని అతడి కనిపించడంవల్లనే మన పెళ్లి కొప్పుకున్నాడు అందుకే తనం తటతనే అతడా ప్రస్తావన తెచ్చేలా ప్రవర్తించమని నీ కు సలహా ఇచ్చాను

కుమార్ పుట్టుక రీత్యా మనతరంవాడే అయినా, ప్రవర్తన, ఆలోచనా విదానం దృష్ట్యా వెనుకటితర్గం ప్రతినిధి అటువంటి వాళ్లకు ప్రతిదీ తమవరకూ వస్తేగానీ, సవ్యంగా ఎలా ప్రవర్తించాలో తెలియదు

సమాజంలోని దురాచారులు సమసిపోవాలని అందరూ కోరుకుంటారు సమాజంలో మార్పు రావాలనుకొన్నవాడు సమాజమేమన్నా పట్టించుకో కూడదు అలా పట్టించుకునే వాడది కోర్టుకో కూడదు'

ఆరాధనా పూర్వకంగా భర్త వైపు చూసింది రూప □



రేబిస్ (పిచ్చికుక్క కాటు) ప్రాణాంతకం. అయితే దానిని అరికట్ట వచ్చును



అది ఏ విధంగా వస్తుంది ?

— పిచ్చి జంతువు ఏదైనా. ముఖ్యంగా కుక్కలు కరిచినప్పుడు, రేబిస్ వస్తుంది.

— ఒకసారి రేబిస్ వస్తే, అది మరణానికి దారితీస్తుంది. కారణం రేబిస్‌ని నయంచేయడానికి చికిత్స అంటూ ఏమీ లేదు.

విరోధన

— అయితే రేబిస్‌ను రాకుండా చేయవచ్చును పెంపుడు కుక్కలన్నింటికి రేబిస్ రాకుండా టీకాలను ఇప్పించండి.

— ఊర కుక్కలను పట్టుకోపటం కోసం. అవి తిరగకుండా చూడటం కోసం, అధికారులకు సహాయపడండి. కారణం ఊరకుక్కలు పిచ్చివై, అవి పెంపుడు కుక్కలను కరుస్తాయి.

— మిమ్మల్ని కుక్క కరిచినప్పుడు. గాయాన్ని సబ్బుతోను. నీళ్ళతోను శుభ్రంగాకడిగి దగ్గరున్న ఆసుపత్రి లేక చికిత్సా కేంద్రానికి వెళ్లండి.

రేబిస్ రాకుండా టీకాలు

— డాక్టరు సలహా మీద, రేబిస్ రాకుండా టీకాలను వేయించుకోండి.

సెంట్రల్ హెల్త్ ఎడ్యుకేషన్ బ్యూరో
డి.జి.హెచ్.ఎస్., కోట్లా రోడ్డు, న్యూ ఢిల్లీ

davp 87/72 Tel


పాఠకుల శీర్షిక

చిన్నారి బాలల దీనగాథలు

బాలల బ్రతుకు పూలబాట కావాలి

సమాజంలో కొందరు యువతీ యువకుల క్షణికమైన ఆవేశాలకు ప్రతిరూపాలే, ఈ చిన్నారి అనాథ బాల బాలికలు ఎవరో పెద్దలు చేసిన పాపానికి జీవితాంతం శిక్ష అనుభ వించేది ఈ అభం శుభం తెలియని దేవుని రూపాలైన చిన్నారులు మాత్రమే! అటు పెద్దవారి ఆగ్రహానికి గురికావలసి వుంటుందని, ఉద్రేకంలో తాము చేసిన తప్పును కప్పిపుచ్చుకోవ టానికి, కడుపు చించుకు పుట్టిన ప్రతి రూపాన్ని మూడో కంటికి తెలియ కుండా ఏ చెత్త కుండీలోనో, రోడ్డు ప్రక్కనో పారవైచి చేతులు దులుపుకునే ప్రబుద్ధులు నేడు సమాజంలో ఎందరో వున్నారు

కాని వారికిది శాపం! ఏ జన్మ పాపమో? ఇక వారి బాధలు అప్పుడే ప్రారంభమవుతాయి ఏ అనాథ శరణాలయానికో లేదా బిచ్చగాళ్ళ పంచకో చేర్చబడి అనుక్షణం వారి నిరాదరణకు గురి అవుతూ ఊహ తెలియని వయస్సులోనే ఎన్నో కష్టాలకు లోను అవుతారు తల్లి ప్రేమ తెలియక, అసలు ఎలా వుంటుందో ఊహల్లో సైతం నోచుకోక, దిక్కూమొక్కూ లేక, దారితెన్నూ తెలియక, బ్రతుకుబాట అగమ్యగోచరమై ప్రతిక్షణం జీవితంతో రాజీ పడుతూ, కష్టాల కౌగిలిని కావలించుకొని, తన వారని చెప్పుకొనేవారులేక నిస్సత్తువతో, నిరాశతో ఏకాకులుగా జీవించే వీరి నికృష్టపు బ్రతుకులు ఏ ప్రభుత్వానికీ పట్టవు సమాజానికి, రాజకీయాలకు అతీతమైనవి వీరి బ్రతుకులు జీవిత పయనంలో ఎన్నో ఒడిదుడుకులకు లోనై, నడి సంద్రంలో చుక్కానిలేని నావలా, దారితెన్నూ తెలియక విలపిస్తూ తమ దుర్భర స్థితికి వగుస్తూ కాలం వెళ్ళబుచ్చుతుంటారు





ఇలా జరక్కుండా వుండాలి అంటే, చట్టాలు పటిష్టవంతంగా పని చేయాలి న్యాయ శాస్త్రంలో వీరి ప్రతిపత్తికై సరియైన రూపకల్పన గావించి అందుకు అనువుగా, బాల్వాడి కేంద్రాల్లోను, అనాథ శరణాలయాల్లోను చేర్పించి, ఆ యా కేంద్రాల్లో చక్కటి ఆదరణతో వీరికి వృత్తి విద్యలను సైతం కల్పించి, అనుభవము కల పనివారలతో ప్రతి బాలుణ్ణి బాలికను ప్రతిభ కలవారిగా తయారుచేసి సమాజంలో సమున్నత స్థానాన్ని కల్పించాలి ఇందుకోసం ప్రభుత్వం వీరి వికాసానికి, పునరావాసానికి ఎక్కువ నిదులు మంజూరు చేయాలి నేటి బాలబాలికలే రేపటి భావిభారతపౌరులన్న సూత్రాన్ని వీరికి సైతం పూర్తి వెసులుబాటుతో సరియైన సౌకర్యాల ద్వారా సక్రమంగా కల్పించాలి. అప్పుడే వీరిబ్రతుకు బాట పూలబాట అవుతుంది.


-భాస్కరుని వెంకట శ్రీనివాసరావు,
నందివెలుగు (గుంటూరు)

* * *

ఆర్థిక పరిస్థితే కారణం


కొంతమంది పాఠకులు ముక్కుపచ్చలారని చిన్నారి బాలలు జేబు దొంగతనాలు చేయడాన్ని, సినిమాలవద్ద బ్లాక్ టిక్కట్లు అమ్ముకోడాన్ని, భయంకర యంత్రాలవద్ద పని చేయడాన్ని, బొగ్గు గనుల్లో పని చేయడాన్ని, భిక్షగాళ్ళలా మారడాన్ని మొదలైన హీనాతి హీనమైన పనులు చేయడానికి ముఖ్యంగా తల్లిదండ్రులే కారణం అంటున్నారు కానీ నేను తల్లిదండ్రుల నీడలో ప్రేమాభిమానాలతో పెరగవల్సిన చిన్నారుల జీవితాలు ఇలా దుర్భరంగా, హీనంగా మారడాన్ని పెద్దల నిరాదరణకి, క్రౌర్యానికీ దారుణంగా గురి అవ్వడాన్ని తల్లిదండ్రులే కాక ఆర్థిక, సామాజిక పరిస్థితులు కూడా కారణాలుగా వుంటాయి అంటాను అమ్మా! నేను చదువుకొంటాను అన్న పిల్లవాన్ని తల్లి ఊరుకోరా! చదువుకొని ఎవరిని ఉద్ధరిస్తావు అంటుంది అంటే ఆమె తమకు గల ఆర్థిక పరిస్థితి కారణంగా అలా అంటుంది తన బిడ్డను చదివించుకో లేని స్థితిలో యుంటేనేకదా అలా అంటుంది. అయితే గొప్పవాళ్ళ తల్లిదండ్రులు అలా అంటారా! అనరు. ఏ తల్లిదండ్రులు మాత్రం తన బిడ్డలను చదివించి గొప్పవాళ్ళని చెయ్యాలను కోరు? అలాగే పుట్టిన వెంటనే తల్లిదండ్రులు చనిపోయి 'నా' అనే దిక్కులేని అభాగ్యులైన చిన్నారులను ఈ సమాజము ఆదుకోకపోతే ఆ బాలలకు తప్పవు జేబు దొంగతనాలు చెయ్యడం, బొగ్గు గనులలో పని చేయడము, అతి చిన్న వయస్సులోనే జైళ్ళకు వెళ్ళి బాల నేరస్థులుగా మారడము, అడుక్కోవడము వంటి పనులు. చాలామట్టుకు ఈ కారణాలే వారి బంగారు భవిష్యత్తును మొగ్గలోనే తుంచి వేస్తున్నాయి.

ఒక నిరుపేద దంపతులకు 6 సం.ల అమ్మాయి, 5 సం.ల బాబు సంతానము. వచ్చే డబ్బులతో తినీ



తినక పస్తులుండే ఒక నిరుపేద కుటుంబమది తల్లి జబ్బు మనిషి తండ్రి ప్లాస్టిక్ సామాన్లు బుట్టలో వేసుకొని అన్ని వీధులు తిరుగుతూ అమ్ముతుంటాడు వీరు ఊరికి కొంచెం దూరంగా ప్రభుత్వ స్థలంలో చిన్న పాక వేసుకొని జీవిస్తున్నారు గొప్పవారి బిడ్డలు రిక్షాలో తమ ఇంటి వైపు నుంచి కాన్వెంటుకు వెళుతుంటే ఆ పిల్ల లిద్దరికీ చదువుకోవాలనే ఆశ వుంది ఆ తల్లి కూడా అనుకొంటుంది తనలో తన బిడ్డలను చదివించి పెద్దవారిని చేయాలని, కానీ వారి ఆదాయం తిండికే చాలనప్పుడు చదువులకు కూడానా! దారి వెంటపోయే చిరుతిళ్ళ అరుపులు విని కావాలి, అని గొడవచేసే ఆ అభాగ్యులకు ఆ తల్లి ఎలా కొని

పెట్టగలదు వారిని ఏదో మాటలలో పెట్టి ఊరడించే ఆ కన్న తల్లికి కన్నీళ్ళు వస్తూనే ఉంటాయి తండ్రి యిదేమి పట్టించుకోడు అలసిన ఒంటికి సారా సేవించడం ద్వారా తన ఆదాయాన్ని మరీ తిండికి కూడా చాలకుండా చేస్తాడు యింటికివచ్చి ఒళ్ళు తెలియని పిచ్చి కోపముతో తల్లిని బాదుతుంటే అబం శుబం తెలియని ఆ చిట్టి చిన్నారులు భయపడుతూ, ఏడుస్తూ ఒకరినొకరు పట్టుకొంటారు వారి దౌర్భాగ్యమా! వారి తల్లి సరియగు తిండి లేక మందులకు డబ్బులులేక కన్ను మూసింది తాగితందనాలాడే ఆ తండ్రి ఆ పిల్లల బవిష్యత్‌ను పట్టించుకొంటాడా! కాలే కడుపునకు పూర్తిగా తిండి లేకున్నా తల్లి అండ దండలు చూచి, తల్లి చూపే ఆప్యాయ, అనురాగాన్ని చూచి సంతోషించే ఆ దీనులకు యిపుడు దిక్కెవ్వరు?



యిలాంటి రక రకాల కష్టాలను అనుభవించే దీన బాల బాలికలు ఈ దేశంలో ఎంతమంది లేరు? చిన్నారి బాలలపై జరుగుచున్న ఈ దారుణాలను శాశ్వతంగా నివారించాలంటే ప్రభుత్వము; తల్లి దండ్రులు కూడా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి ప్రభుత్వం చేయవల్సిందల్లా ఉచిత విద్య, మద్యాహ్న భోజన పథకములు పేద పిల్లలకు పుస్తక సౌకర్యాలు, బట్టల పంపిణీ ముమ్మరంగా అమలు పర్చాలి ఇక తల్లిదండ్రులు దేశం నిండా యిలాంటి దీనుల సంఖ్య పెంచకుండా కుటుంబ నియంత్రణ ద్వారా ఒక్కరు లేదా యిద్దరు చాలు అనే అబిప్రాయం కల్గి, గాంధీ, శివాజీల తల్లులు వారి బిడ్డలను క్రమ మార్గములో తీర్చి దిద్దినట్లు ప్రతీ తల్లి దండ్రులు తమ బిడ్డల బంగారు భవిష్యత్‌కు అనుకూలించు క్రమశిక్షణ నేర్పడము ద్వారా బాలలపై జరుగుతున్న ఈ దారుణాలను శాశ్వతంగా పరిష్కరించాలి

-గుబ్బల సత్యనారాయణ,
ఇంద్రపాలెం, కాకినాడ

★ ★ ★

సంక్షేమ పథకాల్ని చేపట్టాలి!


రేపటి ప్రపంచానికే వెలుగు తెచ్చే చిరుదివ్వెలు నేటి బాలలు వారికి ఈనాడు సరైన అండలేక వీచే పెనుగాలికి రెపరెపలాడుతున్నారు

బాల్యంలోనే తల్లి దండ్రులను పోగొట్టుకున్న నిర్భాగ్యులైన బాలలు, ఆకలితో అలమటిస్తు చెత్త కుండీలలో పడవేసిన ఎంగిలి విస్తరాకులు కోసం ఆశగా చూస్తూ రోడ్డెంట నిస్సహాయంగా తిరుగుతూ ఉండటం నిత్యం మనకి కన్పిస్తున్నది. బ్రతుకుమీద ఎన్నో ఆశలు ఆశయాలు వున్నా, వాటిలో కొన్ని అయినా తీరని అభాగ్యులు వీరు. గమ్యంలేని దారిలో నడుస్తున్న అమాయకులు ఈ చిన్నారి కలువ బాలలు.


తమ లేత చేతులు ఎర్రగా కందిపోయి, ఎర్రటి రక్తం తెల్లటి చెమట బిందువులుగా మారేవరకు నడుం వంచి కష్టపడతారు కొంత మంది. ఆ పూట కూలి బాలల కష్టార్జితాన్ని త్రాగుబోతులైన తండ్రులు తీసుకుపోయి సారా కొట్లకు, సాని కొంపలకు తగలేస్తున్నారు. ఇలా మత్తు వ్యస నాలకు బానిసలై వారి బిడ్డల భవిష్యత్తును వారికి తెలియ కుండా వారే జుర్రుకుని త్రాగేస్తున్నారు

ఎప్పుడో తల్లి దండ్రులు చేసిన అప్పులకు వారి బిడ్డలను వడ్డీలుగా తీసుకుపోయి వారిచేత వెట్టిచాకిరీ చేయించుకుని వారి బంగారు జీవితాల్ని బలిచేస్తున్నారు డబ్బున్న కొంతమంది ధనవంతులు

కొంతమంది సవతి తల్లులు తమ సవతి కొడుకులపై చాల కర్కశంగా ప్రవర్తిస్తున్నారు తమ సవతి కొడుకులకు ఇంటి పాచిపనంతా అప్ప జెప్పి తన సొంత కొడుకులను మాత్రం నాజూకుగా శుభ్రంచేసి బడికి పంపిస్తు న్నారు సవతితల్లులు మనమంతా పీల్చేది ఒకే గాలినే, త్రాగేది మంచినీటినే అలాంటప్పుడు సొంత కొడుకని, సవతి కొడుకని ఈ బేధా లెందుకని ఆ పసి బాలల హృదయాలలో సమాధానం లేని ప్రశ్నగా మిగిలిపోతుంది. ఒక్కొక్కప్పుడు వారు చేసే పాచి పనులలోను వారికి తెలియకుండా వారు



ఏదైనా తప్పు చేస్తే, అమానుషంగా వారి చేతుల మీద ఎర్రటి వాతలు పెడతారు. సవతి తల్లులు పెట్టే పోరును భరించలేక కొంతమంది పసి బాలలు జీవితంమీద విరక్తిచెంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు



ఈనాటి సినిమాలలోను అతిగా మితిమీరిన సెక్సు ఎక్కువగావుంది. వాటిని చూసి బాలలు వారిలోని మానవత్వం నశించి రసికత్వం చేరుకొని చిన్న వయస్సులోనే కన్నుమిన్ను కనబడక చీకటి తెరలచాటున కామాంధులుగా చెలరేగిపోతూ మానసికంగా ఎంతో దెబ్బతింటున్నారు బడిలో చాలామంది ఉపాధ్యాయులు తమ అవసరమైన పనులకోసం కొంత మంది విద్యార్థులను పనివాళ్ళుగా ఉపయోగించుకుంటూ వారి పనులు చక్కబెట్టుకుంటున్నారు ఇలాఅయితే విద్యార్థులకు అబ్బేది వారు చెప్పే పనులు తప్ప పుస్తకాలలోని పాఠాలు కావు.

రేపటి మన దేశశ్రేయస్సుకొరకు పాటుపడవల్సిన నేటి బాలలు రేపటి దొంగలుగా, రౌడీలుగా తయారవుతే- రేపటి ప్రపంచమంతా అల్లకల్లోలం అవుతుంది. అలాంటి చెడు అవకాశాలు వారికి రాకుండా వుండాలంటే ప్రభుత్వం బాలలకోసం కొన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలి వికలాంగులైన బాలలకు మంచి ఉపాధిని కల్పించాలి వారి శ్రేయస్సుకొరకు తోడ్పడాలి అనాథ బాలలకు శరణాలయాలు, - ఆదర్శ విద్యాలయాలు ఎక్కువగా కట్టించి ఉపాధ్యాయులపైన కూడా ప్రభుత్వం తగుచర్య తీసుకోవాలి పసి బాలలపైన సవతితల్లుల అమానుషం అంతరించాలి తల్లి దండ్రులు తమ పిల్లల బవిష్యత్‌పట్ల ఎక్కువ బాధ్యత తీసుకోవాలి అంతేకాదు సినిమాలలోని కొన్ని అతిగా మితిమీరిన సెక్సును, సెక్సు పుస్తకాలను, సెన్సార్‌వాళ్ళు నిరోధించాలి అప్పుడే నేటి బాలలు రేపటి పౌరులు అన్న గాంధీమహాత్ముని" సూక్తి నిజం అవుతుంది

-కుర్మాన పైడిరాజు,
కొత్తజాలరిపేట,
విశాఖపట్నం. □

--- కూపన్ ---

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు

రచన పంపిన వారి పేరు

పూర్తి చిరునామా :

పిన్‌కోడ్ :

అపార్థం

జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం.

ఉదయం భవాని అన్న మాటలు విన్న దగ్గర్నుంచి విశ్వనాథంగార్కి మనస్సు బాధతో విలవిలలాడింది

అబ్బా మీ నాన్నగారితో చచ్చిపోతున్నానండి ఆయన్ని ఏదన్నా ఓల్డ్‌హోంలో చేర్పరాదు నాకు కొంత ప్రశాంతంగానూ, తెరిపిగాను వుంటుంది అసలే పిల్లలతో వేగలేక చస్తుంటే - మధ్య ఆయన ఒకరు మీకేం పొద్దుననగా వెడతారు రాత్రికి వస్తారు మధ్యలో నా బాధ మీ కర్థం గాదు' భాస్కరంతో భవానీ అంటున్న మాటలివి.

"ఏమిటా మాటలు భవానీ ఆయన వింటే ఏమనుకుంటారు భాస్కరం మందలిస్తున్నాడు

'మీరుండండి ఇంట్లో ఒక్క రోజు - తెలుస్తుంది" నిష్ఠూరంగా అంటున్నది

'చాల్లే వూరుకో వెళ్ళి పని చూసుకో" -కోప్పడ్డాడు భాస్కరం

ఏమో బాబు నేను భరించలేను నావల్లగాదు "

వాలు కుర్చీలో పడుకుని పేపరు చూస్తున్న విశ్వనాథంగారు విన్న మాటలవ్వి

తనవల్ల భవాని పడే ఇబ్బందేమిటో అర్థంగాలే దాయనకు తనకి ఆమె ఏ పని చెయ్యక్కరలేదే తన పనులన్నీ తాను చేసుకోగలడే ఆమె చేసేదల్లా భోజనం వండి వడ్డించటమే మరి ఆమెకి ఏమిటి తనవల్ల ఇబ్బంది ఎంత ఆలోచించినా అర్థంగాలేదాయనకు

ఆలోచిస్తూ, మౌనంగా ఆరోజల్లా గడిపేశాడు ఓ రాత్రివేళ మెలకువ వచ్చింది సన్నగా, హీలగా వెక్కిళ్ళు వినవస్తున్నాయి భవాని ఏడుస్తోందిలా వుంది ఎందుకో అర్థం గాలేదు ఇంతలో సన్నగా భాస్కరం గొంతు వినబడుతోంది

"ఇంతకాలం చెప్పలేదేం మరి అనునయంగా అడుగుతున్నాడు

మీరేమనుకుంటారోనని - పైగా నా మాట నమ్మవద్దూ ఆ ముసలాయన వుండటం ఇష్టంలేక నేనే అల్లరి చేస్తున్నానని అనుకుంటారని ఆ అప్రదిష్టని కడుపులో దిగమింగుకుని మీతో ఓల్డ్‌హోంలో చేర్చమని పోరు పెడుతోంది "

ఆపై మాటలు ఆయనకి వినరాలేదు అంత అప్రదిష్టపని తానేం చేశాడో అర్థంగాలేదు మరీ మరీ ఆలోచించాడు. స్ఫురణకి ఏదీ రావటం లేదు కానీ ఒకటి మాత్రం అర్థమైందాయనకు తనవల్ల భవాని మనస్సు గాయపడింది లేకుంటే మునుపెన్నడూ తన విషయంలో ఇలా మాట్లాడలేదు. ఏది ఏమైనా జాగ్రత్తగా వుండాలి ఇకనుంచి తనవల్ల వాళ్ళకి ఏ ఇబ్బంది కల్గకూడదు మనస్సులోనే నిర్ణయించుకున్నాడు ఐనా తానేమి చిన్న చితక కాదే. అరవై ఏళ్ళు పైబడ్డాయి జీవితంలో ఎన్నో కష్ట నష్టాల్ని ఎదుర్కొన్నాడు ఎన్నో చేదు అనుభవాల్ని మింగేడు మరి ఏమిటి తను చేసిన అపచారం!!

ఆయనకి గతం కళ్ళ ముందు కదిలింది

ఊహ తెలియని వయస్సులోనే తనకి వివాహమైంది భార్య కాపురానికి వచ్చేటప్పటికి పదహారేళ్ళ వయసువాడైనాడు. దబ్బ పండులా మిసమిస లాడుతూ వుండేవాడు. తన భార్య సీత నిజంగా సీతాదేవి తనతో ఎన్నో కష్టాలు పంచుకుంది పద్దెనిమిదో సంవత్సరం తనకి వచ్చేటప్పటికి తనని ఆడ పిల్ల తండ్రిని చేసింది

బొద్దుగా, ముద్దుగా, తెల్ల జామపండులా వుంది పాపాయి చాలా ముచ్చటగా వుండేది కళ్యాణి అని పేరు పెట్టేడు తను తను జీవితంలో స్థిరపడ్డాడు స్కూలు మాష్టరుగా మూడేళ్ళ వరకు తన జీవితం సాఫీగానే సాగిపోయింది.

కానీ- ఆరోజు - మరిచిపోలేని దుర్దినం- 'తను వూరెళ్ళి తిరిగి వచ్చేటప్పటికి సీత ఏడుస్తోంది కళ్యాణి చాపమీద పడుకోబెట్టి వుంది ఇంటినిండా జనం తను ఆత్రంగా లోపలికి పరిగెత్తేడు మనస్సు కీడు శంకిస్తుంటే. చుట్టూతా వున్న జనం దారి వదిలేరు ముందుకివంగి పాపాయిని చేత్తో ఎత్తుకున్నాడు చల్లగా, నిర్జీవంగా తగిలింది తన గుండె లవిసాయి దుఃఖం పొంగి పొర్లింది తనని పట్టుకుని వెక్కి వెక్కి ఏడ్చింది సీత

"ఎలా జరిగింది" అడిగేడు తను కూడదీసుకుని దుఃఖం దిగమింగుకుని

'పాలలో ఏదో కల్సిందిలా వుంది పాపం ఆ ఇల్లాలు మామూలుగానే పట్టిందట తర్వాత చూచిందట చచ్చిన బల్లిని సీసాలో ఎవరో చెబుతున్నారు

తనకి బాధ సుడులు తిరిగింది నిండా మూడేళ్ళన్నా నిండని పాప చాలా బాధ కల్గింది తనకి సీతని సముదాయించలేకపోయాడు 'దానికి ఆయువు తీరిపోయింది మనం నిమిత్తమాత్రులం మన చేతుల్లో ఏముంది అంతా పైవాడి దయ దాన్ని పెంచి, ముద్దు మురిపాలు చూసుకునే అదృష్టం మనకి లేదు వూరుకో వూరుకో "

సీతకి ఆ గాయం మానటానికి ఒక సంవత్సరం పట్టింది కానీ తనవల్ల గాలేదు. అనుక్షణం కల్యాణి తలపులు మరచిపోలేని ఆ అందమైన రూపం కళ్ళ ముందు కదలాడేది తనకి యాంత్రికంగా జీవితం జరుపుకొస్తున్నారు అదిగో అప్పుడే భాస్కరం మూడు నెలల పసిగుడ్డుగా తన ఇంటికి చేరాడు సీత కొంత ఉపశమనం పొందింది వాడి ఆలన పాలనలో కొంత వూరట చెందింది తనకీ కొంత సంతోషమైంది సీతలో మునుపటి కళాకాంతులు విరియటంతో

అదిగో అప్పుడే హఠాత్తుగా మరో గాయం తగిలింది తనకు సీత తనకి చెప్పకుండానే దిగంతాల అవలకి వెళ్ళిపోయింది ఒంటరివాడైనాడు తను అప్పటినుంచి భాస్కరాన్ని తల్లి తండ్రై తానే సాకేడు చుట్టాలందరూ మళ్ళీ పెళ్ళి చేసుకోమని వత్తిడి చేశారు ఊహూ తను కాదని ససేమిరా వప్పుకోలేదు భాస్కరంతోడిదే జీవిత మైంది తనకు వాడి ఆలన పాలనలో కాలం గడిపేస్తూ, కష్టాల్ని, సుడి గుండాల్ని అధిగమించేడు

కానీ - కల్యాణిని మాత్రం మరచిపోలేకపోయే వాడు ప్రతి రాత్రి సీత ఫొటో ముందుంచుకుని కళ్యాణి ఫోటో చూపిస్తూ బోలెడన్ని కబుర్లు చెప్పేవాడు ఆమె బ్రతికివున్నట్లుగానే మాట్లాడే వాడు ఎన్నెన్నో వూసులుచెప్పేవాడు

ఇవేమీ భాస్కరంకి తెలియదు చిన్నతనం ఊహ తెలియని పసి మనస్సు కానీ భాస్కరానికి ఏ కొరతా చెయ్యలేదు ఈలోపు బదిలీమీద బదిలీలు అలా ఎన్నెన్నో వూళ్ళు తిరిగేడు భాస్కరంతో రోజూ పడుకోబోయేముందు కళ్యాణిని గుర్తుకు తెచ్చుకునేవాడు సీతనన్నా మరిచిపోయేడుగాని తను కళ్యాణిని మరచిపోలేకపోయాడు ప్రతి నిత్యం ఆమె పేరును మనస్సులోనే స్మరించుకునేవాడు భాస్కరాన్ని ప్రేమగానే సాకేవాడు అతనికి అన్నీ అమర్చేడు సొంత బిడ్డగానే చూశాడు అలా ఎన్నో రోజులు - కాదు - సంవత్సరాలు - భాస్కరం పెరిగి పెద్దవాడైనాడు డిగ్రీ చేతికొచ్చింది ఉద్యోగం దొరికింది- తనకి రిటైరైయింది

భాస్కరాన్ని ఒక ఇంటివాడ్ని చేశాడు ఐనా తాను కళ్యాణిని మాత్రం మరిచిపోలేకపోయాడు ఈ నిజాన్ని ఏరోజూ భాస్కరానికి చెప్పలేదు ఇన్నేళ్ళుగా

తొలి కోడి కూసింది విశ్వనాథంగారు లేచారు లేచి టీపాయిమీదకి దృష్టి సారించేడు రోజూ పాల

పాకెట్ళకి అక్కడ డబ్బులుంచటం భవానీ అలవాటు ఈవేళ లేవు తలుపు తట్టక తప్పలేదు

'అమ్మా అమ్మా భవానీ!'

లేచి తలుపు తీసింది భవానీ

పాలకి డబ్బులివ్వమ్మా! రాత్రి టీపాయిమీద వుంచటం మరిచిపోయేవులా వుంది!' చెప్పాడు నమ్రతగా ఆమె ముఖం వంక చూశాడు కళ్ళు ఎర్రగా జ్యోతుల్లా వున్నాయి ఏడ్చిందేమో ముఖం వుబ్బిపోయింది

ఏం అమ్మా అలా వున్నావు రాత్రి సరిగ్గా నిద్ర పట్టలేదా! ఆప్యాయంగా అడిగేడు

భవాని మౌనంగా లోపలికి వెళ్ళి డబ్బులు తెచ్చి యిచ్చింది.

విశ్వనాథంగారు తీవ్ర మనస్థాపానికి గురైనారు తనవల్ల జరిగిన అనర్ధమేమిటో మాత్రం ఆయనకి తెలియరాలేదు ఆలోచనలతోటే పాలకి వెళ్ళి వచ్చేడు స్నానం చేస్తున్నా- పూజ చేస్తున్నా- అదే ఆలోచన మనస్సు నిలవనీయటంలేదు ఏమి అంతు పట్టడం లేదు ఆ మధ్యాహ్నానికి ఒక స్థిర నిశ్చయానికి వచ్చేడాయన అప్పుడు కునుకు పట్టింది ప్రశాంతంగా నిద్రపోయాడు.

నాల్గు గంటలకి లేవంగానే భవాని టీ తెచ్చి ఇచ్చింది. త్రాగి వీధి వరండాలో కూర్చున్నాడు. ఖాళీ టీ కప్పు కోసం వచ్చిన భవానిని "అమ్మా కళ్యాణి రావటం లేదేం మనింటికి" అడిగేడు

భవానీ ముఖం మాడిపోయింది. నిర్లిప్తంగా లోపలికి వెళ్ళిపోయింది

మౌనంగా వెళ్ళిపోతున్న భవాని వంక చూస్తూ అనుకున్నాడు- కోడలి మనస్సు విరిగిపోయింది తన విషయంలో ఐనా ఇంకెన్ని రోజాలులే . . రేపోమాపో వెళ్ళిపోతున్నానుగదా!

పుట్టి పెరిగిన పల్లెకి తనకీ ఆ గడ్డమీద గడపటం ఇష్టమే కన్నతల్లిలాంటి వూరు తనకి జన్మ ఇచ్చిన ఇల్లు- నా వూరు- నా ఇల్లు- నలభై సంవత్సరాల తర్వాత వెళుతున్నందుకు ఆయన కళ్ళు ఆనందంతో చెమ్మగిల్లాయి


ఇంటిమీదకి ఆలోచనలు మళ్ళాయి

ఇప్పుడెలావుందో ఇల్లు! జీర్ణమై శిథిలావస్థలో వుందో- అసలు లేదో ఏదో తెలియని బాధ ఆయన్ని కమ్ముకుంది

చీకటి పడింది

భాస్కరం వచ్చేడు - టీ త్రాగి- తను ఒక కుర్చీ తీసుకుని విశ్వనాథంగారికి ఎదురుగా కూర్చున్నాడు

భాస్కరం ముఖంలోకి చూశాడాయన కొడుకు తనతో ఏదో మాట్లాడాలని ప్రయత్నిస్తున్నాడని- ఎలా మొదలు పెట్టాలో అర్థంగాక తటపటాయిస్తున్నాడని గ్రహించేడు.



"ఏం కన్నా అలా వున్నావు ఆఫీసులో పని వత్తిడిగా వుందా?" ఆప్యాయంగా అడిగేడు

'లేదు మామూలుగానే వున్నానే'

"ఎందుకురా కన్నా. తండ్రి ఎదుట అబద్ధాలు ఆడతావు ఎప్పుడు నేర్చుకున్నావు'

* * * * * * * * *

తల వంచుకుని వెళ్ళిపోతున్న భాస్కరాన్ని ఉద్దేశించి - "నువ్వేదో చెప్పాలని వచ్చేవులా వుంది చెప్పు కన్నా.... నా దగ్గర దాపరికమెందుకు "నాకు నీవు, నీకు నేనుగా" బ్రతికాం. నా దగ్గిర సందేహమెందుకు."

తలవంచుకుని సందేహంగానే చెప్పాడు భాస్కరం

'నాన్నా' మీరేమి అనుకోకండి నన్ను అపార్థం చేసుకోకండి చేసుకుంటే నామీద ఒట్టే 'ఆ మాటలు చెప్పేటప్పటికి భాస్కరం గొంతు పూడుకుపోయింది

భాస్కరం భుజం తట్టేడు విశ్వనాథంగారు చెప్పమన్నట్టు సంజ్ఞ చేశాడు చేతులలో - దాదాపు ఆయన పరిస్థితి కూడా అలాగే వుంది కొడుకుని పూరెడతానని అడగటమెలా అని?

'చుట్టుప్రక్కల వాళ్ళు చెవులు కొరుక్కుంటున్నారు మీ గురించి - నాకు తెల్సు మీ మంచితనం - వాళ్ళకి తెలియదుగదా- నల్గురిలో బ్రతకాల్సిన వాళ్ళంగదా' మీరాలోచించండి "

'ఏమనికన్నా అడిగేడాయన ప్రశాంతంగా.

'అదే అదే. ఆ కళ్యాణిగారిని తదేకం చూస్తున్నారని- ఆమె చెంపలు పుణికి పుచ్చుకున్నారని- మీ క్యారెక్టరు మంచిదికాదు అని - రకరకాలుగా చెప్పలేక చెప్పేడు భాస్కరం

నవ్వేడు విశ్వనాథంగారు

సరే ఇంతకీ నువ్వేమనుకుంటున్నావో చెప్పలేదు'

"నేనేమ అనుకోటం లేదు మీమీద నా కెన్నడూ దురభిప్రాయం లేదు "

"అమ్మాయికుందా"

లేదు కానీ బాధ పడుతోంది మొన్న పేరంటానికి పిలుస్తే ఎవ్వరూ రాలేదుట హేళనగా, భయంగా, నిరసనగా, రకరకాలుగా మాట్లాడారట అందరూ ..''

"మరి నీ వీ సమస్యని ఎలా పరిష్కరించాలనుకుంటున్నావు'- సూటిగా అడిగేడాయన

"కొంతకాలం పల్లెలో వుండి రండి ప్రతినెలా కొంత డబ్బు పంపిస్తాను" తలవంచుకుని అన్నాడు

అలాగే - తాపీగా అన్నాడాయన

తండ్రిని ఎలా ఒప్పించాలాన్న బెంగతో ఇప్పటిదాక సతమతమైన భాస్కరానికి తండ్రి తేలిగ్గా ఒప్పుకోటంతో హాయిగా గాలి పీల్చుకున్నాడు

భాస్కరం నేను మధ్యాహ్నమే ఆ నిర్ణయానికి వచ్చేను రేపు వెళ్ళిపోతాను కానీ నాదొక చిన్న కోరిక.

'చెప్పండి తటపటాయిస్తూనే అన్నాడు బాస్కరం

"చివరిసారిగా కళ్యాణిని చూడాలని వుందిరా' ఆమెతో మాట్లాడాలని వుందిరా"

వెయ్యి పిడుగులు తలమీద పడ్డట్టయింది భాస్కరానికి

గుమ్మంలో నుంచుని సంభాషణ ఆలకిస్తున్న భవాని ఉలిక్కిపడింది

చచ్చినా మీ గడప తొక్కనని శపథం చేసింది కళ్యాణి తూలనాడి, విసురుగా వెళ్ళిపోయింది నెల రోజుల క్రితం అలాంటి కళ్యాణి పిలిస్తే మాత్రం తన ఇంటికి వస్తుందా? బవాని ఆలోచనలో పడింది

రాదు రాదు ' భాస్కరం అంతరాత్మ ఘోష పెట్టింది అసలైనా ఏ ముఖం పెటుకుని వెళ్ళి రావాలి ఆమె దగ్గరికి? ఏమని అడగాలి! ఇప్పటికే పేట పేటంతా తమని చూసి అసహ్యించుకుంటూ, చాటుగా గుసగుసలాడుకుంటున్నారు

ఆ కోరిక ఎటూ నెరవేరదని - అప్పుడు తను ఇక్కడినుంచి కదలక్కరలేదని ముసలాడు వేసిన పాచిక - పథకం అనుకుంది భవానీ 'అమ్మ ముసలాడా ఎంత టక్కరివి,మనస్సులో అనుకుంది

ముగ్గురిమధ్య చాలాసేపు మౌనం తాండవించింది వులుకు - పలుకు లేకుండా వున్న కొడుకు - కోడల్ని చూసి- సరే మీవల్లగాదు నేనే వెళ్ళి పట్టాడి వస్తాను " లేచాడు విశ్వనాథం

తెల్లబోయి చూస్తుండిపోయా రిద్దరూ

గేటు తీసుకుని కళ్యాణి ఇంట్లోకి వెడుతున్న మామగారిని చూసి భయపడింది 'ఏం గొడవ తెస్తాడో అని' మనస్సులోనే కోటి దేవుళ్ళకి మొక్కుకుంది కాపాడమని-

గంట తర్వాత- నవ్వుతూ వచ్చిన మామగారిని చూస్తే చిరాకేసింది భవానీకి

అప్పటిదాకా అనిశ్చితంగా గడిపిన భాస్కరం మనస్సు కుదుటబడింది ఏ గొడవ జరగనందుకు కళ్యాణి కేకలు వేసి అల్లరిచేసి మెడబట్టి గెంటుతుందని ఊహించేడు అప్పటిదాకా

బొమ్మల్లా, చేష్టలుడిగి చూస్తున్న కొడుకు - కోడలిని చూసి -"అమ్మా రేపు నా ప్రయాణానికి కావల్సిన ఏర్పాట్లు చూడమ్మా" అంటూ కళ్ళజోడు తీసి టేబుల్‌మీద వుంచి స్నానానికి వెళ్ళిపోయాడు విశ్వనాథంగారు

ఉదయాన్నే విశ్వనాథంగారు వెళ్ళిపోయారు

భవాని మనస్సు తేలిక పడింది చాలా తృప్తిగా, హాయిగా ఆ మధ్యాహ్నంతడుకుంది

అప్పుడు వచ్చింది కళ్యాణి

ముందు ఆశ్చర్యపోయింది తర్వాత రండి రండి అంటూ ఆహ్వానించింది

చుట్టూతా పరికించి చూస్తున్న కళ్యాణితో అంది భవాని, "మా మామగారు వెళ్ళిపోయారు భయం లేదు ఆయన చేసిన పనికి సిగ్గుపడుతున్నాం మమ్మల్ని మనస్ఫూర్తిగా క్షమించండి కళ్యాణి రెండు చేతులూ పట్టుకుని అంది

"అయ్యయ్యో వెళ్ళిపోయారా" నొచ్చుకుంటూ అంది ఆమె ముఖంలో విషాదచ్ఛాయలు అలుముకున్నాయి మీరే నన్ను క్షమించాలి అనవసరంగా ఆ ముసలాయన్ని అపార్థం చేసుకున్నాను రాత్రి మా ఇంటికివస్తే మొదట భయపడ్డాను కానీ - అమ్మా అనిపిలిచి ఆయన చెప్పిన కథ విన్నాక ఏడ్చేశాను ఆయన్ని క్షమార్పణలు అడుగుదామని వచ్చాను నావల్ల ఆయనకి ఎంత అపకారం జరిగింది కొడుకు - కోడలివద్ద తలదాచుకు హాయిగా ప్రశాంతంగా బ్రతుకుతున్న ఆయన్ని మీనుండి దూరం చేశాను ఈవృద్ధాప్యంలో ఆయన్ని ఒంటరిగ్గా, తుఫాను తాకిడికి వూగిసలాడే కొబ్బరిచెట్టులా చేశాను నావల్ల ఆయనకి తీరని అపకారం జరిగింది నా పాపానికి నిష్కృతి లేదు"- వలవల ఏడ్చింది కళ్యాణి

అర్థం గాలేదు భవానికి ఈ హటాత్పరిణామం చెప్పిందామె " మీవారు ఆయన కన్న కొడుకు కారట వీధి బడి ముందు పడివుంటే తెచ్చి పెంచారట ముందు కళ్యాణి అనే పాపాయి పుట్టి పోయిందట ఆ పాపాయి అచ్చం ఇప్పుడు నేనెలా వున్నానో అలాగే వుండేదట ఆ పిల్లమీద మమకారం చంపుకోలేక ప్రతి రోజూ తల్చుకుంటారట ఆ రోజు నన్ను చూడగానే పాపాయి గుర్తుకు వచ్చిందిట అందుకే అచేతనావస్థలో నన్ను .పాపాయిగానే భావించి ముద్దు పెట్టుకున్నారట. ఏదో ట్రాన్స్‌లోకి వెళ్ళిపోయారట నేను నమ్మలేదు కానీ ఈ ఫోటో చూడండి అచ్చం నాలానే వుంది-" భవాని చేతిలో వుంచిందామె ఫోటో ని

బవాని నిశ్చేష్టురాల్షైంది హిస్టీరియా పేషెంటులా వుండిపోయింది తన భర్త ఆయన సొంత కొడుకు కాదనే విషయం ఆమెకి నమ్మకం కుదరలేదు ఏదో కలలా అనిపిస్తోంది

నెమ్మదిగా తలయెత్తి ఫోటో వంక చూసింది ఆమె చాలా ఆశ్చర్యపోయింది ఇప్పటి కళ్యాణికి- అప్పటి కళ్యాణికి ఏమీ తేడా లేదు ముమ్మూర్తులా ఇద్దరూ ఒక్కటే ఇది వాస్తవమేనా అనిపించింది కళ్ళముందు కనబడుతున్న "నిజం నిరూపించింది

మామయ్యా నన్ను క్షమించండి - అపార్థం చేసుకొని మీకు ఎంత ద్రోహం చేసేను-" అమె గుండె ఆక్రోశించింది

ఆ రాత్రి బార్య చెప్పిందంతా విన్న భాస్కరానికి మతి పోయింది తనతో ఏనాడూ తను సొంత బిడ్డ కాదని అనలేదు ప్రవర్తించలేదు కనీసం ఆ చాయలు కూడా వెలువరించలేదు తనెంత అపార్థం చేసుకున్నాడు మనస్సు విలవిలలాడింది మూగగా రోదించేడు

ముందు మీరు వెళ్ళి మామయ్యని తీసుకురండి' తొందరపెట్టింది భవానీ

వడివడిగా పల్లెకి బయలు దేరాడు భాస్కరం విశ్వనాధంగారి పాదాలని తన కన్నీళ్ళతో అబిషేకించాలని- □



దూరదర్శనం

లత

చక్రవర్తి

కిందటి వారం చక్రవర్తి అనే నాటకం రాలేదని ఆనందపడ్డాం – అది ఈ వారం వస్తోంది – ఒక దొంగ నెక్లెసు కాజేసి గురుస్వామి కోట్లో వేసి పోలీసుల నుంచీ జనం నుంచీ తప్పించుకుంటాడు. అది గురుస్వామి తాత కోటు ఆ కోటు జేబులో ఎలిక పిల్ల చచ్చింది ఆ వాసనకి ఇంట్లో అందరూ ఆ కోటుని తగలబెట్టమంటారు. తగలబెట్టడం ఇష్టం లేని గురుస్వామి ఆ కోటు మీద క్లోరో ఫారం పోసి ఉంచుతాడు. దొంగ వచ్చి అందర్నీ కట్టేసి ఆ కోటు తీసుకుని క్లోరో ఫారం వల్ల పడిపోతాడు. కోటు మీద క్లోరో ఫారం పోస్తే దుర్వాసన తగ్గుతుందా? అనే పాడు ప్రశ్నలు వద్దు. దొంగ పట్టుబడాలి గనక క్లోరోఫారం పోయాలి గనక పోశారు. ఇందులో చక్రవర్తి అనే అక్షింతలి రూబిన్‌కి ప్రాధాన్యత ఏమీ లేదు. ఇది హాస్యం అనుకొల్పిన వాళ్ళు అనుకోవచ్చును.

కష్మాకష్

మాలతి – మగల్‌మలని. తమిళ కథ – రచయిత్రి ఎవరో చదివేంత సేపు టైటిల్సు ఉండటం లేదని మనవి చేశాను – మాలతిని అత్తగారు పెంచి తన కొడుకు దామోదర్ కిచ్చి పెళ్ళి చేస్తుంది. ఆ దౌర్భాగ్య దామోదరుడికి అమెరికా ఛాన్సు వస్తుంది. అక్కడ రుబీ అనే అమ్మాయిని పెళ్ళి చేసుకొని మాలతికీ తల్లితండ్రులకి రుబీ కిష్టం లేదు గనక ఇండియా రానని చెప్పి వెడతాడు. ఈ లోగా మాలతి కొన్ని పరీక్షలు ప్యాసయి ఆఫీసరు అవుతుంది. 8 సంవత్సరాల తరువాత దామోదరుడిని రుబీ వది లేస్తుంది. వస్తున్నానని వ్రాస్తాడు. మాలతి ఆలోచించి అత్తగారితో వచ్చేది నీ కొడుకు రుబీ భర్త నాకేం సంబంధం లేదు. నా కాళ్ళ మీద నేను బ్రతగ్గలను ఇంత స్వార్థపరుడితో నాకు సంబంధం లేదు అని వెళ్ళి పోతుంది. స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం అవసరం అని ఈ కథ చెపుతున్నది. కథ బాగుంది. రచయిత్రి శివశంకరి అయి ఉంటుంది.

స్వరరాగసుధ

చారుకేశిలో చాలా అంతరరాగాలున్నాయి ఎంతో అందమైన రాగం – మధుర భక్తి. ప్రేమ కలుగుతాయి. చారుకేశిలో జయదేవుల అష్టపది వినిపించారు మురళీగారు – పశ్యతి దిసిదిసి రహతి భవంతం – ప్రతివారం ఒక రాగాన్ని పరిచయం చేస్తూ ఉన్న ఈ కార్యక్రమం సంగీత ప్రియులకు బాగుంది. సంగీతం రాని వారికి అమృతంగా ఉంది. అమృతం తాగేందుకు దాన్ని తయారు చేయటం తెలియనక్కరలేదు.

విద్య నేర్పిన నీతి

నాటిక రచన జి. పార్థసారథి. స్టేజి నటకులూ – స్టేజి రచయితాను. కథలో కొత్తదనం లేదు. అమెరికా వెళ్ళివచ్చిన అబ్బాయి వంట పిల్లని పెళ్ళి చేసుకుంటాడు కట్నం లేకుండా – ఇంత అన్నాచురల్ అర్థాన్నపు పాత కథ – ఏమీ బాగా లేదు. టి. వి. టెక్నిక్ వేరు. స్టేజి అప్రోచ్ అరుపులూ, సున్నితమైన టి. వి. భరించలేదు. రచయితలు మేధస్సుతోనూ నటకులు విచక్షణతోనూ ఉండాలి. రామయ్య అనే నౌకరు ప్రతి స్టేజి నాటకంలోనూ ఉంటాడు కుర్చీలు దులుపుతూ అసలా అరుపు లెందుకు? రచయిత డైలాగులు అందరూ వ్రాసినది వేసిన చెత్త డైలాగులు. నాన్నా నువ్వు నా పెళ్ళికి బాధ పడకు– బాబుగారూ మీకు నేను తగను లాటి పాత డైలాగులు.

రామాయణ్

ఈ వారం రాముడు లక్ష్మణుడిని అడవికి రావద్దనటం అతను వస్తాననటం సుమిత్రా కౌసల్యలు తీసుకెళ్ళ మనటం వరకూ కథ అయింది. ఏదయినా రామాయణం సీతాయాశ్చరితం బాగుంది. రామ పాత్రధారి. నటన బాగుంది.

ఢిల్లీ టి. వి. కెమెరా ఆపరేటర్ నిద్ర పోతున్నాడు లాగుంది. ఫిలుం ఘో రంగా కిందకీ పైకీ వెళ్ళి ఏదీ కనపడక పోవటం జరుగుతున్నది. రామాయణం అలాగే అయింది క్రికెట్ అలాగే వస్తున్నది.

కబీర్

సీరియల్ నాటికలో మొదటి భాగం – కబీరు దాసు మహారామ భక్తుడు. రామదాసు కబీర్లు సమకాలికులంటారు. కబీరు ముస్లిం అయుండి ఆ రోజుల్లో శ్రీరామచంద్ర పాదారవిందాల్ని కొల్చి వాగ్గేయకారుడై విలసిల్లాడు. ఈ లాటి నాటికను మనకు దృశ్యం చేస్తున్న టి. వి. వారు అభినందనీయులు. 1398 అతని కాలం అని స్క్రీన్ మీద చూపించారు. ఇద్దరు పేద ముస్లిం దంపతులకు ఒక బాలుడు దొరుకుతాడు. అతడే కబీరు. ఆ నాటి అంధకార యుగంలో అధ్వాన్న శకంలో రాచరికం మోటతనంగా ఉన్నప్పుడు హిందూ లేదు ముసల్మానూ లేదు ఉన్నది గరీబ్ – అమీర్ అన్న కబీరు జీవిత శుభ ప్రారంభంలో అన్ని భాషలలోనూ కబీరు – అని చూపించిన అనిల్ చౌదరికి అభివందనాలు – తల్లిగా నీనాగుప్తా బాగా చేసింది. తప్పకుండా ఈ నాటిక బాగుండే సూచనలున్నాయి.

సారా జహాసే హమారా ఏక్ బాత్‌కీ సౌబాత్

ఛోటీ బాబు లాటి నాటికల్లో చెప్పుకోదగిన దేదీ లేదు – నీతి బోధ. దొంగ కూడా పశ్చాత్తాపము చెందును. అన్నది సారా జహాసేలో నీతి. ఏక్‌బాత్‌కీ సౌబాత్‌లో దొంగ ఉపకారము చేయును – ఛోటీ బాబులో అపనిందలు వేయు దుర్మార్గుడు మంచితనము చేమార్పు చెందును. ఇవ్వీ నీతులు. అలా మారటానికి గల కారణాలు బలమైనవి కావు. అందుకే నాటకాలు పేలవంగా ఉన్నాయి.

గౌతమ్ ఘోష్ తీసిన బెంగాలీ చిత్రం చాలా అసహ్యంగా ఉంది. పంది, బాస్టర్డ్ లాటి తిట్లు స్త్రీల చేత తిట్టించడం అలా ఉంచి దరిద్రం అనగానే చీకటిలో తియ్యాలని కాబోలు మొత్తం చిత్రంలో మూడు భాగాలు చీకటిలోనే తీస్తారు. ఈ ఆర్టు ఫిలిమ్సు అనే పేరున ఎవార్డు తెచ్చుకున్న ఛండాలపు బొమ్మల్ని – కనక పొయ్యి రాజేసి ఆ మంట వెలుతురులో హీరోయిన్ ముఖం చూపించడం చెరువులో చెంబులు తోమడం గుడ్డలుతకడం హీరో అనేవాడు హీరోయిన్ మొగుడైతే వాడు పాము కరిచి చావడం– కొంపలు కాలి పోవడం – చివరలో అందరూ వలస పోవడం ఇదీ ఆర్టు ఫిలిమ్ అనే చీకటి సినిమాల కథ. □

"కబీర్"లో రాజేంద్రగుప్తా, నీనాగుప్తా



భారతీయం-తెలుగీయం

మనము యిక ముందు అంతర్జాతీయ క్రీడా పోటీలలో విజయాలు సాధించుటకు, దేశములో యువతకు 'జాగ్ తే ర హో' అని మేలుకొలుపు పాడి వ్యాయామము, క్రీడల యందు ఆసక్తి కలిగించుటకు నూతనముగా ఏర్పడిన సంస్థ 'స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా' (ఎస్. ఎ. ఐ అంటే స్కేల్ అథారిటీ ఆఫ్ ఇండియా అనుకొనే మేధావులు కూడా ఉన్నారు). నిన్నటి వరకు ఉన్న ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ స్పోర్ట్స్ స్థానే యీ సంస్థ ఏర్పడినది. క్రొత్త సీసాలో పాత సారా అంటే తప్పులేదు. ఈ ఎస్. ఎ. ఐ. నిర్వహణకు, కార్యక్రమములకు భారీ ఎత్తున కేంద్ర ప్రభుత్వము ధనం విడుదల చేస్తూంది. దీని నిర్వాహణాధినేతలు రూపొందించు




భారతీయం

కార్యక్రమములు కొన్ని ఆలోచన రేకెత్తిస్తాయి. ప్రజలలో క్రీడా చైతన్యం, ఆరోగ్యము కాపాడుటకు శ్రద్ధ కలిగించుటకు 'సరదాకు పరుగెత్తండి' – జాగ్ ఎథాన్ కార్యక్రమము దేశములో అన్నినగరములలో, పట్టణములలో భారీ ఎత్తున, ఎంతో వ్యయ ప్రయాసలతో నిర్వహించబడ్డాయి. జరిగిన వ్యయము వలన ప్రజలలో ఎటువంటి మార్పు కనిపించలేదు. క్రొత్తగా ఆటల యందు ఆసక్తి చూపిన వారు లేరు. ఆరోగ్య రక్షణకు జాగ్రత్త వహించిన వారు లేరు. విదేశములలో సామూహికముగా, స్వచ్ఛందముగా యిటువంటి పరుగులలో ప్రజలు ఆసక్తితో పాల్గొంటారు. మనదేశములో 'కాపీ' పద్ధతిలో నిర్వహించగలిగాము. విద్యార్థులు, పిన్నలకు అనేక ఆశలు చూపి పరుగులో పాల్గొనునట్లు చేసారు.

ఇప్పుడు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు మరొక కార్యక్రమము చేపట్టారు. ఆరోగ్య రక్షణతో బాటు యువత కొరకు ఒక పథకము నూతనముగా ప్రవేశ పెట్టుటకు నిర్ణయించారు. దానిని "భారతీయం" అని నామకరణ చేసారు. దీనిని అమలు జరుపుటలో శిక్షణ యిచ్చుటకు సోవియట్ యూనియన్ సామూహిక క్రీడల యందు మేధావులు యిద్దరు వచ్చారు. వారి పేర్లు ఎం. ఎ. జకూటా, శ్రీమతి ఎల్. ఎన్. క్షుద్రషోవా. 1980 మాస్కో ఒలింపిక్ క్రీడోత్సవాలు ప్రారంభ, ముగింపు కార్యక్రమము రూపొందించి, నిర్వహించిన అనుభవము కలదు. నెల రోజుల కాలం వీరు శిక్షణ శిబిరంలో తర్ఫీదు యిస్తారు. గ్వాలియర్‌లో గల లక్ష్మీబాయ్ నేషనల్ కాలేజి ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (ఎల్. ఎన్. సి. పి. ఇ)లో శిక్షణ యిస్తారు. 'భారతీయం'లో గల సమూహ క్రీడా ప్రదర్శన (మాస్ ఫార్మేషన్), మలఖంబ, జిమ్నాస్టిక్స్, సూచ్యగ్ర స్తంభము (పిరమిడ్) మొదలగు 12 వాటిలో తర్ఫీదు యిస్తారు. మొదటలో ఒక్కొక్క రాష్ట్రము నుండి యిద్దరు చొప్పున శిక్షణ యిస్తారు. వారు తిరిగి తమ రాష్ట్రములో ఒక్కొక్క క్రీడ యందు పది మందికి శిక్షణ యిస్తారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతి రాష్ట్రములో ఒక జిమ్నాస్టిక్ కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తూంది. భారతీయం సహాయకులను (కో ఆర్డినేటర్స్)ను నియమిస్తూంది. భారతీయం లీడ్ సెంటర్స్‌ను ప్రారంభిస్తూంది. యావత్తు ఖర్చు స్పోర్ట్స్ అథారిటీ భరిస్తూంది. ప్రతి రాష్ట్రములో ప్రదర్శనలు నిర్వహించబడును. కేరళ మరి మూడు రాష్ట్రములలో యీ ఏడు నవంబరులో యీ వేడుకలు జరుగుతాయి. ఇతర రాష్ట్రములలో వచ్చే సంవత్సరము జరుగును. 1989 నవంబరు 14న ఢిల్లీలో భారీ ఎత్తున మూక ప్రదర్శన జరపబడును. ప్రదర్శనల ఏర్పాటుకు ఒక్కొక్క రాష్ట్రమునకు మూడు లక్షల ఆర్థిక సహాయం అందించబడును.

ఇటీవల మన. రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక యోగ ఆసన శాల కార్యక్రమములో పాల్గొని తెలుగు నాట అన్ని పాఠశాలల్లో వచ్చే ఏడు నుంచి 'యోగ' బోధన జరుగునని ప్రకటించారు. ఈ కార్యక్రమమునకు యింకా నామకరణం జరగలేదు. భారతీయంకు సరిపోవునట్లుగా యీ కార్యక్రమమునకు 'తెలుగీయం' అంటారు ఏమో!

భారతీయంతో గల వివిధ కార్యక్రమములు, యోగ అంటే యీతరం వారికి ముఖ్యముగా యువతకు ఎంత వరకు ఆసక్తి కలదు అని పరిశీలించాలి. ఎట్టి శ్రమ లేకుండా, కొద్ది సేపు ఆటలు ఆడుటకు ఏ కొద్ది మందో ఆసక్తితో వచ్చుచున్నారు. పతకములు, పేరు కోసము, జీవన భృతికై ఉద్యోగ అవకాశము కొరకు వస్తున్నారు కాని క్రీడల యందు ఆసక్తితో ఎందరు వస్తున్నారు అని ఆలోచించాలి. ఎంతో వ్యయ ప్రయాసలతో



తెలుగీయం

కార్యక్రమము చేపట్టుటకు ముందు యువత యీ కార్యక్రమములో ఎంత వరకు పాల్గొంటారు. వీటికి కావలసిన దీక్ష, ఓపిక, పట్టుదల వారిలో ఎంత మందికి కలదు అని పరిశీలించాలి. అంతేగాక యీ కార్యక్రమములు అమలు జరపగల అనుభవము గలవారు ఎందరు యున్నారు అని కూడా ఆలోచించాలి. ప్రాచీన కాలము నుండి యీ కార్యక్రమములు మనదేశములో కలవు. ఆసక్తి లేక మరుగున పడినవి. ప్రజలలో ముందు ఆసక్తి కలిగించి ఆ తర్వాత అమలు జరుపుట గురించి ఆలోచించుట మంచిది.

-ముకరమ్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada - 520 003. Acting Editor : M. Madhava Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 61247, 61248, 75569 Editorial : 75667